RNI No. APTEL/2003/12253 Reffered Journal & Peer Reviewed Journals

# భావవీణ


కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Web : www.bhavaveena.com

Vol : 23 Issue No. 02 Monthly February 2026 ISSN No. 2456-4702 Rs. : 15/-



## పాలగుమ్మి పద్మరాజు

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253



# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034 |
Web : www.bhavaveena.com | E-mail : bhavaveena2024@gmail.com |
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**

(SPECIAL MAGAZINE)

Journal - Arts, Literature, Culture and Language Study

Reffered Journal & Peer Reviewed Journals

ISSN No. : 2456-4702

RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **ఫిబ్రవరి - 2026** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***
Kolla Sri Krishnarao (Late)

**Web :** www.bhavaveena.com

**E-mail :** bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 23 - Issue. 02 - February 2026 - Reffered Journal & Peer Reviewed Journals - Rs. : 15/-**
**| ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253 |**

**EDITORIAL BOARD**

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**ADVISORY COMMITTEE**

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Former Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** (Rtd.) M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD, Dept. of Telugu
Sri A.S.N.M. Govt. Degree College,
Palakollu, West Godavari Dist., A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
Principal,
St.Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Prof. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI,
Tamilnadu.

3. **Dr. D. SESHU BABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. CHINTHAM PRAVEEN KUMAR**
HOD, Dept of Telugu
University Arts & Science College (UASC),
Kakatiya University Subedari - 506001
Hanumakonda,Warangal, Telangna.

7. **Prof. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Prof. N. Eswar Reddy,** M.A., PhD.
Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu
Central University, Gachibowli, Hyderabad,
Telangana.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Associate Professor, Dept. of Telugu
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.


**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**


Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11 Brodipet, Guntur - 522 002,
Andhra Pradesh. Cell : 7386529274, 7989781963, E-mail : parisodhanatelugu@gmail.com.
Printed at : GLS Enterprises, Guntur - 522 002. Ph. 94 94 660 509.

# పాలగుమ్మి పద్మరాజు

(జననం : 24 జూన్ 1915 - మరణం : 17 ఫిబ్రవరి 1983)

పాలగుమ్మి పద్మరాజు ప్రముఖ తెలుగు సాహితీ వేత్త, హేతువాది ప్రపంచ కథానికల పోటీలో రెండో బహుమతి పొందిన 'గాలివాన' కథా రచయిత. తెలుగు కథా సాహిత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా పరిచయం జేసిన గొప్ప తెలుగు సాహితీ వేత్త, హేతువాది పాల గుమ్మి పద్మరాజు.

పాలగుమ్మి పద్మరాజు జూన్ 24,1915 పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండలంలోని తిరుపతిపురంలో జన్మించాడు. వీరిది సాంప్రదాయ కుటుంబం. చిన్నతనం నుంచి తెలుగు భాష అన్నా తెలుగు సాహిత్యం అన్నా ఎంతో అభిమానం. తన 23 సంవత్సరాల వయసులోనే 'సుబ్బి' అనే కథ రాశాడు. అలా ప్రారంభమైన ఆయన సాహితీ ప్రస్తావనం తెలుగు సాహిత్యంలో ఎన్నో వైవిధ్య ఫలితమైన రచన చేసిన ఆయన తెలుగు సాహిత్యంలో జరగని ముద్ర వేశాయి. మీరు దాదాపు 60 కథలు రచించాడు. అవి గాలి వాన, పడవ ప్రయాణం, ఎదురుచూసిన ముహూర్తం అనే మూడు సంపుటాలుగా వెలువడ్డాయి. 8 నవలలు 30 కవితలు, ఎన్నో నాటికలు నాటకాలు రచించాడు. వీరు రచించిన "గాలివాన" కథ 1952లో న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ నిర్వచించిన ప్రపంచ కథల పోటీలలో రెండవ బహుమతిని గెలుచుకుంది. ప్రపంచవ్యాప్తంగా 23 దేశాల నుండి 59 కథలు ఎంపికైన ఈ పోటీలలో భారత దేశం నుండి మూడు కథలు ఎంపికయ్యాయి వాటిలో గాలివాన కథకు ప్రపంచంలో రెండవ బహుమతి లభించింది. ఈ కథ అనేక భాషల్లో తర్జుమా చేయబడింది. ఏ విధంగా తెలుగు కథనం ప్రపంచ సాహితీపఠంలో తెలిపిన ఏకైక తెలుగు సాహితీవేత్త పాలగుమ్మి పద్మరాజు.

పాలగుమ్మి పద్మరాజు తెలుగు సినీ రంగంలో ప్రవేశించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాడు. వీరు 1954లో ప్రముఖ తెలుగు సినిమా నిర్మాత బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, వాహిని ప్రొటెక్షన్ ప్రతాపంపై బంగారు పాప సినిమా నిర్మిస్తున్నారు. ఆ సినిమాకి పాట రాయవలసినంతగా పద్మరాజును కోరాడు. ఆ విధంగా తెలుగు సినిమాలో ప్రవేశించిన పద్మరాజు సినీ రంగంలో దాదాపు మూడు శతాబ్దాలు పాటు పలు సినిమాలకు కథలు, పాటలు సమకూర్చాడు. ముఖ్యంగా ఈయన ప్రముఖ సినీ దర్శకుడు దాసరి నారాయణరావు సినిమాలు ఘోస్ట్ రైటర్‌గా పని చేశాడు. బంగారు పాప (1954) భక్త శబరి (1957) భక్త శబరి (1960) శాంతి నివాసం (1960) బికారి రాముడు (1961) బంగారు పంజరం (1965) రంగులరాట్నం (1966) అర్ధరాత్రి (1968) శ్రీ రాజరాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ (1976) సర్దార్ పాపారాయుడు (1980) అనేక సినిమాలు విజయవంతం కావడానికి కీలక పాత్ర వహించారు.

పాలగుమ్మి పద్మరాజు ఎన్నో వైవిధ్య భరితమైన రచనలు చేశాడు. తెలుగు సాహిత్యానికి ఆయన చేసే సేవలకు సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును ప్రధానం చేసి ఘనంగా సత్కరించింది. లెక్చరర్‌గా జీవితం ప్రారంభించి, ప్రపంచ కథా రచయితగా గుర్తింపు పొంది 1983లో వారి జీవితాన్ని ముగించారు.

చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)


| | | |
|---|---|---|
| 1. మామిడన్న సుభద్రమ్మ అధ్యాత్మ రామాయణ పరిశీలన | - ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి | 7 |
| 2. పోతన భాగవతం - శృంగార రస విశేషాలు | - డా. లెంక సత్యనారాయణ | 16 |
| 3. అనువాదం ఆవశ్యకత - స్వరూప స్వభావాలు - రకాలు | - డా॥. డి. జ్యోతి | 22 |
| 4. తుళునాడు, తెలుగునాడు జానపద రూపాలు - సారూప్య వైరుధ్యాలు | - డా॥. వి. వి. సుబ్బారావు | 27 |
| 5. తిరుమల కవి వ్యక్తపరచిన 'తృప్తి-తృష్ణ'ల మధ్య వ్యత్యాసం | - డా॥. అంజలన్న | 34 |
| 6. నల్ల ద్రాక్ష పందిరి కవితలు : సామాజిక విశ్లేషణ | - పంజాల శ్రీనివాస్ | 38 |
| 7. ప్రవాహం నాటకం - సామజిక మార్పు | - డా॥. డి. సుజాత | 43 |
| 8. ప్రకృతి జీవన విధానం - మానసిక శారీరకోల్లాసం | - డా॥. మడకశిర రాజేశ్వరి | 46 |
| 9. అనిమేష కావ్యం - మానవ విలువలు | - డా॥. కె.డి.డి. మృణాళిని | 51 |
| 10. సిపాయి అయిన విద్యార్థి కవి - కవిత్వం - వైశిష్టం | - డా॥. పాశం శ్రీనివాస్ | 57 |
| 11. చైతన్య బావుట - రావిరాల బుచ్చయ్య | - దాసరి శ్రీరాములు | 59 |
| 12. కర్నూలు జిల్లా జానపద ప్రదర్శన కళల్లో హరికథ | - వాధులపల్లి ఫిరోజా<br>- ఆచార్య కిన్నెర శ్రీదేవి | 63 |
| 13. తెలంగాణ వైతాళికుల రచనల్లో వైవిధ్యం | - బంటు నర్సిములు | 67 |
| 14. మానవుడు, సమాజం, సాహిత్య సంబంధాల పరిశీలన | - జి. ప్రేమలత | 72 |
| 15. ప్రపంచీకరణ ప్రభావంలో చేతివృత్తి కథలు - విధ్వంసం | - అఫ్రోజ్ రుక్సానా | 77 |
| 16. "తెలుగు కథానిక ఆరంభం - సామాజిక దిద్దుబాటు" | - తప్పెట్ల మౌనిక | 82 |
| 17.నేటి సమాజంలో స్త్రీ అస్తిత్వం - వ్యక్తిత్వం | - మాచిరాజు దుర్గ | 85 |
| 18. దక్షిణ భారత అమరనాథ్ యాత్ర (సలేశ్వరం జాతర) | - జెడ్డా రాంబాబు | 90 |
| 19. వాడ్రేవు చినవీరభద్రుడు బయ్యన్న కథలో ఆదివాసీల జీవన చిత్రణ | - కొత్తకోట శ్రీనివాసరావు<br>- ఆచార్య జర్రా అప్పారావు | 97 |
| 20. మానవ సంబంధ హైకూ - పృథ్వీ సెన్ ర్యూ | - భీమవరపు వెంకటేష్<br>- ఆచార్య జర్రా అప్పారావు | 101 |
| 21. తెలంగాణ ప్రతిబింబ జానపద కళారూపం - తుపాకి రాముడు / పిట్టల దొర | - కర్నె మల్లికార్జున్ | 107 |
| 22. దళిత వస్తువును విప్లవ శైలిలో చెప్పిన సృజనాత్మక దార్శనికుడు కలేకూరి ప్రసాద్ | - సి. బాలకృష్ణమూర్తి | 111 |
| 23. A Study of the Indian Education System in the Context of the New Education Policy (NEP) 2020 | - Dr. M. Prasad Naik | 116 |

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# మామిడన్న సుభద్రమ్మ అధ్యాత్మ రామాయణ పరిశీలన



- ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి

మామిడన్న సుభద్రమ్మ, గుండు అచ్చమాంబలు అధ్యాత్మ రామాయణాన్ని తెలుగు ద్విపద ప్రక్రియలో అనువదించారు. అచ్చమాంబ రచన లభించడం లేదు. అయ్యగారి రామమూర్తి పంతులు గారికి సుభద్రమ్మ స్వయాన అక్క. ఈయన బాపు రమున న్యాయవాది. ఈ రామమూర్తి పంతులు గారి భార్య పేరు సుబ్బమాంబ. ఈ రచయిత్రి తండ్రి పేరు సుబ్బయ మంత్రి. ఇతడు కవికులశేఖరుడు, కౌండిన్య సగోత్రుడు. ఈమె భర్త పేరు మామిడన్న కృష్ణమూర్తి. మిగిలిన వివరాలు తెలియడం లేదు.

అధ్యాత్మ రామాయణాన్ని వివిధ ప్రక్రియల్లో 36 మంది వరకు తెనిగించారు. ద్విపదలో వెలుగులోకి వచ్చిన అధ్యాత్మ రామాయణ కృతి మినహా, సుభద్రమ్మ గారి ఇతర రచనలు తెలియడం లేదు. ప్రజల మెప్పుకోసం, తాను రచన చేయడం లేదని, కేవలం రాముని దయ కోసం మాత్రమే  ఈ రామాయణం రచిస్తున్నట్టు క్రింది విధంగా చెప్పింది.

మెప్పు పొందుటకు కాదు మేదినిలోన,
తప్పక రాముని దయగల్గుననుచు''
''భక్తజనాభీష్టమ నొక్క
ముక్తిదంబగు గ్రంథమును వేడ్కతోడ
రచింపబూనితి రామచంద్రునకు
ప్రచురభక్తిని సమర్చనము సేయదలచి''

అనిరామునిప్రార్థించి, దయకు పాత్రురాలైంది. మోక్షసాధనకై రామాంకితముగా  ఈ గ్రంథ రచన ప్రారంభించినట్లున్నది. ''.....అట్టి రఘురామ చరితంబు నభినుతింపవశమె నా బోటి తెలియని వనిత కవని భక్తి బల్కెద జన్మసాఫల్యముగను''  అనే పద్యంలో రామ చరితం తనకు తెలియనప్పటికీ, కేవలం భక్తిసాధన హేతువే ఈ రచనకు పునాదని ప్రకటించింది.

''పంచకావ్యంబు పఠియించలేదు
అంచితంబుగ లక్షలాది శాస్త్రముల
చదువుకోలేదు, నేజనక జారమణు
పదభక్తి వానిదే భారమటంచు
ప్రారంభమొరింతు భవవిముక్తికిని''

అని రచయిత్రి తన నిశ్చితాభిప్రాయం వెల్లడించారు. తరువాత బుధజనులను వేడుకున్న విధానం గమనిద్దాము.

''కారుణ్యములతోడ గవిచంద్రులార!
బుధులార! సత్కృపాంబుధులార! జ్ఞన
నిధులార! నాపూన్కినిందింపకెట్టి

తప్పులుగల్గిన దయతోడజూచి
యొప్పులుగా దిద్దుడోయయ్యలార!
నానేర్చుకొలదిని నయముతోడుతను
మానితాధ్యాత్మ రామాయణంబెలమి
ద్విపదగా జెప్పెద దీనిసత్కవులును
గృపతోడ వినరయ్య క్షితిలోనజనులు"
(బాల, పుట. 4-5)

సామాన్య వనితలు చదువుకోవడానికి ఉపకరించే సులభశైలిలో సాగిన, రచన కేవలం భగవత్ప్రేరణ వల్లనే రచన చేయగలిగేటట్లు రచయిత్రి పీఠికలో విశదపరిచింది. కేవలం పదిరోజుల్లో ఈ పుస్తకాన్ని పూర్తిచేసినందున ఎక్కడైనా స్ఖాలిత్యాలు ఉండవచ్చును. పాఠకులు దీన్ని స్త్రీకృత కావ్యంగా భావించిమన్నించవలసినదిగా వేడుకుంది. ఆమె రచనా పద్ధతులను గమనిద్దాం-

తలనాత్మక ధోరణిలో పరిశీలించడానికి ద్విపద ప్రక్రియలో మరొక రచన లేనందువల్ల, సుభద్రమ్మ గారి రచనా విధానం, సంస్కృత అధ్యాత్మ రామాయణంతో పోల్చి చూడడం సముచితం. సుభద్రమ్మ గారు దాదాపు మూలాన్ని కుదించి వ్రాసిన రచన సరళశైలి.

**అనువాద విధానం**

మామిడన్న సుభద్రమ్మ అనువాద పద్ధతి మూలాన్ని కుదించి రాసినా, చాలా తక్కువగా మూలాభిప్రాయాన్ని పెంచారు. దశరథుని పరిచయం చేసే సందర్భంలో మూల విస్తరాన్ని పరిశీలించాలి.

"అథరాజా దశరథః శ్రీమాన్సత్యపరాయణః
అయోధ్యాధి పరతిర్వీర స్వర్లోకేషు విశ్రుతః

ఇది ఏకశ్లోక పరిమితం, ఆమె అనువాదంలో-

ఆపురం బేలెడి యవనీశ్వరుండు
భూపాలవర్యుండు బుద్ధిమంతుండు
దశరథనాముండు దండితరిపుడు
దిశలెల్లనిండు సత్కీర్తియుతుండు
సత్యవ్రతుండును సాధువర్తనుడు
భృత్యపోషణుడు నూర్జితవైభవుండు
మానధనుండ సమానశౌర్యుండు
దానరతుండతి ధర్మశీలుండు
ననుపమానుండయియవని బాలించి

అని విస్తరించడం సందర్భోచితంగా ఉంది. ఖరునిఅక్క శూర్పణఖ అనే భావం, సంస్కృతాధ్యాత్మ రామాయణం లోలేదు.

ఈ విషయం వాల్మీకి రామాయణం నుండి గ్రహించిన రచయిత్రి

"తనయన్నఖరుడున్నతావునుజేరి
కనుల నీరొల్కనగ్రజుగాంచి యేడ్చి" అనే తెనిగింపులో స్పష్టపరచారు.

సుభద్రమ్మ గారి గ్రంథమంతా మూల కుంచనానికి ఉదాహరణ. తానీ గ్రంథాన్ని సులభశైలిలో స్త్రీలు చదువు కోవడానికి వీ లుగారాస్తున్నానని స్పష్టం చేయడమే గుర్తుంచుకోవాలి. సుమారు 250 పుటల చిన్నిపొత్తము. యుద్ధకాండ వరకున్న పరిమాణం మూలానికి సంగ్రహమని చెప్పాలి. శ్రీరామ జన సమయంలో సాక్షాత్క రించిన శ్రీ విష్ణువుని, కౌసల్య స్తుతించిన 11 శ్లోకాల భావం కేవలం ఒకద్విపదలో తీసుకొచ్చారు.

"దేవదేవ నమస్తేస్తుశంఖచక్రగదాధర
పరమాత్మాచ్యుతోానంతఃపూర్ణస్త్వం పురుషోత్తమః"
(సంస్కృత. బాల3స.20శ్లో)

దశరథుడురామలక్ష్మణులను, విశ్వామిత్రునితో యాగ రక్షణార్థం పంపుట మొదలు, తాటకవధాంతము వరకు అనువాద కథ వేగంగా సాగింది. బాలకాండలో అహల్యచేసి నరామన్తవము, భార్గవుడు చేసిన రామసన్నుతులను కుదించారు. మనోహరమైన రాముని బాల చేష్టలు వంటివి సుభద్రమ్మ గారి అనువాదంలో నామ మాత్రాలయ్యాయి. రాముడు శివధనుర్భగం కావించింది మొదలు, పరశురామగర్వభంగాంతము వరకుబాలకాండములోకథాభాగంమూలకుంచనమే. భార్గవ రాముని రౌద్రాకారుని గచిత్రించడంలో రచయిత్రి విఫలురాలైంది. అయోధ్యకాండ ప్రారంభంలో నారదుడు, రాముని చూడవచ్చినప్పుడు, ఆయననుతించిన మూలం లోని 18 శ్లోకాలను ఆరు ద్విపదగా క్లుప్తంగా మలచారు.

శ్రీరామ పట్టాభిషేకం నిశ్చయించిన వివరాలు సంస్కృత అధ్యాత్మరామాయణంలో సుదీర్ఘరీతిలో ఉండగా అను వాదంలో విషయసూచన మాత్రమే జరిగింది.

"కడువృద్ధుడనైతిని గడచెగాలంబు

పుడమినేలింతు నాపుత్రుశ్రీరాము" అని ఒకే ద్విపద అయింది.

మూలంలోని సొగసు పలచబడింది. ఈ సన్నివేశంలోని వశిష్ఠమహర్షి మాటలు, మంథర కైకకు చేసిన దుర్బోధ వంటి భావరమ్యత సన్నగిల్లింది. దశరథుడు ప్రేమాతి శయంతో కైకకిచ్చి నవరాల కథ రామా యణానికి ఆయువు పట్టు. కానీ ద్విపదానువాదంలో వెల వెలబోయింది. కిష్కింధకాండలో రాముడు, లక్ష్మణునకు వివరించిన పూజా విధానం - లంకిణి పవనతనయునకు విశదీక రించిన సీత జాడ-సురసా, హనుమల సంవాదం-మైనాక, హనుమలసంభాషణ-రావణునితో హనుమ సంభాషణలు వంటివన్నీ పేలవంగా ఉన్నాయి. యుద్ధకాండలో వర్ణనలు, అనేక ఘట్టాలు కుదింపులయ్యాయి. సుభద్రమ్మ గారి కథలోని సన్నివేశాలు మాలలోని పూసల్లాగ, ఒకదానితో మరొకటి కలిసి ఉండవు. అహల్యా శాప విమోచనం తరువాత విశ్వామిత్రుని నేతృత్వంలో రామాదులు మిథిలా నగరానికి వెడుతూగంగా నది ఆవలి ఒడ్డుకు చేరే సందర్భంలో నావికుని మాటలు మూలంలో గమనిద్దాం.

"క్షాళయామితవపాద పంకజంనాథ! దారుదృషదోఃకి మంతరం

మానుషీకరణ చూర్ణమస్తితే పాదయోరితి కథాప్ర థీయసీ

పాదాంబు జంతే విమలంహికృత్వా పశ్చాత్పరం తీర మహంనయామి

నోచేత్తరీద్యువతీ మలేన స్యాచ్చేద్వి భోవిద్ధి కుటుంబహానిః

అనే మూలరమ్య చమత్కార భావన ద్విపదాను వాదంలో విడువబడింది. పెక్కు రామాయణాల్లో ఈ అందమైన భావాలు స్వీకరించారు. సినీ సాహిత్యంలో కూడ ఈ రతనాలభావరాజంప్రవేశించి, ప్రజలు నాలుకలపై నాట్యమాడుతున్నాయి. కానీ ఈ రచయిత్రి స్వీకరించలేదు. అధ్యాత్మ రామకథలో, రచయిత్రి కొన్ని తావుల్లో మార్పులు చేశారు. అహల్యా శాపవిషయంలో గౌతమ మహర్షి శిలను ఆశ్రయించి, రామ నామ జపాన్ని చేస్తుండుమని నిర్ణయం ప్రకటించారు.

"దుష్టేత్వంతిష్ఠ దుర్వృత్తేశిలాయామా శ్రయేమమ

నిరాహారాది వారాత్రంతపఃపర మమాస్థితా

ఆతపానిల వర్షాదిన హిష్ణుః పరమేశ్వరం

ధ్యాయంతీరామమేకా గ్రమ నసాహృది సంస్థితం" ఈ మూల భావాన్ని సుభద్రమ్మ గారి రచనలో

"తానసతి కనుగొని తాజాలరోసి

కనలి పాషాణంబు కమ్మని పలికె" అని అహల్యను "రాయికమ్మని" శపించినట్టు మార్పు చేశారు.

సుభద్రమ్మ గారి గ్రంథాన్ని గురించి వివరిస్తూ, డాక్టర్జంగా వెంకట సుబ్బారాయుడు గారు తెలిపిన మాటలు "చిన్నబిడ్డలకు కాకమ్మ - పిచ్చుకమ్మ కథలను చెప్పు పద్ధతి ఈ కావ్యమున గోచరించును. ఈ పద్ధతి వలన ఆధ్యాత్మ రామాయణము నందలి రామణీయకము ఈ కవయిత్రికి దూరమైనది. కొన్ని యెడల మూలము నర్థము గావించుకొని అనువదించినట్లును కాన్పింపదు. పరుగులెత్తుచున్న కథకు ఉదాహరణముగా ఈ కావ్యమును గ్రహింపవచ్చునే కానీ హృదయమునకు గిలిగింతలు పెట్టెడి సన్నివేశముల కొరకు ఈ కావ్యమును చదివిన నిరాశమాత్రమే మిగులును. ఈయనే మరియొక సందర్భంలో ఈ అధ్యాత్మ రామాయణ ద్విపద కావ్యము ఒకకీళ్ళు సడలినబొమ్మ. మురుగులలోని మెరుగులను గ్రహించి సంతోషపదలచిన వారికి ఈ కావ్య పఠనము నిష్ప్రయోజనము. ఇందలి రచన శుష్కమైనది అని అభిప్రాయపడ్డారు. (ద్విపద రామాయణ భారతి. పుట. 347)

## వర్ణనలు

అధ్యాత్మ రామాయణము శంకరుడు తన భార్య పార్వతీదేవికి రామగాథను తెలియువరచినట్టుగా

సాగుతుంది. ఈ సందర్భంలో అయోధ్యాపుర వర్ణన ఇక్కడ గమనించగలం.

కోటలు మేడలు కొమరొప్పుచున్న
వాటంపు బావులు వసుధామరులును
వసుమతి నాథులు వైశ్యులు మిగుల
పసమీట నొప్పెడి బలు శూద్రకులును
సర్వశాస్త్రజ్ఞులు సకలాస్త్రవేదు
లుర్వి సంపన్నులు నుచితజ్ఞులరయ
బతిభక్తి నిరతలౌ భామినీ మణులు
నతి మనోహరములౌ నారామములును
వాజులు గరులును వర రథంబులును
దేజ మొప్పెడి మంచి దేవాలయములు
గలిగి రమ్యంబయి ఘనతరంబగుచు
నిల నయోధ్య యనంగ నింపొందుచుండు

ఇక్కడ అలతి అలతి పదాలతో అయోధ్యా నగర కోమల వర్ణనంతా ఈ రచయిత్రి కల్పన. ఆ తరువాత దశరథుని వర్ణన కావించారు.వివాహ వేదిక వద్దకు తీసుకు వస్తున్న సీతాదేవి వర్ణనద్విపద రచనలో తెలుసుకోవాలి.

కాంచన నిభగాత్ర కంజాత నేత్ర
పంచబాణని దంతి పవడంపు బంతి
శుక పిక మృదువాణి సుందర శ్రోణి
ప్రకట బంభర వేణి పంకజపాణి
సంపూర్ణ పూర్ణిమా చంద్ర సద్వదన
చంపక నాసయా జలరుహ సదన....

ఇది రమ్యమైన వర్ణన.తరువాత దండకారణ్యవర్ణన. సుతీక్ష్ణుని- పంచవటి ఆశ్రమ వర్ణనలు, యుద్ధ వర్ణనలు, పంపా సరోవర వర్ణనలు మామిడన్న సుభద్రగారి ద్విపద అధ్యాత్మ రామాయణంలో చూడగలము. సుందర కాండలో హనుమంతుడు చూసిన రావణోద్యానవర్ణన పరిశీలిద్దాం.

రతనంపుమెట్లచేరమణీయమైన
యతుకులేనట్టి ముత్యపు వేదికలను
బండి వ్రేలాడెడి ఫలములతోడ
నిండిన భూజముల నీడల నిల్చి
ఖగ మృదు స్వనముల గర్జంబులలర

ఇది అమూలక వర్ణన.ఇలాంటివర్ణనలు సందర్భోచితంగా అలరుతున్నాయి.

**రసపోషణ**

రస పోషణ విషయంలో ద్విపద రచయిత్రి సుభద్రమ్మ గారుప్రదర్శించిన తీరుతెన్నులు పరిశీలించాలి.

**3.1 వీరము**

అరణ్యకాండలో రాముడు ఖర దూషణాదులను త్రుంచుటలో అతనివీరత్వం ప్రకటింపబడింది.

సవ్యాపసవ్య ప్రశస్త విస్ఫూర్తి
దివ్యాస్త్ర పంక్తుల దితిజాళినేసి
దూషణు త్రికరుని దురమున ఖరుని
రోషత నందరంధ్రుంచె యుద్ధమున.

చతుర్దశ సహస్ర పరిమితమగు రాక్షససేనును రాముడు ఒంటరిగాఅరనిముషములో, త్రుంచుట అతని వీరత్వమును సూచిస్తుంది.ఇట వీరరస పోషణ ఉన్నది.

**3.2 శాంతము**

అత్తవారింట మెలగవలసిన రీతులు సీతకు, ఆమె తల్లులు విశుద్ధపరచినవైనము శాంతరస భరితం.

అమ్మరో! వినవమ్మ! యతివ సీతమ్మ!
యిమ్మహి బుట్టిన యింటికి యశము
దెచ్చి శ్రీరాముని దేవుని గాను
మచ్చికతో నీవు మదిలోన దలచి
యత్తమామల సేవ నతి భక్తి జేసి
పొత్తందుమని...... ఇలా శాంతాన్ని వ్యక్తంచేశారు.

రాముని పలువురు కావించిన వివిధ స్తోత్రాలు, రామ లక్ష్మణులు చేసిన తత్త్వోపదేశాలు, శాంత రసానికి ఉదాహరణ. అరణ్యకాండలో రాముడు, లక్ష్మణునకు బోధించిన తత్త్వమిట్లున్నది.

"దేహంబె సంసార దృఢ భూరుహంబు
ఊహింప బుత్రదారోరు మూలంబు
దేహి భిన్నుండగు దేహాదికమున
మోహియై గనలడు ముక్తుండ ననుచు
జీవుండసంగుడు చిద్రూపకుండు
భావింపగా నిత్య పరిపూర్ణుడిలను" అను రీతిగా సాగిన

తత్త్వబోధశాంతరససంభరితమే.

**3.3 కరుణము**

రావణుడు తనను కొనిపోవుచుండగాజానకీదేవి పలవించిన తీరునుసుభద్రమ్మ కరుణరస సముచితంగా తీర్చిదిద్దారు.

సురలార! మునులార! సుమహితలైన
ధరణి దేవతలార! ధన్యాత్ములార!
నాకారి బలిమిని ననుగొనిపోయె
నో కృపావరులార! యోడక మీరు
రాముని కెరిగించి రక్షింపరయ్య!

సీత తననురక్షింపు గోరుచు పలువురిని ప్రాధేయ పడింది. ఇది కరుణారసానికి ఆలంబనమే.

**3.4 అద్భుతము**

రావణుని శిరములు ఛేదించిన అవి మరల మరల పుట్టుట శ్రీరామునకువిస్మయాన్ని కలిగించింది.

దశకంఠు శిరములు దశ బాణములను
దిశలు డుల్చినవి యద్దిర బుట్టె మరల
తాళ ఫలంబులు తరువుపై నుండి
నేల రాల్చిన భంగి నేర్పుతో రామ
భూమిపాలుడు దైత్యు భూరి శిరముల
దామసంబున గొట్ట దగ బుట్టుచుండె
అంత నా రాఘవుండతి విస్మయంబు....

ఇక్కడ రాముడు ఆశ్చర్యపడుట అద్భుత రస ప్రకటనమే. వెనువెంటనే-

ఇది ఏమి చిత్రమోయీ దానవేంద్రు
శిరములు ద్రుంచితి శితసాయకముల
నురువడి శతసంఖ్య లొదవుచునుండె
రావణాంతము గానరాదేమి?....

తక్కిన రసములకు సుభద్రమ్మ గారి రామాయణంలో అవకాశముదక్కలేదు.

**4. అలంకారాలు**

సుభద్రమ్మ గారు తన రామాయణ ద్విపదాను వాదమును చమత్కారభాజకంగా, అలంకార సమం చితంగా,తీర్చిదిద్దేలా ప్రయత్నించకపోయినా, తరచుగా కొన్ని అలంకారములుఆమె రచనలో కనిపిస్తున్నాయి. అట్టి వానిలో అయోధ్యకాండలో లక్ష్మణుడు- గుహనకు జ్ఞానబోధ చేయడాన్ని పరిశీలిద్దాం.

"కొన్నాళ్లు దుఃఖంబు కొన్నాళ్లు సుఖము
చెన్నుగ వెన్నెల చీకట్ల బోలు"

అనడంలో ఉపమాలంకారం సహజ సుందరంగా విన్యస్తమైంది. సుఖదుఃఖాలురెండు, వెన్నెల చీకట్లవలె ప్రవర్తిల్లుతాయని చెప్పడంలో ప్రకృతి సహజ మానవ జీవన విధానం చూపబడింది. కథను వేగంగా కొనసాగించి నప్పటికీ, హనుమదాదులు కావించినయుద్ధ విషయం అదే కాండలో ఇలాఉంది-

"జయశాలిపవమాన జాతుడంగదుడు
నలుడు నీలుండును నలువురు గూడి
యల యగ్నివర్ణుసత్యలఘుని సర్ప
రోమునివృశ్చిక రోముని ఖడ్గ
రోమునిజంపిరి రోషంబుతోడ"

ఇక్కడ క్రమాలంకారమున్నది.ఈ అలంకారాన్ని రచయిత్రి కథా వేగానికి, కథా కుదింపుకు నేర్పుతో మార్చినట్లు గ్రహించాలి. తదుపరి యే ఇతర అలంకార విన్యాసం ఈ ద్విపద రచనలో కానరాదు.

**5. శైలి**

సుభద్రమ్మగారి రచనా సంవిధానం పలు తావుల్లో పూర్వాపర సమన్వయం కోల్పోయినట్టు తీర్థమునకు, తీర్థము-ప్రసాదమునకు, ప్రసాదముగా ఉన్నట్టు అని పిస్తుంది. అహల్యా శాప విమోచనము తరువాత రామాదులు ఎక్కడికి వెళుతున్నారో తెలుపలేదు.

దశరథ మరణానంతరం అయోధ్యా నగరానికి వచ్చిన భరతుడు తండ్రిమరణ వార్త విని విలపిస్తున్నాడు. ఆ సందర్భంలో కైక, తన పుత్రుడైన భరతునితో పలికిన మాటలు -

"తనయ దుఃఖింపగా దటి కాదు నీకు,
ఘన రాజ్యలక్ష్మినీకై కూర్చె తల్లి "

అనడంతో వెను వెంటనే భరతుడు ఆవేదనతో కౌసల్యామాతతో చెప్పిన అభిప్రాయమిట్లున్నది.

"అన విని శూలాధి హతుమాడ్కి గనలి
యనియె కౌసల్యతో నబ్భరతుండు
తమ తల్లిచేయు తంత్రం బెరింగినను
కామలాక్షి మద్గురు ఖండించి నట్టు"

అని, తనతల్లి కైకకుతంత్రం, తనకుతెలియదని ప్రతిజ్ఞ పూర్వకమాటన్నాడు. నిజానికి కైక, కౌసల్య రాణివాస మందిరాలు వేరువేరుగా ఉంటాయి.ఆ విషయం ప్రస్తావన కానరాదు.అరణ్యకాండలోతనను అపహరించ వచ్చిన రావణునితో సీతాదేవి పలికిన విధమిట్లుంది-

"ఓరి దురాత్మనేనొంటిగానుండ
నేల ప్రేలెదవు? నీ వెరుగక యిట్లు
నిముషంబునిలువర! నిన్ను రాఘవుడు
యమ సదనంబునకంతలో బంపు
రామాస్త్రవహ్నిచే రావణ! చావు
మా! మహీపతివచ్చు ననుజుతో నిపుడె"

ఈ సీత తెలుగింటి ఆడపడుచు వలె మాటలతో రావణుని గద్దించింది. ఏకవచన పద ప్రయోగంతో, ఓరి దురాత్మ! ఎలా ప్రేలెదవు? నిముషంబు నిలువలర! రావణ చావుమా! వంటి చులకన చేసే పదాలతో ద్వేష భావాన్ని సూచించింది.రచయిత్రిపదప్రయోగదక్షతను ప్రదర్శించింది.

**6. అక్షర రమ్యత**

విశ్వామిత్రుడు రామునకు గౌతమాశ్రమ వివరాలు తెలిపేసందర్భంలో రచయిత్రి రాసిన ద్విపద పంక్తులు అక్షర రమ్యతకు ఉదాహరణలు.

"గౌతముండనుమునికాంత యీ యింతి
నాతులమేల్బంతినవిల్తు దంతి"

ఇందులో కేవల త కారము ప్రాసాక్షరము కాగా, బిందు పూర్వకత కారము పలుమార్లు ఆవృత్తయి, ద్విపదకు వన్నె చేకూర్చింది.రాముడు వనవాసానికి వెడతానని తెలుపడంతో, దశరథుడువిలపించినతీరు-

హా !రామ!గుణధామ! హా!
హా! రవికులసోమ! యవనిజా కామ!

మకార ప్రయోగం, సంబోధన పదాలు రమ్యంగా ఉన్నాయి. అరణ్యకాండలోరాముడు సీతకై విలపించిన తీరులో అక్షర యోజన, చక్కని శయ్యా సౌందర్యాలు కానవస్తాయి.

"తరులార! గానరే తరళాక్షి నిచట
హరులార! గానరే హరివర మధ్య
కానరే! కరులార! గహనంబులోన
పూర్ణచంద్రాననభూజాత సీత
కర్ణికాభూషణకంజాత నేత్ర
కోపమా! నాపయి గోమల పాణి
చూప వేటికిమోము! శోభితశ్రోణి
(అ.రా. ద్విపద. ఆరణ్య. పుట. 105)

సుందరకాండలో హనుమంతుని విశ్వరూపాన్ని చూసిన - సీతాదేవి మాటల్లో అక్షరయోజన తొణికిస లాడింది.

అరి భయంకరరూప మరయంగ నాకు,
దరమె? వేగమె బొమ్ము ధరణీశుం లెమ్ము.

పవమానసుతునిబ్రహ్మాస్త్రబద్ధునిచేసి సభకు తీసుకుని వచ్చిన రావణి-

దండించెదవొలేక తనువు ఖండాలుగా
ఖండించెదవొ తెల్పు కడు వడి....

అని రావణునితో పలికినమాటల పొందిక మెచ్చ దగింది. సీత జాడ తెలిపిన హనుమతో రాముడు "సురరిపు పురి జొర సురలకు వరమె"అని ఆనంద పడతారు. యుద్ధకాండలో రాక్షస -వానరుల యుద్ధ సమయంలో ప్రయోగించిన ఆయుధ విశేషాలు పరిశీలిద్దాం -

ముసల, పట్టిస, శూల, ముద్గర,వంచ
దసి, గదా, కుంతంబు, లందియ బొంద
దరువువులపెకలించి దర్పించి యరుల
గిరులచేరువ్వుచు గినుకచే హరులు.

ఇక్కడ ఆయుధాలు పేర్లు వరుసగా చెప్పడంలో అక్షర రమ్యతకు ఆలవాలమైంది. ఈ విధంగా ద్విపదాధ్యాత్మ రామాయణంలోని అక్షర రమ్యత పరిశీలించగలము.

**7. పాత్రోచిత భాషా విధానం**

సుభద్రమ్మ గారి గ్రంథారంభంలో దేవతలందరూ విష్ణుమూర్తిచెంతకు వెడలి, ఆయనను స్తుతించుట సంస్కృత భాషలో పదగుంభన చూడండి.

"జయజయ పుండరీకాక్ష జయ రమావక్ష
జయదుష్ట జన శిక్ష జయ లోకరక్ష
జయచారుహాస సజ్జన హృన్నివాస
జయమౌని హృద్వాస జయ పీతవాస"

"పాహిజగన్నాథ పాహి విశ్వేశ
పాహిశంకర మిత్ర పంకజ నేత్ర"

దేవతలు గీర్వాణ భాషాభూషణులని ప్రసిద్ధి గదా! అందువల్లఇక్కడ సంస్కృత పద రచన పాత్రోచితను సంతరించుకుంది. తనకు దర్శనమిచ్చిన విష్ణువుని కౌసల్య స్తుతించిన శ్లోకాలు తెలుసుకుందాం.

"దేవజగన్నాథ దేవాధి దేవ
కేవలాద్వయనిత్య కేశి సంహరణ
వేద వేద్యాఖిలవేదస్వరూప
మోద బోధాకారమునిజనాధార
కుక్షిస్థితానంత కోట్యబ్జ జాండ
పక్షిరాడ్వాహనభవభయ హరణ"

(ద్విపద బాల.పుట13)

రామాయణంలో కౌసల్య దేవమాత.అందునా శ్రీమహా విష్ణువురాముడుగా కౌసల్య గర్భాన ఉద్భవించనున్నాడు. అలాంటి కౌసల్యామాత చేత సంస్కృత భాషలో భాషింప జేయడం రచయిత్రి పాటించిన పాత్రౌచిత్యమనే చెప్పాలి. అరణ్యకాండలో విద్యాధరుడుగా మారిన విరాధుడు, రాముని నుతించిన పదాలు సంస్కృత పద సంభరితాలు.

పద్మాయతాక్షయో భావరోగశిక్ష
పద్మానువక్షపాప ప్రతిపక్ష (ద్విపద.ఆరణ్య.పుట.78)

యుద్ధ కాండలో కుంభకర్ణుని మరణానంతరం దేవతలు రామునిట్లునుతించిరి.

దేవాఖిలాధారదేవి శరణ్య
భావనాతీతయో బ్రహ్మ స్వరూప
క్షీరాబ్ధిశయన యో క్షితిజ సుతారమణ
నారాయణానంతనతజన భరణ
వాచంయమ స్తుత వరద సర్వేశ

దేవతలు శ్రీరాముని గీర్వాణ భాషలో నుతించుట పాత్రోచితభాషాపోషణమే.

**8. సంస్కృత పదప్రయోగం**

ఈ రచయిత్రి సంస్కృత భాషా పద ప్రయోగాలు, దీర్ఘ సమాసాలుతన ద్విపద రచనలో చొప్పించారు. సంస్కృత అధ్యాత్మ రామాయణాన్ని తెనిగించేటప్పుడు, అనువాదకులందరూ రెండు భాషల్లోను లోతైన అవగాహన కలిగుంటారనేది సహజ విషయం. సుభద్రమ్మ గారు ఈ రెండు భాషల్లోనూవిదుషీమణి. పాత్రోచిత పరిశీలనలోనూ ఈ అంశాన్ని గమనించాము. అవి కాకుండా వేరే పరిశీలనఇక్కడ అవసరం.అరణ్యకాండలో శబరి రాముని యిలా వినుతించింది.

శ్రీరామగుణధామ సీతాభిరామ
కారుణ్యరససీమ కమనీయనామ
దశరథవరపుత్ర ధరణీకళత్ర
విశదసచ్చారిత్ర బిసరుహనేత్ర
ఇందీవరశ్యామ ఇనవంశ సోమ
మందరధర జటామకుటాభిరామ
ఇందూపమవదన యిందిరా సదన
వందితబుధచయ నవనీత హృదయ.

(ద్విపద. అరణ్య.పుట.117-118)

ఇందలి సంస్కృత పదాల ప్రయోగ కుశలతను చూసి, రచయిత్రిశైలి, పాత్రోచిత భాష, సంస్కృత పద ప్రయోగ దక్షత తెలుస్తుంది.

**9. తెలుగుదనము**

సాహిత్యంలో సమకాలీన సాంఘిక జీవనం ప్రతిఫలించుట సహజం. కవి సంఘజీవి అవడమే దీనికి కారణం. ఆనాటి ఆచార వ్యవహారములు తమ తమ రచనల్లో కవులు చూపించుటమామూలే. సుభద్రమ్మ గారు ద్విపద ప్రక్రియ ఎన్నుకోవటంలోని ప్రత్యేకత ఉంది. దేశికవితా సంప్రదాయము, ఆచార వ్యవహారములు, వేష భాషలు తెలుపడానికి తెలుగు సారస్వతంలో అనువైన

ప్రక్రియ ద్విపద మాత్రమే.ఈ రచయిత్రి సీతారాముల వివాహ విషయంలో తెలుగువారి సంప్రదాయాలను ప్రతిఫలింప జేశారు. అయోధ్య నుండి వస్తున్న దశరథాదులకు జనకుడు ఇలా స్వాగతం ఇచ్చాడు.

ఘన వాద్య ఘోషములు కడువడి మ్రోయ
భూసురాశీర్వాద పుంజంబ చెలగ
గోసలాధిపు నెదుర్కొని వచ్చి వేగ
గనక రత్నావడళు ల్కానుక లిచ్చె. రామాదులను ఈ విధంగా వివాహానికి తోడ్కొని వెళ్ళాడు.

మంగళ వాయిద్య ముల్మరి మరిమ్రోయ
శృంగారముగ వెల చేడియలాడ
బట్టపు గజముపై బైడి యంబారి
గట్టించి జనకుడు కందర్పసదృశు
రాము నాశీనుగా రయమున జేసి
సౌమిత్రి భరతుల శత్రుఘ్నునంత
రథముల నెక్కింప రాజసం బొప్ప (బాల.పుట24)

ఇక్కడ తెలుగుదనము ఉట్టిపడుచున్నది. పెండ్లి కుమారులనునడిపించక పోవడం తెలుగు వారి ఆచారం. గజములు, రథముల స్థానంలో నేడు టాక్సీలు, రిక్షాలు అందుబాటులోకి వచ్చాయి. రామాదుల మంగళ స్నానాలు చేయడం, వారిని కనక పీఠాన కూర్చుండ బెట్టడం, వధూవరులకు అడ్డంగా పట్టుదుప్పటిని, తెరగా పట్టుకోవడం, కన్యాదానం చేయడం మొదలైన విధంగా తెలుగువారి వివాహ సమయాల్లో పాటించే సంప్రదాయాలే రచయిత్రి పాటించారు.

సాక్షతోదకముగసాలంకృతముగ
నా క్షణంబుననెకన్యాదాన మొసగె.

అనంతరం మంగళధారణ కావించిన వివరాలు ద్విపదలో-

"పొంగుచుదలబ్రాలు పోసి యంతటను
మంగళసూత్ర ముల్మానినీ మణులు
గళములందునవారుగట్టిరి వేడ్క
పొలుపుగసుర దుందుభు ల్మింట మ్రోసె."
(ద్విపద. బాల. పుట. 26)

ఇదంతా తెలుగువారి వివాహపు బాణిని పాటించింది. ఇక్కడ ముందు తలంబ్రాలు పోయించింది, తరువాత మంగళ సూత్రధారణ కావించింది. కొన్ని చోట్ల ఈ మార్పు ఉన్నదేమో! కానీ ఉత్తర భారతంలో మంగళసూత్రధారణ, తలంబ్రాలు వంటి ఆచారాలు పాటించరు.వారు వధువు నుదిటిపై తిలకధారణ చేయించడం ముఖ్యంగా భావిస్తారు. తెలుగువారికది నియమం కాదు.ప్రాంతీయ, దేశీయ, కుటుంబ పరంపరాగత నియమాలు పేరిట, కొన్ని కొత్త పడికట్లు,కొందరి కుటుంబాల్లో మమేకమయ్యాయి.

ఈ రచయిత్రి కవితాధార ప్రవాహంలా, అవ్యవధానంగా సాగుతుంది. వాల్మీకి తన పూర్వ వృత్తాంతాన్ని రామునకిట్లు తెలిపినట్లుంది.

పుట్టువు మాత్రమే భూసురకులము
కట్టడి చండాల కన్యక నేలి
పుత్రుల గని వారి పోషణకు
ధాత్రి నిందితుడనై తలలను గొట్టి
దండ ధరుడన ధరణిపై దిరుగ
(ద్విపద.అయోధ్య పుట.50)

ఇందు కథ సాఫీగా సాగిపోతుంది. దుర్గ్రాహ్యమైన అధ్యాత్మవిషయ బోధనలను సరళమైన పదాలతో ఈ రచయిత్రి పాఠక లోకానికి అందించింది. రాముడు లక్ష్మణులకు ఇట్లు తత్త్వబోధ గావించాడు.

దేహంబెసంసార దృఢ భూరుహంబు
ఊహింపపుత్రదారోరు మూలంబు
దేహిభిన్నుండగు దేహాదికమున
మోహియైగనలేడు ముక్తుండ ననుచు
(ద్విపద. ఆరణ్య. పుట. 87)

ఇలా సుభద్రమ్మ గారి శైలి సరళమైన రీతిలో సాగుతూ, ద్రాక్షాపాకపద్ధతిలో ఉందని చెప్పవచ్చును. దీర్ఘసమాస రచనకు మొదటి ఉదాహరణ అరణ్య కాండలోని దండకారణ్యవర్ణన చూపవచ్చును.

తెలుగు ద్విపదలో సులభ శైలితో అధ్యాత్మ రామాయణంరాస్తే, స్త్రీలు చదువుకోవడానికి వీలుగా ఉ

ంటుందని భావించారు. రచన సరస మృదు మధుర పదాలతో, లక్షణమైన సులభ పదాలతో సార్వజనీనంగా రాశారు. ఈ రచన వల్ల మామిడన్న సుభద్రమ్మ ద్విపద కావ్యరచనతో, తెలుగు సాహిత్య చరిత్రలో చోటు దక్కించుకున్నారు. ఆమె వెలుగులోకి రాని తెలుగు మహిళా రచయిత్రి.

**ఆధార గ్రంథాలు :**


1. ద్విపద భారతి-డాక్టర్ జంగా వెంకట సుబ్బారావు
2. అధ్యాత్మ రామాయణ ద్విపద - మామిడన్న సుభద్రమ్మ
3. తెలుగు అధ్యాత్మ రామాయణం తులనాత్మక పరిశీలన -డాక్టర్చల్లా శ్రీరామచంద్రమూర్తి
4. సంస్కృత అధ్యాత్మ రామాయణం
5. మొల్ల రామాయణం


★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# పోతన భాగవతం - శృంగార రస విశేషాలు



- డా. లెంక సత్యనారాయణ

అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హనుమకోండ, తెలంగాణ.

"సహజ పండితుడు" బిరుదాంకితుడైన బమ్మెర పోతన 15వ శతాబ్దానికి చెందిన వాడని ప్రసిద్ధి. ఓరుగల్లు సమీప బమ్మెర గ్రామ నివాసి. 'పోతన వీరభద్ర విజయం', 'భోగినీదండకాదులను మొదటరాసి, ఆ తరువాత వ్యాసుని సంస్కృత భాగవతాన్ని తెలుగులోకి అనువదించెను. పోతనకు పూర్వికులైన నన్నయ, తిక్కనాదులు భారతాన్ని తెలుగు భాషలోకి అనువదించిరి, కాని భాగవతాన్ని తెలుగు భాషలోకి అనువదించలేదు. పోతన భాగవతాన్ని తెలుగుభాషలోకి అనువదించడం తన పూర్వజన్మ సుకృతంగా భావించాడు. భాగవత అనువాద లక్ష్యం పునర్జన్మ లేకుండా ఉండడమని పేర్కొనెను.

"ఒనరన్ నన్నయ తిక్కనాది కవులీయుర్విం బురాణా వళుల్
తెనుగుంచేసేయుచు మత్పురాకృత శుభాధిక్యంబు
దానెట్టిదో
తెనుగుంజేయరు మున్ను భాగవతమున్ దీనిం
దెనింగించి నా
జననంబున్ సఫలంబుజేసెద బునర్జన్మంబు
లేకుండగన్" (ఆం.మహా.భాగ - 1-21)

భక్త మహకవి పోతన తెలుగుజాతి నోముపంట. పోతన ఆంధ్రుల పుణ్యపేటి. పోతన సంస్కృతవ్యాస మహా భాగవతాన్ని ఆంధ్రీకరించినపుడు శ్రీధరీయవాఖ్యను అనుసరించినట్లు పండిత, పరిశోధకుల అభిప్రాయం.

"శ్రీకైవల్య పదంబు చేరుటకునై చింతించెదన్ లోక ర
క్షైకారంభకు భక్తపాలన కళాసంరంభకున్ దనావో
ద్రేకస్తంభకు కేళిలోల విలసద్దృగ్జాల సంభూత నా
నాకంజాత భవాండకుంభకు మహానందాంగ
నాఢింబకున్" (ఆం.మహా.భాగ - 1-11)

భగవంతుడైన మహావిష్ణువును చింతించుట ద్వారా శ్రీకైకవల్య పదములభిస్తుందని పోతన ప్రగాఢ విశ్వాసం. అందుకే అతడు చింతనా భక్తి మార్గమును అవలంబించి భక్తమహాకవిగా నుతించబడెను. మహాభాగవతం సర్వజన సుభోదకమై ఆంధ్రుల పూజామందిరమున కొలువై ఉన్నది. భాగవత ప్రసిద్ధి, భాగవతపద్య రత్నాలు ఇతర కావ్య పురాణాల కంటే ఎక్కువగా ప్రసిద్ధిమై జన సామాన్యులలోకి ప్రవేశించి వారి హృదయాల్లో సుస్థిర స్థానం దక్కించుకోవడానికి కారణం పోతన ధారాశుద్ధి, భక్తితతర్పరత. అందుకనే కరుణ శ్రీగారు.

"అచ్చపుజుంటి తేనియలనైందవబింబ సుధారసాలగో
ర్వెచ్చని పాలమీగడల, విచ్చిన కన్నెగులాబి మొగ్గలన్
మచ్చరికించు నీమధురమంజుల మోహనముగ్ధశైలి నీ

వెచ్చటనేర్చినావు సుకవీ! సుకుమార కళానిది."

(ఆం.మహా.భాగ - 1-33).

పంచదార పాకంలో పరమ ఆధ్యాత్మికతత్వాన్ని, భక్తి సర్వస్వాన్ని పండించిన హాలికుడు పోతన. అచ్చమైన పుట్టతేనే, చంద్రబింబము నుండి స్రవించే అమృతరసం, గోరువెచ్చని పాలమీగడలవంటిది పోతన శైలిగా కరుణశ్రీ గారు అభివర్ణించిరి.

**పోతన భాగవతం – శృంగార రస విశేషాలు :**

పోతన తన భాగవతంలో భక్తి శృంగారాలను మేళ వించి పరమార్థమును సాధించెను. దీని లక్ష్యం జీవ బ్రహ్మైక్యం అంటే జీవాత్మ పరమాత్మను చేరుకొనుట. కర్మ బద్ధుడైన జీవుడు జననాంతవాసన అనే బలము చేత సత్సాంగత్యాది నిమిత్తములను పురుష్కరించుకొని అపాకృత పురుషాలింగనం కొరకు అంటే, ఈశ్వర శృంగా రమున కై తహతహలాడు, గోపికాది మహాభాగవత భక్తులలో ఎవరి చరిత్ర పరామర్శించినా ఈ తహతహ పాటు స్పష్టంగా కనపడును. భక్తులు తమ జీవిత పర మార్థం కొరకు భగవదైక్యము సాధించుటకు సాధనముగా భగవదారాధనను (భక్తిని) వాడెదరు. ఆ భక్తి చిత్తైక ఏకాగ్రతచే సాధ్యమౌతుంది. భక్తి అనగా క్షణమాత్రమైనను భగవద్వియోగమును సహింపరాని తనం. అది లౌకికంగా పరిశీలించినచో ప్రియుడు, ప్రేయసిల వియోగం. ఇది భౌతికం. అది అభౌతికం. ఇది క్షుత్పిపాసా, దేహ సంబంధ మైన వ్యాపారాలతో వేగిపోతూ ఎడబాటును భరించ లేనిదిగా ఉండును. అది ఇట్టి లౌకికమైన క్షుద్ర ప్రతిబంధాలతో సంబంధములేనిదై నిరంతర బ్రహ్మానంద ధారలతో కూడి సమస్తము తనలో అంతర్భవించుకొని సంసార నాటకమునకు తెరదించి తానే శాశ్వతముగా శేషించును.

మానవులకు సుఖం కలుగుచేయు మార్గాలను మతములందురు. మతాల్లో వైదికం, అవైదికం అని రెండు ప్రధానభేదాలు. వేదాన్ని ప్రమాణంగా స్వీకరించే శైవవైష్ణవాదులు వైదికం. వేదాలను తిరస్కరించే జైన బౌద్ధ మతాలు అవైదికాలు. వైదికమతంలో వైష్ణవులు వైకుంఠ నారాయణుడైన విష్ణువును దైవంగా మోక్ష ప్రదాతగా అంగీకరిస్తారు. కుంఠమనగా ఫలసాధనలో మొక్క పోవునది, వెనుదీయునది వ్యర్థమైనది అని అర్థం. వికుంఠ మనగా అట్లుకానిదని అర్థం. వికుంఠమునకు రూపాం తరం వైకుంఠం అందలి దేవుడు విష్ణువు. అతడు సర్వాంతర్యామి, మోక్షప్రదాత. ముక్తిని ప్రసాదించేవాడు కాబట్టి ముకుందుడు. అట్టి గోవిందుని దర్శించి, ఆపరమాత్మలో ఐక్యమునకు భక్తిసాధనం. భక్తి భగ వంతుడిపై గల ప్రగాఢ ప్రేమ. ఇక్కడ భగవంతుడొక్కడే పురుషుడు. భక్తులు భౌతికముగ స్త్రీలైన, పురుషులైన ఆధ్యాత్మికంగా స్త్రీలుగా పరిగణించబడుదురు. భక్తిని వైష్ణవ సంప్రదాయం ఏకాంత సేవగా (భక్తిగా) పేర్కొన్నది. అట్టి ఏకాంత భక్తితో నానావిధాలుగా భక్తుడు విష్ణువును ప్రార్థించును. ఈ విధంగా విష్ణువుకి భక్తునికి అభేదం, ఐక్యం-సామ్యం చెప్పబడింది. ఈ అభేదమే శృంగారంలో స్త్రీ పురుష సంయోగ రూపముగ సాధించబడినది. పోతన భాగవతంలో చెప్పబడిన ఎట్టి భక్తితత్వాన్ని పరిశీలించిన అచ్చట భక్తికి సంకేతమాత్రంగా శృంగారం దర్శనమిస్తుంది. ఇక్కడి శృంగారమంటే క్షణికమైన, దైహికమైన, ఉద్రేక భరితమైన, పాశవికమైన దు:ఖమిశ్రమమైన భౌతిక సంయోగం కాదు. అది శాశ్వతమైన అపాకృతమైన దు:ఖ రహితమై, ప్రశాంతమైన, దివ్యమైన జీవేశ్వరైక్యం. లక్ష్మీ నారాయణాదులను వర్ణించినపుడు అట్టి అలౌకిక శృంగ రాన్నే పోతన అనుసరించెను.

"మందారవనాంతరామృత సర: ప్రాంతేందుకాంతోప లోత్పల పర్యంక రమావినోది" (ఆం.మహా.భాగ - 8-95). శృంగార ప్రియ విష్ణు: అని సూక్తి. ఇందులో రమది జీవతత్త్వం నారాయణుడిది ఆత్మతత్త్వం. శృంగారం ఎక్కడ చెప్పిన అది ఇరువురి ఐక్యము. అది జీవాత్మ పరమాత్మలది. భక్తుడు చేయవలసింది ఇతర వ్యాపకాలు విడిచి సర్వశక్తులు భగవంతునిపై కేంద్రీకరించడం.

"సర్వ ధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణం వ్రజ.
అహంత్వా సర్వపాపేభ్యో మోక్షమిష్యామి

(గీతా 18-66)[1].

భగవంతుని భక్తుడు నిష్ఠతో సేవిస్తే భగవంతుడు భక్తునికి మోక్షాన్ని ప్రసాదిస్తాడు అని భగవద్గీత వచనం.

పోతన భాగవతంలో శృంగారము భక్తి సమ్మిళితమైన ఉన్నది. ఇక్కడ శృంగారం అలౌకికమైనది అది భక్తియే అని అర్థం. శృంగార రస విషయంలో ఆలంకారికులకు విభిన్న అభిప్రాయాలు కలవు.

"రసోభిమానో అహంకారం శృంగార ఇతిగీయతే[2]
భోజుడు - సరస్వతీకంఠాభరణము.

భోజుని మతంలో శృంగారానికి అభిమానరసం, అహంకారసమమని నామాంతరాలు.

"శృంగార ఏవమధుర: పర: ప్రహ్లాదనోరస:
తన్మయం కావ్యమాశ్రిత్య మాధుర్యం ప్రతితిష్ఠతి"[3].
ఆనంద వర్ధనుడు, ధవన్యాలోకం.

"లోకోత్తర నాయకాశ్రియత్వేన శృంగారస్య పరిపోషాతిశయ:"ప్రతాపరుద్ర యశోభూషణం విద్యానాధుడు[4].

"శృంగార హాస్యకరుణ రౌద్రవీర భయానకా:
భీభత్సాద్భుత సంజ్ఞాచేత్యష్టౌ నాట్యేరసా: సృతా:
భరతుడు-నాట్యశాస్త్రం[5].

నవరసాలలో శృంగారం ఒకరసమని భరతుని అభిప్రాయం ఈ విధంగా శృంగారరసం గూర్చి ఆలంకారకులు భిన్నఅభిప్రాయాలు వ్యక్తీకరించిరి.

పోతన లోకంలో భక్త కవిగా స్తుతించబడినా భాగవత రచనలో ప్రగాఢమైన శృంగారభావుకత కన్పిస్తుంది.

అదే పోతన శృంగారానికి జీవనాడి.

"విరహాన్ని శిఖలతో వెడలు నిట్టూర్పుల
ముమ్మరంబులుగంది మోవులెండ
గన్నుల వెడలెడి కజ్జలధారలు
కుచకుంకుమంబుల గ్రొచ్చిపాఱ
జెక్కుల జేర్చిన చేతుల వేడిమి
మోమదమ్ముల మేలి మురువుడింద
బొరిబొరిబుంఖానుపుంఖంబులైతాకు
మదను కోలల ధైర్య మహిమలెడల
దు:ఖభరమున మాటలు తొట్రుపడగ
బియములాడనిబ్రియుజూచిబెగ్గడిల్లి
చరణయులు నేల వ్రాయుచు సంభ్రమమున
కాంతలెల్లను వగలనాక్రాంతలగుచు"
(ఆం.మహా.భాగ - 10-983)

గోపికలది కృష్ణుని వేణగాన సంబంధమైన, సాక్షాద్దర్శన సంబంధమైన అయోగ శృంగారమిది. ఇందులో గోపికా, కృష్ణులు పరస్పర సన్నిహితులైనా శ్రవణ అయోగము వలన కల్గిన చింతాసంభ్రమ వ్రీడ్యాదివ్యభిచారి భావాల వలన గోపికల్లో విరహవిజృంభ కలిగింది. తమ సర్వాంగాలు కృష్ణ సమర్పణనే కోరుతున్నవి. తమ మనస్సులను కృష్ణుడు అంతగా ఎందుకు దోంగిలించాలని గోపికలు ప్రశ్నిస్తారు. ఆ విధంగా కృష్ణ శృంగారలీలా వైశిష్ట్యాన్ని తమ నిస్సహాయతను గోపికలు నిరూపించుకున్నారు. తమను కాదనడం మగపోడిమికాదని పరుషోక్తులాడారు. మన్మధ భాణాలతో కృష్ణనకు దాసులమైనామని దీనులై విన్నవించుకున్నారు.

"ప్రాణేశ! నీ మంజు భాషలు వినలేని
కర్ణరంధ్రంబుల కలిమియేల?
పురుషరత్నమ! నీవుభోగింపగాలేని
తనుల తవలని సౌందర్యమేల?
భువనమోహన! నిన్ను బొడగానగా లేని
చక్షురింద్రియముల సత్త్వమేల?
దయిత! నీయధరామృతంబానగాలేని
జిహ్వాకు ఫలరస సిద్ధియేల?
నీరజాతనయన! నీవనమాలికా
గంధమబ్బలేని ఘ్రాణమేల?
ధన్యచరిత! నీకు దాస్యంబుసేయని
జన్మమేల? యెన్నిజన్మములకు"
(ఆం.మహా.భాగ - 10-1708)

రుక్మిణీ కళ్యాంలో రుక్మిణి తన మనోరూప సందేశాన్ని బ్రాహ్మణుని ద్వార కృష్ణునకు పంపుతుంది. రుక్మిణిలోని సర్వేంద్రియాలు కృష్ణ సమాగానికి విరహవ్యథ చెందుతున్నవి. ఈ భావాలు రుక్మిణిని సర్వోత్తమ ప్రేమమూర్తిగా తీర్చిదిద్దెను. కళ్యాణాత్మకమైన ఈ రుక్మిణి కళ్యాణంలో

శృంగారం అంగిరసం. వీరం అంగరసం. ఇది ప్రధానంగా అయోగ శృంగారభరితం.

"తను మున్నంగజకేళిగోరిన లతాతన్విన్ రతిక్రీడలం
దనుపమగోరిజనార్థనుండరిగె రత్న స్వర్ణ మాల్యానులే
పన భూషాంబర ధూపదీప పరిదీప్తంబై మనోజప్రదీ
వనమైయున్న తదీయగేహమునకుం బంచేషు
బంచేష్టుడై
కాముశరము బోలె కమలారికళవోలె
మెలగియాడ నేర్చుమెఱుగువోలె
అఖిల భువన మోహినీదేవతయుబోలె
జెలువుమెఱిసియున్న చెలువగనియె"

(అం.మహా.భాగ - 10-1486).

కుబ్జ, కృష్ణుల శృంగారం సంపూర్ణమైనది. అది కామ శాస్త్ర సమ్మాతమైన సంభోగ శృంగార ఘట్టం. కుబ్జ సర్వ మాంగళిక ద్రవ్యాలతో తన గృహాన్ని సర్వాలంకృతం చేసు కున్నది. మత్తు గొలిపే పరిమళాలు గృహమంతా జల్లు కున్నది. అవి ఆమె మనోధర్మ్యాన్ని బోధిస్తాయి. అవే కృష్ణుని ఉద్దీపనాలు. ఇంటికి తగ్గ ఇంతి కుబ్జ. ఇంటిలోని పరిమళాలకు ప్రతిరూపం ఆమె.

"తను బాసియొక్కింత తడవైన నిటమీద
నేలపై మేనులు నిలువమనుము
నేలపై మేనులు నిలువక యటమున్న
ధైర్యబులొక్కట దలగుననుము
ధైర్యంబులొక్కట దలగిన పిమ్మట
జిత్తంబులిక్కడ జిక్కవనుము
చిత్తంబులిక్కడ జిక్కకవచ్చిన
బ్రాణంబులుండక పాయుననుము
ప్రాణములు పోవ మఱివచ్చి ప్రాణవిభుడు
ప్రాణిరక్షకుడగు తన్ను బ్రాణులెల్ల
జేరి దూరంగ మఱి యేమి సేయువాడు?
వేగవిన్నపమొనరింపవే మహాత్మా!"

(అం.మహా.భాగ - 10-1478)

గోపికల పున:సందేశం సేందేశ కావ్యం వంటిది. ఉద్ధవుడితో గోపికలు తమ విరహవేదన వెళ్లబుచ్చు కోవడం, గత స్మృతులను గుర్తుచేసుకోవడం, కృష్ణునితో రతి క్రీడావిశేషాలు ఉద్ధవుడికి చెప్పడం, ఇవన్నీ రస రమ్యాలు. కృష్ణునితో శృంగారానుభవాన్ని పొందిన గోపికల వియోగవేదన, విరహభారాన్ని పోతన అద్భుతంగా ఆవిష్కరించెను ఇది వియోగ శృంగార భావన.

"మామావలువలు ముట్టకు
మామా! కొని పోకు పోకు మన్నింపు తగన్
మా మానమేల కొనియెద
మా మానసహరణ మేల? మానము కృష్ణా"

(అం.మహా.భాగ - 10-818)

ఇది వాచిక శృంగారం. ఈ వాచిక శృంగారం భావ గర్భితం. ప్రేయసీ-ప్రియులు రహస్యంగా హృదయాలలో దాచిన సంవేదనాన్ని వాచికంగా స్పష్టం చేయును. అట్టి సంవేదనం ఇందులో మధురమైనది. గోపికా వస్త్రా పహరణ ఘట్టంలో వాచిక శృంగారం కలదు. ఆరంభం నుండి గోపికల హృద సంవేదనలోని ముఖ్యాంశం కృష్ణుడు తమకు చేతికి చిక్కాలని "తెలుగుదేశంలో మామా బావా వరసలు ఎంతో చొరవా, తీపీ కలవిగా ఇప్పటికీ అలాగే ఉన్నై, శృంగారానికి ఆలంబనమైనవి"[6]. మానం, మాన సహరణం, మామా శబ్దాలు హృదయాహ్లదమైన కామప్రాసంగిక శబ్దాలు

"కొంటివిమాహృదయంబులు
కొంటివి మానము లజ్జ గొంటివి వలువల్
గొంటివిక నెట్లుచేసెదో?
కొంటెవుగద! నిన్ను నెఱిగి కొంటిమి కృష్ణా!"

(అం.మహా.భాగ - 10-820)

ఇక్కడకృష్ణుడు గోపికా హృదయాపహారి. కొంటె తనం పదాలు శృంగార సంకేతాలుగా ప్రచారం ఉన్నది. ఏ రీతిగా ఏ శృంగార లీలా విహారాలు ఆ కృష్ణుడు విహరింప చేస్తాడోనని గోపికల ఎదురుతెన్నులు.

"వచ్చెదము నీవు పిల్చిన
నిచ్చెదయేమైనగాని యెటుచొరుమనినం
జొచ్చెదమునేడు వస్త్రము
లిచ్చిమముం గరుణతోడ నేలుము కృష్ణా!"

(అం.మహా.భాగ - 10-828)

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

ఇందులో శృంగారం లాస్యము చేస్తున్నది. గోపికల బ్రతిమిలాటలు, భంగపాటులు అన్ని శృంగార వాచకాలే. కృష్ణుడు రుక్మిణి పడకటింటికి చేరినపుడు రుక్మిణి స్వరూప వర్ణన ఆంగిక శృంగారం సూచకం. వారి సరససల్లోపాలకు అదే నేపథ్యం.

"కుచకుంభముల మీది కుంకుముతో రాయు
హారంబులరుణంబులగుచు మెఱయ
గరపల్లవము సాచి కదలింపనంగుళీ
యక కంకణ ప్రభలావరింప
గదలిన బహురత్న కలిత నూపురముల
గంభీర నినదంబు గడలుకొనగ
గాంచన మణి కర్ణికా మయూఖంబులు
గండపాలికలపై గంతులిడగ
గురులు నర్తింపబయ్యెద కొంగుతూల
బోటిచేనున్న చామరబుచ్చు కొనుచు
జీవితేశ్వరు రుక్మిణి చేరనరిగి
వేడ్కలిగురొత్త మెల్లన వీవదొణగె"

ఇలాంటి నేపథ్యం ఆంగిక శృంగారం. నాయికా నాయకల సంభోగ శృంగారానికి ఉద్దీపనం కలిగిస్తుంది. ఆంగిక శృంగారానికి నేపథ్యం శృంగారమని ఆలంకారకుల మతం. మంచి వస్త్రం, అంగరాగం, ఆభరణాలు పుష్పాలు మొదలైన వాటితో (నాయిక) అలంకరించబడి యౌవ్వన సంపదతో కూడి దేహాన్ని కలిగి ఉండడం ఆంగిక శృంగార మని చెప్పబడింది.

"చెలువ యొక్కతె చెక్కుజెక్కుతో మోపిన వెట్టె
విభుడు తాంబూల చర్వితము
నాడుచు నొకలేమ యలసిన బ్రాణేశు
డున్నతదో:స్తంభమూతసేసె
జెమరించి యొక భామ చేరిన గడగోర
జతురుడు కుచఘర్మ జలమువాపె
నలకంబు లొకయింతి కలిక చిత్రక రేఖ
నంటినబ్రియుడు పాయంగ దువ్వె
బడతి యొకతె పాడిపాడిడస్సినయధ
రామృతమున నాధుడాదరించె
హర మొక్క సతికి నంసావృతంబైన
గాంతుడురయు జేర్చి కౌగిలించె"

(ఆం.మహా.భాగ - 10-1093)

ఇక్కడ చెప్పబడిన గోపికా కృష్ణులది సంపన్న శృంగారము. ఇది ప్రతిభాహార రమణీయ దృశ్యం. ప్రతి పదం మనోహర ప్రణయ రహస్యం. ఇందులో గోపికల భావప్రాప్తి గోచరిస్తుంది. రాసక్రీడల్లో అనేక శృంగార, శృంగాటకాలు గలవు. అందులో "పోతన అంత:కరణమున ప్రత్యక్షమైన రాసక్రీడావైభవమే తెనుగున కలకండలచ్చులు పోసినట్లు వెలసినది. అపరోక్షమైన వారి యనుభవము సర్వేంద్రియ సంతర్పణముగావించినది"[7].

"పరుజూచున్ వరుజూచు నొంపనలరింపన్ రోషరాగోదయా
విరత భ్రుకుటి మందహాసములతో వీరము శృంగారమున్
జరగన్ గన్నులకెంపు సొంపు బరగన్ జండాస్త్ర సందోహమున్
సరసాలోక సమూహమున్ నెఱపుచున్ జంద్రాస్య హేలాగతిన్"

(ఆం.మహా.భాగ -10-178)

ఇందులో నాయికయైన సత్యభామ ప్రతినాయకునకు చండాస్యగాను, నాయకునికి చంద్రాస్యగాను పోతన వర్ణించెను. సత్యభామ ద్వారా వీర, శృంగార రసాలు పోతన అందించెను.

"రాకేందు బింబమైరవి బింబమైయొప్పు
నీరజాతేక్షణ నెమ్మొగంబు
కందర్ప కేతువై ఘనధూమకేతువై
యలరు బూబోణి చేలాంచలంబు
భావజుపరిధి యై ప్రళయార్కు పరిధియై
మెఱయు నాకృష్ణుయై మెలతచాప
మమృత ప్రవాహమై యనల సందోహమై
తన రారు నింతి సందర్శనంబు
హర్షదాయియై మహారోషదాయియై
పరగు ముద్దురాలి, బాణవృష్టి

హరికి నరికి జూడడనందండ శృంగార
వీర రసములోలి విస్తరిల్ల"

(అం.మహా.భాగ - 10-183).

సత్యభామ తన వాచిక, ఆంగిక, ఆహార్యాలతో ఒకేసారి నాయక ప్రతినాయకులకు శృంగార వీర రసాలను ప్రదర్శించింది. "ఏక సమయమునేక పాత్ర యందలి ఆంగిక, వాచిక వైఖరులలో రసద్వయానుభము కలిగించుట అత్యద్భుత పాత్ర చిత్రణము. అందుకు సిద్ధ హస్తుడైన పోతన సమగ్రమగు శృంగార వీరమూర్తిని తెలుగు సాహిత్యమున నిలిపినాడు"[8].

"ఆంధ్ర సాహిత్యంలో కృష్ణ శృంగారంలో సత్యభామ విశిష్ట కేంద్రమని అందులో కళ్యాణ కథ కన్న శృంగార మాధుర్య మెక్కువ ప్రతీయమైందనీ ధారావారి భావన"[9].

మానవ నేత్రానికి కనపడని పరతత్త్వాన్ని భక్తులు మనో నేత్రంతో దర్శిస్తారు. భగవత్ తత్త్వము రెండు విధాలు. (1) సాకారం (2) నిరాకారం. సాకారమంటే భగవంతునికి ఒక రూపాన్ని కల్పించి ఆరాధించడం. ఏ గుణం, ఆకారం, పేరులేని పరమాత్మను ఆరాధించడం నిరాకారం. సాకారం సగుణ బ్రహ్మోపాసన. నిరాకారం నిర్గుణ బ్రహ్మోపాసన, భాగవతంలో పరమాత్మతత్త్వాన్ని భక్తులు శృంగార రసభావనతో ఆరాధించారు. పై విధంగా పోతన అత్యద్భుతంగా తన భాగవతంలో శృంగార రసపోషణ చేసి తెలుగు భాగవత భక్తుల మదిలో కొలువై ఉన్నాడు.

**పాదసూచికలు :**

1. భగవద్గీత.
2. సరస్వతీ కంఠాభరణం - భోజుడు, పుట.551.
3. ధ్వన్యాలోకం ఆనంద వర్ధనుడు, ద్వితియ (7-16).
4. ప్రతాపరుద్ర యశోభూషణం విధ్యానాథుడు, పుట 162.
5. నాట్యశాస్త్రం, భరతుడు-ఎ×, పుట 1627.
6. పోతన శృంగారం, పుట 200.
7. పోతన భాగవత నీరాజనం, పుట 153.
8. ఆంధ్ర భాగవత విమర్శనము, పుట 260.
9. ఆంధ్ర వాఙ్మయము కృష్ణకథ, పుట 219.

**ఆధార గ్రంథాలు :**

1. ఆంధ్ర మహా భాగవతం - బమ్మెర పోతన.
2. ఆంధ్ర భాగవత విమర్శనము - డా॥ప్రసాదరాయ, కులపతి.
3. ఆంధ్ర మహాభాగవతోపన్యాసాలు - పుట్టపర్తి నారాయణాచార్యులు
4. ధ్వన్యాలోకం - ఆనందవర్ధనుడు
5. భాగవతానుశీలం - ధూళిపాళ శ్రీరామమూర్తి
6. ఆంధ్ర వాఙ్మయం కృష్ణ కథ - డా॥ధారా రామనాథశాస్త్రి
7. పోతన భాగవత నీరాజనం - టి.టి.డి. ప్రచురణ
8. భాగవత రహస్యం - ఎక్కిరాల కృష్ణమాచార్యులు

★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# అనువాదం ఆవశ్యకత - స్వరూప స్వభావాలు - రకాలు



- డా॥. డి. జ్యోతి

సహాయ ఆచార్యులు, ప్రసారంగ (పబ్లికేషన్స్), ద్రవిడియన్ యూనివర్శిటీ, కుప్పం, చిత్తూరు జిల్లా. ఆంధ్రప్రదేశ్.

**పరిచయం :**

ప్రపంచంలో చాలా భాషలున్నాయి. మనిషి తాను పుట్టి పెరిగిన సమాజంలోని భాషనే కాకుండా, మరికొన్ని భాషలను కూడా నేర్చుకోవలసిన అవసరం నేడు ఏర్పడింది. అనువాదంతో ఒక భాషలోని ఆలోచనలను, భావాలను, మరొక భాషలో వెల్లడించగల నేర్పు మనిషికి సాధ్యమౌతుంది. అనువాదం సాంస్కృతిక, వైజ్ఞానిక వినిమయ సాధనం. తెలుగు సాహిత్యం కూడా అనువాదంతోనే మొదలైందని చెప్పవచ్చును. కవిత్రయం మొదలుకొని శ్రీనాధుడు, పోతన మొదలైనవారు సంస్కృత కావ్యాలను ఆంధ్రీకరించారు.

**అనువాదం - నిర్వచనం :**

ఒక భాషలోని సమాచారాన్ని మరొక భాషలో ప్రకటించే పద్ధతినే అనువాదమని, తర్జుమా అని అంటారు. ఏ భాషలోని భావాలను అనువాదం చెయ్యాలయనుకుంటున్నామో ఆ భాషని మూలభాష అంటారు. ఏ భాషలోకి అనువాదం చెయ్యాలనుకుంటున్నామో అది లక్ష్యభాష అంటారు అనువాదమంటే మూలభాషలోని సమాచారాన్ని లక్ష్య భాషలో వెల్లడించడమన్న మాట.

'వద్' అను ధాతువునకు 'అను' అనే ఉపసర్గ చేరడం వలన అనువాదం అనే పదం ఏర్పడుతుంది. దీనికి 'మరలా చెప్పడం' అనే అర్థాన్నిచ్చాయి. ఆంగ్లంలో దీనిని Translation అంటారు.

"జె.సి. క్యాట్ ఫర్డ్" మాటల్లో అనువాదమంటే "The replacement of Textual material in one language (SL) by the equivalent of textual material in another language" (ఒక భాషలో ఉన్న విషయ పాఠాన్ని మరో భాషలోకి సమానార్థక పాఠంగా మార్చే ప్రక్రియ.

**అనువాద స్వరూప స్వభావాలు :**

తెలుగు సాహిత్యంలో అనువాదం ఈనాటిది కాదు. వాస్తవంగా చెప్పాలంటే తెలుగు లిఖిత సాహిత్యంలో మహాభారతానువాదం మనం గమనించవచ్చు. వైదికమత వైశిష్ట్యాన్ని తెలుగు ప్రజలకు తెలపడానికి నన్నయ, తిక్కన, ఎర్రనాదులు మహాభారతాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించారు. ఒక భాషలోని సంస్కృతి, శాస్త్ర విజ్ఞానమును వేరొక భాషలోకి అందించడానికి ఏకైక సాధనం అనువాదం మాత్రమే. అనువాదంలో మనం దుబాసి అనే మాటను వింటుంటాము.

దుబాసి అనే మాట సంస్కృత భాష నుంచి వచ్చింది. దీని మూలరూపం ద్విభాషి. ద్విభాషి అంటే రెండు భాషలు మాట్లాడగలిగేవాడని అర్థం. ఉదాహరణకు ఇంగ్లీషు మాత్రమే మాట్లాడాలనుకుంటే వారిరువురి మధ్యరెండు

భాషలూ తెలిసిన వ్యక్తి అవసరం ఉంది. ఆ వ్యక్తి రెండు భాషల్లోను అటూ ఇటూ సమాచార వినిమయానికి తోడ్పడతాడు. ఈ విధానాన్ని దుబాసించడం అని, ఆ వ్యక్తిని దుబాసి అని అంటారు.

**అనువాదం – ఆవశ్యకత :**

ఆది నుండి అనువాదాలుండటాన్ని బట్టి అనువాదాల ప్రాముఖ్యతను గుర్తించవచ్చు. ప్రపంచంలోని భిన్న మాతాల, జాతుల సంస్కృతుల్ని, శాస్త్ర విషయాల్ని తెలుసుకోవటానికి అనువాదం తప్పనిసరైంది. ప్రజలు తమ సాహిత్యాన్ని, శాస్త్రాల్ని తమ భాషల్లోనే రాసుకోవటం, ప్రపంచంలో అనేక భాషలుండటం వలన ప్రపంచంలోని వివిధ రకాల భాషా సమాజాల మధ్య విజ్ఞాన ప్రసార అవరోధాలు యేర్పడ్డాయి. దీనికి పరిష్కారంగా అనువాదానికి ప్రాముఖ్యం ఏర్పడింది. ఏ భాష పరిపుష్టిని కలిగి ఉండదు. ఏ సంస్కృతి, సాహిత్యం గొప్పది కాదు. కాబట్టి ఇతర భాషలపై ఆధారపడక తప్పదు. ఒక భాష నుడి మరో భాషలోకి విజ్ఞానం రావాలంటే అనువాదం తప్పని సరి. భాష సంపూర్ణతను పొందటానికి అనువాదాలు ఖచ్చితంగా ఉండాల్సిందే.

**ఉదా :**

సంస్కృతం నుండి ఇన్ని వాక్యాలు, శాస్త్రాలు తెలుగులోకి అనువదించడకుండా ఉంది ఉండే తెలుగు సాహిత్యం ఇంతగా అభివృద్ధి చెందేది కాదు. అదేవిధంగా ఈ రోజు ఆంగ్లం నుండి శాస్త్రాలు గణితాది విషయాలు అనువదించకుండా ఉండి ఉంటే మనం ఎంతో వెనుకబడి ఉండేవాళ్ళం. ప్రపంచ భాషగా చెప్పబడే ఆంగ్లంలోకి ఎన్ని గ్రీకు, లాటిన్ సంస్కృతులకి, సాహిత్యాలకి సంబంధించిన గ్రంథాలు అనువదించబడ్డాయో లెక్కతేలటం లేదు. సంస్కృతం నుండి తెలుగులోకి ఎన్ని గ్రంథాలు అనువదించబడ్డాయో అదే సంఖ్యలో ఆంగ్లంలోకి వెళ్లాయి. ఇదంతా అనువాదానికుండే ప్రాముఖ్యతను తెలుపుతుంది.

తెలుగులో ఆధునిక కాలంలో వచ్చిన సాహిత్య విప్లవాలకి కారణం అనువాదాలే. భావ కవితా రూపం, నవల, నాటిక మొదలైనవి ఆంగ్ల భాషా ప్రభావం వల్లే వచ్చాయనటం నిర్వివాదం. ప్రతి దేశం సాంకేతికంగా అభివృద్ధి చెందే అవకాశం లేదు కేవలం అభివృద్ధి చెందిన దేశాలే శాస్త్రాభివృద్ధిని పొంది ఉంటాయి. అటు వంటప్పుడు బడుగు దేశాలు సాంకేతిక విషయాల్ని తెలుసుకోవాల్సిన అవసరముంది. కాబట్టి అనువాదం అవసరమైంది.

ఏ భాషలో ఎక్కువగా శాస్త్రాలు, సాహిత్యం అభివృద్ధి చెందుతాయో ఆ భాషను మిగిలిన ప్రజలు నేర్చుకుంటే ఈ అనువాదం బెడద తప్పిపోతుందని అనువాదాన్ని దూషించిన పండితోత్తములు లేకపోలేదు. అలా చేస్తే సమస్య తీరిపోతుంది. కాని, అలా చేయటానికి ఏ భాషలో ఎప్పుడు శాస్త్రాలు, సాహిత్యం అభివృద్ధి చెందు తుందని నిక్కచ్చిగా చెప్పగలం? ఒకప్పుడు సంస్కృత సాహిత్యం గొప్పదని అందరూ ఆ భాషని నేర్చు కున్నారు. ఇప్పుడు ఆంగ్లం గొప్పదైపోయింది. మళ్లీ ఇప్పుడు ఆంగ్లాన్ని నేర్చుకోవాల్సి వస్తుంది. రేపు మరో భాష గొప్పదైతే? మరో విషయమేమిటంటే ఇతర భాషల్లో ఉండే విషయాల్ని తెలుసుకోవాలంటే అందరూ ఆ భాషల్ని నేర్చుకోవాలి. అంటే ప్రపంచంలో అందరికీ అన్ని భాషలు రావాలి. ప్రపంచంలో అందరూ చదువుకున్న వారుకాదు కదా! అటువంటప్పుడు అందూ అన్ని భాషల్ని నేర్చుకోవడమనేది కల్లోని మాట. ఎవరో కొందరు అన్ని భాషల్ని నేర్చుకొని ఆ భాషల్లోని శాస్త్ర సాహిత్యాన్ని అనువదిస్తే మిగిలిన ప్రజలు దాన్ని తెలుసుకోటానికి వీలవుతుంది. కాబట్టే అనువాదానికి అంత ప్రాముఖ్యం ఏర్పడింది.

ఇప్పుడు అనువాదం ఎంత ఉన్నతస్తాయిలో ఉందో చెప్పటానికి ఒక ఉదాహరణ... రష్యన్ భాషలోని సాహిత్య, శాస్త్ర విషయాల్ని ఆంగ్లంలోకి, దాన్నుంచి ప్రపంచంలోని అన్ని భాషల్లోకి అనువదిస్తున్నారు. అదే విధంగా అన్ని భాషల్లోని విషయాల్ని రష్యన్లోకి అనువదించటం జరుగుతోంది. అనువాదం అనేది ఒక విప్లవంగా తయారైంది. అందువల్లనే ఆధునిక యుగం అనువాద యుగం అనే సందేహం పండితుల్లో కలుగుతోంది.

**అనువాద నియమాలు :**

అనువాద ప్రక్రియ పట్ల ఆసక్తి ఉన్నవారు తప్పకుండా

కొన్ని నియమాలను అనువాదం చేసేటప్పుడు పాటించాలి. అవి :

1) అనువాదం చేయాలనుకునే వ్యక్తి మూలభాషలోను, లక్ష్య భాషలోనూ, భాషకు సంబంధించి, వ్యాకరణంకు సంబంధించి, సామెతలు, జాతీయాలు, నుడికారాలకు సంబంధించి పూర్తి పరిజ్ఞానం ఉండాలి.
2) అనువాదం చేసేటప్పుడు మూలభాషలోని కొన్ని దోషాలు గమనిస్తే వాటిని యధాతథంగా కాకుండా సరైన వాటిని లక్ష్య భాషలోకి తీసుకురావాలి.
3) మూలభాషలో వున్న పదాలకు అర్థాలను కాకుండా విషయార్థాన్ని గ్రహించి అనువాదం చెయ్యాలి.
4) సాంకేతిక పదాలను అనువాదం చేసేటప్పుడు వాటిని యధాతథంగా అనువాదం చెయ్యవచ్చు. ఉదాహరణకు రేడియో, టెలివిజన్, సినిమా వంటి పదాలను యధాతథంగా అనువాదం చెయ్యవచ్చు.
5) మూలభాషలో విషయం ఎంత సరళంగా చెప్పబడిందో లక్ష్యభాషలోకి కూడా అంతే సరళంగా అనువాదం చెయ్యాలి. అనువాదం పాఠకులకు విషయ అవగాహన కొరకు మాత్రమే కాని, అనువాదకుల పాండిత్య ప్రదర్శనకు కాదని గ్రహించాలి.
6) మూలభాషలోని శైలి విధానాన్ని, రచనా విధానాన్ని యథాతథంగా లక్ష్యభాషలోకి తీసుకురావడానికి అనువాదకుడు ప్రయత్నం చేయాలి.
7) ఒక్కొక్కసారి మూలభాషలోని కొని& పదాలు లక్ష్య భాషలలో దొరకకపోవచ్చు. అటువంటి సందర్భంలో భావానికి భంగం వాటిల్లకుండా సమానార్థక పదాలనుపయోగించి అనువాదం చెయ్యాలి.
8) అనువాదకుడు మూలగ్రంథం రచించిన సమయం నాటి సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కలిగివుండాలి. అప్పుడు మాత్రమే విషయాన్ని పరిపూర్ణంగా అర్థం చేసుకొని, సమర్థవంతమైన అనువాదం చెయ్యగలరు.

**అనువాద రకాలు :**

మూలభాషలోని అంశాన్ని లక్ష్యభాషలోకి అనువదించే కొన్ని విధానాలను గురించి పరిచయం చేసుకుందాం.

1. మూలవిధేయానువాదం
2. స్వేచ్ఛానువాదం
3. నుడికారపు అనువాదం
4. యాంత్రిక అనువాదం

**1. మూలవిధేయానువాదం :**

మూలానికి కట్టుబడి చేసే అనువాదాన్ని మూల విధేయానువాదం అంటారు. అంటే మూలభాషలోని ప్రతి అంశాన్ని వున్నది వున్నట్టు అనువదించడం. ఈ అనువాదంలో అనువాదకుడికి స్వేచ్ఛవుండదు. మూల విధేయానువాదంలో ముఖ్యంగా క్రింది లక్షణాలుండాలి.

1. **అనువాదం చదివినా మూలం చదివినట్లే ఉండాలి:** అనువాదకుడు స్వతంత్ర రచయిత కాదు. మూలాన్ని అనువాదం చేస్తున్నాడు. కావున సాధ్యమైనంత వరకు మూల రచయిత భావాలనే అనువాదం చెయ్యాలి.
2. **మూలంలోని రచనా విధానమే కనిపించాలి :** మూల రచయిత వాడిన శైలి విధానాన్నే అనుసరించి అనువాదం చెయ్యాలి.

**ఉదా :**

Hand work is an essential thing. we all need in life. It is impossible to achieve greatness without working hard. In other words, an idle person cannot gain anything if they wish to sit and wait for something else. on the other hand one who keeps working hard Constantly will definitely gain success in life.

(మనందరి జీవితంలో కష్టపడి పనిచేయడమనేది అత్యంత ముఖ్యమైనది. కష్టపడి పనిచేయకుండా గొప్ప స్థానాన్ని సాధించడం అసాధ్యం. వేరొక దాని గురించి ఎదురుచూస్తూ ఈ నిమిషం ఖాళీగా కూర్చుంటే అతను ఏదీ సాధించలేడు. అలా కాకుండా నిరంతరం శ్రమిస్తూ నిలకడగా కష్టపడే వ్యక్తి విజయం తప్పకుండా వరిస్తుంది.

పై అనువాదమును గమనించినట్లయితే మూలంలోని భావ, అర్థం మారకుండా అనువాదం చేయబడింది.

**2. స్వేచ్ఛానువాదం :**

మూలభాషలోని భావాలను లక్ష్యభాషలో స్వతంత్రంగా అనువదించే విధానాన్ని స్వేచ్ఛానువాదం అంటారు. ఈ అనువాద విధానంలో అనువాదకుడు మూలంలోని భావం చెడకుండా తనదైన శైలీలో అనువాదం చేయ వచ్చు. కనుకనే ఈ అనువాద రచన స్వతంత్ర రచనలా అనిపిస్తుంది.

అ) మూలభాషలోని భావాలను లక్ష్యభాషలోకి తీసుకువచ్చేటప్పుడు మక్కికి మక్కి అనువాదం చేయనవసరం లేదు. లక్ష్యభాషలో తగిన పదబంధా లను సందర్భానుసారం అందించవచ్చు.

ఆ) లక్ష్యభాష నుడికారానికి సహజమైన రీతిలోచెప్పే స్వేచ్ఛ ఈ అనువాదంలో ఉంటుంది.

ఇ) అనువాదకుడు లక్ష్యభాషకు అనుగుణమైన శైలిలో అనువాదం చేయవచ్చు.

ఈ) మూలం ఏ కాలానికి చెందినదో ఆ కాలం నాటి రచనలాగానే అనువాద రచన ఉండాలి.

ఉ) లక్ష్యభాషకు అనుగుణంగా పాత్రల పేర్లు, ఊర్లపేర్లు, నుడికారాలు మార్చవచ్చు.

**ఉదా :**

అ) నన్నయ ఆంధ్ర మహాభారత ఆంధ్రీకరణ విధానం చాలా వరకూ స్వేచ్ఛానువాదమే.

ఆ) రష్యన్ నాటక రచయిత 'చెహూవ్' నాటకం ఇంగ్లీషు అనువాదం 'శ్రీశ్రీ' తెలుగులోనికి అనువదించారు. ఈ నాటకానికి శ్రీశ్రీ "సంపెంగ తోట" అని పేరు మార్చారు. ఇంగ్లీషు మూలంలోని రష్యన్‌పేర్లను తెలుగు పేర్లుగా మార్చారు.

**3. నుడికారపు అనువాదం :**

ఒక భాషలో ఉన్న సామెతలు, జాతీయాలు, నుడి కారాలు ఆ భాషకు మాత్రమే ప్రత్యేకమైనవి. వాటిని వేరొక భాషలోకి అనువాదం చేసేటప్పుడు అనువాదకుడు లక్ష్య భాషలో వాటికి సమానార్థకాలైన జాతీయాలను, సామెత లను, నుడికారాలను వాడాలి.

**ఉదా :**

English : Trust not a broken Staff.

తెలుగు : కుక్కతోక పట్టుకొని గోదావరి ఈది నట్లుంది.

పై అనువాదాలను పరిశీలించినట్లయితే ఇక్కడ పదాల అర్థాల అనువాదం కనిపించదు. మూలభాషలో వాడిన జాతీయాలు, సామెతలు లక్ష్యభాషలో ఏ జాతీయా లతో సరిపోతాయో పోల్చుకొని చేసే అనువాదం పాఠకు లని ఆకర్షిస్తుంది.

**4. యాంత్రిక అనువాదం :**

ప్రస్తుత కాలంలో యాంత్రిక అనువాదం లేదా కంప్యూటరీకరణ అనువాదం అందుబాటులోకి వచ్చింది. కంప్యూటర్ సహాయంతో ఒక భాషలోని విషయాన్ని వేరొక భాషలోకి అనువాదం చెయ్యడం. ఈ పద్ధతి ద్వారా ఎక్కువ పరిమాణంలో ఉన్న విషయాన్ని తక్కువ సమయంలో అనువాదం చేయడం సులభం. కానీ మనిషికి ఉండే స్వాభావిక శక్తి ఉండదు. దానిని కూడా కృత్రిమ మేధస్సు ద్వారా యంత్రాలలో పెంపొందించే ప్రయత్నం జరుగుతుంది. స్థానిక భాషల స్వభావానికి అనుకూలంగా అనువాదం జరిగే అవకాశాలు భవిష్యత్‌లో చూడ గలుగుతాం.

**ఉదా :**

Google Translator etc.,

వ్యాసం పరిమితి దృష్ట్యా కొన్ని అనువాద రకాలనే పరిచయ చేశాను. వీటితో పాటుగా అనేక రకాలైన అనువాద రకాలు ఉన్నాయి.

**ముగింపు :**

ఈ సృష్టిలో మానవున్ని ఇతర జంతువుల నుంచి వేరు చేసే గొప్ప లక్షణం మాట్లాడటం. ఒక మనిషి తన మనస్సు లోని భావాలను ఎదుటి వ్యక్తికి అర్థమయ్యేలా వివరించ డానికి ఉపకరించు సాధనం భాషం. ప్రపంచంలో వున్న భాషలన్నీ నేర్చుకోగలగడం ఎవరికీ సాధ్యమయ్యే పని కాదు. మరి ప్రపంచ జ్ఞానం పొందడం ఎలాగా? అంటే దానికి సమాధానం అనువాదమే. ఒక భాషలో పుట్టిన గొప్ప సాహిత్యం ఇతర భాషల వారికి అందాలన్నా అలాగే మన భాషలో ఉన్న సాహిత్యం ఇతర భాషలకు చెందిన వారు చదివి ఆస్వాదించాలన్నా అవసరమయ్యే సాధనం

అనువాదం. అంతటి ప్రాధాన్యత కలిగిన అనువాద ప్రక్రియ పట్ల మరింత పరిశోధన చేసి, అనువాద ప్రక్రియా సరళతకు, విస్తృతికి సరైన మార్గాలను అన్వేషణ చెయ్య వలసిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆధార గ్రంథాలు :**


1. అనువాద శాస్త్రం - భీమ్ సేన్ నిర్మల్ - తెలుగు అకాడమి.
2. అనువాద సిద్ధాంతాలు - డా॥. ఎస్. అక్కిరెడ్డి, పి. నిర్మలాదేవి, జి. నళినీ.
3. తెలుగు భాషా చరిత్ర - డా॥. వి. సిమ్మన్న.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# తుళునాడు, తెలుగునాడు జానపద రూపాలు - సారూప్య వైరుధ్యాలు



- డా॥. వి. వి. సుబ్బారావు

సహాచార్యులు, తెలుగు శాఖ అధ్యక్షులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ) ఖైరతాబాద్, హైదరాబాద్.

భారతదేశ సాంస్కృతిక వైవిధ్యంలో, దక్షిణ భారతదేశం ఒక విశిష్ట స్థానాన్ని ఆక్రమించింది. ద్రావిడ సంస్కృతికి అలవాలమై తన ప్రత్యేకత నిలుపుకుంటోంది.కర్ణాటకలోని పశ్చిమ తీర ప్రాంతాన్ని ఆవరించి, దక్షిణ కన్నడ, ఉడుపి జిల్లాలు మరియు కేరళలోని కాసర్గోడ్ ప్రాంతం వరకు విస్తరించి ఉన్నది తులనాడు (Tulunadu) ప్రాంతం, దాని ప్రత్యేకమైన భాష (తుళు భాష), ఆచారాలు, మరియు శక్తివంతమైన జానపద కళారూపాలతో ఆ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. బ్యాంకుల పురిటి గడ్డగా అలాగే కన్నడ దేశ విద్యా కేంద్రంగా (educational hub)మరోవైపు ఆధునిక భారతాన గుర్తింపు పొందింది ఈ ప్రాంతం.భారతదేశానికి తూర్పు తీరాన విలసిల్లిన తెలుగు రాష్ట్రాలు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ), వాటి సుదీర్ఘ చరిత్ర, సాహిత్యం, మరియు వైవిధ్యభరితమైన గ్రామీణ, పట్టణ సంస్కృతులతో విలసిల్లుతున్నాయి. ఈ వ్యాసంలో, తులనాడు యొక్క అసాధారణమైన జానపద రూపాలు, క్రీడలను విశ్లేషించి, వాటిని తెలుగు సంస్కృతిలోని జానపద రూపాలతో పోల్చి, వాటి వైరుధ్యాలను విపులంగా పరిశీలిద్దాం.

**దైవారాధన మరియు నృత్య రూపాలు (Spiritual and Dance Forms) :**

తులనాడు సంస్కృతిలో అత్యంత కీలకమైన, వైవిధ్య భరితమైన జానపద రూపాలు ఇవి :

**1. భూత కోల (Bhootha Kola) / దైవారాధన:**

- భూత కోల అనేది కేవలం నృత్య రూపం కాదు, ఇది ఒక ఆచారపూర్వకమైన ప్రదర్శన. స్థానిక గ్రామ దేవతలను లేదా భూతాలను (దైవాలను) ఆహ్వానించి, వారి ద్వారా ప్రజలకు మార్గదర్శకత్వం, రక్షణ కోరడం ఈ ఆచారం యొక్క లక్ష్యం.
- ప్రదర్శకులు (దైవాలు) అద్భుతమైన, భయంకరమైన వేషధారణ, ముఖ అలంకరణ ధరించి, అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు నృత్యం చేస్తారు. ఈ కళారూపం ఆత్మల పట్ల నమ్మకం, వాటికి భౌతిక రూపం ఇచ్చి పూజించే తులనాడు ప్రజల లోతైన ఆధ్యాత్మిక విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.
- తులనాడు సంస్కృతిలో భూత కోల లేదా దైవారాధన అనేది అత్యంత ముఖ్యమైన మరియు శక్తి వంతమైన జానపద రూపం. ఇది కేవలం కళా ప్రదర్శన మాత్రమే కాదు, ఇది ఆ ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక, సామాజిక జీవితాలకు కేంద్ర బిందువు.
- భూత కోల అనేది స్థానిక దైవాలను (వీటిని తుళు భాషలో 'భూతాలు' లేదా 'దైవాలు' అని పిలుస్తారు, ఇవి దుష్ట ఆత్మలు కావు, గ్రామ రక్షక దేవతలు) ఆరాధించే రాత్రిపూట ఆచార నృత్యం.

**సమయం :** ఈ ప్రదర్శనలు సాధారణంగా సాయంత్రం ఆలస్యంగా మొదలై, తెల్లవారుజాము వరకు కొన సాగుతాయి.

**వేదిక :** ఆలయాల ఆవరణలో లేదా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బహిరంగ వేదికల వద్ద జరుగుతాయి.

**లక్ష్యం :** ఈ దైవాలను ఆహ్వానించి, వారిని సంతృప్తి పరచడం ద్వారా గ్రామానికి రక్షణ, సుభిక్షం మరియు న్యాయం అందించాలని కోరడం. దైవం పాత్ర పోషించిన వ్యక్తి ద్వారా ప్రజల సమస్యలకు, తగాదాలకు న్యాయ తీర్పు (Judgment) చెప్పించడం ఈ ఆచారంలో ఒక ముఖ్య భాగం.

**కళాత్మక అంశాలు (Artistic Elements)**

భూత కోల యొక్క ఆకర్షణ, దాని అద్భుతమైన మరియు సంక్లిష్టమైన కళాత్మక అంశాలలో ఉంది:

**వేషధారణ (Costume) :**

దైవం పాత్రధారులు ప్రత్యేకమైన ఆకులు, పువ్వులు, ముదురు రంగు దుస్తులు మరియు బంగారు/వెండి నగలు ధరిస్తారు. వేషధారణ చాలా భారీగా, అలంకరణతో కూడి ఉంటుంది.

**ముఖ వర్ణన (Face Painting) :**

పాత్ర యొక్క స్వభావాన్ని బట్టి ముఖ అలంకరణ (మేకప్) చాలా సంక్లిష్టంగా మరియు భయంకరంగా ఉంటుంది. ఈ ముఖ వర్ణనలు ఆ దైవం యొక్క శక్తిని, ఆగ్రహాన్ని సూచిస్తాయి.

**నృత్యం :**

నృత్యం ఉత్తేజంగా, వేగంగా ఉంటుంది. ఈ ప్రదర్శనలో పాత్రధారి నృత్యం చేస్తూ దైవం శక్తిని తనలోకి ఆహ్వానిస్తాడు. ప్రదర్శన చివరి భాగంలో దైవం ప్రవేశించి ప్రజలతో మాట్లాడుతుంది.

**సంగీతం :**

దీనికి ప్రత్యేకమైన ఢమరుకాలు, డప్పులు మరియు ఇతర స్థానిక వాయిద్యాల సహకారం ఉంటుంది. సంగీతం యొక్క లయ క్రమంగా పెరిగి, దైవం ప్రవేశించే సమయానికి ఉధృతమవుతుంది.

**ప్రదర్శన ఉద్దేశం :**

భూత కోల అనేది ఖచ్చితంగా ఆచారపూర్వకమైనది మరియు మతపరమైన ప్రయోజనం కోసం జరుగుతుంది. తెలుగు రాష్ట్రాల్లోని తోలుబొమ్మలాట, బుర్రకథలు వినోదం, జ్ఞానబోధ మరియు కమ్యూనికేషన్ లక్ష్యంగా జరుగుతాయి.భూత కోల అనేది తులనాడు యొక్క ప్రత్యేకమైన సామాజిక-ఆధ్యాత్మిక చట్రాన్ని సూచిస్తుంది. ఇది దైవం మరియు మనిషి మధ్య ప్రత్యక్ష అనుబంధాన్ని, మరియు మతపరమైన ఆచారాల ద్వారా సామాజిక న్యాయాన్ని అమలు చేసే విధానాన్ని ప్రస్ఫుటం చేస్తుంది.

- తెలుగు ప్రాంతాల్లో భూతకోల కొంత సామ్యశీ బోనాల పండగలో రంగంలో కనిపిస్తుంది. వేష ధారణ, ఆవేశం, నృత్య విన్యాసాలు తిరుపతి గంగమ్మ జాతరలో కనిపిస్తుంది. స్థూలంగా ఈ రెండు సంస్కృతులు భిన్నమైనా, అంతర్లీనంగా వాటి లోని సామ్యాలు భిన్నత్వంలో ఏకత్వాన్ని నినదిస్తు న్నాయి

**2. యక్షగానం (Yakshagana):**

**స్వరూపం :**

యక్షగానం అనేది తులనాడు మరియు కర్ణాటక తీరప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన జానపద నాటక రూపం (Folk Theatre). ఇది నృత్యం, పాటలు, సంభాషణలు మరియు అలంకరణలతో కూడిన రాత్రిపూట ప్రదర్శన.

**విశేషం :**

దీనిలో ముఖ్యంగా పౌరాణిక ఇతివృత్తాలు (మహా భారతం, రామాయణం) ఉంటాయి. యక్షగానంలోని అద్భుతమైన, పొడవైన కిరీటాలు (Headgear) మరియు ముఖ అలంకరణ, శైలి తెలుగు సంస్కృతిలోని కళారూపాల కంటే భిన్నంగా, మరింత స్థూలంగా ఉం టాయి. తెలుగు ప్రాంతంలో యాక్షగానం ప్రదర్శించ బడేది. దక్షిణాంధ్రయుగం యాక్షగానాలకు స్వర్ణ యుగం. తుళునాడులో ఈ 21 శతాబ్దంలో కూడా బహుళంగా ప్రదర్శించబడుతున్నాయి. అదే విధంగా దేవాలయాలు, సాంస్కృతిక ఉత్సవ వేదికలు వీటి ప్రదర్శనకు అవకాశా లను కల్పిస్తున్నాయి. కొడుగు ప్రాంతంలోని యక్షగానానికి

తుళునాటి యక్షగాన ప్రదర్శన సూక్ష్మంగా కొన్ని తేడాలు కలిగి ఉంటుంది.

కర్ణాటకలోని తీర ప్రాంతాల్లో ప్రాచుర్యం పొందిన యక్షగానం, ప్రాంతాన్ని బట్టి కొన్ని మార్పులకు లోనవు తుంది. ప్రధానంగా దక్షిణ కన్నడ (తుళునాడు) మరియు కొడుగు (కూర్గ్) ప్రాంతాలలో ప్రదర్శించే యక్షగానాల మధ్య ఉన్న సూక్ష్మ భేదాలను ఈ క్రింద చూడవచ్చు:

**i) శైలి (Tittu)**

- తుళు యక్షగానం: ఇది ప్రధానంగా 'తెన్కుతిట్టు' (Thenkutittu) శైలిని అనుసరిస్తుంది. ఇందులో నాట్యానికి, తాళానికి (Chande) ఎక్కువ ప్రాధా న్యత ఉంటుంది.
- కొడుగు యక్షగానం: ఇది కూడా 'తెన్కుతిట్టు' శైలికి దగ్గరగా ఉన్నప్పటికీ, ఇందులో కొడుగు స్థానిక సంప్రదాయాలు మరియు కన్నడ యక్షగాన ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

**ii) భాష (Language)**

- **తుళు యక్షగానం** : పేరులోనే ఉన్నట్లుగా, ఇది పూర్తిగా తుళు భాషలోనే సాగుతుంది. ప్రసంగాలు (ఐఝుశ్రీశీస్త్రబవ) మరియు పాటలు తుళులో ఉ ంటాయి.
- **కొడుగు యక్షగానం** : ఇక్కడ ప్రదర్శనలు సాధా రణంగా కన్నడ భాషలో జరుగుతాయి. అయితే, కొన్నిసార్లు స్థానిక 'కొడవ' భాషా ప్రభావం సంభాషణల్లో కనిపిస్తుంది.

**iii) కథాంశాలు (Themes/Prasangas)**

- **తుళు యక్షగానం** : పురాణ గాథలతో పాటు, తుళు నాడుకు చెందిన స్థానిక వీరుల కథలు (ఉదా హరణకు: కోటి-చెన్నయ, అబ్బక్క దేవి) మరియు తుళు సంస్కృతికి చెందిన 'పాడ్దన' (Paddanas) ఆధారంగా ప్రదర్శనలు జరుగుతాయి.పాదన్నను మన తెలుగు 'పదాలు' గా భావించవచ్చు.
- **కొడుగు యక్షగానం** : ఇక్కడ ఎక్కువగా రామాయణ, మహాభారత మరియు భాగవత కథలకే ప్రాధాన్యత ఇస్తారు. కొడుగు చరిత్రకు సంబంధించిన చారిత్రక అంశాలు అప్పుడప్పుడు జోడిస్తారు.

**iv) ఆహార్యం మరియు అలంకరణ (Costumes)**

- **తుళు యక్షగానం** : తెన్కుతిట్టు సంప్రదాయం ప్రకారం కిరీటాలు (Pagade), రంగురంగుల దుస్తులు ఉంటాయి. రాక్షస పాత్రల మేకప్ చాలా క్లిష్టంగా ఉంటుంది.
- **కొడుగు యక్షగానం** : వేషధారణ దాదాపు తుళు యక్షగానాన్ని పోలి ఉన్నప్పటికీ, కొడుగులో కొన్ని పాత్రల విషయంలో స్థానిక 'కొడవ' సంప్రదాయ దుస్తుల ఛాయలు కనిపిస్తాయి. ముఖ్యంగా గృహస్థ పాత్రలు లేదా రాజుల పాత్రల అలంకరణలో స్వల్ప మార్పులు ఉంటాయి.

**v) వాయిద్యాలు (Instruments)**

- రెండు చోట్లా చెండె (Chande), మద్దలె (Maddale) మరియు తాళం ఉపయోగిస్తారు. అయితే, తుళు యక్షగానంలో చెండె వాడకం చాలా వేగంగా, ఆవేశపూరితంగా ఉంటుంది. కొడుగులో కొంత మేర గాత్రానికి, అభినయానికి సమ ప్రాధాన్యత ఇస్తారు.
- నిజానికి ఈ రెండూ "తెన్కుతిట్టు" (దక్షిణ శైలి) కిందకే వస్తాయి. ఉడిపి, కుందాపుర ప్రాంతంలో ఉండే "బడగుతిట్టు" (ఉత్తర శైలి) తో పోలిస్తే, కొడుగు మరియు తుళు యక్షగానాల మధ్య తేడాలు చాలా తక్కువగా ఉంటాయి.

యక్షగానం అనేది కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదు, అది సంగీతం, నృత్యం, సాహిత్యం మరియు వేషధారణల సమ్మేళనం.

**కన్నడ యక్షగానం : తెన్కుతిట్టు, బడగతిట్టు,**

ఈ రెండూ కన్నడ యక్షగానంలోని రెండు కళ్ళు వంటివి. వీటి మధ్య ప్రధాన భేదాలు ఇలా ఉన్నాయి:

**తెన్కుతిట్టు (దక్షిణ శైలి) :**

అ) దక్షిణ కన్నడ, ఉడిపిలోని కొన్ని భాగాలు, కాసరగోడ్.
ఆ) సంగీతం : కర్ణాటక సంగీత ప్రభావం ఎక్కువ. మద్దెల వాయిద్యం ప్రధానం

ఇ) నృత్యం : వేగవంతమైన అడుగులు, గిరగిర తిరగడం (Circular movements) ఎక్కువ

ఈ) వేషధారణ : కిరీటాలు పెద్దవిగా, గుండ్రంగా (Pagade) ఉంటాయి. మేకప్ చాలా క్లిష్టంగా ఉంటుంది.

**బడగతిట్టు (ఉత్తర శైలి) :**

అ) ఉడిపి, కుందాపుర, ఉత్తర కన్నడ ప్రాంతం.

ఆ) సంగీతం : గాత్రం కొంచెం గంభీరంగా, జానపద బాణీలో ఉంటుంది. 'చెండె' వాయిద్యం ప్రాధాన్యత ఎక్కువ.

ఇ) నృత్యం : అభినయానికి, ముద్రలకు మరియు గంభీరమైన నడకకు ప్రాధాన్యత ఇస్తారు.

ఈ) వేషధారణ : కిరీటాలు పొడవుగా, వెండి లేదా బంగారు రంగు కాంతితో మెరుస్తూ ఉంటాయి.

**తెలుగు యక్షగానం జం కన్నడ యక్షగానం (సారూప్య వైరుధ్యాలు)**

తెలుగు నేల మీద పుట్టిన యక్షగానం కాలక్రమేణా కన్నడ ప్రాంతంలో తనదైన ముద్ర వేసుకుంది. వీటి మధ్య పోలికలు మరియు తేడాలు ఇలా ఉన్నాయి:

**సారూప్యతలు (Similarities) :**

- **కథా వస్తువు** : రెండింటిలోనూ ప్రధానంగా రామాయణ, మహాభారత మరియు భాగవత కథలనే 'ప్రసంగాలు'గా తీసుకుంటారు.
- **నిర్మాణం** : పాట (దరువు), వచనం (సంభాషణ) మరియు నృత్యం అనే మూడు అంశాల కలయికతోనే ప్రదర్శన సాగుతుంది.
- **భక్తి మార్గం** : రెండు సంప్రదాయాలు కూడా వైష్ణవ భక్తి ఉద్యమ కాలంలో బాగా విస్తరించాయి.

**వైరుధ్యాలు (Differences):**

- సాహిత్య ప్రాధాన్యత: తెలుగు యక్షగానాల్లో (ఉదా: తంజావూరు యక్షగానాలు) సాహిత్యానికి, కవిత్వానికి పెద్దపీట వేస్తారు. కన్నడ యక్షగానంలో ప్రదర్శన (Performance) మరియు వేషధారణకు ప్రాధాన్యత ఎక్కువ.
- **ప్రదర్శన రీతి** : తెలుగు యక్షగానం కాలక్రమేణా 'వీధి నాటకం' లేదా 'భాగవత మేళా'గా రూపాంతరం చెందింది. కన్నడ యక్షగానం ఒక ప్రత్యేకమైన శాస్త్రీయ కళా రూపంగా (Stylized art form) స్థిరపడింది.
- **వాద్య పరికరాలు** : కన్నడలో చెండె, మద్దెల వాడితే.. తెలుగులో మృదంగం, హార్మోనియం మరియు తాళాలు ఎక్కువగా కనిపిస్తాయి.
- **వేషధారణ** : కన్నడ యక్షగానంలో ఉండే భారీ కిరీటాలు, రంగుల మేకప్ తెలుగు యక్షగానాల్లో (కూచిపూడి ప్రభావం ఉన్న చోట తప్ప) అంతగా కనిపించవు.

తులనాడు యక్షగానంలో అతిపెద్ద కిరీటాలు, ముఖంపై సంక్లిష్టమైన, శక్తివంతమైన అలంకరణలు ఉంటాయి. తెలుగు కూచిపూడి, పేరిణి వంటి కళల్లో అలంకరణలు శుద్ధంగా, సాంప్రదాయ పద్ధతిలో ఉంటుంది.

- తెలుగు యక్షగానం మరింత 'గాన' ప్రధానమైనది అయితే, కన్నడ యక్షగానం 'దృశ్య' (Visual) ప్రధానమైనది. తెన్కుతిట్టులో లయబద్ధమైన వేగం ఉంటే, బడగతిట్టులో రాజసం కనిపిస్తుంది.
- 15వ శతాబ్దంలో సాహిత్య ప్రక్రియగా తెలుగులో జన్మించిన యక్షగానం, 16శతాబ్దం నాటికే రంగస్థలంపైన కుదురుకుంది.అది సజీవంగా, తుళునాట నేటికీ వెలుగొందుతోంది.

**3. నాగారాధన :**

తులనాడు ప్రాంతంలో నాగుపామును పవిత్రంగా పూజించడం ఒక ముఖ్యమైన ఆచారం. నాగ మండలం అనే ప్రత్యేకమైన ఆచార నృత్యంలో, పూజారులు భూమిపై వేసిన నాగుల చిత్రాన్ని ఆరాధిస్తూ నృత్యం చేస్తారు. ఆరాధనలో వైరుధ్యం ఉండవచ్చు, కానీ నాగ భూమిగా వినుతికెక్కిన తెలుగు ప్రాంతాలలో నాగ ఆరాధన వున్నది కదా!

**4) పుర్స కట్టున (లేదా పుర్సక్కట్టున) :**

తీరప్రాంత కర్ణాటకలోని తుళు సంస్కృతిలో,

ముఖ్యంగా దక్షిణ కన్నడ జిల్లాలోని బెల్తంగడి తాలూకాలో లోతుగా పాతుకుపోయిన సాంప్రదాయ, ఆచార నృత్య రూపం. ఇది వ్యవసాయ కాలం చివరిలో పంటకోతను జరుపుకోవడానికి తరచుగా ప్రదర్శించే ఒక శక్తివంతమైన జానపద సంప్రదాయం.

ఇది తుళు క్యాలెండర్లోనిసుగ్గి నెల (మన సంక్రాంతి నెల) పౌర్ణమి సమయంలో మూడు నుండి ఐదు రాత్రులలో నిర్వహించబడే వ్యవసాయ కార్యకలాపాల ముగింపును సూచిస్తుంది .ఈ ఆచారాన్ని సాంప్ర దాయకంగా గౌడ సమాజం నిర్వహిస్తుంది , కానీ దీనిలో వివిధ కులాల నుండి చురుకైన భాగస్వామ్యం ఉం టుంది, సమాజ సామరస్యాన్ని ప్రోత్సహిస్తుంది మరియు సామాజిక అంతరాలను తగ్గిస్తుంది. దీనిని ప్రధానంగా పురుషులు నిర్వహిస్తారు..

**తులనాడు జానపద క్రీడలు (Folk Sports of Tulunadu)**

తులనాడు ప్రాంతం యొక్క జీవనశైలికి, వారి శ్రమకు, సహజసిద్ధమైన శక్తికి నిదర్శనం వారి జానపద క్రీడలు

i) **కంబాల (Kambala):**

ఇది తులనాడుకు ప్రత్యేకమైన, బురద పొలాల్లో నిర్వహించే గేదెల పరుగు పందెం (Buffalo Race). ఉ త్సవాల సందర్భంగా దీన్ని నిర్వహిస్తారు.

- కంబాల కేవలం క్రీడ మాత్రమే కాదు, ఇది వ్యవ సాయం, శ్రమ, మరియు స్థానిక దైవాల ఆరాధనతో ముడిపడి ఉంది. పాల్గొనే రైతులు, గేదెల యజ మానులు తమ పొలాల సారవంతానికి ప్రతీకగా దీనిని భావిస్తారు
- ఇది తులనాడు ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధి చెందిన, చారిత్రక ప్రాధాన్యత కలిగిన జానపద క్రీడ. ఇది కేవలం పరుగు పందెం మాత్రమే కాదు, వ్యవసాయం, సంస్కృతి మరియు స్థానిక ఆరాధనతో ముడిపడిన ఒక ఉత్సవం.

కంబాల అనేది బురద పొలాలలో (వరి పొలాలను పోలిన ట్రాక్) గేదెల పరుగు పందెం (Buffalo Race).

- ఇది సాధారణంగా వర్షాకాలం తర్వాత, అంటే నవంబర్ నుండి మార్చి వరకు జరుగుతుంది.
- **పాల్గొనేవారు :** ఈ పందెంలో రెండు గేదెలు మరియు వాటిని నడిపే కోణే (ఖశీఅవ) అని పిలువబడే ఒక రైతు పాల్గొంటారు.
- పందెం ట్రాక్ పొడవు సుమారు 120 నుండి 150 మీటర్లు ఉంటుంది. కోణే ఒక పలక (పీఠం) పై నిలబడి లేదా నేరుగా పరిగెత్తుతూ గేదెలను తోలుతాడు. వేగంగా, నిర్దేశించిన మార్గంలో గమ్యాన్ని చేరుకున్న గేదెలు విజేతలుగా ప్రకటిస్తారు.
- కంబాల కేవలం వినోదం కోసం నిర్వహించే క్రీడ కాదు, దీనికి లోతైన సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక నేపథ్యం ఉంది

**వ్యవసాయ ఉత్సవం :**

పంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద వృద్ధి చెందాలని స్థానిక దైవాలకు (ముఖ్యంగా కోటి, చెన్నయ్య వంటి దైవాలకు) కృతజ్ఞతలు చెప్పే ఉత్సవంగా దీనిని నిర్వహిస్తారు.

**వర్షం మరియు బురద :**

కంబాల కోసం బురద అత్యంత అవసరం. ఇది ఆ ప్రాంతంలో వరి సాగుకు కీలకం. బురదలో పందెం పెట్టడం, బురద ఆరాధన, మరియు వ్యవసాయ శ్రమకు గౌరవం ఇవ్వడానికి ప్రతీక.

**పోటీ స్ఫూర్తి :**

రైతుల్లో, గేదెల యజమానుల్లో ఆరోగ్యకరమైన పోటీ మరియు గర్వాన్ని పెంచడానికి కంబాల దోహద పడుతుంది. గెలిచిన గేదెల యజమానులు గ్రామంలో గౌరవం పొందుతారు.

- సంక్రాంతి ఎడ్ల పందాలు మనవి. ఎట్టొచ్చి అవి బురుద నేలలో జరిగితే, ఇవి మాములు నేలలో జరగుతున్నాయి. పౌరుషనికి ప్రతీకలు తెలుగు వారి ఎడ్ల పందేలు

ii) **కోరి కట్ట (Kori Katta - ¿Ã& |Ÿ+<û\T) :**

ఇది సాంప్రదాయ కోడి పందేల రూపం, దీనిని ఉత్సవాల సందర్భంగా నిర్వహించేవారు.

**పిలి వేష/హులి వేషం :**

ఇది దసరాకి మన ప్రాంతంలో వేసే పులి వేషం లాంటిది. ప్రధానంగా దసరా (నవరాత్రి) మరియు కృష్ణ జన్మాష్టమి పర్వదినాల్లో ఈ ప్రదర్శనలు జరుగుతాయి.

మంగళూరులోని మంగళాదేవి ఆలయం, ఉడిపిలోని కృష్ణ మఠం వద్ద వందలాది పులి వేషధారులు కనిపిస్తారు. పిలి వేషం వేయడం చాలా కష్టమైన ప్రక్రియ.

నృత్యకారులు తమ శరీరంపై దుస్తులు లేకుండా, కేవలం ఒక చిన్న నిక్కర్ (Knicker) ధరించి, శరీరం అంతా రంగులు వేయించుకుంటారు.

పులి చారలు (Stripes), చిరుత చుక్కలు (Spots) మరియు ఒక్కోసారి నలుపు పులి వేషం కూడా వేస్తారు.

ఈ బాడీ పెయింటింగ్ వేయడానికి దాదాపు 10 నుండి 12 గంటల సమయం పడుతుంది. ఈ రంగు అంత త్వరగా పోదు.

**తాసె (Taase) :**

ఈ నృత్యానికి ప్రధాన వాయిద్యం 'తాసె' (ఒక రకమైన డ్రమ్). దీని దరువు వినగానే ఎంతటి వారైనా స్టెప్పులు వేయాల్సిందే.

**విన్యాసాలు :**

ఇది చాలా కష్టమైన నృత్యం. వేషధారులు గాలిలోకి ఎగరడం, వెనక్కి పల్టీలు కొట్టడం (Backflips), నోటితో నేలపై ఉన్న నాణేలను అందుకోవడం వంటి సాహస విన్యాసాలు చేస్తారు.

చాలామంది యక్షగాన కళాకారులు దసరా సమయంలో పులి వేషాలు వేయడం ఒక ఆచారంగా వస్తోంది.

యక్షగానంలో ఉండే వేగం, గంభీరం ఈ పులి వేషంలోనూ కనిపిస్తాయి.

**iii)కరడి వేషం :**

- తీర ప్రాంతాల్లో (మంగళూరు, ఉడిపి) దసరా సమయంలో పులి వేషధారుల బృందంలో ఒకరు లేదా ఇద్దరు ఎలుగుబంటి వేషం వేస్తారు. దీనిని 'కరడి వేష' అంటారు.
- **ఆకర్షణ** : పులి వేషధారులు శరీరంపై రంగులు వేసుకుంటే, ఎలుగుబంటి వేషధారి మాత్రం నల్లటి పొడవైన వెంట్రుకలు ఉన్న ఒక భారీ సూట్ను ధరిస్తాడు.
- **మాస్క్**: ముఖానికి భయంకరంగా ఉండే ఎలుగు బంటి ముఖాన్ని (మీుంఎ) తగిలించుకుంటారు.
- **పాత్ర** : వీరు పులి వేషధారుల మధ్యలో ఉంటూ ప్రేక్షకులను అలరిస్తారు. పులులు వేగంగా డ్యాన్స్ చేస్తే, ఎలుగుబంటి మాత్రం మెల్లగా తూలుతూ, అప్పుడప్పుడు ప్రేక్షకులను భయపెడుతూ హాస్యాన్ని, ఉత్సుకతను కలిగిస్తుంది.
- **వాయిద్యం** : వీరు కూడా 'తాసె' దరువుకు తగ్గట్టుగా అడుగులు వేస్తారు, కానీ వీరి స్టైల్ పూర్తిగా భిన్నంగా (కొంచెం బద్ధకంగా, మొద్దుగా) ఉంటుంది.

ఇప్పుడు ఎక్కువ కనిపించకపోయినా, తెలుగునాట కూడా ఈ వేషం వేస్తున్నారు.

**ముగింపు (Conclusion)**

తులనాడు యొక్క సంస్కృతి అరేబియా సముద్ర తీరం, పశ్చిమ కనుమల మధ్య ఇరుకున ఉన్న దాని భౌగోళిక స్థానం, మరియు భూత కోల, కంబాల వంటి ప్రత్యేకమైన, స్థానిక విశ్వాసాల చుట్టూ కేంద్రీకృతమై ఉంది. వారి జానపద రూపాలు ఆచారబద్ధమైనవి (Ritualistic) మరియు అత్యంత శక్తివంతమైనవి.

దీనికి విరుద్ధంగా, తెలుగు రాష్ట్రాల సంస్కృతి విశాలమైన భూభాగం, ప్రధానంగా సాహిత్య, కథాకథన (Narrative) రూపాలపై, మరియు సంస్కృతీకరణ ద్వారా ఏర్పడిన ఉత్సవాలపై ఆధారపడి ఉంటుంది. తోలు బొమ్మలాట, బుర్రకథ వంటివి కథను ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తాయి.

సంక్షిప్తంగా, తులనాడు సంస్కృతి 'దైవ శక్తులను ప్రత్యక్షంగా అనుభవించడం' లక్ష్యంగా పెట్టుకుంటే, తెలుగు సంస్కృతి 'కళ మరియు కథాకథనం ద్వారా భక్తి, నీతిని ప్రచారం చేయడం' లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వైరుధ్యాలు రెండు ప్రాంతాల ప్రత్యేకమైన సాంస్కృతిక

వైవిధ్యాన్ని, భారతదేశ జానపద వైవిధ్య సంపదను బలంగా నిరూపిస్తాయి.

**ఆధార గ్రంథాలు :**


1. Yakshagana - K. Shivarama Karanth
2. The Rituals of Tulu Nadu - Dr. B.A. Viveka Rai
3. Tuluva Culture: Its Splendour and Modernity - Prof. B. Surendra Rao
4. తెలుగు యక్షగాన వాఙ్మయ చరిత్ర - డా. ఎస్వీ జోగారావు
5. Essays on Tulu Culture - Prof. Amrit Someshwar


★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# తిరుమల కవి వ్యక్తపరచిన 'తృప్తి-తృష్ణ'ల మధ్య వ్యత్యాసం



- డా॥. అంజలన్న

ఎస్.సి. కాలనీ, నందిమల్ల గ్రామం, అమరచింత మండలం, వనపర్తి జిల్లా.

**తృప్తి – తృష్ణ :**

'తృప్తి - అంటే సంతృప్తి చెందడం లేదా సంతోషంగా ఉండడమని అర్ధం. తృష్ణ అంటే కోరిక. దాహం తీరకపోవడం, కోరిక అనే దాహం తీరకపోవడంతో దుఃఖించడం లేదా బాధపడడం. ఒక కోరిక తీరిపోతుంది. అప్పుడు సంతోషంగా ఉంటాడా మానవుడు - అంటే అదేమీ లేదు - మరో కోరిక పుడుతుంది. అది నెరవేరాలి. అది నెరవేరిన తర్వాత సంతృప్తిగా ఉంటూ, 'తృష్ణ' లేకుండా ఉంటాడా - అంటే దానికి మించిన కోరిక మరొకటి పుడుతుంది. ఈ సందర్భంగా భారతంలోని యక్ష ధర్మరాజుల సంవాదాన్ని చెప్పుకోవచ్చు. ఈ విశ్వంలో అత్యంత ధనవంతుడెవ్వడని యక్షుడు ధర్మరాజును ప్రశ్నించాడు. అప్పటికి ప్రపంచంలోకెల్లా అత్యంత ధనవంతుడు దుర్యోధనుడు కాబట్టి అతని పేరు చెప్పి ఉండాలి ధర్మరాజు. కానీ, ధర్మరాజు మాత్రం ఈ ప్రపంచంలోకెల్లా అత్యంత ధనవంతుడు 'తృప్తి కలిగినవాడే' అని చెప్పాడు. తృప్తి లేని వారికి ఎన్ని కోరికలు నెరవేరినా ఇంకా కొత్త కోరికలు పుడుతూనే ఉంటాయి. తృప్తి-తృష్ణకు ఎంత తేడా ఉందో తిరుమలకవి ఇలా నిరూపిస్తున్నాడు.

తృప్తి శాశ్వత నిధి కాదు సృష్టిలోన
కోరికలలోని అగ్నిగా మారి చూడు (6)

స్థితప్రజ్ఞుడు ఉన్నంతంలోనే తృప్తిగా ఉంటాడు. అదే తృష్ణ కలిగినవాడు తనకు ఎన్ని కోరకాలు నెరవేరినా ఇంకా అసంతృప్తిగానే ఉంటాడు. కోరికలనే గుంతలోకి ఎంత ధనం తెచ్చిపోసినా ఆ గుంత పూడకపోగా ఇంకా వెడల్పు అవుతూనే ఉంటుందట. అందుకనే కోరకలను అగ్ని గుండంగా లేదా అగ్ని గుంతగా పోల్చాడు కవి. సృష్టిలో తృప్తి అనేది శాశ్వతనిధి కాదు. కోరకలనే అగ్నిగా మారితే ఎన్ని కట్టెలు ఆ అగ్నిలో వేసినా ఇంకా కాలుతూనే ఉంటాయి. కాని, ఆరిపోయే ప్రసక్తి ఉండదు. తృప్తి పడేవాడు తన కన్నా తక్కువ ఉన్నవానితో పోల్చుకొని తృప్తి పడతాడు. తృష్ణతో ఉండేవాడు తన కన్నా ఎక్కువగా ఉన్నవానితో పోల్చుకొని నాకు అంత లేదే అని దుఃఖాగ్నిలో కూరుకుపోతాడు. అదే తృప్తికి-తృష్ణకు ఉన్న తేడా.

ఉన్నంతలో తృప్తిపడి ఇక పని చెయ్యనవసరంలేదని అర్థం కాదు, మానవుడు నిరంతరమూ, వయస్సులోనూ ఆరోగ్యంగానూ ఉన్నంతకాలం కష్టపడి పనిచేస్తూ ఉండాల్సిందే; సంపాదించవలసిదే, కానీ ఆ సంపాదన ధర్మంగా ఉండాలి. వచ్చిన దానితో సంతృప్తి చెందాలి అని భావం. లేనిదానికి, శక్తికి మించిన దానికి అర్రులు జాచి, ఇతరులకున్నది నాకు లేదే అని చింతించి,

దుఃఖించి, ఈర్ష్య - అసూయలు పడితే మానసికంగా, శారీరకంగానూ అరోగ్యం చెడిపోతుందని ఇటు మానసిక వేత్తలు, అటు వైద్యులు, తత్త్వవేత్తలు అందరూ చెబుతున్నారు - ఈనాడు. ఎవరిపై ఈర్ష్యపడగారో ఆ వ్యక్తికేమీ కాదు, ఈర్ష్యపడే వ్యక్తికే ఆరోగ్యం దెబ్బతింటుంది సుమండీ! జాగ్రత్త! అని ఈనాడు భౌతిక, సామాజిక, మనస్తత్వవేత్తలు కూడా హెచ్చరిస్తున్నారు[2].

కొంతమంది పేదలుంటారు. వారికున్నంతలోనే సత్కార్యాలకు సత్పాత్రకు దానం చేస్తూఉంటారు. మరి కొంతమంది ధనవంతులుంటారు. ప్రాణం మీదికి వచ్చే అపాయమున్నా గోరంతకూడా సహాయం చెయ్యరు. అక్కడ ఉంటే ఎక్కడ సహాయం చెయ్యవలసి వస్తుందో అని మెల్లగా అక్కడినుంచి జారుకుంటారు. అటాంటి వాళ్ళ గురించి కవి పదతనమంటే ఏమిటి అన్నదానికి అసలైన నిర్వచనంగా ఇలా చెప్పాడు.

ధనము లేకుంటయే పేదతనకు కాదు
ఆదుకోలేని ధనముంట పేదతనము (179)

ధనం లేకపోవడం పేదతనం కానే కాదు, ఆదుకోలోని, సహాయం చెయ్యలేని ధనముండడమే అసలైన పేదతనమని నొక్కి చెప్పాడు కవి. ధనముండేవాడికి ధనం కూడబెట్టడమే తృష్ణ. వీడు ఉండీ లేనివాడు. ఉన్నంతలో సహాయం చెయ్యడమే కొందరికి తృప్తి. అందుకే ధర్మరాజు యక్షడడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ 'తృప్తి కలిగినవాడే ధనవంతుడు' అన్నాడు.

జీవకోటులు సుఖము నాశించుగాని
సుఖము మృగతృష్ణయని తెలుసుకొనలేవు (66)

మానవులందరూ తాత్కాలిక సుఖంకోసం వెంపర్లాడతారు. వెంటబడతారు. కానీ, సుఖం మృగతృష్ణ. అంటే ఎండమావులలోని నీళ్ళు తాగుదామని ఎంత దూరం పోయినా ఇంకా ముందు ఎండమావి ఉన్నట్టు, అందులో నీళ్ళు ఉన్నట్లు కనబడతాయే గాని, దగ్గరికి పోయి చూస్తే నీరు కాదు బురదకూడా ఉండదు. కాబట్టి తాత్కాలిక సుఖాలు, ఎండమావులు రెండూ ఒకటే.

చెప్పలేవనుచు ఏల చింతపడెదె?
కాళ్ళు లేని వారిని చూడు కళ్ళు తెరిచి! (153)

కొంతమంది మనకు ఏదీలేదని, ఇంతరులకయితే అన్నీ ఉన్నాయని బాధపడుతూ ఉంటారు. అలాంటివారు తనకన్నా తక్కువ వారిని చూసి ఊరడిల్లాలని ఇంతక ముందు చెప్పుకున్నాం. అదే కవి ఇక్కడ చెబుతున్నారు. ఇక మూగవాడు తాను పలుకలేనని, తన అభిప్రాయాలు చెప్పలేనని ఎందుకు చింతపడతాడు. నీకు పలుకు లేదని ఎందుకకు బాధపడతావు. నీకైనా కాళ్లు ఉన్నాయి. కాళ్లు లేనివారిని, కళ్లు లేనివారిని చూడు. అలా చూసుకున్నప్పుడే సంతృప్తితో ఉండగలగుతాడు మానవుడు.

ఉన్నవారిని చూసి మనకు లేదని దిగులు పడేదాని కంటే మనకన్నా తక్కువ ఉన్నవారిని చూసి సంతృప్తి పడటమే మంచిదని, అక్కడే తృప్తిగా ఉంటుంది. ఆ తృప్తి కలిగిన వాడే ధనవంతుడు అని కవి హితబోధ చేశాడు.

**మంచి – చెడు :**

లోకమెప్పుడూ ద్వంద్వాత్మకంగా ఉంటుందన్నాడు ఓ తత్త్వవేత్త. చీకటి - వెలుగు; నలుపు-తెలుపు; రాత్రి - పగలు; పురుషుడు - స్త్రీ; అలాగే మంచి - చెడు కూడా ఉంటాయి. ప్రతి మానవునిలోనూ ఈ రెండు గుణాలు ఉంటాయి. మానవుడు అనిపించుకునేందుకు చెడుపాలు తగ్గించుకొని మంచిపాలు పెంచుకోవాలి. కనీసం దానికోసం ప్రయత్నం చెయ్యాలిన అజ్ఞానం పారద్రోలి జ్ఞానాన్న సముపార్జించుకోవాలి. క్రూరత్వాన్ని విడనాడి, మానవత్వానిన చాటుకోవాలి. విచకక్షణతో వ్యవహరించాలి. చిన్న పిల్లలైన విద్యార్థులు మాట వినలేదని ఒక పంతులమ్మ కట్టెతో వాతలు పెట్టి విద్యార్థుల్ని కాల్చింది. ఇంకో టీచరమ్మ యూకెజీ పిల్లను హెూంవర్క్ చెయ్యలేదని, ఎండకాలంలో ఉదయం నుంచి సాయంత్రం దాకా ఎండలో నిలబెట్టింది. ఆ పిల్లకు వడదెబ్బ తగిలి చనిపోయింది. అలాగే పనిపిల్లల్ని ఘోరంగా కొట్టి, కాల్చి శిక్షిస్తూ ఉండడం వార్తల్లో మనం నిత్యమూ చూస్తున్నాం. ఇలా సంఘటనలెన్నో! చెబుతూపోతే చేంతాడంత అవుతుంది. వీళుళ ఉపాధ్యాయులేనా? కనీసం వీరు మానవులేనా అనిపిస్తుంది. అంతగా మానవత్వం సన్నగిల్లడానికి కారణం మనం చిన్నప్పటినుండి భారతీయ సంస్కృతి

గురించి, వ్యక్తిత్వ వికాసం గురించి చెప్పకపోవడమే, బోధించకపోవడమే అనిపిస్తుంది. కేవలం టెక్నాలజీ మొదలైన విద్యలకిచ్చిన ప్రాముఖ్యం మనిషి ప్రవర్తన - వ్యక్తిత్వమెలా ఉండాలి అన్న విషయాలపట్ల అవగాహన కల్గించక పోవడమే అనిపిస్తుంది.

మంచితనంలో మూర్ఖుణ్ని కాని క్రూరుడ్ని కాని, దుర్మార్గుణ్ణి కాని మంచిగా మార్చుకోవచ్చు. కానీ చెడ్డ తనంతో మంచివాడు కూడా దుస్స్వభావిగా మారిపోయే ప్రమాదముంది.

మంచితనమున్నచో ముల్లె మల్లె యగును
మాట వెగటైన మణియైన మట్టియగును (10)

మంచితనముంటే ముల్లుకూడా మల్లెపూవవుతుంది. వెగటుమాట అయితే మణి కూడా మట్టి అయిపోతుంది. అంటే ముల్లులాంటివాడు కూడా మంచితనముతో మల్లెలాంటి వ్యక్తిగా మారిపోతాడు, కఠినపు మాటలతో కాని, వెగటుమాటలతో కాని, మణిలాంటి వ్యక్తి కూడా మట్టిలాంటి అయిపోతాడు. కాబట్టి ముల్లును మల్లె చెయ్యడం మంచిది కాని; మణిని మట్టిగా చెయ్యడం దగదని, అలా చెయ్యవద్దని కవి హెచ్చరించాడు.

మరోచోట "ఆణి ముత్యాలు నగ్నసత్యాలు నాకు; పద్యరత్నాలై రత్నాలపంట" (12) అన్నాడు. తాత్వికుడు, రసహృదయుడైన కవి. నగ్నసత్యాలే ఆణిముత్యాలు. పద్యరత్నాలే రత్నాలపంట. నిజమైన ఆభరణాలు ఏవి అంటే సత్యవచనాలు. నిజమైన పేదరికం అసత్య వచనాలు. కేవలం ఆభరణాల మీద మోజు ఉండేవారు రకరకాల ఆభరణాలను తోటివారికి, ఇరుగుపొరుగు వారికి చూపిస్తూ ఉంటారు. కానీ, రస హృదయులు ఈ పద్యాలు ఎంత బాగున్నాయో చూడండి. ఈ భావం ఎంత రసస్ఫూర్తితో ఉందో చూడండి అని, చూపించి మురిసి పోతారు. రస హృదయులకు, నీరసహృదయులకు అది తేడా.

మగని చెడునైన భరియించు మగువ; కాని
ఆలి మంచైన చెప్పకోడేల మగడు? (40)

తన మగడు ఎన్ని చెడు పనులు చేసి వచ్చినా, తన నెంతగా హింసకు గురిచేసినా ఆలి చాలాకాలం అలాగే భరిస్తుంది. కాని మగవాడు మాత్రం తన ఆలి మంచి తనాన్ని ఏ మాత్రమూ చెప్పకోడు. ఎందుకంటే మంచి తనం చెప్పకుంటే ఆమెకు ఎక్కడ గర్వం వస్తుదో అని ఇతని భయం. ఆమె నీ చెడ్డతనం భరించడం గొప్పా? అని ప్రశ్నిస్తున్నారు. సామాజిక తత్త్వవేత్తలు ఎందరో! ఒకవేళ మగవాడు తన ఆలి మంచితనం చెప్పకున్నా ఆమె నీ చెడ్డతనాన్ని భరించడమే గొప్ప అని నిక్కచ్చిగా తేలుతుంది.

కొంతమంది పైకి కఠినులుగా కనిపించినా వారి మనసు మాత్రం మెత్తన, మధురమని మరో కవి చెప్పాడు. "పైకి కఱకుగా కనిపించు వారులోన; అమృతమయులు కొబ్బరికాయలట్లు, గనుము' (44)) టెంకాయ పైకి గట్టిగా ఉంటుంది. లోపల మాత్రం తియ్యగా ఉండే నీరు ఉంటుంది. అలాగే కొంతమంది పైకి కఠినంగా కనిపించినా వారి మనస్సు మాత్రం వెన్నలాగా ఉంటుంది.

మరికొంతమంది దీనికి విరుద్ధంగా ఉంటారు. పైకి ఎంతో మంచివారుగా కనిపిస్తారు. లోపల చేసే పనులన్నీ కఠినంగానే ఉంటాయి. ఆ దుష్ఫలితాన్ని అందుకున్న ప్పుడు గాని వాని దుర్మార్గం గురించి తెలియదు. కాని నిజం నిలకడమీద తేలుతుంది కాబట్టి, ఎప్పటికయినా వానిలోని కుళ్ళు బయటపడక తప్పదు. అందుకే పెద్దలు 'కట్టెలో చిచ్చు - బొంది సున్నట్టి మనసు; మంచి చెడులకు గుట్టుగా మండుచుండు' నన్నారు.

నరుడు తనను నమ్మిన వారినే నట్టేట ముంచుతూ ఉంటాడు. అదే జీవులైన పశుపక్ష్యాదులలో ఇది లేదు.

చెట్టు తన కాయ తానె భక్షించ దెపుడు
నరుడు తన వారినే తాను నమలజూచు! (71)

మేక మరో మేకను చంపి తినదు; పులి మరో పులిని చంపి తినదు; కోడి మరో కోడిన చంపి తినదు; అలాగే ఒక చెట్టు కాయను మరో చెట్టు కాయను తినదు; కానీ మనషి మాత్రం తోటి మనిషిని చంపి వాని ద్వారా వచ్చే సొమ్మును తింటాడు. రాజకీయ నాయకలు మంత్రి పదవులను అడ్డం పెట్టుకొని ప్రజాధనాన్ని కుంభకోనాలు చేసి కొన్ని లక్షల కోట్లు దోచుకుంటున్నారు. మొత్తం మీద

శిక్షలు పడేది తక్కువే. చట్టం భయం, శిక్షలు పడే భయమే ఉంటే భారతదేశంలో ఇన్ని కుంభకోణాలు జరిగేవి కావు. లోకభయమైనా ఉండాలి; చట్టం - శిక్షలభయమైనా ఉండాలి; పాపభీతి అయినా ఉండాలి. నాల్గవది మనస్సాక్షి భయమైనా ఉండాలి. ఈ నాల్గింటి భయాలులేని వారు నిర్లజ్జగా, నిస్సిగ్గుగా తోటి మనిషిని దోచుకుంటూనే ఉంటాడు. అదే కవి చెప్పిన దాంట్లో ఆంతర్యం.

అన్ని చోట్లా, అందరిలోనూ చెడే ఉందని నీలో ఉన్న మంచిని ఎందుక విడిచి పెట్టాలి అంటూ కవి 'చెడును తలపోసి మంచిని విడుల యేట? / ఎంచి మంచిని, చెడునె భరింపరాదో!' (73) చెప్పాడు. చెడును అను కోవడం మానెయ్యండి. మంచిని ఎంచండి. చెడును మరిచిపోండి. చెదు చేసిన వాళ్లకు కూడా మరచిపోండి. మంచిని మరచిపోకండి. ఎవరో చెడు చేశారని ఈ ప్రపంచమే అంత అని రోసి మనలో ఉన్న మంచిని విడనాడ కూడదని కవి హితవు చెప్పాడు. అన్నిచోట్లా చెడే ఎదురయ్యేటప్పుడు మనమొక్కరం మంచిగా ఉన్నంత మాత్రాన ఏం లాభమని అనుకోవడం సర్వసాధారణంగా అనిపిస్తుంది. కాని ఆ పని మాత్రం చెయ్యకండి అని కవి లోకానికి హితబోధ చేశాడు.

మంచినరచేత మట్టుట మాటగాదు
ముండ్ల మొగలిని కోయుట ముద్దు గాదు (95)

లోకంలో చాలామంది మంచిని దాచిపెట్టడానికి ప్రయత్నం చేస్తారు. అలాగే వ్యక్తులలోని ప్రతిభను దాచిపెట్టి ఆ ప్రతిభావంతులకు పట్టం కట్టాలని చూస్తారు కొందరు అధికారులు. కాని మంచిని అరచేతిలో పట్టి దాచడానికి సాధ్యం కాదని కవి చెప్పాడు. ముళ్ళ కంపను కొట్టడం లేదా ముండ్ల మొగలిని కోయడం అంత సులభం కాదని, ఏమంత ముద్దు కాదని తెలియజేశాడు. ఎప్పటికైనా ముండ్లు కుచ్చుకోక తప్పదు. అలాగే మంచి లేదా ప్రతిభ దాచిపెడితే దాగేది కాదు. అరచేతిని అడ్డం పెట్టుకొని సూర్యుణ్ణి ఎలా నిలువరించలేమో మంచిని అణగద్రొక్కడానికి లేదా దాచిపెట్టడానికి సాధ్యం కాదని కవి నిర్ద్వంద్వంగా చెప్పాడు.

**పాద సూచికలు :**


1. డా॥. ఎన్. గోపి - 'యుగరీతి' (యుగగీత పీఠిక) పు. Viii, 'యుగగీత' సాధన సాహితీ స్రవంతి, 43-సి., వెంగళరావు నగర్, హైదరాబాద్ - 38.
2. డా॥. ఆదవాని హనుమంతప్ప - 'గృహస్థాశ్రమ ధర్మం - అయుత ఇంద్రలు, 'సంవాదం' స్రవంతి, నవం, 1998, (పు. 5-12), దక్షిణ భారత హిందీ ప్రచారసభ - ఆంధ్ర, ఖైరతాబాద్ - హైదరాబాద్ - 4.


★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# నల్ల ద్రాక్ష పందిరి కవితలు : సామాజిక విశ్లేషణ



– పంజాల శ్రీనివాస్
సహాయాచార్యులు, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హనుమకొండ.

**పరిచయం :**

తెలుగు సాహిత్యంలో వైవిధ్యమైన కవితా దృక్పథంతో అడుగుపట్టిన కవి ఎండ్లూరి సుధాకర్ సమాలోచన వస్తువుతో మరో కొత్త గబ్బిలంతో పరిచయం వర్తమానం నల్ల ద్రాక్ష పందిరితో విశాలమైన కవితా సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకున్నాడు తెలంగాణ ప్రాంతంలో పుట్టిన ఇళ్లూరి ఉద్యోగరీత్యా రాజమండ్రి దాకా వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. ఎండ్లూరి కవిత రచనచే సమాజానికి తెలుగులో విభిన్నమైన పరిస్థితులు తిథిగతులు ఉన్నాయి కాలం పెట్టిన కులం పరీక్ష నుండి తన ఎదురీత ప్రారంభమై దానిని తన కవిత సందర్భంగా చేసుకున్నారు తెలుగులో దళిత సాహిత్యం ఆవిర్భావం అనేక పరిణామాల మధ్య చోటు చేసుకుంటుంది దళితుల జీవితాన్ని వస్తువుగా చేసుకుని జాషువా సాహిత్యాన్ని గబ్బిలం ద్వారా నడిపిస్తే ఆయన వారసత్వాన్ని పుచ్చుకున్న ఎండ్లూరి పత్రం కొత్త గబ్బిలంతో కొనసాగించారు ఎక్కడ కూడా సమాజం విధిస్తున్న సంఘటనలకు వెనక్కి తగ్గకుండా మరింత బలమైన గొంతుతో సాహిత్య నావాను నడిపించారు ఎండ్లూరి సామాజిక పరిస్థితులపై తన జీవితంలో ఎదురైన సందర్భాలే మరింత లోతైన సాహిత్య అధ్యయనం చేసినట్టు చేసింది ఎన్నూరి కవిత దృక్పథంలో దళితులు గిరిజనులు వారి యొక్క అంటరాని తనాన్ని ప్రధాన కేంద్ర బిందువులు ఎండ్లూరి వాక్యం సమాజాన్ని ఆలోచింపజేసినట్టు చేసింది తరతరాలుగా వస్తున్న అనేక సమస్యలకు తన కవిత ద్వారా దండోరా మోగించిన ఈ తరం జాషువా ఎండ్లూరి అటువంటి గొప్ప కవి రాసిన నల్ల ద్రాక్ష పందిరిలో కవితలను సామాజికంగా విశ్లేషణ చేయడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశం

**నల్ల ద్రాక్ష పందిరి సామాజిక విశ్లేషణ :**

నల్ల ద్రాక్ష పందిరి కవితా సంపుటిలో మొత్తం 37 కవిత ఖండికలు ఉన్నాయి దీన్ని జే జే సంస్థ ప్రచురించడం జరిగింది ఎండ్లూరి గురించి జేజే సంస్థ వారు ఈ కృషి వెనక ఒక జీవిత కాలపు వేదన కఠోరమైన పరిశ్రమ ఎదుర్కొన్న కష్టాలు దిగమింగిన కులం కత్తుల అవమానాలు పేదరికపు బాధగ్ని బాష్పాలు ఎన్నో ఉన్నాయి ఇవన్నీ అధిగమించి ఎండ్లూరి వారు గొప్ప సాహిత్య వేత్తగా రాటుదేయడం ఆయన సాధించిన విజయం అని అభిప్రాయపడిన వారు మారుమూల ప్రాంతం నుండి అమెరికా దాకా తన కవిత్వ గొంతుకను వినిపించారు.నల్ల ద్రాక్ష పందిరి కవిత టైటిల్లో కూడా విలక్షణత ఉంది ఇల్లూరి వారు నల్ల ద్రాక్ష అనడంలో ఉద్దేశం ఒక సామాజిక వేదన బాధలు తరాల రోదన ఉన్నాయి అందుకే ఎవరు

ఇష్టపడని వస్తువును రంగులను ఎండ్లూరి వారు తన కవిత్వం ద్వారా అందమైనవిగా చేయడం జాషువా తర్వాత ఆయనకే సాధ్యమైనది ఇందులో ఉన్న కవితలు అమ్మ గురించి సమాజపు పోకడల గురించి దళితుల వేదన గురించి సామాజిక సామాజిక ఆలోచనల గురించి పాఠకులను ఆలోచింపజేస్తాయి.

ఎండ్లూరి వారి నల్ల ద్రాక్ష పందిరిలోని 'అమ్మ గాజులు' కవితను పరిశీలిస్తే

అమ్మ గాజులు
గాజులు లేని అమ్మ చేతుల్ని చూస్తున్నప్పుడల్లా
చుక్కలు లేని బోసి ఆకాశమే కనబడుతుంది
పూలు లేని మొండి కొమ్మలు
కంటి ముందు కన్నీళ్ళై కదులుతుంటాయి
చిన్నప్పుడు జొ కొట్టినప్పుడు
నిదురపుచ్చుతున్నప్పుడు
కాళ్ళ మీద పడుకోబెట్టి
స్నానం చేయిస్తున్నప్పుడు
అదుముకొని
తల నిమురుతు పాలు తాగిస్తున్నప్పుడు
అవ్యక్త మధురముగా మోగిన గాజులు
నాలో ఇంకా నినదిస్తూనే ఉన్నాయి
కోపంతో నాన్న కొట్టినప్పుడు
గుచ్చుకొని గాయాలైన అమ్మ చేతులు
నాకు ఇప్పటికీ గుర్తున్నాయి
ఇప్పుడు అమ్మ గాజులు మూగబోయాయి
చివరిసారి నాన్న సమాధి ముందు
గాజుల్ని నా కళ్ళముందే పగులగొడుతున్నప్పుడు
సగం ఆకాశం
ముక్కలై విరిగి పడుతున్న చప్పుడు
అమ్మ గాజులు ముక్కలై రాలిపోయిన
నా జ్ఞాపకాల గాజులు మాత్రం చెక్కుచెదరలేదు

ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారు అమ్మ గాజులు కవిత వ్యాసంలో అమ్మతనాన్ని అమ్మ ప్రేమను ఆకాశం తోనూ అమ్మ త్యాగాన్ని ప్రకృతి తోను పోల్చాడు గాజులు లేని అమ్మ చేతుల్ని చూస్తున్నప్పుడల్లా చుక్కలు లేని బోసి ఆకాశమే కనబడుతుంది. మబ్బులు లేని ఆకాశంలో చుక్కలు ఆకాశానికి ఎంత అలంకారాన్ని శోభను కాంతిని ఆనందాన్ని చేకూరుస్తాయో అలాగే గాజులు అమ్మకి అలంకారాన్ని అయిదోతనానికి చిహ్నంగా ప్రకాశిస్తుంటా యని సుధాకర్ గారు ఆకాశానికి ప్రతీకగా అమ్మను చుక్కలకు ప్రతీకగా గాజులను నిలిపాడు. నీటి సమాజం అమ్మ అనే మాటను మరిచి మమ్మీ మోజులో పడి అమ్మను అనాధాశ్రమాలలో చేరుస్తున్నారు అని సుధాకర్ గారు అమ్మ గాజులు కవిత ద్వారా నేటి సమాజానికి చురకలు అంటించారు అమ్మ గాజులు ఇప్పుడు మూగ బోయాయి చివరిసారి నాన్న సమాధి ముందు అమ్మ గాజులని నా కళ్ళముందే పగలగొడుతున్నప్పుడు సగం ఆకాశం ముక్కలై రాలిపోయిన నా జ్ఞాపకాల గాజులు మాత్రం చెక్కుచెదరలేదు అనడంలో హైందవ ధర్మ శాస్త్రం ప్రకారం భర్త మరణించిన సమయంలో భార్య యొక్క ఐదవతనాన్ని తీసివేయడం ఒక సాంప్రదాయకంగా వస్తున్న ఆచారం ఐదవతనంలో ఒక భాగం గాజులు వితంతు స్త్రీకి గాజులు ధరించే అర్హత కోల్పోయారు అని భావం అంటే సుధాకర్ గారు ప్రాచీన మూఢాచారాలను మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ ఆధునిక జీవన విధానానికి మార్గం చూపాడు అని భావించడం జరుగు తుంది.

ఆత్మకథ :

మాయా సభలో నా ఆత్మకథ ఆవిష్కరించబడింది
బహిరంగ వేదిక మీద నా సన్మానం మొదలైంది
ఇప్పుడు నా మెడలో దండలు పడుతుంటే
నిన్నటి నా గాయాలు ఉలిక్కి పడుతుంటాయి

సుధాకర్ గారు పురాణాలు ఇతిహాసాలు సృష్టించిన పాత్రను నిరసిస్తూ అగ్రవర్ణాల ఆదిపత్యాన్ని వెట్టిచాకిరిని అస్పృశ్యతను అంటరానితనాన్ని దళితులుపడ్డా అవ మానాలను గుర్తుచేస్తూ దళితులు అజ్ఞాన అంధ కారంలో ఉంటే ఆనాడు పురాణ ఇతిహాస పాత్రలు ఎలా వంచనతో కాలగర్భంలో కలిపారో నేటి అగ్రవర్ణాల వారు దళితులను అస్పృశ్యులుగా అంటరానివారుగా పరిగణిస్తూ వారిని సమాజానికి విద్యకు గుడికి గూటికి దూరంగా నెట్టివేసి

అజ్ఞానం అనే అంధకారంలో నెట్టివేస్తారు సుధాకర్ గారు దళితులు విజ్ఞానవంతులు అయితే కాలం కనక వర్షం కురిపిస్తూ సలాం చేస్తుంది దళితుల విజ్ఞాన స్వప్నాన్ని ఆవిష్కరింపజేశారు తరతరాలుగా దళితులకు జరిగిన అన్యాయాలను గుర్తిస్తూ వర్తమానంలో విజ్ఞాన దళిత కవులకు మేధావులకు అందుతున్న సన్మాన సత్కారాలను గుర్తిస్తూ దళిత చైతన్యాన్ని గుర్తు చేశాడు.

**ఈ సారీ ఉగాది :**

అడవి అందాలను కవిత్వ కవిత్వీకరించలేను
తను పెంచిన చెట్టుకే
రైతు ఉరేసుకోవడం భరించలేను
అదిగో అప్పుల అంపశయ్య మీద
తిప్పలు పడుతున్న
ఆ బీద భీష్ముని నేనే
కరెంటు షాక్ కొట్టి
సగం చచ్చి వేలాడుతున్న
ఆ ముసలి గబ్బిలాన్ని నేనే
ఎరువులు మేసిన చిగుళ్లది
కోయిల ముట్టుకోవడం లేదు పూల కొమ్మల మీద
తుమ్మెదలు వాడడం లేదు
ఋతువుల తల్లి
ప్రకృతి శిశువు కోసం
పాడెను సిద్ధం చేసుకుంటుంది
పర్యావరణ పర్యటకుల్లారా
పదండి ఊరేగింపులో పాల్గొందాం

ఎండ్లూరి సుధాకర్ గారు మానవీయ విలువలతో పాటు పర్యావరణాన్ని ప్రకృతిని సమతుల్యాన్ని కాపాడాలని సమాజానికి హితబోధ చేశారు స్వార్థపూరిత సంపన్న వర్గం తమ స్వప్రయోజనాల కోసం అడవులను ప్రకృతిని ధ్వంసం చేస్తూ జీవవైవిద్యాన్ని దెబ్బతీస్తున్నారు స్వేచ్ఛగా హాయిగా జీవిస్తున్న మూగజీవాలకు బాంబుల మొతలు జెసిబి క్రేన్ల సింహ గర్జనలు తో వాటి మనుగడనే ప్రమాదంలో పడింది దీనికి మంచి ఉదాహరణ నేడు కోతులు అడవులలో చెట్ల పైన గుట్టల పైన జీవించాల్సిన కోతులు క్వారీల తవ్వకాలు గనుల గాయాలతో జనారణ్యాల మధ్యలో చేరి రైతులు పండిస్తున్న పంట పొలాల ను ధ్వంసం చేస్తూ ఉన్నాయి ప్రజల నివాసాలలో ప్రవేశించి ప్రాణహాని సృష్టిస్తున్నాయి పర్యావరణం దెబ్బతినడం మూలాన దోమలు క్రిమికీటకాలు పంట పొలాలను పాడు చేస్తున్నాయని రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడటం వలన పుడమి కలుషితమై గాలి నీరు విష పూరితమై పర్యావరణానికి మేలు చేసే సీతాకోక చిలుకలు తుమ్మెదలు లాంటి జీవులు కనుమరుగవుతున్నాయని ప్రకృతి వైపరీత్యాలను ఆహ్వానిస్తున్నాయని పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హరితహారం యొక్క గొప్పతనాన్ని సుధాకర్ గారు చెప్పకనే చెప్పారు

ఈ సారి ఉగాది
ఆనందాన్ని కాదు
అస్థికల మూటని మోసుకొచ్చింది
లక్షల లక్క గృహాల
గుజరాత్ బూడిదని మోసుకొచ్చింది
ఈ సారి వసంతం
పచ్చదనంతో కాదు
కత్తులు మింగిన
మిత్తి రంగులో వచ్చింది

ఎండ్లూరి సుధాకర్ గారు ఈసారి ఉగాది కవితలో ఉగాది పండుగ తెలుగు ప్రజలకు నూతన సంవత్సరం ప్రారంభ కాలం సహజంగా ఉగాది వచ్చేసరికి పండించిన ధాన్యం వ్యవసాయ పంటలు ఇంటికి చేరుతాయి ప్రజలు ఆనందంతో ఉగాది కొత్త సంవత్సర వేడుకలు జరుపు కుంటారు అయితే రచయిత ఆనాడు గుజరాత్ రాష్ట్రంలో బూజు కచ్ ప్రాంతంలో సంభవించిన భూకంప ప్రకృతి విలయానికి ఇల్లు లక్ష గృహాల నేలమట్టం అయినాయి లక్షల ప్రాణాలు మట్టిలో కలిశాయి.

ఈ సారీ వసంతం
పచ్చదనంతో కాదు
కత్తులు మింగిన
మిత్తి రంగులో వచ్చింది

దీని తర్వాత సిబ్బంది ఎండ్లూరి సుధాకర్ గారు ప్రకృతి

వైపరీత్యాల వల్ల పంటలు పండక రైతులు అప్పులు చేసి మిత్తిలు కట్టలేక వడ్డీ వ్యాపారుల దౌర్జన్యాలను ఎండగట్టాడు. వసంత రుతువులో పంటలు సస్య శ్యామలంగా సిరులు కురిపిస్తాయి వరుసగా ప్రతి సంవత్సరం వర్షాలు కురవక వేసిన పంటలు పండక కరువు ఏర్పడి వడ్డీ వ్యాపారుల కదంబ హస్తాలలో సిలువ అవుతున్నారని వసంత రుతు వసంతాన్ని తీసుకురాలేదు విషాదాన్ని తీసుకువచ్చిందని కవి గారు తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

గొప్పల గోత్రాలు విప్పటానికి
దేశమంతట హింసోపదేశమే
మనస్సు మేఘమంతా రక్త సందేశమే
ఇక మనిషి గురించి
మాట్లాడుకోవడం మాట్లాడుకోవడం మానేస్తే మంచిది
ఇప్పుడు మనుషులు ఎవ్వరు లేరు
అంతా హంతకులు ఆదిమానవులే
దేవుళ్ళందరూ ద్రోహం చేసి
రాతి కళ్ళకు నెత్తుటి కాటుక దిద్దుకున్నారు

నాటి తిక్కన భారత కాలంలో కానీ నేటి భారత కాలంలో కానీ మనుషులు మానవత్వాన్ని మరిచి మతం అనే మత్తులో మునిగి విచక్షణారాహితంగా చంపుకోవడం హత్యలు అత్యాచారాలు హింసతో సమాజంలో బయో త్పాతం సృష్టిస్తున్నారు మతం మనుషుల్ని సమాజాన్ని విడదీస్తుంది మానవత్వాన్ని మంటల్లో వేసి వేంపుతుంది కనుక ఎండ్లూరి సుధాకర్ గారు కుల మత రహిత సమాజం కావాలని ఆకాంక్షించాడు. దేవుళ్ళ పేరుతో ఉ త్సవాలు జాతరలో మూగజీవాలను బలివడాన్ని మూఢ నమ్మకాలను విడానాడాలని ప్రజలు సమాజం అజ్ఞాన అంధకారం నుండి విజ్ఞాన వెలుగులోకి ప్రస్థానం సాగించా లని కోరుకున్నాడు.

**ఒక వీరుడి తల్లి :**

రాష్ట్రమేదైన కావచ్చు
రక్తమేదైన కావచ్చు
ఈ దేశం యుద్ధ వీరుల పురిటిశాల
వర్గమేదైన కావచ్చు
వర్ణమేదైన కావచ్చు
వీరమాతల ఓడి నెత్తుటి ఉయ్యాల
దుఃఖాన్ని ఆపగలమా
కడుపు చిచ్చు ఆర్పగలమా
కొడుకును కొబ్బరికాయల
యుద్ధ దేవతకు నైవేద్యం ఇవ్వడమంటే
ఓట్లు దండుకున్నంత సులభం కాదు కదా
తన దేహంలోని రక్త శకలాన్ని
మంచుకొండకు బలివ్వడం అంటే
విరాళమిచ్చినంత తేలిక కాదు కదా

తల్లులు. దేశ సరిహద్దులో కాపలా కాసే సైనికునికి రాష్ట్రాలతో సంబంధం లేదు రక్త సంబంధాలతో సంబంధం లేదు ప్రాంతీయతతో సంబంధం లేదు కులా లతో కానీ వర్గాలతో కానీ వర్ణాలతో కానీ సంబంధం లేదు కాపలాదారుని కంటికి కనిపించే లక్ష్యం గమ్యం నా దేశం యొక్క సార్వభౌమత్వాన్ని కాపాడటం నా దేశం యొక్క సౌభాగ్యాన్ని తాకట్టులోకి వెళ్లకుండా నిలువరించడం నా దేశ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవడం కోసం సైనికుడు తన శ్వాసను ఆనందంగా వదులుతాడు సైనికులు స్వార్థం లేకుండా నిస్వార్థంగా దేశ రక్షణకు ఆత్మబలిదానం చేస్తున్నారు ఎందరో తల్లులు దేశం కోతకు గురికాకుండా ఉండడానికి తమ కడుపు పోతను పణంగా పెడుతున్నారు. కానీ నేడు దేశంలోపల సదానంగా కొందరు రాజకీయ నాయకులు స్వార్థ బుద్ధి నాయకులు రాజ్యాధికారమే పరమావధిగా భావించి దేశాన్ని ప్రాంతీయ వాద వేర్పాటు వాదానికి తెరలేపి దేశ విభజనకు చిచ్చు లేపుతున్నారు ప్రాంతాలవారీగా విభజన ఉద్యమాలు మతాలవారీగా విభజన కులాలవారీగా విభజన వర్గాల వారీగా విభజన ఆఖరికి మనిషి పేర్లతో వారిగా విభజన విభజన గా సమాజం చీలిపోతుంది విభజించి పాలించు అనే స్వార్థపూరిత ఆలోచన దేశ సమగ్రతను అస్తిత్వాన్ని దెబ్బతీస్తాయి. మనమంతా భారతీయులం కుల మత ప్రాంత వర్ణ వర్గాల భేద భావాన్ని వదిలి సమత మమత భావాలని పెంపొందించుకోవాలని ఎండ్లూరి సుధాకర్ గారు భావించారు.

**ఆధార గ్రంథాలు :**


1. ఎండ్లూరి సుధాకర్, నల్ల ద్రాక్ష పందిరి.
2. ఎండ్లూరి సుధాకర్, కొత్త గబ్బిలం.
3. గుర్రం జాషువా, గబ్బిలం.
4. బోయి భీమన్న, గుడిసెలు కాలిపోతున్నాయి.
5. ఎండ్లూరి సుధాకర్, మల్లె మొగ్గల గొడుగు.


★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# ప్రవాహం నాటకం - సామజిక మార్పు



- డా॥. డి. సుజాత

తెలుగు లెక్చరర్, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, యర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా.

**ఉపోద్ఘాతం :**

తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహిత, కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు రచించిన సాంఘిక నాటకం "ప్రవాహం" మానవుడు సంఘజీవి. సమాజంలో జీవిస్తున్నప్పుడు కాలక్రమంలో కొంత మార్పు సంతరించు కోవడం సహజం. మార్పుకి అనుగుణంగా మనిషి మారతాడు. క్రమంగా సంఘ జీవనంలో కూడా కొన్ని మార్పులు వస్తాయి. దానికి అనుగుణంగా ఆచారాలు, అలవాట్లు మారతాయి. ఆ మార్పు భాషపై కూడా ప్రభావాన్ని చూపుతుంది. పరిస్థితులను బట్టి కలిగే సామజిక మార్పుని చూపించే నాటకమే "ప్రవాహం".

**కథా నేపథ్యం :**

బ్రిటిష్ వారు వాణిజ్య రంగ అభివృద్ధిలో భాగంగా 1611 లో ఆంధ్రదేశంలోని "మచిలీపట్నంలో" ఈస్టిండియా కంపెనీ శాఖను ఏర్పాటు చేశారు. ఆ కంపెనీ రాకతో ఆంధ్రదేశంలో ప్రజల జీవన విధానంలో సంతరించుకున్న మార్పులను, మర్పుకి అనుగుణంగా మారలేక, తాము అప్పటి వరకు అనుసరించిన మార్గాన్ని వదల లేక పాత కొత్తల మేళవింపులో జరిగిన కొన్ని సంఘటనలను విశ్వ నాథ ఈ నాటకం ద్వారా తెలియజేశారు. క్రీ.శ. 1953లో ఈ నాటకం రాశారు.

**ప్రవాహం నాటకం - పాత్రలు :**

రంగయ్య - తండ్రి
సుందరం, మనోహరం - రంగయ్య కొడుకులు
ఇందిర, నాన్సి - రంగయ్య కోడళ్ళు
ఉప్పయ్య - డాక్టర్
తిప్పయ్య - పెద్ద మనిషి
గంగాధరం - సుందరం కొడుకు

**ప్రవాహం నాటకం - సామజిక మార్పు :**

ప్రవాహం నాటకంలో రంగయ్యకి సుందరం, మనో హరం అనే ఇద్దరు కొడుకులుంటారు. పెద్ద కొడుకు సుందరం అతని భార్య ఇందిర తల్లి లేకపోయినప్పటికీ కష్టపడి మనోహరాన్ని చదివిస్తారు. అతను ఇంగ్లీష్ చదువు చదువుకుని మంచి ఉద్యోగంలో చేరి నెలకి 900. రూ. జీతం సంపాదిస్తూ తండ్రి, అన్నా వదినలకు రూ. 150 నుండి రూ. 200 ప్రతి నెలా పంపిస్తూ ఉంటాడు. కొంత కాలం తరువాత అతను "నాన్సీ" అనే క్రైస్తవ అమ్మాయిని పెళ్ళిచేసుకుంటాడు. కులాంతర వివాహం చేసుకొన్నాడని తెలిసి రంగయ్య అతని పెద్దకొడుకు సుందరం, కోడలు ఇందిర చాలా మనోవ్యదకి గురవుతారు. ఊరిలో పరువు పోయిశీదని బాధ పడతారు. మనోహరంకి తెలియ కుండానే వారి గ్రామంలోని "కళ్యాణం" గారి కూతురితో

వివాహం చేయాలని నిశ్చయించారు. ఆ విషయాలు తలచుకొని బాధ పడుతూ ఉంటే తిప్పయ్య అనే పెద్ద మనిషి పుండు మీద కారం చల్లినట్లు కొంత వెటకారంగా మాట్లాడటం వారిని ఇంకా బాధపరుస్తుంది.

తన కొడుకు కులాంతర వివాహం చేసుకున్నాడని తెలిసి రంగయ్య ఇల్లు వదిలి వెళ్ళాలని కూడా నిర్ణయించు కుంటాడు. చిన్న కొడుకు మొఖం చూడకూడదు అను కుంటాడు. అతని మనుమడు గంగాధరం కూడా ఇంగ్లీష్ చదువుపై మక్కువ చూపుతున్నాడని తెలిసి బాధపడతాడు. పెద్ద ఉద్యోగస్తుడు అవుతాడని చిన్న కొడుకు మనోహ రాన్ని ఇంగ్లీష్ చదువు చదివిస్తే మంచి ఉద్యోగం వచ్చిందన్న సంబరమే లేకుండా పోయిందని బాధ పడతాడు.

ఈస్టిండియా కంపెనీ వారు మత విశ్వాసాలను నాశనం చేయడానికే ఇంగ్లీష్ చదువు ప్రవేశపెట్టారని తిప్పయ్య అంటాడు. ఆ కంపెనీ పెట్టిన 200 ఏళ్ళ నాటికి మన సమాజంలో పెను మార్పు సంతరించుకొంది. మనం ఎవరిమో తెలియకుండా అయిపోయింది అని తిప్పయ్య బాధపడుతూ ఉంటే క్రైస్తవ మతం కూడా మంచిదేనని మనోహరం అనడం. అవును ఒక తరానికంటే రాబోయే తరమే గొప్పదని గంగాధరం తన బాబాయి మనోహరంకి చెబుతాడు. మా అమ్మ కన్నా నాన్సీ పిన్ని తెలివైనది. వంట చేయదు, పెడ చేయదు, తిప్పయ్య తాత వాళ్ళ అమ్మ మాదిరిగా వడ్లు దంచదు. ఆ తిప్పయ్య తాత తల్లి కంటే మా అమ్మనయం. మా అమ్మ కంటే నాన్సీ పిన్ని నీవు నయం. నీ కంటే రేపు నేను చేసుకోబోయే నా భార్య నయం అంటాడు. అతని మాటలను బట్టి సమాజంలో జీవన విధానంలో అభివృద్ధి దశలో పెనుమార్పులు సంతరించుకున్నట్లు తెలుస్తుంది. మనోహరం భార్య నాన్సీ మరియు గంగాధరం మాటలను పరిశీలిస్తే ఎవరి కుల మతాలు వారికి, ఎవరి బాష వారికి గొప్పగానే ఉంటాయని తెలుస్తుంది. భిన్న ఆచార అలవాట్లు ఉన్న వ్యక్తులు ఒక కుటుంబంగా ఏర్పడితే ఎదురయ్యే సమస్యలు ఆహారపు అలవాట్లలో భేదాలు ఈ నాటకం ద్వారా స్పష్టంగా అవగత మవుతాయి.

ఆడవాళ్ళు చదువుకోవాలని అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రంగనాధనాయుడు మనో హరంతో అన్న మాటల ద్వారా తెలుస్తుంది. "మనోహరం గారూ మిమ్మల్ని నేను కంగ్రాచ్యులేట్ చేస్తున్నాను. మన సంఘమంతా పుచ్చి పోయింది. మీరు మంచి పని చేశారు. ఈవిడ (నాన్సీ) M.A. పాసయ్యిందా ? ఆడవాళ్ళు చదువు కోవాలి. అన్నప్పుడు తిప్పయ్య చదువంటే ఇంగ్లీషేనా ? తెలుగు కూడా చదువేనా ? అంటే రంగనాధ నాయుడు తెలుగులో ఏముంది? వీభూది, పిండికట్టెలు, అంగా స్త్రాలు అంటాడు. గంగాధరం ఇంగ్లిష్ లో ఏముంది? అంటే, అంతా అందులోనే ఉంది అని మనోహరం అంటాడు. తిప్పయ్య ఆ ! బ్రాంది, బీరు,ఫోర్క్, బెడ్ కాఫీ అన్నీ అందులోనే వున్నాయని అంటాడు. అంటే కాలక్రమంలో ఇంగ్లీష్ వారి రాకతో మన భాషపై ప్రజలకు కొంత చులకన భావం ఉంది. తెలుగు నేర్చుకోవడం, చదవడం వల్ల ఉద్యోగాలు రావు. జీవనోపాది అంతగా లేదు అనే అభిప్రాయం ప్రజలలో పాతుకుపోయిన తీరు తేటతెల్లమవుతుంది. అంతే కాక వారి ఆహారపు అలవాట్లు మన జీవన విధానంలోకి వచ్చి మన ఆహారపు అలవాట్లు మరుగున పడుతున్నవి. కాఫీ, టీ, టిఫిన్లు అలవాటైనట్లు తెలుస్తుంది.

**ప్రవాహం – నామసార్ధక్యం :**

విశ్వనాథ వారి ప్రవాహం నాటకానికి ఆ పేరు నూటికి నూరు శాతం సరిపోతుందని చెప్పవచ్చు. ఎందుకంటే బ్రిటిష్ వారి రాకతో కాలానుగుణంగా భారతదేశంలో, ఆంధ్రరాష్ట్రంలో పెనుమార్పులు సంతరిచుకున్నాయి. పూర్వీకుల నుండి వచ్చిన పద్ధతులు, కట్టు బాట్లను విడువలేక బాధపడిన రంగయ్య, సుందరం, ఇందిర లాంటి వారు ఉన్నప్పటికి యువతరం ఆర్ధికంగా అభి వృద్ధిని సాధించడానికి సినీరంగంలోకి వెళ్ళిన గంగాధరాన్ని చుస్తే యువత మార్పుని కోరుకున్నట్లు తెలుస్తుంది. సుందరం, ఇందిరలు కొంత పాతకాలపు పద్ధతుల ధోరణితో ఆలోచించినా అవసరతలను బట్టి సర్దుకుపోక తప్పదని తెలుస్తుంది. ఉప్పయ్య వంటి (డాక్టర్) చదువరులు మార్పు వైపు పయనించారు. కొత్త నీరు వస్తే

ఆ ప్రవాహ వేగానికి పాత నీరు కొట్టుకు పోయినట్లు సామజిక, ఆర్ధిక, విద్య, వైద్య రంగాలలో కలిగిన మార్పులు,వివాహ విషయంలో "కులాంతర వివాహాలు" పెరగడం నూతనత్వాన్ని సంతరించికున్నాయి. ఇష్టం ఉన్నా లేకపోయినా మారే పరిస్థితులను బట్టి, అవసరాలను బట్టి మార్పు కలుగుతుంది అనే విషయం "ప్రవాహం" అనే నాటకం ద్వారా తెలుస్తుంది. వెల్లువలో పాతది పోయి కొత్తదనం ఎప్పటికప్పుడు సంతరించుకొంటుంది. కావున ఈ నాటకానికి ప్రవాహం అనే పేరు నూటికి నూరు శాతం సరిపోతుంది.

**ముగింపు :**

ఈ విధంగా విశ్వనాథ బ్రిటిష్ వారి పాలనలో మన సమాజంలో కలిగిన ఆర్థిక, సామజిక, విద్య, వైద్య, భాషా పరమైన మార్పులను తెలియజేశారు.

**ఆధార గ్రంధం :**

1. విశ్వనాథ వారి " సాంఘిక నాటకాల సంపుటి".

★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# ప్రకృతి జీవన విధానం - మానసిక శారీరకోల్లాసం



- డా॥. మడకశిర రాజేశ్వరి
ఇం.నెం. 12-2-742, ఆశోక్ నగర్, అనంతపురం.

డా॥. చార్య తిరుమల కవిగారు 'మణిపుష్పకం' అనే పద్య కవితాఖండికలను రచించి 1999లోనే ముద్రించారు. వారి కవితాఖండికలలో కృత్రిమ జీవన విధానాన్ని ఖండించి, ప్రకృతి (సహజ) జీవన విధానాన్ని ప్రోత్సహించే పద్యాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో ఒకటి రెండింటిని మాత్రమే ఇక్కడ వివరించుకుందాం.

మానవుడు సంఘజీవి. కాని ఈ నాటి మనుషులు ఎవరికి వారే యమునాతీరే అన్నట్టుగా ఉంటున్నారు. పూర్వకాలంలో పల్లెల్లో అందరూ కలిసి మెలిసి జీవించేవారు. బంధువులతోనూ, కులం వాళ్ళతోనూ మాత్రమే కాకుండా ఒకరినొకరు వరుసలు పెట్టి పిలుచుకునేవారు. మామా! అల్లుడూ, బావా, అన్నా, పెద్దనాన్నా, చిన్నాన్నా, పిన్నమ్మా, పెద్దమ్మా, అత్తా అని ఇలా వరుసలు పెట్టి ఆప్యాయంగా పిలుచుకుంటారు. అదే పట్నంలో అయితే పదేళ్ళనుంచి ఒకే చోట నివసిస్తున్నా పక్కింటివారి పేర్లు తెలియవు. దీన్ని బట్టి మానవసంబంధాలు ఎంతగా దూరమవుతున్నాయో తెలుస్తోంది. రైతులు వ్యవసాయం పనులు లేనప్పుడు తీరిక సమయాల్లో పెద్దవాళ్ళు సైతం ఆడుకునేవారు. ఉప్పుతెచ్చే ఆట, చిల్లాకట్టెలాట, చెండాట, ఈతకొట్టె ఆటలు ఇలా ఎన్నో ఆటలు ఆడుకుంటారు.

తత్త్వగీతాలు, భజనపాటలు, కోలన్న పాటలూ పాడుకుంటారు. దీంతో భక్తిమాట అటుంచి అది "రాగాథెరపీ"గా పనిచేసి మానసికోల్లాసం కల్గడమే కాకుండా రక్తపుపోటు సాధారణ స్థితికి (నార్మల్ స్టేటస్‌కి) వస్తుంది.

ఇటీవల చాలా కాన్వెంటు స్కూళ్ళు కార్పొరేట్ కాలేజీలు సాంస్కృతిక కార్యక్రమాలకు గాని, ఆటలకు గానీ ఏ మాత్రమూ ప్రాముఖ్య మివ్వడం లేదు. వీటి నిర్వాకం వల్ల మానసిక విశ్రాంతి లభించక విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. ఒక్కోసారి ఆ ఒత్తిడి నుంచి తేరుకోలేక తనువులు చాలించే పరిస్థితి కూడా ఏర్పడుతుంది. మూడు నాలుగు సంవత్సరాల క్రితం కార్పొరేట్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు వరుసగా సామూహిక ఆత్మహత్యలు చేసుకున్నదిందుకే. ఇప్పటికీ రాష్ట్రంలో ఆయా కళాశాలల్లో అడపాదడపా ఇలా ఆత్మహత్యలు చేసుకుంటూనే ఉన్నారు. జీవితమంటే డాక్టర్ కోర్సులూ, ఇంజనీరింగ్ కోర్సులే కాదు. ప్రపంచంలో వెయ్యిన్నీ నూటాతొంబై ఆరు కోర్సులు, వివిధ విభాగాలూ ఉన్నాయి. వాటిల్లో అంతకంటే ఎక్కువగా రాణించవచ్చు. ఇది తెలియక ఇటు తల్లిదండ్రులూ, అటు కార్పొరేట్ కాలేజీలు పిల్లలకు ఒత్తిడి పెడుతూనే ఉన్నారు. కాబట్టి విద్యార్థి ఆసక్తిని బట్టి తర్ఫీదు ఇప్పించాలి. అంతే కాని చదువూ చదువూ అంటే ఆత్మహత్యే శరణ్యమవుతుంది.

అందుకే మానసికోల్లాసం రావడానికి ఆటలాడుకోవాలి. అందుకే ఇటీవల ఎండకాలం సెలవుల్లో కూడా పాఠ శాలలు, కాలేజీలు పెట్టుకొనే వాటి గుర్తింపు ప్రభుత్వం రద్దు చేస్తుందని హెచ్చరించేదాకా పరిస్థితి వెళ్ళింది.

అన్నిటికంటే జీవితం ముఖ్యమని జీవితపు విలువను తెలియజేయాలి. అప్పుడు ఆత్మహత్యలు కొంతవరకూ తగ్గుతాయి. మంచికాలం వచ్చేదాకా నలుడు, భీముడు లాంటి వాళ్ళు వంటల వాళ్ళుగానూ, సేవకులు గాను కాలం గడిపారు. రాణాప్రతాప్‌సింగ్, తన సైనికులూ అక్బర్‌తో కొండల్లో ఉండి పోరాడేటప్పుడు తిండిగింజలు అయిపోతే గడ్డివిత్తనాల పిండితో తయారు చేసిన రొట్టెలు తిని అక్బర్‌తో పోరాడి తన రాజ్యాన్ని తాను తిరిగి పొందాడు. ఇలాంటి జీవిత సత్యాలు చెప్పే చదువులు టెక్నికల్ కోర్సులకు ఉన్నట్లయితే విద్యార్థులు ఒడి దుడుకులను తట్టుకొని నిలబడతారు[1].

పసిపిల్లల్ని కూడా ఈనాటి తల్లిదండ్రులు పసితనాన్ని అనుభవించనీయడంలేదు. తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వో ద్యోగమో, ప్రయివేటు ఉద్యోగమో చేస్తూ ఉంటారు. అలాంటి వారు తమ పిల్లల్ని తీసుకొనిపోయి ఏ బేబీకేర్ సెంటర్లలోనో వదిలేస్తారు. ఈ పరిస్థితి ఎందుకొచ్చిందంటే అమ్మమ్మను కానీ, నాయనమ్మను కానీ ఇంట్లో ఉండ నివ్వకపోవడమే కారణం. అవ్వా తాతలు లేని వాళ్ళకయితే బేబీకేర్ సెంటర్లు తప్పవు. ఉన్నవాళ్ళు కూడా తమ తల్లిదండ్రుల్ని దూరంగా పెట్టి తమ పిల్లల్ని బేబీకేర్ సెంటర్లలో పెడుతున్నారు. ఇలా పిల్లలు అవ్వాతాతల దగ్గర పెరగకపోవడంతో వాళ్ళ ప్రేమానురాగాలు కరువై మానసికంగా దెబ్బతిని జీవితంలో ఏదో పోగొట్టుకున్న వాళ్ళలాగా ఉండి, క్రుంగిపోవడమో లేదంటే ఉన్మాదు లుగా తయారుకావడమో జరుగుతుంది.[2]

డా॥. ఆచార్య తిరుమల కవి మానవత్వమే కాదు మాతృత్వ భావన కూడా కొరవడుతోందన్నాడు. ఆధునిక మహిళలకు తమ సొంత బిడ్డల్నే ఆప్యాయంగా ఎత్తుకొని వీధి తిప్పుతూ వాత్సల్యంతో లాలించడానికి కూడా ఓపిక లేదన్నాడు. తమ నాజూకుతనానికి, ఒయ్యారాలకు పిల్లలు అడ్డమవుతారని ఆ పని చెయ్యలేకపోతున్నారు అంటూ తన పద్యంలో ఈవిధంగా ఖండించాడు.

ఉ॥ పెంచగలేరు కన్న పసిబిడ్డల నెత్తుక ద్రిప్పి, ప్రేమతో
కంచములోని బువ్వ సరిగా తినిపించగలేరు వీధి చూ
పించగలేరు గాని పరుగెత్తుచు కుక్కలచేత పర్వులె
త్తించగ నిద్రలేచు జనులెంత ప్రబుద్ధులో చెప్ప నేటికిన్. (వి.చి.5)

తాము సొంతంగా కన్న బిడ్డలనే కొంతమంది ఆడ వాళ్ళు ఆప్యాయంగా ఎత్తుకొని త్రిప్పుతూ అన్నం కూడా సరిగా తినిపించరు. తినిపించడానికి వాళ్ళకు సమయం ఉండదు, ఉన్నా ఓపిక ఉండదు. కని, ఎవరి వాతనో పడేస్తారు - అమ్మమ్మో, నాయనమ్మో, పసిపాప పెద్దమ్మో చూసుకుంటుంది లెమ్మని. అయితే ఇలాంటి వీళ్ళే తెల్ల వారుజామునే నిద్రలేచి, బొచ్చుకుక్కలను గొలుసులతో పట్టుకొని, ఏ... టామీ! లిల్లీ ! జానీ ! జాకీ ! పప్పీ ! టంగూ ! టుస్కూ అనుకుంటూ వీధిలో పరుగులెత్తించు కుంటూ పోతుంటారు. వీళ్ళుఎంత ప్రబుద్ధులో ఏం చెబు తావులే పాపం! మానవత్వమే కాదు మాతృత్వభావన కూడా తగ్గి పోతుందని కవి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

ఇలా వీళ్ళు కుక్కల వెంట అయినా పడటానికి ఇష్ట పడతారు కాని తమ స్వంత బిడ్డలను మాత్రం ఏనాడూ సరిగా పోషించరు, పట్టించుకోరు. వీళ్ళ మనస్తత్వం ఆ పరంధామునికైనా తెలుసునో తెలియదో !

పాపిష్ఠిలోక ఛాయలు
పాపాయిల పైన బడిన భవితను పుణ్యం
బేపారదు కాన తొలుత
జ్ఞాపక ముంచుకొనవలెను సంతానంబున్. (వి.చి.6)

ముందుగా ఎవరి కన్నబిడ్డలను వాళ్ళు జ్ఞాపక ముంచుకోవాలి. అలక్ష్యం చేయకుండా వాళ్ళను పట్టించు కోవాలి. అంటే వాళ్ళను మరచిపోకుండా తల్లి బాధ్యతగా ఏమి చెయ్యాలో అదంతా చెయ్యాలి. అలా చెయ్యలేక పోతే పుణ్యం రాకపోవటం మాట అటుంచి, ఘోరనరక కూపంలో పడిపోతారు జాగ్రత్త ! మరి కొంతమంది

ఉంటారు. పూజలు, వ్రతాలు రోజుకు వందసార్లు దేవునికి, తులసి చెట్టుకు పడిపడి మొక్కుతుంటారు. ఇన్ని చేసే వీళ్ళు తమ స్వంతం పిల్లల్ని కూడా ఏమాత్రమూ పట్టించు కోరు. కేవలం వ్రతాలు, మొక్కులూ కాదు కావలసింది. బాధ్యతలు సరిగా నిర్వర్తిస్తున్నామా అనేది. తామే ఆత్మ విమర్శ లేదా ఆత్మశోధన చేసుకోవాలి. అందుకే వేమన 'చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా !' అని అన్నాడు. ఇతరులు నోటికి వచ్చిన ఎన్ని తిట్లు తిట్టినా అలాంటిచోట్ల అలాగే పడిచస్తారు కాని నిజమైన గౌరవముండే చోట ఉండర దెందుకో మరి ! తిరుమల గారు ఎంత చక్కగా లోకాన్ని పరిశీలించారో చూడండి.

తే॥ చెడ్డ వాసన కలవాటు పడ్డ ప్రాణి
మంచి వాసన కేరీతి మనసు పడును ?
ఎవరి కంపు వారికెపుడు నిష్టమగును
చెత్తపైన పన్నీటిని చిలుకుటేల ! (విచి.7)

ఎవరైనా ఏదైనా మంచి చెబితే కొంతమంది వినరు. ఇదేదో చాదస్తంలాగా ఉందే అనుకుంటారు. లేకపోతే ఎవరికీ కాబట్టని మంచితనం లేదా పరోపకారం, కర్తవ్య నిర్వహణం, బాధ్యత, ఋజుమార్గం, సత్ప్రవర్తన వీడికే లేదా ఈమెకే పట్టిందేమో అనేవాళ్ళు ఉన్నారు. స్కాము లకూ, లంచాలకూ అడుగడుగునా మోసాలకూ, వంచకు లకు అలవాటు పడ్డవారు ఇంకోరకంగా నడచుకొమ్మంటే వాళ్ళకు ఇబ్బందిగానే ఉంటుంది మరి ! ఏ విధంగా అంటే చెడ్డవాసనకు అలవాటు పడ్డ ప్రాణులు మంచి వాసనను భరించలేవు కూడా. ఎలాగంటే దీనికి అంద రెరిగిన దృష్టాంత మొకటి ఉంది.[3]

ఒక ఊళ్ళో రామయ్య అనే అతనికి ముగ్గురు కూతుర్లు. యుక్త వయస్సు రాగానే సంబంధాలు చూసి తండ్రి ముగ్గురికీ వివాహాలు చేసేశాడు. ఆ ముగ్గురు అక్కాచెల్లెళ్ళు అత్తగారి ఇళ్ళకు కాపురానికి వెళ్ళిపోయారు. ఎంతోబాగా కలిసిమెలిసి ఉన్న వీళ్ళు వివాహాల కారణంగా వేర్వేరు ఊళ్ళలో ఉన్నారు. పెద్దామె భర్త ఎండుచేపలు అమ్మేపని చేస్తున్నాడు. రెండవ ఆమె భర్త కల్లు అమ్మేపని చేస్తున్నాడు. మూడవ ఆమె భర్త పూలు అమ్మే పని చేస్తున్నడు. విడిపోయి చాలా రోజులు కావటంతో అక్కాచెల్లెళ్ళకు ఒకరి కొకరికి చూడాలని పించింది. వెంటనే పెద్దామె రెండవ ఆమె ఊరికి పోయింది. ఆమెతో మాట్లాడిన తర్వాత ఆ ఇద్దరూ కలిసి తమ చెల్లెలు మూడవ ఆమె ఊరికి పోయారు. ఈ లోగా రాత్రి కావడంతో మూడవ ఆమె ఇంట్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. భోజనం చేసిన తర్వాత చెల్లెలు అక్కగార్ల ఇద్దరికీ పరుపులు వేసి పండబెట్టింది. అక్కగార్ల ఇద్దరికీ అర్ధరాత్రి అయినా నిద్ర పట్టలేదు. పెద్దామె అంటుందీ 'ఛీఛీ ! ఏం కొంప ఇది. పాడు పూల కంపు కొడుతోంది. ఇంత వాసనకి వీళ్ళు రోజూ ఎట్లా నిద్రపోతున్నారో ఏమో !' దానికి వంతపాడుతూ రెండవ ఆమె కూడా 'అవునక్కా' ఇంత పూల కంపు కొడుతూఉంటే వీళ్ళు ఎంతబాగా నిద్రపోతున్నారో చూశావా! మనకే నిద్రరాలేదు' అంటుంది. చేసేది లేక చెల్లెల్ని పిలిచారు. ఏమక్కా అంటూ వచ్చిం దామె. 'ఏమీ లేదూ ఈ పూల వాసనకి మాకు నిద్రరాలేదు కాని ఎక్కడైనా ఎండు చేపలు తెచ్చి, నా తలపాటున పెట్టమ్మా ! అట్లాచేస్తేనన్నా నిద్రపట్టవచ్చు' అంటుంది పెద్దామె. 'అవును ఆ పని చెయ్. నాకు కూడా రెండు మూడు కల్లుముంతలు తెచ్చి నా తలపాటున పెట్టు. లేకపోతే నాకు నిద్ర వచ్చి చచ్చేట్టు లేదు' అంటుంది రెండవ ఆమె. గత్యంతరం లేక ఏదో విధంగా అంత అపరాత్రి పూట కష్టపడి తెచ్చి, ఎండుచేపలు ఒకామె తలపాటున, కల్లుముంతలు ఇంకో ఆమె తలపాటున పెడితే అప్పుడు వాళ్ళు హాయిగా నిద్రపోయారట. అందుకే కవి ' చెడ్డవాసన కలవాటు పడ్డ ప్రాణి మంచి వాసనకేరీతి మనసుపడు' నన్నాడు. అందువల్ల పాడు జీవితానికి అలవాటు పడ్డ మానవులు సత్ప్రవర్తన గల జీవితానికి, స్కాములు, లంచాలు లేని జీవితాలకు అలవాటు పడా లంటే చాలా కష్టం - పై దృష్టాంతంలో లాగా. మనిషి అయినందుకయినా మారాలి. ఇలా వీళ్ళనుంచి ఆశిం చడం కూడా తప్పే అంటాడు కవి. ' చెత్తపైన పన్నీటిని చిలుకుటేల, ఎవరి కంపు వారి కిష్టమగు' నన్నాడు.

ఇటీవల పురుషులు కానీ, స్త్రీలు కాని చాలా ఆలస్యంగా పెళ్ళిళ్ళు చేసుకుంటూ ఉంటారు. ఇది సరి యైన పద్ధతి కాదు. బాల్య వివాహాలు ఎంత అనర్థ

దాయకమో, ఆలస్యవివాహాలు కూడా అంతే అనర్థ దాయకం. ప్రసవం కష్టమవుతుంది. బిడ్డ ప్రేవుల కేసుకొని పుట్టి ఒక్కోసారి తల్లి ప్రాణానికి ముప్పు ఏర్పడుతుంది. డౌన్ సింప్రోమ్ పిల్లలు పుడతారు. లేదా అసలు పిల్లలు పుట్టకపోవచ్చు. డౌన్ సింద్రోమ్ అంటే నెత్తిమీద కళ్ళు, నోరు ఎటో ఉండి, కడుపు లావుగా ఉండి వికారంగా బిడ్డ పుట్టడం. ఆలస్యంగా వివాహం చేసుకుంటే కొంత మంది మగవాళ్ళ వీర్యకణాలలో జీవకణాల శాతం తగ్గి పోవచ్చు. అలాగే ఆడవాళ్ళలో అండాశయం బలహీనం కావచ్చు. ఇవే కాకుండా అనేక కారణాలు తోడై, ఆలస్య వివాహాల వల్ల సంతానం కలుగక పోవచ్చు. ఇటీవల 42 నుంచి 45 ఏళ్ళ వయస్సు కల్గిన పెళ్ళి కొడుకుల శాతం 36 నుంచి 42 ఏళ్ళ వయస్సు కల్గిన పెళ్ళి కూతుర్ల శాతం ఎక్కువగా ఉందని గణాంకాలు చెబు తున్నాయి.[3] ఇది రెండో పెళ్ళి వయసు ్స కాదు సుమా అండీ!

కొంతమంది ఆస్తి పక్కకి పోతుందని, ఆడ వాళ్ళకు పుట్టినింటిపై ఉండే మోజు కావచ్చు. చదువుకున్న వాళ్ళు కూడా మేనరికపు పెళ్ళిళ్ళు చేసుకుంటూ ఉన్నారు. దీనివల్ల చేయని తప్పుకు తమ పిల్లలు అనారోగ్యానికి గురి అవుతున్నారు. పరపరాగ సంపర్కంవల్ల లాభాలు, ఆత్మపరాగ సంపర్కం వల్ల నష్టాలు- ఇలా సామ్య భేదాలు పదవతరగతి లోపలే సైన్స్ సబ్జెక్టులో అందరూ చదివి ఉన్నా, దాన్ని ఎవ్వరూ పట్టించుకోక తమ పిల్లల్ని అంగ వికలాంగురగానో, మానసిక వికలాంగురగానో గురి చేస్తూ ఉంటారు. ఒక్క క్షణం విచారిస్తే ఇలాంటి దుస్థితినుంచి బయటపడవచ్చు.

ఆధునిక కాలంలో అమెరికా అల్లుళ్ళపై ప్రవాస భారతీయుల అల్లుళ్ళపై మోజు పెంచుకుంటున్నారు ఆడపిల్లల తల్లిదండ్రులు. మరీ కొంతమందయితే భారత దేశంలో ఉద్యోగస్థుడైన వాడికి తమ పిల్లని ఇవ్వమనే వాళ్ళు ఉన్నారంటే వెర్రి వ్యామోహం వేయింతలుగా ఎంతగా పెరిగిపోయిందో తెలుస్తోంది. అమెరికా అల్లుడంటే ప్రిస్టేజిగా ఉంటుందని, స్వదేశపు పెళ్ళి కొడుకంటే నామోషీ అని భావించేవాళ్ళు ఉన్నారు. ఆంధ్రులలో ఈ వ్యామోహం మరీ ఎక్కువ. ప్రవాస భార తీయుల అల్లుళ్ళు పెట్టే ఆరళ్ళకు, చిత్రహింసలకు తట్టు కోలేక ఎందరో ఆడపడుచులు భారతదేశంలోని తమ పుట్టింటికి వచ్చేశారు. ఇలాంటి విదేశీ సంబంధాలు నూటికి ఎనభై అయిదు శాతం విఫలమయ్యాయని ఆంధ్రభూమి (దినపత్రిక) ఒక ప్రత్యేక నివేదిక ఇచ్చింది. మానం మర్యాదల కోసం కోర్టులకెక్కని, బయటపడని కేసులు ఇంకా ఎన్ని ఉన్నాయో అని కూడా ఆ పత్రిక తన నివేదికలో పేర్కొన్నది[4] (విదేశాల్లో ఉండేవాళ్లందరూ చెడ్డవాళ్లుకాదు, కొంతమంది మంచివాళ్ళుకూడా ఉం టారు. కాబట్టి తల్లిదండ్రులు తమ కూతుర్ని ఇచ్చేటప్పుడు ఎన్ని డాలర్లు సంపాదిస్తున్నాడన్నది మాత్రమే కాదు చూడ వలసింది బ్రతకడానికి ఉండి, ఎంత సంస్కారవంతుడన్న దాన్ని చూసి తమ కూతుర్ని ఇస్తే ఆనందంగా సంసారం ఉంటుందేమో అని ఒక్కసారి ఆలోచించాలి.

మానవుడు స్నేహనికి కాని, బంధుత్వానికి గాని, మాన వత్వానికి గాని విలువనివ్వడం లేదు. స్వార్థమొక్కటే పరమార్థమయ్యింది. ఒకరిపై ఒకరికి నమ్మకం లేక నటిస్తూ ఉంటారు. అలా చేసి తమను తాము వంచించుకుంటూ ఉంటారు.

జీవన విధానంలో ఇలాంటి కృత్రిమత్వం వల్ల యూంగ్ (JUNG) అనే మనస్తత్వవేత్త సైన్స్ సాంకేతిక పరంగా ప్రపంచం నాలుగింతలు ఊర్ధ్వముఖంగా అభివృద్ధి సాధిస్తే మానవత్వపు విలువలు ఎనిమిదింతలు అథోముఖంగా అధఃపాతాళానికి పడిపోయాయని గ్రాఫ్ గీసి చూపి మరీ వాపోయాడు. ఏది ఏమైనా ప్రకృతి సహజంగా జీవించేవాళ్ళు తాత్కాలికంగా భౌతికంగా కష్టపడినా వాళ్ళ హృదయాలెప్పుడూ నిర్మలంగా ఉం టాయి. దాంతో వాళ్ళ మనస్సే కాకుండా శారీరక సమస్యలూ వాళ్ళకు అంతగా ఉండవు. కాబట్టి మనుష లందరూ ఈ కృత్రిమ కుటిల జీవనవిధానానికి స్వస్తి చెప్పి మానసికంగానూ, శారీరకంగానూ ఎలాంటి రుగ్మతలు లేకుండా ఉండడానికి ప్రయత్నం చేస్తారని ఆశిద్దాం.

**పాద సూచికలు :**

1. ఆదవాని హనుమంతప్ప : ప్రస్తుత కృత్రిమ జీవిన విధానం - శారీరక మానసిక రుగ్మతలు, ఆకాశవాణి ప్రసంగం, (27-1-2004), కర్నూలు.
2. ఈ దృష్టాంతాన్ని కీ॥శే॥ కొంకా బళ్ళారి తిప్పన్న గారి ఆధ్యాత్మికోపన్యాసం నుంచి గ్రహించి ఉదహరించడమైనది. ఆది సద్గురు మఠం, నింబగల్లు (గ్రా॥), ఉరవకొండ (మం॥) అనంతపురము (జిల్లా)
3. ఆంధ్రభూమి (దినపత్రిక) : మార్చి - 2006.

**ఉపయుక్త రచనలు :**

1. శివప్ప, బూద్యాళు : 'పరతత్త్వ కావ్యవు' శ్రీ ఆదిసద్గురు నిలయ, బళ్ళారి(1980).
2. హనుమంతప్ప, ఆదవాని : 'నీతిబోధక తత్త్వగేయాలు' స్రవంతి, ఏప్రిల్ (1985).

★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# అనిమేష కావ్యం - మానవ విలువలు



- డా॥. కె.డి.డి. మృణాళిని
స్కూల్ అసిస్టెంట్, హైదరాబాద్.

'సాహిత్య సమాజహితం' కోరుతుందనడానికి ఒక ప్రత్యేక ఉదాహరణ డా॥. నందిని సిధారెడ్డి గారిని చెప్ప వచ్చు. వారి కలం నుండి జాలువారిని అనేక రచనలు సమాజంలోని పలు సమస్యలను కళ్ళకు కట్టినట్లుగా చూపారు. పద్యం, వచనం, పాట, కథ, నాటకం, అనువాదం ఇలా - ప్రక్రియ ఏదైనా తనకంటూ ఒక ప్రత్యేక శైలిలో ముఖ్యంగా సమాజ అభివృద్ధి కాంక్షించి అనేక రచనలు చేశారు. అభ్యుదయ అంశాలతో సామాజిక పరిరక్షణ ధ్యేయంగా సిధారెడ్డి విభిన్న రచనలు చేశారు.

**ప్రవేశిక :**

కరోనా వైరస్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా అనేక సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, విద్యా, ఆరోగ్య వ్యవస్థలను తీవ్రంగా ప్రభావితం చేసిన విపత్కర సంఘటన. సమాజాన్ని ప్రతిబింబించే సాహిత్యం ఈ విపత్తును స్పందనాత్మకంగా ఆవిష్కరించింది. ముఖ్యంగా నందిని సిధారెడ్డి రచించిన 'అనిమేష కావ్యంలో' కవితల ద్వారా కోవిడ్ - 19 మహమ్మారి నాటి జీవితానుభవాలు, మానవీయ విలువలు, బాధలు, మానిసక సంఘర్షణలు ఆవిష్కృతమయ్యాయి. ఈ కావ్యం కోవిడ్ నేపథ్యంలో రచించబడింది. దీనిలో ప్రతిఫలించిన మానవీయ అంశాలు సామాజిక దృష్టికోణాలను విశ్లేషించబడ్డాయి.

ఈ కావ్యం 19 కవితలతో రచింపబడింది. అవి : 1. అపరిచితగాథ, 2. వూహాన్ గాథ, 3. యాత్రాగాథ, 4. విపద్గాథ, 5. ఉగ్రగాథ, 6. విస్మయగాథ, 7. వలసగాథ, 8. వియోగగాథ, 8. ఊరిగాథ, 10. ద్వేషగాథ, 11. సత్య గాథ, 12. ప్రాణగాథ, 13. వికృతగాథ, 14. తత్వగాథ, 15. విరాగగాథ, 16. దుఃఖగాథ, 17. త్యాగగాథ, 18. సోయగగాథ, 19. సఫలగాథ.

'అనిమేష అనగా విశ్లేషణాత్మక అవగాహన, పరిజ్ఞానం, అధ్యాయనం, పరిశోధనాత్మక, రుజువు ఆధారిత మొదలైన అర్థాలున్నాయి.

ఈ కవితలు సమాజంలో చోటుచేసుకున్న మార్పులను ప్రతిబింబిస్తూ, కాలక్రమంలో తెలుగు సాహిత్యంలో మానవీయత భావన ఎలా పరిణామం చెందుతున్నదీ స్పష్టంగా చూపిస్తాయి. ఇటువంటి అసాధరణ పరిస్థితుల పట్ల సాహిత్యంలో చారిత్రాత్మక రచనలుగా కోవిడ్ కవితలు నిలుస్తున్నాయని ఈ కావ్యం విశ్లేషిస్తుంది.

**కీలక పదాలు :**

కరోనా నేపథ్య కవితలు, వలస కార్మికులు, సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలు, లాక్‌డౌన్, క్వారంటైన్, మాస్కులు, వర్క్ ఫ్రం హోం, కరోనా కష్టాలు, కరోనా తెచ్చిన మార్పు.

ఊహించని అనుభవం, అనూహ్యమైన ఉపద్రవం ఒక ఊరు ప్రాంతమే కాదు. పల్లెలు, పట్టణాలు, రాష్ట్రాలు, దేశాలు మొత్తంగా ప్రపంచమే అతలాకుతలమైపోతున్న భయానక సంక్లిష్ట వాతావరణం, పరిస్థితులన్నీ తల్ల క్రిందులై అభద్రతా భావం ఏర్పడటం, చనిపోయిన ఆత్మ బంధువులను కూడా చూసుకోలేకపోవడం, ఇంకా ఒక్క మాటలో చెప్పాలంటే ప్రపంచం ఎంతో భావోద్వేగంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయిందని చెప్పవచ్చు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, వైద్య పరిస్థితుల్లో ఆకస్మాత్తుగా పెను మార్పులు సంభవించినాయి. దీనికి కారణం కరోనా వైరస్. సామాజిక పరిణామానికి సాక్షీభూతమైన సాహిత్యంలో కూడా సమకాలీన విషయాలను ప్రస్తావిస్తూ కోవిడ్ కాలపు నాటి పరిస్థితులు వచన కవితల్లో ప్రతిబింబించిన అంశాలను ప్రస్తావించడం జరిగింది. ఇది ఉపద్రవ కావ్యంలోని అనిమేష ఉపద్రవ కావ్యం యొక్క ముఖ్యఉద్దేశ్యం.

**వస్తు వైవిధ్యం :**

కరోనా కాలంలో కరోనా నేపథ్యంలో వచ్చిన 19 ఖండికలను సిధారెడ్డి తనదైన శైలిలో వస్తు వివేచన చేస్తూ ఈ కావ్యాన్ని వెలువరించారు. ప్రధానంగా మానవ విలువలు, వలస జీవనము, భయానక సంఘటనలు, ఆర్థిక పరిస్థితులు, సామాజిక పరిణామం వంటి వస్తువుతో కూడిన కవితలు వెలువడ్డాయి.

**కావ్య విశ్లేషణ :**

కవి దేశానికి ఆత్మ. దేశంలోని ప్రతి సమస్యపట్ల కవి స్పందిస్తాడు. 'కాదేది కవితకనర్హం' అన్నట్లు ప్రతి అంశం, ప్రతి విషయం కవితా వస్తువే. కరోనా వైరస్ గురించి ఈ కావ్యంలో ఆనాటి పరిస్థితులను వర్ణించారు.

"నిశ్శబ్దం నివ్వెర పోయింది / సముద్రం సరాయించింది
అరిచేతి స్వర్గం హఠాత్తుగా కూలిపోయింది"

(అపరిచిత గాథ, పుట : 9)

మానవ జీవితంలో ఏదో ఒక చోట ఘర్షణలతో, సంఘర్షణలతో ఉద్యమాలతో ఈ సమాజం అట్టడుకుతుంది. ఈ పరిస్థితుల్లో మానవునికి ఏ ఆపద వచ్చినా సమకాలీన సామాజిక సమస్యలకు స్పందిస్తూ ఉంటాడు. కవి అనేవాడు కూడా సమాజంలో వ్యక్తే కనుక సమాజంలో నిరంతరం జరుగుతున్న సంఘటనలను గమనిస్తూనే వాటికి స్పందిస్తాడు. అటువంటి కరోనా సంఘటనలకు స్పందిస్తూ నందిని సిధారెడ్డి ఈ కావ్యాన్ని రాయడం జరిగింది.

"జీవితం జీవకళ కోల్పోతుంది / ప్రయోగశాల వెలవెలబోతుంది
విజ్ఞానశాస్త్రాలకు చెమటపడుతుంది / అధికారం తలపట్టుకుంటుంది
జరుగుతున్నదేదో / జరుగవలసిందేదో / అంతుపట్టక జగమే చిన్నబోతుంది"

అపరిచిత గాథ, పుట : 11)

ఈనాడు ప్రపంచదేశాలకు పరిచయం చేయనక్కర్లేని పేరు కరోనా. దీనినే కోవిడ్ - 19 అనే పేరుతో కూడా పిలుస్తున్నారు. ఎన్నో మహమ్మారిలను తరిమికొట్టిన భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ కోవిడ్ ఒక పెనుసవాలుగా మారింది. మనిషిలో ఉన్న స్వార్థంలో మమతల్నే కాదు ప్రకృతిని సైతం ఏవిధంగా ధ్వంసం చేస్తుందో, మనిషే మనిషికి శత్రువుగా ఎలా మారాడో రచయిత ఈ కవితద్వార వివరించాడు.

"సాయంసంధ్య / అలంకరించుకున్న వూహాన్ నగరం అద్భుతం
తీగలు సాగిన స్త్రైవేల మీద
ముంగురుల రెపరెపల్లో నగరం తేలిపోతుంది"

(వూహాన్ గాథ, పుట : 14)

చైనా దేశంలోని 'వూహాన్' నగరంలో ఉద్భవించిన 'కరోనా వైరస్' చిలికి చిలికి గాలి వానలా మారి ప్రపంచాన్నే గడగడలాడించి ఏ మాయదారి మహమ్మారిలా సరిణమించింది. ఈ కరోనా కరాళ నృత్యం చేస్తూ భయంకరంగా విజృంభిస్తూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని పొట్టన పెట్టుకున్నది.

'వూహాన్ నిత్యం కొత్తగా కనబడే నగరం / ఇప్పుడూ కొత్తగానే కనబడుతుంది

ఏడుపు / సిరులు తలకు చుట్టుకున్న నగరం /
ఏడుపు తలకు చుట్టుకున్నది పూలెన్నో''
(వూహాన్ గాథ, పుట : 16)

కరోనా పేదబతుకుల్లో నింపిన విషాదాన్ని, రోజువారీ పనుల్ని కోల్పోయి ఆకలితో అల్లాడి చనిపోయిన దారుణ సంఘటనల్ని, మనుషుల్ని తాకితే వస్తుందన్న భయంతో సాటి మనిషినే దూరం పెట్టడం, ఉపాధి కోసం వలస వెళ్ళిన కార్మికుల దారుణ పరిస్థితుల్ని వివరించడం, విదేశాల నుంచి వచ్చిన వారి ద్వారా కరోనా ఎక్కువగా వ్యాపిస్తుందన్న కారణాల్ని చర్చించడం, కుటుంబాల్ని వదిలేసి కరోనా రోగులకోసం వైద్యం చేసిన వేద్యుల సేవల్ని కొనియాడడం, పారిశుద్య కార్మికులను గౌరవిస్తూ వారిని మనుషులుగా గుర్తించడం, పోలీసు సేవలను మననం చేసుకోవడం లాంటి ఎన్నో విషయాల్ని ఈ కావ్యంలో చిత్రించారు.

''మనిషి నుంచి మనిషి దూరం మాత్రమేనా / రాష్ట్రం నుంచి రాష్ట్రం దూరం
దేశం నుంచి దేశం దూరం / ఎయిర్వేలు రైలువేలు రోడ్డువేలు / సీవేలు స్కైవేలు
ఏ వేలూ లేవు/ వేలు లేని వేళ / వేళ కాని వేళ / వేల శవాలు కుప్పబడతాయి
మోసేవాళ్ళు లేరు / తీసేవాళ్లు లేరు / ఏడ్చేవాళ్లు లేరు''
(విపద్గాథ, పుట : 21)

వ్యక్తుల సమూహమే సమాజంగా వ్యక్తీకరింపబడు తుంది. సమాజం మానవ జీవననానికి రంగస్థలం వంటిది. సమాజంలో ప్రజల జీవన విధానం వారు నివసించే భౌగోళిక వాతావరణ పరిస్థితుల మీద ఆధారపడి ఉం టుంది. సమాజంలో మంచి విలువలకు విఘాతం కలిగి నప్పుడల్లా కవి తన సాహిత్యం ద్వారా స్పందిస్తాడు.

కరోన చేస్తున్న విలయతాండవాన్ని అవేదనాత్మకంగా వర్ణించాడు. ప్రజల్లో అవగాహనను కల్పిస్తూ రాసిన ఈ కావ్యం అందరిని ఆకట్టుకుంది. కరోనాను ఎట్లా ఎదుర్కో వాలె అనే అనగా ఆశను ప్రజల్లో కల్పిస్తూ, దాన్నెదుర్కో వడం పెద్ద కష్టమేమీ కాదని ఆత్మస్థయిర్యానిన నింపుతారు.

''ప్రాణాలకు తెగించిన సాహసం / వైద్య సిబ్బందికి మొక్కాలె
వైరస్తో క్షణ క్షణ యుద్ధం వాళ్లది / బహుశా మనకు చాలా తెలుసు
పట్టలేనన్న పట్టాలుండవచ్చు / అవసరంలేని చిట్టాలెన్నో తెలిసుండవచ్చు
మన శరీరంలో ఏం జరుగుతుందో / మనమే తెలుసుకోలేం''
విపద్గాథ, పుట : 22)

ఈ కవిత ద్వారా కరోన వైరస్ వ్యాపించే తీవ్రతను తెలుపుతూ.. ఇంట్లోనే ఉండాలి, బయటికెళితే ఖత మవుతామంటూ లాక్డౌన్ ప్రాధాన్యతను తెలియజేసిన కవిత. పారిశుద్య కార్మికులు, నర్సులు, పోలీసులు, డాక్టర్లు వీరు నిరంతరం కరోనా పై పోరాడుతూ, ప్రజలకు చేస్తున్న సేవలను వారి త్యాగాలను, డాక్టర్లు, నర్సులు, పోలీసులూ, పారిశుద్య కార్మికులకు వందనాలు అంటూ అద్భుతంగా ఆవేదనా భరితంగా వారి త్యాగాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ కవిత ప్రజల్ని ఆకట్టుకుంది.

''కెమికల్ మాస్కులు / జనరల్ మాస్కులు / ఎన్ 95 మాస్కులు
ఆసుపత్రి మాస్కు ధరించి అలర్ట్ అలర్ట్ / క్వారంటైన్ సెల్ఫ్ క్వారంటైన్
హోమ్ క్వారంటైన్ / వైరస్ కట్టడికి / ఒకే ఒక్క మందు / క్వారంటైన్
క్వారంటైన్ క్వారంటైన్ / ఫిజికల్ డిస్టెన్స్ / సోషల్ డిస్టెన్స్
అప్రమత్తం అప్రమత్త'' (విపద్గాథ, పుట : 24)

కరోనా ఎలా వ్యాపిస్తుందో తెలియజెప్పడం మాస్కులు ధరించడం మీద అవగాహన కల్పించడం, శానిటైజర్ రాసు కోవడం, భౌతికంగా దూరాన్ని పాటిస్తూ గుంపులుగా ఒకేచోట చేరకుండా ఉండడం, నలుగురు కలవాల్సిన సందర్భాలు వచ్చినప్పుడు దూరం పాటిస్తూ చేతులు కలపకుండా ఉండడం, కళ్లను - నోటిని - ముక్కును చేతులతో తాకకుండా జాగ్రత్తలు తీసుకోవడం, ఇంట్లోనే ఉండడం మొదలైన అనేక విషయాలను సిధారెడ్డి ఈ కవితల్లో పొందుపర్చారు.

"ఖండాంతరాలు / గండాంతరాలు / అభ్యంతరాలు / ప్రపంచ ఆరోగ్య సంస్థ
పదే పదే హెచ్చరించినా వినిపించదు / ఆరోగ్య ఆత్యయిక పరిస్థితి ప్రకటించినా
ఏ దేశం మేలుకోదు / అమెరికా మేలుకోలేదుగా
(ఉగ్రగాథ, పుట : 27)

కనీ వినీ ఎరుగని సందర్భం, అనూహ్యమైన విలయం. ఒక ఊరు ప్రాంతమే కాదు. పల్లెలు, పట్టణాలు, రాష్ట్రాలు, దేశాలు మొత్తంగా ప్రపంచమే అతలాకుతలమైపోతన్న భయానక సంక్లిష్ట వాతావరణం.. అభద్రత... సందిగ్ధత, సంఘర్షణల మధ్య కొట్టుమిట్టాడుతూ, మానవజాతి కకావికలమవుతూ, యుగయుగాల పరిణామంలో సంఘజీవిగా ప్రపంచమే ఒక గూటిలోకి ఒదిగిపోయిన ఈ జాతి ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది.

"గుడి అయినా / చర్చి అయినా / మసీదు అయినా / మఠమయినా ఆరామయయినా /
వైరస్‌కు వ్యత్యాసం లేనే లేదు / కాయం ఆదర్శ ప్రాయం / కాయం ఖాతా ఖచిత సింహాసనం
కాపలా కాయమా / కరోనా ప్రవేశం ఖాయం"
(విస్మయగాథ, పుట : 32)

ఈనాడు ఏ వచన కవిత అయినా సమాజం లేకుండా ఉండదు. కవులు ఎక్కడినుంచో అకస్మాత్తుగా ఊడి పడరు. సమాజాన్ని వ్యాఖ్యానిస్తారు. మార్పుల్ని కోర కుంటారు. సమాజాన్ని విడిచి సాముచేయడం వచన కవిత లక్ష్యం కూడా కాదు. ఈ లక్షణాలతో నందిని సిధారెడ్డి సమాజంలో జరిగే పరిణామాల్ని ముందే గ్రహించి అంతర్మ ధనం చెంది ఈ కావ్యాన్ని రచించారు. ఈ కావ్యం పాఠకు లకు ఒక సామాజిక దర్పనం లాంటిది.

"పాటించుమన్నది / మూడు మీటర్ల సామాజిక దూరమే కావొచ్చు / వలసల పరిష్కారం
వందల మైళ్ల దూరం / వాళ్లు బయలెల్లింది / కాళ్ళను నమ్ముకునే / కాళ్లకు మొక్కాలె
నడుస్తూ ఉంటాయి / మైలు రాళ్ల వైపు చూపు పడకుండా
అడుగులు పడుతూనే ఉంటాయి."
(వలస గాథ, పుట : 40, 41)

"భాగ్యనగరం ముందు / మైలురాళ్లే సిగ్గుపడతాయి".
(వలస గాథ, 41)

కరోనా మహమ్మారి ప్రభావానికి గురైన వలస కార్మికులు పట్టణాల నుండి సొంతూరు చేరుకోవడానికి ప్రయాణమై వెళ్ళినప్పుడు, రవాణా సౌకర్యాలు, భోజనాలు లేక చిన్నపిల్లలు, గర్భినీలు, ముసలివాళ్ళు ఇంటిల్లపాది నిప్పులు చెరిగె ఎండలో బతుకు బండల్ని భుజాలకెత్తుకొని ఆకలితో అలమటిస్తూ, నడుచుకుంటూ వెళ్ళిపోతున్న వారిని ఎవరూ పట్టించుకోకపోవడం కోవిడ్ కాలంలో మానవ విలువలు పతనానికి ఇదొక మచ్చుతునకగా చెప్పవచ్చు. ఈ కావ్యంలోని కవితలను గమనిస్తే సామాజిక దృక్పథాన్ని శైలీని కలిపి ఒక కొత్త రీతిని ఆవిష్కరించినట్లు తెలుస్తుంది.

"క్రైస్తవులు తగిలించారని యూదులు / యూదులు అంటించారనే ముస్లింలు
ముస్లింలే తగిలించుకొచ్చారని హిందువులు / వాదాలకెన్ని రంగులో
వైరస్ కనాన ప్రమాదం / వాట్సప్ ఉగ్రవాదం / తెలియకుండానే నరాల్లో నాటుకుంటుంది
మతం కావొచ్చు / మనిషే కదా / పోయేది తన ప్రాణమే కదా / నరంలేని నాలుక అనేది
కనికరంలేని అక్షరం / అక్షరానికి అవమానం"
(ద్వేష గాథ, పుట : 54)

మానవాళికి సవాళ్ళను విసురుతున్న కరోనా వైరస్ ఈ విశ్వంలో క్రైస్తవుల ద్వారా వచ్చిందా యూదులు తీసుకువచ్చారా, ముస్లింల ద్వారా వచ్చిందా? లేక హిందువుల నుండి సంక్రమించిందా అనే ఆరోపణలు చేసే కన్నా తగు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. లేకపోతే పోయింది మన ప్రాణాలే అని రచయిత హెచ్చరిస్తున్నాడు.

"కండ్ల ముందే కన్నకొడుకు / ఒడి తిరిగిపోతుంటే చూడలేముగదయ్యా
కాటికి కాళ్ళు చాపిన / మమ్ముల తీస్కపోకుండా /

పొద్దు పొడిసిన కాడున్న పోరనికి
ఆ రాత రాసిన దేవుడేం దేవుడు / సక్కదనాల కొడుకు
/ పానం పోసిపెంచినం / నోటినిండ
పేగు కదిలెటట్టు పిలిసేది / మా భ్రమలన్ని వాడే''
(ప్రాథగాథ, పుట : 61)

ఇందులో ఎన్నో అద్భుత ప్రతీకలు భావచిత్రాలు ఉన్నాయి. ఒక నూతన భావవ్యక్తీకరణతో సిధారెడ్డి ప్రతిభ పాఠకుల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది. కవిత్వ తత్త్వాన్ని గురించి ఈ కవికి ఖచ్చితమైన అభిప్రాయాలున్నాయి. ఎందుకంటే సంస్కృత కావ్యాల్ని అలంకార శాస్త్రాల్ని క్షుణ్ణంగా పరిశీలించారు గనుక.

రాజ్యాలు సామ్రాజ్యాలు వాణిజ్యాలే / కుడి భుజం
మీద బహుళజాతి సంస్థలు
ఎడం భుజం మీద అగ్రరాజ్యాల హస్తసాముద్రికాలు
/ చక్రాంకితాలు ధరించిన
శిలువ అవధరించిన / దేవున్ని కాపలా పెట్టుకున్నాడు
ప్రకృతి ఏడ్వకేం చేస్తుంది''
(వికృతి గాథ, పుట : 71, 72)

ప్రకృతి కవి నందిని సిధారెడ్డి ప్రకృతికి ప్రణమిల్లే తరుణమిది అంటూ ప్రాణాలనే అరచేతిలో పట్టుకొని ప్రపంచమే వణుకుతోంది. అంటూ మనిషి ప్రకృతిని ధ్వంసం చేస్తే వచ్చే ఫలితమిదేనని, ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే మనకు ఇలాంటి గతే పడుతుందని హెచ్చరించాడు. అనిమేష అనగా ప్రకృతిని కాపాడమని ప్రాధేయపడుతూ ఈ శీర్షికను పెట్టినట్లు అనిపిస్తుంది.

''రాబోయే కాలం / వైరస్ సహజీవనాలు అనివార్యం
/ గతచక్రాలు గమనించడు
జీవధర్మాలు గౌరవించడు / తత్వజ్ఞానాన్ని తల
కెక్కించుకొని / తన్మయం చెందేది మనిషే
కాలజ్ఞానాన్ని కాలికింద రాచి ముఖంవాచి / సౌఖ్యం
కోసం / ధర్మాన్ని ధిక్కరించేది మనిషే
దిద్దుకోవాల్సింది ఎవరూ గుర్తించరు / కాలాన్ని గాలికి
వొదిలేస్తారు'' (తత్వగాథ, పుట : 81)

ఈ కావ్యంలో ప్రతి పంక్తిలో మానవతా విలువలు కన్పిస్తాయి. దీంతోపాటు మానవతాన్వేషణ ప్రతిబింబిస్తూ ఉంటుంది. ఈ కవితలో కాలాన్ని ధిక్కరించడమన్నా, ధర్మాన్ని ధిక్కరించమన్నా ప్రకృతికి విఘాతం కలిగించినట్లే అందుకని మానవుడు ధర్మబద్ధంగా నడుచుకోవాలని రచయిత తాత్త్విక దృక్పథంతో ఈ కవితను రచించినట్లు తెలుస్తుంది.

మానవ విలువలకు మచ్చుతునకగా నిలిచిన కవితలు విపద్ఘాత, వలసగాథ, సఫలగాథ మొదలైనవి. వలస కార్మికులను ఆదుకోవడంలో కొంతమంది ఉదాయ స్వభావం, మానవ విలువలకు మంచి ఉదాహరణగా నిలుస్తుంది.

''నాలుకలన్నీ కరోనా జపం / చానళ్ల నిండా
చర్చోపద్రవాలు / సాంఘిక మాధ్యమాల్లో
భయద్రవాలు / కవితలు అవతరించవచ్చు / గీతాలు
ఆవరించవచ్చు
పోలీస్ కాపలా తగ్గదు / లాక్‌డౌన్ తేదీలు మారవచ్చు
/ లాక్ అన్‌లాక్ అవవచ్చు
వైరసు లొకుపడదు / సోమయతండ ఆదివాసీ తల్లికి
/ ఆకలి కడుపుకు పాలు ఊరవు
రైల్వే స్టేషన్‌లోనే / ఆఖరి ప్రాణం పోతుంది''
(దుఃఖగాథ, పుట : 93)

కరోనా భయానికి ప్రజలు చిగురుటాకుల్లా వణికి పోయారని చెప్పవచ్చు. ఎవరికైనా సహాయం చేయాలన్న చేయకుండా ఇలా కరోనా మహమ్మారి ప్రజును భయానక సంఘటలకు గురిచేసిందని చెప్పడానికి ఇదొక చక్కటి ఉదాహరణ. కరోనా సమాజంలో భిన్నవర్గాలపై భిన్న ప్రభావాలు చూపింది. శ్రామికులుగా ఉన్నవారిలో కొందరు పూర్తిగా పనిని, ఆదాయాన్ని కోల్పోయారు. చేతి వృత్తుల వారికి, చిరు వ్యాపారులకు, రైతులకు, ప్రైవేటు ఉద్యోగులకు దీని ప్రభావం తీవ్రంగా చూపించింది. వారిలో కొందరు వృత్తులు, వ్యాపారాలు మార్చుకోలసిన పరిస్థితి వచ్చింది. ఏది ఏమైనా కరోనా మనిషి జీవన విధానంలో అనూహ్యమైన మార్పులు తీసుకొచ్చింది. కొత్త జీవన శైలులు ఏర్పడ్డాయి. కరోనా కారణంగా ఆర్థిక అసమానతలు మరింతగా బలపడ్డాయని తెలియజేసే

అనేక కవితలు ఈ కావ్యంలో చూడవచ్చు.

సామాజిక బాధ్యత కలిగిన ఏ కవి హృదయమైన ఎన్నో ప్రకంపనలకు లోనౌతుంది. అలా లోనైన నందిని సిధారెడ్డి హృదయం ప్రకంపనలకు ఉదాహరణ ప్రాయంగా ఉపద్రవ గాథల సామాహారమే ఈ కవితా సంపుటి.

"వైరం కొత్తది కాదు / వైరస్ కొత్తది కాదు / కోవిడ్-19
కొత్తది / వ్యాధి కొత్తది కాదు
బాధ కొత్తది కాదు / లాక్ డౌన్ కొత్తది / ఇరువై
ఇరువై / చరిత్ర మరువం
క్వారంటైన్‌లో" (సఫల గాథ, పుట : 105)

ప్రకృతి యొక్క ప్రకోపానికి తలవంచి నడవడమే తప్ప ఎవరూ, ఏమీ చేయలేమని వివరించారు. కరోనా కాలం వాటి పరిస్థితులలో అనేక కోణాలను, వాస్తవాలను ఈ కవితలు ఆవిష్కరించాయి. కొన్ని కవితలు ప్రశ్నలన సంధిస్తే, మరికొన్ని కవితలు పరిష్కారాన్ని చూపినవి.

**ముగింపు :**

నందిని సిధారెడ్డి ఈ కావ్యం ద్వారా కరోనా మనిషికి మర్చిపోలేని అనుభవాన్ని మిగల్చిందని వివరించారు. అయిన వాళ్ళను, ఆత్మీయులను దూరం చేసింది, సామూహిక జీవన విధానాలు తల్లక్రిందులై ఎవరికి వారుగా బతకాల్సిన పరిస్థితుల్ని సృష్టించిందని పై కవితల ద్వారా రచయిత కళ్ళకు కట్టినట్లు చిత్రించారు.

**ఆధార గ్రంథాలు :**

1. అనిమేష ఉపరదవ గాథ కావ్యం, నందిని సిధారెడ్డి, మంజీర రచయితల సంఘం, సెప్టెంబరు, 2020.
2. తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య జి. నాగయయ, నవ్య పబ్లికేషన్, తిరుపతి.
3. చారిత్రక, సామాజిక నేపథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర, ముదిగంటి సుజాతారెడ్డి.
4. డా॥. నందిని సిధారెడ్డి వచన కావ్యాలు.

★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# సిపాయి అయిన విద్యార్థి కవి - కవిత్వం - వైశిష్టం



- డా॥. పాశం శ్రీనివాస్
అధ్యాపకులు, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

వీరి పూర్తి పేరు, వేలూరి రాములు. విద్యార్థి అనునది వీరి కలం పేరు. అందరికి విద్యార్థిగా పరిచితులు. చని పోతామనీ తెలిసి కూడా వీరోచితంగా యుద్ధం చేసేవాడు సైనికుడు. ఇది తెలిసి కూడా కాలేజీలో చదువుతున్నప్పుడు చదువుకు స్వస్తి చెప్పి భారవతీయ వాయుసేనలో చేరాడు. వాయుసేనలో పని చేస్తున్నప్పుడు 1965 ఇండోపాక్ యుద్ధం, 1971 బంగ్లాదేశ్ యుద్ధాలలో ప్రత్యక్షంగా పాల్గొని దేశానికి తమ వంతు సేవలందించాడు.

తెలుగు సాహిత్యంలో పద్యం యొక్క ఉధృతి అంత రించిపోతున్న కాలంలో పద్యం యొక్క స్థానాన్ని గుర్తించి అంతర్జాతీయ దృష్టితో కవితలు రాస్తున్న విద్యార్థికి ప్రపంచ ప్రఖ్యాత తాత్వికుడైన శ్రీ జిడ్డు కృష్ణమూర్తి గారి తాత్వికత చాలా నచ్చింది. పొట్టకూటి కోసం తాను పట్టాల్సివచ్చిన గన్ను వృత్తికి, మనిషిని, సమాజాన్ని నిర్మించడానికి చేపట్టిన పెన్ను ప్రవృత్తికీ మధ్య తాను నలిగిపోతున్న విచిత్ర పరిస్థితిని వివరించి ఈ విషయమై జిడ్డు కృష్ణమూర్తి గారి సలహాను కోరడం జరిగింది. దానికా మహా తాత్వికవేత్త పెన్నే కావాలనుకుంటే గన్ను నొదిలేయ్. అంతగా అవసర మైతే భిక్షమెత్తుకో అంతే గాని ఎట్టి పరిస్థితుల్లోనూ గన్నును మాత్రం ముట్టకు అన్నాడు. అది విద్యార్థి జీవితంలో అమలైంది. కవులకు కవిత్వం అంటే తెలుసు కాని ఈ కవికి సమస్త విజ్ఞానశాస్త్రాల సమన్వయం తెలిసిన కవి. అంటే తత్వం తెలిసినవాడు. తత్వం అందరికి అర్థం కాదు అనే భావనతో దానిని సరళీకరించే కవిత్వం జీవితం గురించి చక్కగా వివరించాడు.

"నువ్వనుకునే
నవ్వుల వెన్నెలా కాదు
నేనను కునే
బాధల చీకటీ కాదు
జీవితం
అంచనాలకు అతీతమైన
అనుభవం జీవితం అంటాడు"

జీవితం, చీకటా, వెలుగా, బాధా, దు:ఖమా ఎవరు అంచనావేయగలరు. వేసినా దానికి జవాబెక్కడ దొరుకు తుంది. విద్యార్థి ప్రశ్నలకు జవాబులు వెతకడు. జవాబు లకు సరిపడా ప్రశ్నలు వెతుక్కోవడం ఆయన లక్షణం. ఆ లక్షణాలను ఉన్నతీకరించడానికి నిర్విరామ కృషి చేస్తున్న విద్యార్థిని చూస్తే జవాబులను జోలెలో వేసుకొని ప్రశ్నల కోసం ప్రయాణిస్తున్న పరివ్రాజకుడిగా కనిపిస్తాడు.

**వి.ఆర్.విద్యార్థి మానవీయత :**

అనూహ్యమైన ప్రళయంలో నా తీరంలో ఊళ్ళకు ఊళ్ళే గుర్తులేకుండా తుడుచుకుపోయి వంశాలకు

వంశాలే నామరూపాల్లేకుండా మాసిపోయి పసిపాపల నవ్వు, పడుచుతనపు సొగసులూ, వృద్ధాప్యపు పరి పూర్ణతలూ అన్నీ క్షణంలో మటుమాయమైనా "నాడు" పాడయిపోయి ఎప్పుడూ ఇతరులకు పెట్టడమే తెల్సిన అన్నపూర్ణ నా తెలుగు తల్లికి పలుచోట్ల బిచ్చమెత్తే గతి పట్టగా నా బంధువుల కళేబరాలపై భయంకర మృత్యువు లచే చెరబడ్డ నా దేశపు సముద్ర తీరం వెక్కి వెక్కి ఏడుస్తుంటే కొండ లాంటి నా గుండెని బద్దలు చేసిన దు:ఖపు ఉప్పెనలో కొట్టుకుపోతూ మూర్ఛిల్లాను నేను అంటాడు.

ఎదుటి వ్యక్తికి ఆపద వచ్చిందంటే ఆదుకోవడం మానవీయత. మన ప్రక్క కుటుంబానికి బాధ వచ్చిందంటే ఆదుకోవడం మానవీయత. సమాజంలో జరిగే అసమానత లను నిర్మూలించే ప్రయత్నం చేయడం మానవీయత. సామజిక సమస్యలను మనకు సాధ్యమైనంత వరకు పరిష్కరించేట్టు చేయడం మనవీయత. ప్రతి వ్యక్తి మానవీయ విలువలకు కట్టుబడే పని చేస్తాడు.

**సామాజికత :**

ఏ కవికైనా ఉండవలసిన ముఖ్య లక్షణం సామాజిక స్పృహ అది వి.ఆర్. విద్యార్థికి పుష్కలంగా వుంది.

సమాజం పట్ల ఎంతో గౌరవమూ, అంటే బరువు బాధ్యతలు ఉన్నట్లు రుజువు చేశాడు. కవిత్వం వేరు, వ్యక్తివేరు, సమాజం వేరు కాదు. వ్యక్తి సమాజంలో ఒక భాగం, వ్యక్తులు కూడితేనే సమాజం. కనుక కవిత్వం, వ్యక్తి కలుగలుపై ఉండాలి. అది కవిత్వంలో కవితా వస్తువు. కవికి ఉండాల్సిన లక్షణాలలో అది ప్రధానమైంది. నిజానికి ఒక వ్యక్తిని మరొక వ్యక్తితో పోల్చడానిక వీలు లేదు.

**ముగింపు :**

విద్యార్థి సైనికుడై కవి కావడం చాలా విశేషం. అట్లాంటి వారిలో విద్యార్థి ఒకరు. కవి అంతర్జాతీయ స్థాయిలో కవితలు వ్రాసిన కవి. విద్యార్థికి తాత్విక, మాన వీయత, సామాజిక విలువలు మెండుగా ఉన్నాయన డానికి నిదర్శనం పైవి చూస్తే మనకు అర్థం అవుతుంది.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. విద్యార్థి కవిత్వం (వి.ఆర్. విద్యార్థి కవితా సర్వస్వం)
2. అద్దంలో విద్యార్థి (వి.ఆర్. విద్యార్థి కవితా సమాలోచన) ప్రచురణ: "జయమిత్ర" సాహిత్య సాంస్కృతిక వేదిక హైదరాబాద్, నల్గొండ.


★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# చైతన్య బావుట - రావిరాల బుచ్చయ్య



- దాసరి శ్రీరాములు
తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, నాగార్జున సాగర్, నల్లగొండ జిల్లా.

‘నా..’ అనే దాన్ని మరిచి,
‘మన’ అనే విశాల దృక్పథంతో..
సమాజం యొక్క మేలునే సదా కోరుకొనే వారు,
వారి కోసమే నిత్యం ఆలోచనలు చేస్తుండేవారు, మానవుల మంచి కోసమే కార్యాచరణములో ఉండే వారే నాయకులు అవుతారు.

భారతదేశంలో ఆ కోవకు చెందిన ‘డా. బి. ఆర్ అంబేద్కర్’,’లాల్ బహదూర్ శాస్త్రి’, ‘ఎ.పి.జె అబ్దుల్ కలామ్’ లాంటి వారు ఎంతో మంది నాయకులు తమ వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇవ్వక,సదా సమాజ హితం కోసం నిరంతరం కృషి చేసియున్నారు.

కానీ.. నేడు ఎక్కువగా స్వార్థ పూరిత నాయకులే కనిపిస్తున్నారు. ఈ పార్టీ ఆ పార్టీ అని గాకుండా ఏ పార్టీలో చూసినా.. ఇలాంటి వారే కనిపిస్తారు.

ఇసొంటి పాలకులు అవినీతి,బంధుప్రీతి, అధికార పీఠంపై వ్యామోహం గలవారై ప్రజల బాగోగులు పట్టించుకోక పైగా పళ్ళాలను, గంటలను కొట్టండి,, కొవ్వత్తులు, దీపాలు వెలిగించండి, హోమాలు, యాగాలు చేయండని ఉచిత సలహాలిస్తూ, తనకు, తన బంధు,మిత్రులకు దోచిపెట్టుకోవడంలో తలమునకలై యున్న నాయకులున్నారు.

సరిగ్గా ఇలాంటి ప్రభుత్వాలపై అక్షర తూటాలతో కూడిన కవితలనేటి ఆయుధాలతో ‘యుద్ధ బావుటా’ను ఎగరేస్తూ, ప్రజల పక్షం సదా నిలిచి కవిత్వం రాసేవారినే సచ్చీలురైన కవులు,రచయితలని అంటాము.

వీరు సమాజ హితం కోసం సాహితీ సేద్యం చేస్తుంటారు.

ఇగో.. ఇలాంటి కోవకు చెందిన వారు సామాజానికి చైతన్యం నింపుతూ, తాను చైతన్యం నింపుకుంటారు, నూనుగు మీసకట్టు ఆరంభ వయసునే కలం పట్టి చిన్న కవితలు రాసిన మన ‘రావిరాల బుచ్చయ్య’ గారు.

వట్టిమర్తి గడ్డకన్న ఉద్ధండ పిడుగులలోనొకరైన వారు.

ఈ కవి బుచ్చయ్య గారు 75 కవితలతో సాహిత్య వినీలాకాశంలో ‘చైతన్య బావుటా’ కావ్యాన్ని ఎగరవేశారు. అందులో ‘కరోనా’ అనే మొదటి కవిత నుండి మొదలు 24 వరకు తర్వాతక్కడక్కడ గల వాటితో కలిపి సగంపైగా కవితలలో కరోన రక్కసి కర్కశత్వాన్ని ఏకరువు పెడుతూ, అదే అదునుతో పాలకుల, వైద్య మాఫియా అమానవీయత్వాన్ని చీల్చి చెండాడుతారు.

“ప్రకృతిని పరిహసించిన,

మానవుని మేధస్సుకు
పెను సవాలుగా మారింది."

**'కరోనా' కవితలో..**

అది ప్రపంచాన్ని అల్లకల్లోలానికి గురిచేసిందిని, దానెదురుకోవాలంటే స్వీయనిర్భంధమే పదునైన ఆయుధమంటారు.

**ఇంకా 'కఠిన కాలం' కవితలో..**

"ప్రాణ స్నేహితుడు
పక్కనే నిలుచున్నా
అనుమానించాల్సిన
ఆగత్యం దాపురించింది."యని కవి బాధపడుతారు.

**'ఆయుధం' అనే కవిత్వంలో..**

"మృత్యుంజయ యాగాలు
ధన్వంతరి హోమాలు
పండిత పూజారుల శ్లోకాలు
భక్త శిఖామణుల ఉపవాసాలు" వంటి
మానవుల మౌఢ్యాన్ని,
అంధ విశ్వాసాలను
కరోనా అపహస్యం చేస్తుంది" యంటు
నిజాన్ని తేటతెల్లం చేశారు.

ఇక

"భూతప్రేత పిశాచాలను
జుట్టుపట్టి ఈడ్చే
మాంత్రికులేరి?
రోగగ్రస్తులను
తమ ప్రార్థనలతో
తగ్గించే ప్లాస్టర్లు బ్రదర్స్ లేరి?
భవిష్యత్తును గూర్చి
బ్రహ్మాండంగా చెప్పగలిగిన
జ్యోతిష్యులేమీ చేసిరి?
నిత్యం పూజలందుకునే దేవుళ్ళు కిమ్మనకుండ గమ్మునున్నారేమిటి?"
యంటూ 'ఏమిటి?' కవితలో సూటిగా ప్రశ్నిస్తారు.

**ఇంకా 'ఇదేమి జోస్యం' లో**

"మే ఐదు నుండి
దేశానికి పట్టిన
నాగదోషం పోతుందని
అంతా సవ్యంగానే ఉండబోతుంది."

యనే పీఠాధిపతులను శవాలగుట్టలను జర చూడం డంటారు.

ఎన్నికలు జరగాలని, కుంభమేళాలు నిర్వహించాలని రాజకీయ కుతంత్రాలోచనజేసిన నాయకులు,
కృత్రిమ కోరత సృష్టించి ఆక్సిజన్, మందులను
ఎక్కువ ధరకుమ్ముకొనే దళారులు
వారి స్వార్థం,జనం ప్రాణాలతో.. ఆడుకోవటం,

ఖాళీలేని స్మశాన వాటికల్లో గుట్టల్లా పేరుకపోతున్న శవాల దిబ్బలను సహితం పాలించాలనే కాంక్షలేమిటని? నిలదీస్తారు విప్లవవాది మన బుచ్చయ్య గారు.

"ముక్కులో ఒక సుక్క నిమ్మరసం
చాలు అంటాడు ఒకడు
పాలలో పసుపు కలిపి
త్రాగాలంటాడొకడు
తప్పక ఆవిరి పట్టాలంటాడు మరొకడు
మృత్యుంజయ మంత్రం పఠించి
పదిమందికి పంపాలంటాడొకడు
గోమూత్ర సేవనం సర్వరోగ నివారణం
ఏహే.. ఆ కరోనా యెంత
పారాసిటమాలుతో పోతది
అంటాడో వేల పుస్తకాలు చదివిన పాలకుడు"

దీనితో తికమకయ్యి, పిచ్చి పట్టి చొక్కాలు చింపేసు కుంటున్నారు జనాలని 'పిచ్చి' మరియు 'నవ్వాలో ఏడ్వాలో..!' అనే కవితలలో, వ్యంగ్యంగా శాస్త్రీయ పరిజ్ఞానం లేని ముర్ఖులను విమర్శిస్తారు, అభ్యధయ బావాలు పుణికిపుచ్చుకున్న కవనమూర్తి రావిరాల గారు.

**'మానవుడే..' మరో కవిత్వాన ఇంకో వంగ్యాస్త్రం ఇలా.. సంధిస్తారు.**

"అత్యవసర సమావేశానికి
అందరూ తప్పక హాజరు కావాలని

బ్రహ్మ పంపిన నోటీసు
నారదుల వారి ద్వారా
దేవగణానికి చేరింది.
దేవేంద్రుని సభ మందిరంలో
బ్రహ్మ అధ్యక్షతన
కంటికి కనిపించకుండా
ప్రాణాలను బలి తీసుకుంటున్న
కరోనా మహమ్మారిని
అంతమొందించడం ఎలా?

అనే దానిపై తీవ్రమైన చర్చలు జరిగి ఏకాభిప్రాయం రాక, పైగా..

లాక్ డౌన్ లో

మన ఆలయాలను మూసి

ధూప దీప నేవేద్యాలను అంతంతమాత్రంగా..

అందిస్తున్న ప్రజలపై ఒకింత కోపాన్ని ప్రదర్శిస్తూ..,

భయంకర కరోన సమస్యను నివారణకు ఒక నిర్ణయం చేయలేక

మహా తెలివైనవాడు మానవుడే అని

మంచో చెడో వాడే నిర్ణయంచుకుంటాడని చప్పట్లతో సభను ముగించారు.''

ఇలా.. చక్కని హస్యభరితంగా,వ్యంగ్యమైన కవిత్వం చెబుతారు.

**అందుకే 'తరిమేయండి' లో..**

''మాటల గారడీతో మాయచేయడం
మానవత్వం మరిచి వంచించడం
కరోనా కష్ట కాలంలో
ఎదుటివారి అవసరాలను
ఆసరాగ చేసుకొని
నిలువు దోపిడి చేసి, సొమ్ము చేసుకొనుట
తప్పేమిటనె తలమాసిన వెధవల్ని
తన్ని తరిమేయండి.'' అంటూ నిస్సంకోచంగ తులనాడుతారు.

దోపిడికి తెగపడిన పాలకులు
''రైల్వేలు, బియస్ఎన్ఎల్ లు
విమానాశ్రయాలు, రోడ్లు నౌకాశ్రయాలు
గ్యాస్ పైపు, నౌకలు మైనింగ్ లు
జీవిత బీమా సంస్థలు, ఉక్కు ఫ్యాక్టరీలు
ఒక్కటొక్కటిగా/ మెల్లమెల్లగా..
వేటువేస్తూ.., క్రమంగా ప్రైవేటుపరం చేస్తూ..
జనాలను మోసాలు చేసుడెన్నాళ్ళు??''

యని 'ఏం మిగిలింది' కవితలో కవి నిగ్గుతీసి, నిలబెట్టి అడుగుతారు.

అలా.. ఏలికలు ప్రజలకు చెందాల్సిన సొమ్ముని, సహజ వనరులను కార్పోరేట్ వ్యాపార దిగ్గజ మిత్రులకు అప్పనంగా అప్పజెపుతున్నారని 'పిట్టల దొరలు' కవితలో కింది విధంగా చెప్తారు.

''మన దేశాన్ని దోచిన
దొంగ నాయకులు
విదేశాలలో దాచుకున్న
సొమ్మంతా తెప్పించి
ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో
లక్షలకు లక్షల కుమ్మరిస్తామని
శవాలతో కంపుకొట్టే గంగానదిని
పవిత్రం చేస్తానని
కోతలు కోసిన వారొకరు
పేదవారికి మూడెకరాల భూమి
ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి హుస్సేన్ సాగర్ నీటిని
కొబ్బరినీళ్ల చేస్తానని
పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని మరొకరు
జనాల చెవులలో పూలు పెట్టిన పిట్టలదొరలు''

ఇంకా..

**తన ఈ కృతిలో మూఢనమ్మకాలపై 'దయనీయం' కవితలో..**

భయంకరమైన రోగాలను సైతం కొత్త విధనాంలో చికిత్సలు చేస్తూ..

క్షణలో గుండెలు, అన్ని అవయవాలు
మారుస్తూ ప్రాణాలను కాపాడు
శాస్త్ర, సాంకేతికతతో ముందుకు పోతుంటే

అక్కడక్కడ
నాటువైద్యాలు
చేతబడులు రోగాలను తగ్గిస్తాయనే..
మూర్ఖత్వంతో నిండు ప్రాణాలను
బలి చెసుకోవడమెంత దయనీయం."అంటారు.

అలాగే..

"భోలేబాబా" గారి ప్రవచనాలు, ప్రబోధాలు విని పోతున్న తొందరలో తొక్కిసలాట వందల మంది ప్రాణాల మీదికొచ్చుట అయోధ్య వంటి పుణ్య స్థలాల ఉత్తరప్రదేశ్ గడ్డ మీద జరిగిన సంఘటనతో అదొక మూఢనమ్మకాల అడ్డ అని తేలిపోయిందని

**'కాపాడండి' కవితలో..**

"ఈ దొంగ బాబాల
నాటకాలకు తెరిదించలేరా?
పాలక మహాశయులారా!
ఇకనైనా బాబాలను నిషేదించి
అమాయక పామరులను కాపాడండి." యని కోరుతారు.

నాయకులు, పాలకులు,పెద్ద అధికారులు
"ఆలకించడం లేదని
ఏ మాత్రం ఆవేదన చెందకండి
మన స్వాములకు, పీఠాధిపతులకు
వినయంతో విన్నవించండి
మన నాయకులంతా
వారి చేతుల్లో కీలుబొమ్మలే" అంటూ..

'కీలుబొమ్మలే' కవిత ద్వారా మరియు 'నీకిది న్యాయమా?' లో ఉద్యోగ విరమణ వయసు పెంచుటచే నిరుద్యోగులకు కలిగిన అన్యాయానికి కవి ఆవేదన చెందుతారు. ఇంకా.. అడిగేవారు లేక ఎలికల

"అవినీతి కాళేశ్వరం కాలవలా ప్రవహిస్తుంది
తెలంగాణ సమాజం బిత్తరపోయి చూస్తోంది." అని
'తెలంగాణ జనం' కవితలో చెబుతారు.

"ప్రపంచ కార్మికులారా ఏకంకండి. పోరాడితే పోయేదే ముంది, బానిస సంకెళ్లు తప్ప" అన్న "కారల్ మార్క్స్" నినాదమును ఆదర్శంగా తీసుకొని రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను' రద్దు చేయాలని చేసిన పోరాట స్ఫూర్తిని

**'గొంతెత్తి జై కొట్టు' అనే కవితలో..**

"సంవత్సరకాలం పిల్లా పాపలను వదిలి
నడిరోడ్లపై మూడు కాలాలను అనుభవించి
చేసిన నిర్విరామ పోరాటం ఫలించింది.
అదే పార్లమెంట్ సాక్షిగా.
మూడు రైతు వ్యతిరేక చట్టాలను
ఉపసంహరించుకుంటున్నామని
సభలోనే ఆమోదించి
రద్దు చేసినట్లు ప్రకటించడం.
పోరు ఫలమే గదా!!
చదివేది మార్కుల కోసం కాదని
మార్కులు ర్యాంకుల కోసం కాదని
పిల్లల మనసెరిగి చదివించాలని
వారి సృజనాత్మకతను వెలికితీయాలని
తల్లిదండ్రులకు ఉద్బోధ చేస్తారు
కవీశ్వరుడు రావిరాల గారు.

ఏడున్నర పదుల వయస్సు దాటినా..
ఎదిరించే వయసు నవయవ్వనంగానే
ఎగిరి గంతులేస్తుంది
ఎట్లెట్లని నిలదీస్తనేయుంది.
కరోనా మీద, దాని పర్యవస్తానాల మీద
మద్యదళారుల మీద,మందుదుకాణాల మీద
రాజకీయ రంకు మీద,ఉసరవెల్లి నాయకుల మీద
మూర్ఖుల మీద, మూఢనమ్మకాల మీద
విరగబడి,
తిరగబడి
కలబడుతాడు
చైతన్యంతో.. ఎర్ర బావుటాను
రెప,రెపలాడిస్తు ఎగరేస్తారు.

విభిన్న రకాల వస్తు వైవిధ్యంతో సరళమై శైలితో వట్టిమర్తి గడ్డమట్టి వాసనలతో.. "చైతన్య బావుటా" కావ్య కన్యను కన్న శ్రీ.శే. రావిరాల గారికి 'అశ్రునివాళి'తో.. సహృదయ వందనములు తెలియజేస్తున్నాను. ?? ★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# కర్నూలు జిల్లా జానపద ప్రదర్శన కళల్లో హరికథ



- వాధులపల్లి ఫిరోజా
పరిశోధకురాలు, తెలుగు & అనువాద అధ్యయనశాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

- ఆచార్య కిన్నెర శ్రీదేవి
పర్యవేక్షకురాలు, తెలుగు & అనువాద అధ్యయనశాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.



**పరిచయం :**

'జనపదం' అంటే పల్లెటూరు. జనపదులంటే పల్లెటూరి మనస్తత్వం కలిగిన జన సమూహం. సౌందర్యాన్ని, ఆత్మను దర్శింపచేయునదే కళ అని చెప్పవచ్చు. జానపదుల జీవితాలలో పెనవేసుకున్న జానపద కళలు ప్రజల ఆచార వ్యవహారాల్లో, జీవన విధానంలో సంస్కృతి సాంప్రదాయాలు కీలకపాత్ర పోషిస్తాయి. 'మానవ కళ్యాణానికి కారణభూతమైంది కళ'' అని టాల్‌స్టాయ్, మనసును రంజింజ చేయడమే కళ అని అరవిందులు పేర్కొన్నారు. మానసిక ఉల్లాసాన్నిచ్చేది కళ. వినోదం, విజ్ఞానం, ఉపదేశం, సందేశం, జీవనశైలి అనే లక్ష్యాలుగా ఉన్న జానపద కళలు సమాజ అభ్యున్నతికి దోహదమవుతాయి. తెలుగు వారికి అపూర్వమైన జానపద కళా వారసత్వ మున్నది. అందులో భాగంగా కర్నూలు జిల్లా ప్రాంతంలో ప్రదర్శించే జానపద కళలు ఆ ప్రాంత జీవన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబింపచేస్తాయి.

జానపదులు పగలంతా రెక్కల కష్టం చేసి అలసి సోలసి ఇంటికి వచ్చి మానసిక విశ్రాంతి కోరుకుంటారు. మానసిక ఉల్లాసమే కాక జానపదులకు ధర్మచింతనను, ఆధ్యాత్మికతను అందించేవిగా జానపద కళలు మన పూర్వుల చేత రూపొందించబడ్డాయి. అవి తరతరాలుగా మన జీవన వ్యవస్థలో కలిసిపోయి భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి. కావున కళల యొక్క లక్ష్యం సమాజ ఉన్నతి, భక్తిభావన, ధర్మ పరిరక్షణ, మానసిక ఉల్లాసం అని చెప్పవచ్చు.

జానపద కళలకు చాలా ప్రాచీన చరిత్ర వుంది. ఇవి కాలక్రమేణ అనేక రూపాలుగా విస్తరిస్తూ పరిణామాలు పొందుతూ నేటి ఆధునిక యుగంలో కూడా సజీవంగా నిలిచి వుండటమే గాక, జానపదులకు విజ్ఞానాన్ని, వినోదాన్ని, ఉత్సాహాన్నివ్వడమే గాక భారతీయ ధర్మ జాగరణం చేస్తూ పురాణ, ఇతిహాసాల్లోని అంతర్గతసారాన్ని అందిస్తున్నాయి. ఈ కళలలో జానపదుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వారి జీవన స్థితిగతులు, మత విశ్వాసాలు కనిపిస్తుంటాయి. ప్రదర్శించబడే స్థలాన్ని బట్టి, ఇవి కొద్దిపాటి మార్పులు, చేర్పులు పొందుతూ జానపద జీవనాన్ని ప్రభావితం చేస్తుంటాయి. కర్నూలు జిల్లాలోని జానపద రంగస్థల ప్రదర్శన కళల్లో హరికథ ప్రధానమైనదిగా పేర్కొంటారు. హరికథలో ఒకే కళాకారుడు కథను చెప్పడం, పాటలు పాడటం, నృత్యం చేయడం చేస్తారు. ముఖ్యంగా పౌరాణిక కథలను జానపద శైలిలో వివరిస్తారు.

కర్నూలు జిల్లా ప్రాంత కళాకారులు ప్రదర్శించే

జానపద కళల వలన వారి సంస్కృతి జీవనశైలి ఆచార సంప్రదాయాలు ఆదరణ ప్రస్తుత సమాజానికి కల అయిన హరికథ స్వభావాన్ని ఆవశ్యకతను ప్రయోజనాన్ని జానపద కలలపై వచ్చిన పరిశోధన గ్రంథాలను, కర్నూలు జిల్లా కవులు కళాకారులు అందించిన సమాచారం భక్త ప్రహ్లాద హరికథలు విశ్లేషించడం ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

**1.1 హరికథ :**

"హరికథ" అంటే విష్ణుమూర్తిని గురించిన కథలు అని అర్థం. ఒక పెద్ద కథలో సందర్భానుసారంగా చెప్పే చిన్న కథలను ఉపాఖ్యానాలంటారు. అవన్నీ నీతి ధర్మము ప్రబోధించేవిగా ఉంటాయి. ఈ కథలను చెబుతూ విష్ణు మహిమలు తెలియజేసే వారగుటచే ఈ కథలను చెప్పే వాళ్ళను "హరిదాసు"లంటారు. దక్షిణాదిన అరవంలో హరి కథలు చెప్పేవారిని "భాగవతార్" అంటారు. కనుక సర్వత్రా హరికథ చెప్పే వారిని "భాగవతారులనటం" వ్యవహారంలో ఉంది.

హరికథా విధానం నేటికి అనేక మార్పులు చేర్పులు పొందుతూ స్థిరపడింది. హరికథకు సంగీత సాహిత్య గీతాభినయాలు కావాలి. హరికథ కథకుడు లయాను సారంగా చిన్న చిన్న అడుగులు వేస్తాడు. హరికథలో ఢోరాలు, తోహరాలు మంజరులూ, పద్యాలు, కీర్తనలు, గద్యములు కలిసి ఉంటాయి. భాష గ్రాంధికంగా వుంటుంది. పూర్వము రాజాశ్రయంలో హరికథ బాగా విస్తరించినట్లు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. ఆదిభట్ల నారాయణదాసు వంటి వారి ప్రభావంతో హరికథ ప్రచారం పొందింది.

**1.2 నేటి హరికథా స్వరూపం :**

మహారాష్ట్ర బ్రాహ్మణుల ద్వారా ఈ హరికథ ఆంధ్ర రాష్ట్రానికి రాగా శ్రీ ఆదిభట్ల నారాయణదాసు గారు దాన్ని సంస్కరించి దానికొక ప్రత్యేకరూపం ఏర్పరిచారు. ఆ విధంగా హరికథ వారి శిష్యపరంపర పరానుగతం నేటికి వర్ధిల్లుతూ ఉంది. నేడు "తిరుమల తిరుపతి దేవ స్థానము"ల ద్వారా నిర్వహించబడు వివిధ ప్రాజెక్టుల ద్వారా హరికథ బహుళ ప్రచారంలో వుంటూ పండుగలు, ఉత్సవాలు, తిరునాళ్ల సందర్భాలలో, దేవాలయాల్లో ప్రదర్శించబడుతూ పోషింపబడుతూ ఉంది.

**1.3 రంగస్థలం / వేదిక :**

ప్రేక్షకులు కూర్చోవడానికి తగినంత విశాల స్థలముం డాలి. దానికి ఒకవైపు ఎత్తయిన వేదికుండాలి. వేదికకు చక్కగా అలంకరించబడిన పందిరి వేస్తారు. సాధారణంగా హరికథలు రాత్రులందు చెబుతారు కాబట్టి వేదికమీద మంచి వెలుతురునిచ్చే లైట్ల వ్యవస్థ ఉండాలి. కథ ఏ దేవుని గురించి చెప్పబడుతుందో ఆ దేవుని పటము పెట్టి దండవేసి వుండాలి.

**1.4 సంగీత వాయిద్యాలు :**

ఒక శృతి హార్మోనియం, ఫిడేలు, మృదంగం, తొక్కుడు హార్మోనియం, పెద్ద తంబూరా, కంజీర, ఘటం, చిటెకలు వుండాలి.

**1.5 హరిదాసు అలంకరణ / వేషధారణ :**

హరిదాసు పట్టు పీతాంబరం కట్టుకొని పట్టు కండువ భుజాల మీదుగా కప్పుకొని నుదుట తిరుమణి నామం దిద్దుకొని మెడలో పూలదండ నలంకరించుకొని కాళ్లకు గజ్జెలు కట్టుకొని చేతిలో చిడుతలు ధరించి స్టేజిమీద వచ్చి కూచుంటాడు. హరిదాసుకు ఒకవైపు మృదంగం, మరోవైపు ఫిడేలు, హార్మోనియం వాయిద్యకారులు సిద్ధంగా కూర్చుంటారు.

**1.6 ప్రదర్శన ప్రారంభం :**

హరిదాసు ముందుగా విఘ్నేశ్వర ప్రార్ధన, సరస్వతీ ప్రార్ధన చేసి ఆనాటి కథకు సంబంధించి దైవ ప్రార్ధన మొకటి నృత్యానికనుకూలమైన దాన్ని అందుకొని పాడుతూ లేచి నిలబడతాడు. వెంటనే భక్తులు హరిదాసు మెడలో పూలదండలు వేస్తారు. దేవతా పటాలకు కూడా దండ వేస్తారు. అప్పుడు హరిదాసు గారు భుజాలపై కప్పుకొన్న కండువా నడుముకు కట్టి, చెంగు చెంగున ఎగురుతూ తాళానికి అనుగుణంగా చిత్రవిచిత్రమైన అడుగులు వేస్తూ పాడుతూ సభావర్ణన, వందనం, పద్యాలలో చెప్తాడు. ఆ తర్వాత తాను చెప్పబోయే కథకు ఉపోద్ఘాతం చెప్పి కథను ప్రారంభిస్తాడు. మధ్య మధ్య గోవింద నామాలు భక్తులతో పెట్టిస్తాడు. అక్కడక్కడ

హాస్యధోరణిలో చిన్న కథలు చెప్పి శ్రోతలను ఉత్సాహ పరుస్తాడు. వీటినే "పిట్ట కథలంటారు. అలా కథ చెబుతూ మధ్యమధ్య సంకీర్తలను, పద్యాలు, శ్లోకాలు రాగ యుక్తంగా ఆలపిస్తూ వాటిని వివరిస్తూ కథ పూర్తి కాగానే దేవుడి పటానికి హారతిచ్చి "పవమాన సుతుడు పట్టు పాదారవిందములకు" అంటూ మంగళకీర్తన ఆలపించి హరికథ ముగిస్తాడు.

**1.7 హరికథాంశములు :**

ప్రారంభంలో హరికథలో అంశాలు కేవలం విష్ణుకథలను మాత్రమే చెప్పేవారు కాని కాలక్రమంలో వచ్చిన మార్పులవల్ల, పురాణ పురుషుల కథలు, భక్తుల కథలు, దేశనాయకుల కథలు, వీరుల కథలు, త్యాగమూర్తుల కథలు కూడా చెబుతున్నారు. విష్ణుగాధలే గాక శివుని కథలు చెప్పినా కూడా హరికథలనే అంటున్నారు. కావున హరికథ అనేది ఒక కథకు పేరు కాదు. ఒక కళకు ఒక బాణికి పేరుగా నిలిచిపోయింది.

**1.8 ప్రయోజనాలు :**

హరికథలు జనులకు భక్తి, జ్ఞానము, వైరాగ్యాలు, దేశభక్తి, నీతి, ధర్మం, సంఘసంస్కారం, రాజకీయ విషయాలు తెలుపడానికి ఉపయోగపడుతున్నాయి. ప్రొద్దుటూరు వాస్తవ్యులు స్వర్ణకంకణం గ్రహీత, తిరుమల తిరుపతి దేవస్థానం హరికథ కళాకారుడు శ్రీ యడవల్లి రమణయ్య చెప్పిన "భక్త ప్రహ్లాద" హరికథను విశ్లేషిస్తాను.

**1.9 భక్త ప్రహ్లాద హరికథ :**

కానడ రాగం ఆదితాళంలో హరికథకుడు విఘ్నేశ్వర ప్రార్థన చేస్తూ...

మనసున నినును తలిచెదరా నామొర
వినగదర తొలి పూజలందు దొర.. మనసున...
నెనరుగ ననుగనరా గణేశ్వర
అనవరతా ప్రణుత దీనమందార... మనసున..
దోసిలొగ్గితినిరా నేచేసిన దోషము లెంచకురా
కరుణాకర దాసుని తప్పులు దండముతో
సరి చేసుకోర నా కనుకూలింపరా గౌరీవరకుమారా!

ఈ రోజు భక్త ప్రహ్లాద చరిత్ర హరికథ చెబుతున్నట్లు ఉపోద్ఘాతం చెప్పి గోవిందనామస్మరణ చేసి "జై శ్రీ రమా రమణ గోవిందా హరిః" అంటూ అందరిచేత పలికిస్తాడు. హంసధ్వని రాగం ఆదితాళంలో

వినుడీ ప్రహ్లాదుని చరితము మీ వీనుల విందుగను ముందుగను
హిరణ్యాక్షుని జంపిన క్రోధమున వనజాక్షునిపై వైరమున్ పూనె హిరణ్యకశిపుడు

అంటూ హిరణ్య కశిపుడు విష్ణువుపై ద్వేషం పెంచుకున్న విధానం, విష్ణువు వరాహావతారంతో హిరణ్యాక్షుని సంహరించడం, ఆ తర్వాత హిరణ్యకశిపుడు బ్రహ్మ గురించి తపస్సు చేసి వరాలు పొందిన విషయం వరకు కథను నడిపించి కేదార గౌళ రాగంలో "గాలిం గుంభిని... మృత్యువు లేని జీవనము లోకాదీశ యిప్పింపవే అంటూ హిరణ్య కశిపుడు బ్రహ్మను వేడిన విషయాన్ని రాగ యుక్తంగా పాడి ఏ విధంగాను మరణం రాకుండా వరకు పొందిన కథను ఆసక్తికరంగా హరిదాసు చెప్తాడు.

బ్రహ్మ వరమిచ్చిన పద్యాన్ని సావేరి రాగంలో, విష్ణువుని సంహరిస్తానని హిరణ్య కశిపుడు శపథం చేసే ఘట్టాన్ని మోహనరాగం రూపకతాళంతోనూ, పాడి లయాత్మక నృత్యంతో వివరిస్తాడు.

హిరణ్యకశిపుడు ప్రజలను, సాధు సంతులను భాధించిన ఘట్టాన్ని "ఒకనాడు గంధర్వయూదంబు పరిమార్చు .... దితి తనూజుడు దుస్సహ తేజుడగుచు" అనే భాగవతంలోని సీస పద్యాన్ని "మోహనరాగం, ఆది తాళం"లోనూ, మునులందరూ శ్రీ మహావిష్ణువును ప్రార్థించిన ఘట్టాన్ని "కళ్యాణ వసంతం" రాగంలోనూ, శ్రీ మహవిష్ణువు వారికి అభయమిచ్చి ఘట్టాన్ని "హిందోళ రాగం"లో వీనులవిందుగ పాడి కథ రసవత్తరంగా నడిపిస్తాడు.

ప్రహ్లా జననం తెలిపి ప్రహ్లాదుని గుణగణాలను, నడవడికను భాగవత సీస పద్యము

"తన యందు నఖిల భూతములందు / లలిత మర్యాదుడైన ప్రహ్లాదుడధిప" అంటూ
ప్రహ్లాదుని విష్ణుభక్తిని పానీయంబులు ద్రావుచూ

అనే పద్యాన్ని సరస్వతీ రాగంలో రాగయుక్తంగా పాడి శ్రోతలకు ఆనందం కలిగిస్తాడు.

హిరణ్యకశిపు ప్రహ్లాద సంభాషణను నాటరాగం, త్రిపుట తాళంలోనూ, తెలిపి ప్రహ్లాదుడు హిరణ్యకశిపుని సభలో విష్ణుభక్తితత్త్వాన్ని తెలిపే భాగవత పద్యాలైన “మందార మకరంద, చిత్తమేరీతి నితరంబు చేరవేర్పు” అనే సీస పద్యాన్ని “బిలహరి” రాగంలో పాడి కథను వివరిస్తాడు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని గురుకులం నుండి పిలిపించి తెలుసుకున్న విద్య ఏమిటో వివరించ మన్నప్పుడు ప్రహ్లాదుడు నవవిధభక్తి మార్గాలనుశ్రీన వివరించే సందర్భములో

“తను హృద్భాషల నఖ్యమున్,

అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం ఆత్మనివేదనం” అనే పద్యాలను “అఠేరి” రాగంలోనూ ప్రహ్లాదుని విష్ణు భక్తిని తెలిపే సందర్భంలో భాగవత పద్యాలు “కమలాక్షు నర్చించు కరములు కరములు” పద్యాన్ని

“అరభిరాగం”లో “కంజాక్షు గానని కాయంబు కాయమే”

అనే పద్యాన్ని “కానడ రాగం”లో సంసార జీమూత సంఘము విచ్చునే” అనే పద్యాన్ని “మాండు” రాగం లోనూ పాడి సంబంధిత కథను రసవత్తరంగా తెలియ జేస్తాడు.

హిరణ్య కశ్యపుడు ప్రహ్లాదుని హింసించిన ఘట్టంలో “శివరంజని” రాగంలో “మంచి వార్ధులంక” అనే పద్యాన్ని పాడి ప్రహ్లాదుడు పడిన కష్టాలను కరుణరసాత్మకంగా వివరిస్తాడు. హిరణ్యకశిపుడు కోపించి ప్రహ్లాదుని నీ విష్ణువెక్కడున్నాడో చెప్పమన్నప్పుడు ప్రహ్లాదుడు విష్ణు వ్యాపకత్వాన్ని తెలిపే ఘట్టంలో కాంభోజి రాగంలో “కలండంబోధి వెదగానేల” అనే పద్యాన్ని రాగయుక్తంగా పాడి లయాత్మకంగా అభినయంతో ఆకర్షణయుతంగా కథకుడు కథను నడిపిస్తాడు. నరసింహ స్తంభం నుండి ఆవిర్భవించిన ఘట్టంలో పోతన భాగవతంలోని విస్తార మైన వచనాన్ని, గంభీరంగా, రౌద్రరసాత్మకంగా “కళ్యాణి” రాగంలో ఆదితాళంలో కళ్లకు కట్టినట్లు హరికథ కథకుడు మంచి పట్టుగా కథను నడిపిస్తాడు.

నరసింహస్వామి హిరణ్యకశిపున్ని రాత్రిపగలు కాకుండా సంధ్యాసమయంలో, ఇంట బయట కాకుండా గడప మీద, పాణం వుండి లేనట్టి గోళ్లతో సంహరించి ప్రహ్లాదుని రక్షించిన విధానాన్ని నారసింహస్వామి ఆర్తత్రాణ పరా యణత్వాన్ని ప్రహ్లాదుని భక్తిని తెలిపిన “భక్తప్రహ్లాద” హరికథకు ‘రేవతి’ రాగంలో ఆదిశంకరాచార్యులు రచించిన నరసింహకరావలంబస్తోత్రాన్ని పాడి భక్తు లందరికి శుభం కలగాలని ఆకాంక్షిస్తూ చివరలో శాంతి మంత్రాన్ని పఠించి మంగళ హారతిచ్చి భక్తులందరిచేత “శ్రీమద్ రమారమణ గోవిందా గోవిందా” అంటూ గోవింద నామస్మరణతో హరికథను ముగిస్తాడు”.

**ముగింపు :**

ఈ విధముగా హరికథలు గ్రామీణులకు విజ్ఞానాన్ని, వివేకాన్ని, సంస్కారాన్ని, భక్తిభావాన్ని, మానసిక ఉల్లాసాన్ని, ప్రశాంతతను నింపడంలో ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఇలాంటి హరికథలు కనుమరుగైపోయినవి. ఇంకా ఎన్నో వెలుగులోకి రావాలని కళాకారులు జీవన ఉన్నతిని తోడ్పడాలని నా పరిశీలనలో గ్రహించగలిగాను.

**ఆధార గ్రంథం :**


1. జానపద విజ్ఞాన అధ్యయనం - జి.ఎస్. మోహన్.
2. తెలుగువారి జానపద కళారూపాలు - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి.
3. ఆంధ్రుల జానపద విజ్ఞానం - ఆర్.వి.ఎస్. సుందరం.
4. జానపద నృత్యకళ - ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డి.
5. తెలుగు హరికథ సర్వస్వం తూమాటి దొనప్ప
6. కర్నూలు జిల్లా జానపద సాహిత్యంలో నారసింహుని ప్రశంస - డాక్టర్ నల్ల ఓబిరెడ్డి.
7. జానపద కళారూపాలు - సవ్వప్ప గారి వీరన్న


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# తెలంగాణ వైతాళికుల రచనల్లో వైవిధ్యం



- బంటు నర్సిములు
తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొడంగల్, వికారాబాద్ జిల్లా.

తెలంగాణ వైతాళికుడు-సురవరం: నిజాం నిరంకుశత్వాన్ని తుడిచి తెలంగాణ ప్రజల అభ్యున్నతికి తన జీవితాన్ని కొవ్వొత్తిలా వెలిగించుకున్న వైతాళికుడు శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు. గోలకొండ పత్రిక నెలకొల్పి పాలకుల ఆగడాలకు అడ్డుకట్ట వేశాడు. తెలంగాణ ప్రగతిని కాంక్షించాడు. సాహిత్యములో ఎన్నో ప్రక్రియలు వెలువరించి అశేష జనసౌందర్యాన్ని ఆకాంక్షించారు. "ధనమా వ్యయమై పోవును/ మనమా చురుకుందనమును మానును/ యశమా దినదినమును క్షీణించును/ తనువా చెడిపోవు కల్లు ద్రావుట చేతన్ అంటూ మద్యపానం వల్ల కలిగే చెడును మనకు వివరిస్తారు సురవరం ప్రతాపరెడ్డి. మద్యపానం వ్యతిరేకంగా ఒక ఉద్యమమే చేశారాయన. కవిగా, చరిత్ర నిర్మాతగా, కథకుడిగా, వ్యాసకర్తగా, పత్రికా సంపాదకుడి నిజాం వ్యతిరేకోద్యమ యోధుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి పొందారాయన. ప్రధమాంధ్ర సాంఘిక చరిత్రను తెలుగు జాతికి అందించి మహోపకారం చేశారాయన.

బహుముఖీనమైన ప్రతిభను చాటిన సురవరం ప్రతాపరెడ్డి 28-5-1896న మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ తాలుకాలోని ఇటికాలపాడు గ్రామంలో రంగమ్మ, నారాయణరెడ్డి దంపతులకు జన్మించారు. కర్నూలులో హైస్కూల్ విద్యను, హైదరాబాద్ నిజాం కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. అటుపిమ్మట మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బి.ఏ.చదివారు. తిరువనంతపురంలో లా డిగ్రీ పూర్తి చేశారు. హైదరాబాద్‌లో కొంత కాలం న్యాయవాద వృత్తిని నెరిపారు. ఆయనకు పత్రికా రచనల పట్ల, సాహిత్యం పట్ల, పరిశోధనల పట్ల మక్కువ. నెలకు ఆ రోజుల్లోనే న్యాయవాదిగా దాదాపు 800 రూపాయలు సంపాదించేవారు. అయినా ఆ ఆదాయాన్ని వదులుకొని పత్రికా సంపాదకుడిగా స్థిరపడ్డారు. 1926 నుండి 1947 వరకు దాదాపు 22 సంవత్సరాలు గోలకొండ పత్రికకు సంపాదకుడిగా ఉన్నారు. గోలకొండ పత్రిక పేరు చెపితే సురవరం వారి పేరే గుర్తుకువస్తుంది. ఇక ఆయన వెలువరించిన గోలకొండ కవుల సంచిక గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇది ఆయనకు అపారకీర్తిని సాధించి పెట్టింది. గోలకొండ కవుల సంచిక 1934 లో ప్రచురించారు. ఆయన రాసిన కథలు 'మొగలాయీ కథలు' పేరుతో రెండు భాగాలుగా వెలువడ్డాయి.

ఆయన కొందరి ప్రోత్సాహంతో 1952లో జరిగిన ఎన్నికల్లో మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి నుండి కాంగ్రేసు అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. అయితే ఆయన రాజకీయాల్లో ఇమడలేక

పోయారు. "ఈ రాజకీయ చీకటి బజారులో నేను, నా వంటి వారు ఏమియును పనికి రారు" అని చెప్పుకున్నారు. "భాషా సేవయే రాష్ట్ర సేవ, భాషా విజృంభణమే ప్రజాభ్యుదయ హితవు, సారస్వతాభివృద్ధియే సంస్కృతి అంటూ తనకు భాషా, సంస్కృతి, సాహిత్యాల పట్ల గల అపార అభిమానాన్ని చాటుకున్నారు. "హలికుడగాని పట్టలేదు హలమునెపుడు/సీత తల్లికి సేవలు చేయ లేదు/కలము గిరగిర త్రిప్పితి తెలివి కొలది/వాణి కొలువుననే గడచె ప్రాయ మెల్ల ! అంటూ నిరంతరం సాహిత్య సహవాసం చేసిన తీరును వివరించిన మహావ్యక్తి సురవరం ప్రతాప రెడ్డి 1953 ఆగస్టు 25న కన్నుమూశారు. ఆయన రచనల్లో తెలంగాణా పలుకుబడి ప్రత్యేక రూపంలో అభివ్యక్త మయింది. రెడ్డిగారు రాసిన "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" పరిశోధకులకు మార్గాన్ని సుగమం చేసిన గ్రంథం. ఈ గ్రంథానికి కేంద్రసాహిత్య అకాడమీ తొలి బహుమతి లభించింది. రామాయణ విశేషములు, హిందువుల పండుగలు, కథలు, నవలలో, వ్యాసాలు జీవిత చరిత్రలను రచించారు. ఆయన "గోలకొండ కవుల సంచిక" ఆనాటి తెలంగాణాలో కవులు లేరన్న దుష్టబుద్ధుల కళ్లు తెరిపించింది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియజేశారు.

చరిత్రలో జాతిని జాతిని నడిపిస్తూన్న ఆయన త్యాగ శీలాన్ని మార్గదర్శకత్వాన్ని స్తుతించారు. ఈనాడు ఒక్క తెలంగాణనే కాదు యావదాంధ్ర రెడ్డిగారి సాహిత్యంతో పరవశిస్తుందని నియోగి సురవరం ప్రతాపరెడ్డి గురించి ఇందులో హృద్యంగా వివరించారు. ఈయనను బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలంగాణ వైతాళికుడిగా నియోగి కీర్తించారు.

నిజాం నిరంకుశ పాలనను ప్రతిఘటించడానికి కలం ద్వారా ప్రయత్నించిన పండితుడు, సాహిత్య పరిశోధకుడు సురవరం ప్రతాపరెడ్డి. ఆయన 'గోలకొండ'కవుల సంచిక సాహిత్యలోకంలో ప్రాంతీయ చిహ్నాన్ని నిలిపిన సంకలనం. సాహిత్యానికి ప్రాంతీయ స్పృహ కలిగించిన సంకలనం. ఒక రకంగా మనకు తెలియని మన చరిత్రను కావ్యాల ద్వారా నిర్మించే పనికి బాటలు వేసిన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి. ప్రాచీనాధునిక సాహిత్యాలను సాంఘిక దృష్టితో అధ్యయనం చేసేవారికి ప్రతాపరెడ్డిగారి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' ఒక నమూనాగా నిలుస్తుంది. అందులోని వివిధాంశాలు తర్వాతి రోజుల్లో పిహెచ్.డి సిద్ధాంత గ్రంథాలుగా వెలువడ్డాయి. ఆంధ్రుల సాంఘిక చరిత్ర ప్రభావం తర్వాతి పరిశోధనపై ఏ విధమైన ప్రభావం చూపిందన్నది ఒక పరిశోధనాంశమే అవుతుంది. ఈ దృష్టితో ఆంధ్రుల సాంఘిక చరిత్ర ప్రభావాన్ని అంచనా వేయవలసే ఉంది. 'రామాయణ విశేషాలు'లో రామాయణ కాలం నాటి సామాజిక జీవితాన్ని చెప్పడంతో బాటు బౌద్ధ, జైన రామాయణాలను జాతక కథలను తమ పరిశీలన కొరకు తీసుకున్నారు. ఆరుద్ర వంటి పరిశోధకులు దేన్ననుసరించారు. హంస బాతే ననడం, వానరులు ఆటవిక జాతుల నడం, రామాయణ రచన క్రీ. పూ2500 అనడం వంటివి సురవరం ప్రతాపరెడ్డి ప్రతిపాదనలు అంటూ నియోగి సురవరం ప్రతాపరెడ్డి గురించి చక్కగా విశ్లేషించారు.

ప్రజలగోడును తన గొడవ చేసుకున్న - కాళోజి: "అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి/ అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి/ అన్యాయాన్నెదిరించేవాడే నాకారాధ్యుడు" అంటూ అన్యాయానికి గురవుతున్న ప్రజల పక్షాన నిలిచి ఉద్యమకేతనమై నిలిచిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమంలోను మమేకమై నడిచారు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. ప్రజల గొడవే కాళోజీ గొడవ. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేశారాయన. ప్రతి గ్రామంలోను గ్రంథాలయం ఉండాలనే తలంపుతో 1930 నుంచి గ్రంథాలయోద్యమంలో చురుకుగా పాల్గొన్నారాయన. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలు శిక్ష అనుభవించారాయన. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ తో కాళోజీ అనుబంధం విడదీయరానిది.

"జనగాం దగ్గరి బైరాన్‌పల్లిలో 90మందిని రజాకార్లు

కాల్చిచంపారు. ఈ సంఘటనకి కాళోజీ తీవ్రంగా కలత చెందారు. ''మనకొంపలార్పిన మన స్త్రీలు చెరిచిన/మన పిల్లలను చంపి మనలను బంధించిన మానవాధములను మండలాధీశులను/మరిచిపోకుండా గుర్తుంచుకోవాలి/ కసిఆరిపోకుండా బుసకొట్టుచుండాలి/కాలంబు రాగానే కాటేసి తీరాలని పిలుపునిచ్చారాయన.కాళోజీ నారాయణ రావు అణాకథలు, నా భారతదేశయాత్ర, పార్థివవ్యయము, కాళోజీ కథలు, నా గొడవ, ఇదీ నా గొడవ, జీవనగీతి, తుది విజయం తెలంగాణ ఉద్యమ కవితలు, బాపు ! బాపు ! బాపు ! వంటి పుస్తకాలను వెలువరించారు. కాళోజీ నాగొడవ పుస్తకాన్ని శ్రీశ్రీ ఆవిష్కరించారు. ''చెమ్మగిలని కనులు-బ్రతుకు/కమ్మదనము చూడలేవు/ చెమ్మగిలని కనులు-బ్రతుకు/కమ్మదనము చాటలేవు అంటూ తెలిపిన పద్మభూషణ్ కాళోజీ నారాయణరావు 2002, నవంబరు 13న కన్నుమూశారు. కాళోజీ అనే మూడక్షరాల్లో సమాజ సృష్టి స్థితి లయకారాలు ఒదిగి ఉన్నాయి. ఆయన రచన లన్నీ సమాజాన్ని ఉద్దేశించినవే. రకరకాల ఉద్యమాలతో మమేకమై నిజాం నిరంకుశ విధానం మీద దాడిచేసి ప్రజలకవిగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా కాళోజీ కీర్తిమూర్తి అయ్యాడు. ఎక్కడ నిరుపేద ఆకలితో అల మటిస్తారో, ఎక్కువ అనాథలు దిక్కుతోచక విలపిస్తారో, ఎక్కడ అరాచకం విలయతాండవం చేస్తుందో, ఎక్కడ అంతరాలు, ఆర్భాటాలు, అహంకారాలు విజృంభిస్తాయో, ఎక్కడ మానవత అణచబడుతుందో అక్కడ కాళోజీ ప్రత్యక్షమవుతారు. ఆయన రాసిన 'నా గొడవ' సంపుటాలు చాలు. ఆయన కవితకు వస్తువు లేవో తెలుస్తాయి. ఈయనను బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలంగాణ వైతాళి కుడిగా నియోగి కీర్తించారు. వివక్ష ఎక్కుడున్నా వ్యతిరేకిం చాడు. మంచి ఎక్కడున్నా స్వాగతించాడు. సామాజిక, రాజకీయ, పౌర హక్కుల ఉద్యమాలతో చురుకుగా పాల్గొన్నారు. నియోగి కాళోజీ వ్యక్తిత్వాన్ని, కవితా వ్యక్తిత్వాన్ని ఉన్నది ఉన్నట్టుగా చిత్రించారు.

సాహిత్య లోకపు దారిదీపం- దాశరథి: ''నా తెలంగాణ కోటి రత్నాల వీణ'' ''ముసలి నక్కకు రాచరికంబు దక్కునే'' అని ఆనాటి పాశవిక ప్రభుత్వం దమన నీతి మీద అగ్ని ధారలు కురిపించి, అనాథుని చైతన్యం కోసం రుద్రవీణ మీటి తిమిరంతో సమరం సాగించిన కవి యోధుడు దాశరథిగారు. ప్రాచీనార్వాచీన రీతుల్లో కవిత్వాన్ని రచించి అంగారాన్ని శృంగారాన్ని మేళవించి తెలుగు సాహిత్యంలో అద్భుత పరిణామాలను సాధించిన దాశరథిగారు మనోజ్ఞ కవితా శరధి. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి. తిమిరంతో సమరం సాగించి, ధ్వజమెత్తిన ప్రజా లక్ష్యాన్ని గళమెత్తి జగత్తుకు వినిపించారు దాశరథిగారు.

''మూగవోయిన కోటి తమ్ముల గళాల/ పాట పలికింది కవితా జవమ్ము కూర్చి నా కలానికి బలమునిచ్చి నట్టి/ నా తెలంగాణ కోటి రత్నాల వీణ అంటూ తెలంగాణ యొక్క గొప్పతనాన్ని వెలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు. ఉద్యమ కవిగా, ప్రణయ కవిగా, గేయ కవిగా, సినీ కవిగా కవితా ధారలు కురిపించిన దాశరథి ఆధునిక తెలుగు సాహిత్యంలో మొదటగా పేర్కొన దగినవారు. దాశరథి ఒక్క తెలంగాణ ఉద్యమమనే కాదు ప్రపంచంలో ఎక్కడ న్యాయమైన పోరాటం జరిగినా దాన్ని పూర్తిగా సమర్థించారు. ఆయన్ను విశ్వకవిగానే భావించాలి. దాశరథి అగ్నిధార, రుద్రవీణ, మహేంద్రో దయం, పునర్నవం, అమృతాభిషేకం, కవితా పుష్పకం, తిమిరంలో సమరం, ఆలోచనాలోచనాలు, గాలీబ్ గీతాలు, దాశరథి శతకం వంటి గొప్ప రచనలు చేశారు. సినీరంగంలో ప్రవేశించి దాదాపు రెండువేలకు పైగా పాటలు రాశారు. ఆయన రాసిన పాటల్లోని సాహిత్యం కూడా గొప్పగా ఉంటుంది. ఒక్కోపాట ఒక్కో ఆణి ముత్యం. 1962లో వాగ్దానం సినిమాలో రాసిన పాటతో ఆయన సినీ గీతాల ప్రస్థానం మొదలైయింది. రుద్రవీణ, అగ్నిధార ఈ రెండు దాశరథిగారి తొలి రచనలు. తెలం గాణ పోరాట కాలంలో ఉద్యమ స్ఫూర్తితో ఆయన గుండె నుంచి దూసుకొచ్చిన అనలాస్త్రాలు. అయితే ప్రకృతి వర్ణన కూడా లేకపోలేదు. తెలంగాణా విమోచనోద్యమ కాలంలో ఈ కావ్య సంపుటిల నుంచి పద్యాలను పాడుతూ సమర యోధులు వీరోచిత కార్యక్రమాలను ప్రజ్వలింపజేసారు. అందుకే నియోగి వీటి ప్రాధాన్యనతను ఉగ్గడించారు. ఇంకా అనేక సందర్భాలలో రాసిన కవితలు ఎన్నో ఉన్నాయి.

**నవయుగ వైతాళికుడు – కొమర్రాజు లక్ష్మణరావు:**

సమాజం ముందడగు వేయాలంటే విజ్ఞానంలో అభివృద్ధి అత్యవసరమని గుర్తించిన కొమర్రాజు లక్ష్మణ రావు ఆ దిశగా జీవితమంతా కృషి సల్పి స్ఫూర్తి ప్రదాతగా వెలుగొందారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యం దిశగా అడుగులు వేసినవారు లక్ష్మణరావు. ''తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ నిర్మాత ఆయన. విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు. తెలుగువారికి చరిత్ర పరిశోధనలను పరిచయం చేసి, ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన ఉత్తమ విజ్ఞానవేత్త కొమర్రాజు లక్ష్మణ రావు. కేవలం 46 సంవత్సరాల ప్రాయంలో మరణించినా తన కొద్దిపాటి జీవితకాలంలో ఒక సంస్థకు సరిపడా పనిని సాకారం చేసిన సాహితీ కృషీవలుడాయన. ఎందరో సాహితీమూర్తులకు అండగా నిలిచి ప్రోత్సాహం అందించారు లక్ష్మణరావు లక్ష్మణరావు సాహితీ జీవితంలో మిగిలినవన్నీ ఒక ఎత్తైతే, విజ్ఞాన సర్వస్వం ఒక్కటే ఒక ఎత్తు అని చెప్పవచ్చు. ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగు వారికి పంచి పెట్టాలని తపించిపోయారు. బ్రిటన్ ఎన్ సైక్లోపిడియా తరహాలో ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించాలనేది ఆయన ప్రబల వాంఛ. 1912-13 సంవత్సరాల కాలంలో ఈ బృహత్కార్యానికి పూనుకున్నారు. తాను ప్రధాన సంపాదకునిగానే గాక, ప్రధాన రచయితగా కూడా పనిచేశారు లక్ష్మణరావు. ఇందులో ఆయన రాసినన్ని వ్యాసాలు మరెవరూ రాయలేదు ఇది ఆయన నిబద్ధతకు నిదర్శనం. ఆ నిత్య విజ్ఞాన, సాహిత్య కృషివలుడైన కొమర్రాజు లక్ష్మణరావు 1923 జులై 12న, 46 ఏళ్ళ వయసులోనే కందుకూరి వీరేశ లింగం పంతులు గారు మరణించిన ఇంటిలో, అదే గదిలో మరణించారు.

**విశ్వంభరుడు – సినారె :**

"విత్తనాన్ని మట్టిలోకి విసిరికొడితే/వృక్షమై పేలుతుంది / ఒక్క నీటిని నొక్కాలని చూస్తే/లక్ష కంఠాలై మోగుతుంది" అంటారు అభ్యుదయ భావజాలంలో డా॥. సింగిరెడ్డి నారాయణరెడ్డి. వివిధ ప్రక్రియలో దాదాపు దశాబ్దాల పాటు సాహిత్య సృజన గావించిన విశ్వంభరుడు సి.నారాయణరెడ్డి. ఆరంభంలో సికింద్రాబాద్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కొంతకాలం అధ్యాపకుడిగా పనిచేశారు. అటు తర్వాత నిజాం కళాశాలలో అధ్యాపకుడిగా కొంత కాలం పనిచేశారు. తదుపరి కాలంలో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు చేపట్టారు. 6ఏళ్ల పాటు సినారె రాజ్యసభ సభ్యులుగా సేవలందించారు. 1953 నవ్వనిపువ్వు సంగీత నృత్యనాటిక ప్రచురితమైంది. అదే సినారె తొలి ప్రచురణ. తదుపరి జలపాతం, విశ్వగీతి, అజంతా సుందరి వంటివి వెలువడ్డాయి. ఆయన రాసిన రామప్ప సంగీత నృత్య రూపకం అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమైంది. ఆయన పరిశోధన గ్రంథం ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు, ప్రయోగములు అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేరుపొందింది.

సినారె 1962లో వచ్చిన "గులేబకావలి" కథ చిత్రం ద్వారా సినిమా రంగంలోకి అడుగుపెట్టారు. "నన్ను దోచు కుందువటే వెన్నెల దొరసాని అనే పాటతో ఆయన సినీ కవిగా పేరు పొందారు. అది మొదలు దాదాపు మూడు వేల సినీగీతాలు రాశారు. సినారె ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా, అంబేద్కర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక సలహా దారుగా, రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులుగా ఎనలేని సేవలందించారు. ఇక రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో ఆయన పొందినన్ని పురస్కారాలు మరెవరూ పొంది ఉండరు. 1966వ సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారాన్ని సినారె అందుకున్నారు. ఇది అందుకున్న రెండవ తెలుగు కవి సినారె. సినారె రాసిన విశ్వంభర కావ్యానికి గాను ఈ పురస్కారం ఆయన అందుకున్నారు. సాహిత్యంలో ఎవరెస్టు శిఖరమంత ఎదిగిన డా॥సింగిరెడ్డి నారాయణరెడ్డి 12, జూన్ 2017న కన్నుమూశారు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో సరికొత్త ప్రక్రియలను సృష్టించిన మహాకవి. నవ్వని పువ్వు నుంచి 80 గ్రంథాలను ముద్రించారు. "ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయం

ప్రయోగం వంటి నవ్య పరిశోధనా గ్రంథాల్ని ముద్రించారు. పాఠాలతో విద్యార్థి మనసులను ఊగించారు. సినీ గీతాలతో రసికజనుల గుండెల్ని పొంగించారు. ఆచార్యుడుగా బి.ఆర్.అంబేద్కర్, తెలుగు విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సులర్ గా విప్లవాత్మక విధానాలను ప్రవేశపెట్టి ఆ సంస్థలు విద్యార్థుల జీవితాల్లో నందన వనాలుగా పరిమళించేట్టు కృషి చేశారు. అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా, రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా విశేష కృషి చేసారు. 'విశ్వంభర' అనే సుదీర్ఘ కావ్యాన్ని రచించి జ్ఞానపీఠ పురస్కారం పొందారు. తెలుగునాట విస్తృతంగా పర్యటించి తన మధుర వాక్కులతో పులకరింపజేశారు. డా॥సి.నారాయణ రెడ్డి "సమగ్ర సాహిత్యం " పేరుతో తన సాహిత్యాన్ని 18 సంపుటాలుగా ముద్రించారని సి.నా.రె. సాహితీ యాత్రను వివరించారు.

**తెలంగాణ మట్టిబిడ్డ– వట్టికోట :**

వట్టికోట ఆళ్వారుస్వామి నిజమైన 'ప్రజలమనిషి' జీవితమంతా తెలంగాణ ప్రజల కోసం పోరాడిన యోధుడాయన. ఆయన ప్రజలమనిషి నవలలో నిజాం రాజ్యంలోని నిర్బంధకాండను నిర్భయంగా ఎత్తి చూపారు. ఈ నవలలో తను చూసిన అరాచకాలను వర్ణించారు. ఇందులోని కఠీరవం పాత్ర ఆయన జీవితానికి చెందినదిగా భావిస్తారు. ఇదే తొలి తెలంగాణ నవల. "ఒక రకంగా చెప్పాలంటే తెలంగాణ ప్రజా సాహిత్యానికి పునాదులు వేసినవారు వట్టికోట ఆళ్వారుస్వామి. గ్రంథాలయోద్యమంతో మొదలైన ప్రేరణ ఆళ్వారుస్వామిని నిజాం వ్యతిరేకోద్యమం దాకా నడిపించింది. ప్రజలతో కలిసి పనిచేస్తూ వారిలో చైతన్యానికి పాటుపడుతున్న తీరును చూసి నిజాం ఆయన్ను జైలుకు పంపాడు. మొదట్లో జీవనం కోసం ఆయన అనేక పనులు చేశారు. వంటపని చేయడం, హొటల్లో సర్వరుగా చేయడం, ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రూఫ్ రీడర్‌గా ఇలా దొరికిన పనులేవో చేసేవారు. ఎలాంటి భేషజాలకు పోయేవారు కాదు. ఇలా ఆయన పొందిన అనుభవాలే ఆయన్ను ప్రజలమనిషిగా నిలబెట్టాయి.

వట్టికోట ఆళ్వారుస్వామి జైలు జీవిత అనుభవాలు 'జైలులోపల' పేరుతో కథల సంపుటిగా వెలువడింది. తెలంగాణ ప్రజా జీవితంపై 1952లో ప్రజలమనిషి నవలను వెలువరించారు వట్టికోట. కనువిప్పు వంటి నాటికతో పాటు 14 ఏకాంకికలు రచించారు. హొటల్ కార్మికుడిగా జీవితం ప్రారంభించి స్వయంగా ఎదుగుతూ ఉద్యమ యోధుడిగా మారిన వట్టికోట ఆళ్వారుస్వామి 1961 ఫిబ్రవరి 5న తన 47వ యేట కన్నుమూశారు.

**ఆధార గ్రంథాలు :**


1. తెలుగు సాహిత్య చరిత్ర, ద్వానాశాస్త్రి, విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాద్, 20000
2. వెలమల సిమ్మన్న, ఆధునిక విమర్శ సాహిత్య సిద్ధాంతాలు, దళిత సాహిత్య పీఠం, విశాఖ పట్టణం, 2005
3. ఆధునికాంధ్ర కవిత్వము- సంప్రదాయములు: ప్రయోగములు- డా॥సి.నారాయణరెడ్డి, స్వయ ప్రచురణ- 1987, హైదరాబాద్.
4. నరసింహం కె.వి.ఆర్ (1982): 'ఆధునికాంధ్ర కవితా సమీక్ష' గంగాధర పబ్లికేషన్స్, విజయవాడ.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# మానవుడు, సమాజం, సాహిత్య సంబంధాల పరిశీలన



– జి. ప్రేమలత

పరిశోధక విద్యార్థిని తెలుగు అధ్యాపకురాలు, గురుకుల పాఠశాల, రంగారెడ్డి జిల్లా.

సాహిత్యం, సమాజం పరస్పర ప్రేరకాలు, చలనశీలమైన సమాజంలోని ఉపరితల అంశాలలోని సాహిత్యం మిగిలిన వాటితో గతి తార్కిక సంబంధం కలిగి ముందుకు సాగుతుంది. ఆర్థిక వ్యవస్థలోని మార్పులు సాహిత్యానికీ మార్గదర్శనం చేస్తూ సమాజగతిని మార్చుతాయి. మానవ పరిణామాన్ని ఎప్పటికప్పుడు ఆర్థికస్థాయి నిర్ధేశిస్తుంది. జీవన విలువల్లోని వాస్తవిక నమూనాలను ప్రతిబింబించే సాహిత్యం సమాజానికి దర్పణిగా నిలుస్తూ సమాజ పురోగతికి వారధిగా నిలుస్తుంది. శిల్పపరమైన రూపగతులను సమాజ స్థితిగతులకు అనుగుణంగా మార్చుకుంటూ ప్రజాపక్షం వహిస్తుంది. చారిత్రక పరిణామంలో వస్తురూప రహస్యాలను తనలో ఇముడ్చుకుంటున్న సాహిత్యం  ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ప్రవహిస్తూనే ఉంటుంది.

సాహిత్య స్వరూప స్వభావాలను నిర్హేతుకంగా అర్థం చేసుకోవాలంటే సమాజంలోని మనిషి అంతర్ బహిర్ చేతనలపై అది చూపే ప్రభావాన్ని క్షుణ్ణంగా అంచనా వేయాలి. రచయిత మానసిక ప్రపంచంలో కలిఏ సంచలనాత్మక ప్రకటిత భావానికి కారణం బాహ్య సమాజమే. చలం శ్రీశ్రీ మహాప్రస్థానానికి ముందుమాట రాస్తూ ‘ తనకీ, ప్రపంచానికీ సామరస్యం కుదిరిందాకా కవి చేసే అంతర్ బహిర్ యుద్ధరావమే కవిత్వమంటాడు. సాహిత్య సృజనకారుడి స్పందన, ప్రతిస్పందనలకు స్పష్టమైన నిర్వచనం ఇది. సమాజం కేవలం బయట మాత్రమే కాదు. సృజనశీలి అంతరంగంలోనూ, ఆ అంతరంగం నుంచి జనించే సాహిత్య ప్రక్రియలోని ప్రతి అంశంలోనూ ఉంటుంది. అదే వాస్తవికతకు మూలాలను సిద్ధం చేసే క్రియ. కథ, కవిత్వం, నవల, నాటకం ఏ ప్రక్రియలో అయినా శిల్ప రహస్యాలను ఛేదన చేస్తూ, వాటికి వస్తువుతో ఉన్న సంబంధాన్ని పరిశీలిస్తే... రచనలో సమాజాన్ని కచ్చితంగా అవగతం చేసుకోవచ్చు.

మానవ జీవితానికి ఒక అర్థం పరమార్థం ఉందని భారతీయులేనాడో గుర్తించారు. అందుకే ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే నాలుగు పురుషార్థాలను ప్రతివాడు సాధించాలని శాసించారు. అర్థకామాలను ధర్మోన్నతి క్రమించకుండా సాధించే మార్గాలనుపదేశించారు. పరమపురుషార్థమైన మోక్షాన్ని సాధించడంలోనే మానవత్వానికి సార్థకత్వం ఉందనే సత్యాన్ని గుర్తించారు. అయితే సంస్కృత సాహిత్యం కేవలం మోక్షం కోసమేననో, లేక అంతా వేదాంతమేననో, లేక అన్నీ మంత్రాలననో జనసామాన్యంలో ఒక అపోహ ఉంది. కాని ఇహలోక సుఖాలకు ఈ సాహిత్యం ఎప్పటికీ వ్యతిరేకం కాదు.

అయితే అవి శాశ్వతాలని భ్రమపడవద్దని మాత్రం ఇది హెచ్చరిస్తుంటుంది. సంస్కరణ వ్యక్తినుంచి ప్రారంభం కావాలని ప్రాచీన భారతీయుల నమ్మకం. అందుకనే వాళ్లు వ్యక్తిని తీర్చిదిద్దడానికి ఎన్నో మార్గాలనన్వేషించారు. కట్టుదిట్టమైన సమాజాన్ని నిర్మించుకున్నారు. శీలమే పరమావధిగా వ్యక్తిని ఎంతో చక్కగా మలచారు. వ్యక్తి సంస్కారవంతుడు కానిదే ఏ సమాజం సంస్కారపూర్ణం కాదు. వ్యక్తిగతమైన సాధన చేయనివాడు సామూహికంగా ఏదో సాధిస్తామనుకోవడం హాస్యస్పదం. ఈ సత్యాన్ని భారతీయ సాహిత్యం ఏనాడో గుర్తించింది. అందుకే ఇది వ్యక్తిగతమైన సాధనను పెంచుకోమని ఎన్ని విధాలుగానో ఉపదేశిస్తుంది. ప్రాచీన భారతీయుల ఆదర్శజీవితాలను వర్ణించే సాహిత్యం ఉత్తమ జీవితాలకొక నిదర్శనం లాంటి.

మన మనుగడ సవ్యంగా సాగడానికి భగవంతుడు మనకు మూడు సాధనాలిచ్చాడు. అవి మనస్సు, మాట, చేష్ట. ఈ మూడింటి మధ్య సమన్వయం ఉండాలి. మనస్సులో అనుకున్నదే మాటలో చెప్పాలి. మాటలో చెప్పిందే ఆచరణలో పెట్టాలి. దీన్నే త్రికరణశుద్ధి అంటారు. ఈ మూడింటి మధ్య సమన్వయం ఎవరు సాధిస్తారో వారు మహాత్ములు. ఎవరు సాధించలేరో వారే దురాత్ములని పెద్దలిలా చెబుతారు.

మన స్యేకం వచస్యేకం కర్మణ్యేకం మహాత్మనామ్ ।
మనస్యన్య ద్వచస్యన్య త్కర్మణ్యన్య ద్దురాత్మనామ్।

ఈ త్రికరణాలలో సమన్వయాన్ని సాధించమని మన వాజ్మయం ఎన్నో విధాల ఉపదేశిస్తున్నది.

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన !
మా కర్మఫలహేతు ర్భూర్మా తే సంగోస్త్వ, కర్మణి
(భ.గీ.2.47)

ఫలా పేక్షతో పనులు చేయకూడదు కదా ! అని ఏ పనులూ చేయకుండా అకర్మణ్యుడుగా తయారు కాకూడదు. కర్మలు కర్తవ్యభావంతో చేస్తూనే ఉండాలి. ఫలాన్ని మాత్రం ఆశించకూడదు. ఇలా నిష్కామ ప్రవృత్తిని భారతీయుడు తరతరాలుగా అలవరచుకొన్నాడు. అది అతని నరనరాల్లో జీర్ణించిపోయింది. ఎన్ని ఇబ్బందు లెదురైనా సరే అడినమాట తప్పకుండా ఉండగలగడం గొప్ప విషయం. చాలామంది అవేశంలో అనేకానేక ప్రతిజ్ఞలు చేస్తారు. కానీ తీరా వాటిని నెరవేర్చడానికి పూనుకునే సరికి స్వార్థమో, భయమో, పక్షపాతమో అడ్డువస్తుంది. నిలబడలేరు. ఏదో వంకచూసుకొని రంగంనుంచి నిష్క్రమిస్తారు. సజ్జనులు మాత్రం సూర్యుడు పడమట ఉదయించినా సరే, మేరుపర్వతం ఇటు అటు కదిలినా సరే అగ్ని చల్లబారిపోయినా సరే తమ మాట మీద తప్పక నిలబడతారు.''మానవుడు తన ప్రవర్తనను బట్టి ఇహలోకంలో గౌరవార్హుడౌతాడు. ప్రవర్తన సరిగాలేని వాణ్ణి ఎంత నిపుణుడైనా ఈ సమాజం గౌరవించదు. ఎప్పుడో ఒకప్పుడు పొరపాటు నెవరినైనా గౌరవించినా త్వరలోనే తన తప్పును తెలుసుకుంటుంది. అందువల్ల సత్ప్రవర్తన తన చుట్టూ ఉన్న సమాజానికి మంచిని కలిగిస్తుంది భారతీయ సాహిత్యం తరతరాల నుంచి మనకు ఉపదేశిస్తున్నది.

సమాజ-సాహిత్య సంబంధాలు అనే వానిలో సాహిత్యం సమాజం అనే రెండు విషయాలున్నాయి. ఈ రెండింటిలో ఏది ముందు ఏది తరువాత అంటే సమాజం ముందు. సాహిత్యం తరువాత అని జవాబు చెప్పుకోవలసి వస్తుంది. ఎందుకంటే సాహిత్యమనేది. భాష అభివృద్ధి చెందిన సమాజాల్లో మాత్రమే ఆవిర్భవించగలుగుతుంది. అంటే సాహిత్య సృజనకు ఏదో మేరకు పరిణతి చెంది భావాలూ, వాటిని సమర్థవంతంగా అభివ్యక్తి చేయటానికి అవసరమైన భాష ఉండాలన్న మాట. భావ పరిణతిని, అందుకు తగిన భాషనూ, మానవ జాతి భౌతిక ప్రపంచంతో నిత్యసంబంధంలో ఉండడం వల్ల అభివృద్ధి చేసుకోగలిగింది. ''మానవజాతి భావాలను ఏర్పరుచుకోవటానికి, స్థిరపరచుకోడానికి మార్చుకోవడానికి, భావాలను వినిమయం చేసుకోవడానికి. శక్తిమంతమైన సాధనంగా భాషను నిర్మించుకోవడానికి తోడ్పడింది సామాజిక జీవితమే భాషా, భావాలు కలిసి సాహిత్య రూపాన్ని ధరిస్తాయి. అవి సమాజపరమైనవే గనుక సాహిత్యానికి సమాజంతో ఉండే సంబంధం విడదీయ రానిది.

మానవులు ఆహార సేకరణకై చేసే శ్రమ ఫలితంగా

జంతుస్థితి నుండి ఎదుగుతూ ప్రారంభదశలో గుంపులు, గుంపులుగా, సంచార జీవులుగా జీవితాన్ని గడిపేవారు. మానవ నాగరికతలో వ్యవసాయాన్ని కనుక్కోవడం అభివృద్ధికరమైన పరిణామం. అది వాళ్ళకు స్థిర జీవితాన్ని చ్చింది. సామాజిక జీవితానికి మార్గాలు వేసింది ఈ క్రమంలో సమాజంలో ఎంతో భావజాలాన్ని ఉత్పత్తి చేసింది. ప్రారంభంలో ఆహారోత్పత్తికి ఆత్మరక్షణకూ అను బంధంగా ఉత్పత్తి అయిన భావజాలం క్రమంగా విస్తృత మైంది. భావాలు ప్రాథమికంగా కంటికి కనిపించే పదార్థాల నుండి ఏర్పడతాయి. ఒక్కొక్కసారి కంటికి కనిపించేది కాకపోయినా జీవితానుభవం నుండి కూడా భావాలు ఏర్పడతాయి. మొదట్లో ప్రకృతినీ పరిసరాలను అదుపులో ఉంచటానికి, మార్చడానికి పనికొచ్చే భావాలు మాత్రమే ఏర్పడ్డాయి. క్రమంగా ఆకలి, ప్రేమ మొదలైన మౌలిక అనుభవాలకు సంబంధించిన అమూర్త భావనలు కూడా ఏర్పడ్డాయి. అంతే కాదు సమాజాలు పరిణమించే క్రమంలో అభివృద్ధి చెంది ఆదర్శాలు, విశ్వాసాలు, సాంఘిక, ఆర్థిక, రాజకీయ, మత, సాంస్కృతిక భావాలు ఏర్పడ్డాయి. భావాలు సమాజం నుండి ఏర్పడ్డా అవి మళ్ళీ సమాజాన్ని ప్రభావితం చేయటం భావజాలానికి, సమాజానికి మధ్య ఉన్న పరస్పర సంబంధాన్ని సూచిస్తాయి పరస్పర సంబంధాన్నే గతి తార్కిక సంబంధ మంటారు.

సాంఘిక, మత, రాజకీయ, సాంస్కృతిక భావ జాలమంతా సమాజంలోని ఉపరిత లాంశం సమాజానికి పునాది. ఆర్థిక వ్యవస్థ సమాజాన్ని ఆది కమ్యూనిష్టు, బానిస, భూస్వామి పెట్టుబడిదారీ కమ్యూనిష్టు సమాజాలుగా విభజించి నిరూపించటమైనా, మాతృ స్వామ్య, పితృస్వామ్య వ్యవస్థలుగా నిర్ధారించి చూపట మైనా దాని పునాది అయిన ఆర్థిక వ్యవస్థను ప్రధానంగా తీసుకోవటం వల్లనే సాధ్యమైంది సమాజానికి పునాది ఆర్థిక వ్యవస్థ అయితే ఉపరితలాంశాలన్నింటినీ ప్రభావితం చేసే శక్తి కూడా అదే. అందువలన నిర్దిష్ట సమాజాలలోని మత, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక భావజాలమంతా ఆ సమాజంలోని ఆర్థిక వ్యవస్థా ప్రభావ చోదితమేనని గ్రహించాలి. అదే సమయంలో ఉపరితలాంశాలైన, మత, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక, భావజాలం పునాది అయినా ఆర్థిక వ్యవస్థతో సంఘర్షిస్తూ ప్రభావితం చేస్తూ దాన్ని మారుస్తుంది కూడా అంటే ఉపరితల భావజాలానికి పునాది అయిన ఆర్థిక వ్యవస్థకూ మధ్య కూడా గతి తార్కిక సంబంధం ఉంటుంది.

“సమాజంలోని ఉపరితలాంశాలు ఒకదానితో ఒకటి సంఘర్షిస్తూ పునాది అయిన ఆర్థిక వ్యవస్థతోటి సంఘర్షిస్తూ సమాజంలోని జనం మీద తమ ప్రభావాన్ని చూపుతాయి. ఫలితంగా జనం వాటికి అనుకూలంగానో, ప్రతికూలం గానో, ప్రతిస్పందిస్తూ వాటిని యధాతథంగా నిలబెట్టు కోవటానికో, మార్చుకోవటానికో ప్రవర్తిస్తుంటారు. ఈ మానవ సంఘర్షణకూ, ప్రతి స్పందనకూ, ప్రవర్తనకూ అభివ్యక్త కళారూపం సాహిత్యం. సాహిత్యం సామాజిక భావజాలాన్ని భాష ద్వారా కళాత్మకంగా ప్రతిఫలిస్తుంది. ఈ ప్రతిఫలనం అద్దం వస్తువును ప్రతిబింబించటం లాంటిది కాదు. అర్ధం వస్తువును ఉన్నదున్నట్లు మాత్రమే చూపగల్గుతుంది. వస్తువు అంతః స్వభావాన్ని నిరూపిం చడం గానీ వస్తువును మార్చటం గానీ, అర్థం చేయగల్గిన పనులు కావు. ఎందుకంటే అర్థం చైతన్య రూపమైంది కాదు. కానీ మనిషి మెదడు అట్లా కాదు. అది చైతన్య పదార్థం సమాజాన్ని ప్రతిఫలించగల స్వభావ శక్తి దాని కుంది. అందువలన మనిషి చేత సృజింపబడే సాహిత్యం అవసరమైతే దానిని మార్చుకోవటానికి వీలుగా ప్రతిఫలిస్తుంది. సాహిత్యం అనేసరికి దాని వెనకాల దాన్ని సృష్టించే వ్యక్తులుంటారు. వాళ్ళను సృజన కళాకారు లుంటారు. ఈ సృజన కళాకారులు ఏదో ఒక సమాజంలో నివసించే వాళ్ళే కదా తాము నివసించే సమాజ భావజాలం ఆ సృజన కళాకారుల్ని ప్రభావితం చేస్తుంది కదా, రచ యితకు సాహిత్య వస్తువు తన చుట్టూ ఉన్న సమాజమే తన చుట్టూ ఉన్న సమాజమంటే తన అనుభవ పరిధికి, అవగాహనకూ విచ్చినంత సమాజం అని అర్థం. రచయిత తన సమాజంలో తాను గుర్తించిన అంశాలు తన దృష్టి పథం నుండి ఏదో ఒక సాహిత్య రూపంలోకి పసితనంతో మలుస్తారు రచయిత దృష్టి పథం అంటే సమాజంలోని

భావజాలం నుండి. అనుభవాల నుండి పరిణమించిందన్న మాట. తన చుట్టూ ఉన్న వాళ్ళు తన దృష్టి పథం తెలుసుకోడానికి తదనుగుణంగా తనను మార్చుకోవాలని ఆశించి రచయిత తాను చేపట్టిన సాహిత్య రూపానికి అవసరమైన నిర్మాణ శిల్పంతో రాస్తాడు. అప్పుడది సాహిత్యమవుతుంది. అట్లా సాహిత్యం సమాజంలో సంబంధం కలిగి వుంటుంది.

రచయిత అందరిలాగే సామాజిక జీవి అనుకొంటున్నాం. అందువల్ల రచయిత చైతన్యం అతడు నివసిస్తున్న సమాజం నుండి రూపొందుతుందనుకున్నాం. ఆ చైతన్యంతో తమ నివసిస్తున్న సమాజాన్ని తోటి వాళ్ళకంటే విశిష్టంగా అర్థం చేసుకొని సాహిత్య సృజన చేస్తాడనీ అనుకొన్నాం. కాని ఇక్కడ రచయిత తన సాహిత్యంలో చారిత్రక సమాజాన్ని ప్రతిఫలించటమో, పాత కథలను చెప్పటమో చేయకూడదా ? అప్పుడూ సాహిత్యానికీ, సమాజానికీ, ఉన్న సంబంధం ఎంతవరకూ విశ్వసనీయం అనే ప్రశ్నలు రావటానికి వీలుంది. నిజమే అయితే మనం గమనించవలసిన అంశం ఒకటుంది. అదేమటంటే రచయితలు తమ సమకాలీన సమస్య కాకుండా ఏ చారిత్రక అంశాలనో, పాత కథలనో తీసుకొని. సాహిత్య సృజన చేసినా కూడా తను సమకాలీన సామాజిక చైతన్యంతోనే. తద్వారా ఏర్పడిన దృష్టితోనే ఆ సాహిత్య సృజనను చేస్తారు. చారిత్రక కథల ద్వారా గాని, పాత సమాజానికి చెందిన కథల ద్వారాగానీ తమ సమకాలపు చైతన్యంతోనే వాటిని రాస్తారన్నమాట. అప్పుడు పాత కథలు కొత్త ప్రయోజనాలను ఈడేర్చే గలవిగా తమపాత స్వభావాన్ని మార్చుకొంటాం.

సాహిత్యం సజీవంగా ఉండటమంటే సమాజ సంబంధంలో ఉండి సమాజంలోని మార్పులు కనుగుణంగా తాను మారుతూ సమాజాన్ని మార్చేదిగా ఉండటమే శ్రీశ్రీ కవిత్వాన్ని కదిలేది కదిలించేది అనటంలో భావించిన పరమార్థం ఇదే సాహిత్యంలో ఏదో ఒక విషయం ఉంటుంది. దాన్ని తెలిపే భాషా నిర్మాణం ఉంటుంది. ఈ రెండూ కలిసి ఏదో ఒక ప్రక్రియ రూపంలో ఉంటాయి. అంటే కవిత్వంగానో, నాటకంగానో, నవలగానో, కథగాను ఉంటాయి. సాహిత్య వస్తువు, సాహిత్య భాష, సాహిత్య ప్రక్రియ అనే ఈ మూడు అంశాలు మార్పులకు లోనవుతూ ఉంటాయి. తెలుగు సాహిత్యం పదకొండో శతాబ్దంలో నన్నయగారి భారతాంధీకరణతో మొదలయితే పందొమ్మిదవ శతాబ్ది వరకూ సాహిత్య వస్తువు పురాణేతిహాస కథా రూపంగానే ఉంది. సాహిత్య భాష సంస్కృత పదబంధాలతోనూ దీర్ఘ సమాస భూయిష్టంగానూ ఉంటూ వచ్చింది. సాహిత్య ప్రక్రియ కావ్యం తప్పితే అన్యం కాదు. ఈ ధోరణికి కారణం తొమ్మిది వందల సంవత్సరాల పాటు మన సామాజిక వ్యవస్థ పెద్దగా మార్పులకు లోను కాకుండా కొనసాగిరావటం భారతదేశం బ్రిటీషు ఇండియాగా మారిన తర్వాత మన సమాజం గొప్ప మార్పులకు లోనైంది. వ్యాపారం కోసమని భారత దేశానికి వచ్చిన బ్రిటీషు వారు దీనిని తమ వలస రాజ్యంగా చేసుకున్నారు. దానితో భారతదేశంలోకి పెట్టుబడిదారి నాగరికత, భావజాలమూ ప్రవేశించాయి. ఈ భావజాలం భూస్వామ్య ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావాన్ని చూపి దానిని మార్చే ప్రయత్నం చేసింది. ఆ ప్రయత్నంలో భాగంగానే సంస్కరణోద్యమాలు వచ్చాయి. ఆ ఉద్యమాలకు, వాటికి మూలమైన స్వేచ్ఛ సమానత్వం, సౌభాతృత్వం వంటి ఉదార భావాలకు ప్రచారం కల్పించడానికి ఉత్తమ సాధనంగా సాహిత్యం ముందుకు వచ్చింది. ఉద్యమ ప్రయోజనాలను ఈడేర్చగల ఉత్తమ సాధనంగా సాహిత్య శక్తిని గుర్తెరిగిన ఆధునికుడు వీరేశలింగం పంతులుగారు. సమాజ సాహిత్య సంబంధాలను స్పష్టంగా గుర్తించ గలిగాడాయన. అందువల్లనే సమకాలీన సామాజిక సమస్యలు వస్తువుగా సాహిత్య సృజన చేసి దానిని నమాజాన్ని మార్చడానికి అనువైన సాధనంగా వాడుకొన్నారు. స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రజాస్వామ్యం మొదలైన భావజాలం వ్యాప్తికి వచ్చిన తరువాత రాజుల కథలుగానీ, శాస్త్రీయ విజ్ఞానం తెలియ వచ్చిన తరువాత భగవంతుడి లీలా వర్ణనలు గానీ, సాహిత్య వస్తువుగా ఉండలేడు దానితో జన సామాన్యుల జీవితం సాహిత్యానికి వస్తువు అయింది. ఆ జీవితం

జనంభాషలోనే చిత్రితమైంది. సాహిత్యమూ, సాహిత్య భాషా ప్రజాస్వామికమయ్యాయి. ఈనాడు సాహిత్యం మాండలికాలను వినియోగించుకుంటున్నది.

మనం వచనంలో మాట్లాడుకుంటాం కాని పద్యాల్లో మాట్లాడుకోలేము కదా ! కాబట్టి సామాన్య జనుల జీవితాలను వారికి అర్థమయ్యే భాషలో వారి వ్యవహారానికి సన్నిహితమైన వచన ప్రక్రియలలో ఆవిష్కరించవలసిన అవసరం ఏర్పడింది. దానితో నవల, కథ, వ్యాసం లాంటి వచన రచనా ప్రక్రియలు నాటకం లాంటి దృశ్య ప్రక్రియలు అభివృద్ధి చెందాయి. కవిత్వం కూడా గేయ మార్గాన్ని ఎన్నుకుంది. ఆ తరువాత వచన కవిత్వంగా పరిణమించటాన్ని బట్టి ఆధునిక యుగం ఎంతగా వచన రచనా ప్రక్రియల యుగమైందో గుర్తించవచ్చు. ఇట్లా సాహిత్య వస్తువూ, భాషా, ప్రక్రియా సమాజ అవసరాలను అనుసరించి మారటాన్ని బట్టి చూస్తే సమాజ సాహిత్య సంబంధాల అవి నా భావ లక్షణం స్పష్టమవుతుంది.

**ఆధార గ్రంథాలు:**


1. పద్మారావు కత్తి, దళిత సాహిత్యవాదం - జాషువ సామాజిక తత్త్వం, లోకాయుత ప్రచురణలు, లుంబిని వనం. పొన్నూరు, 522124.
2. నళిని, డా.స్త్రీవాద సాహిత్యం ఒక పరిశీలన, వందన ప్రచురణలు, హైదరాబాద్,2010
3. యాదగిరి. సిద్ధంకి, తప్ప కథలు, తెలంగాణ రచయితల సంఘం, సిద్దిపేట జిల్లా, 2016
4. కాశీం, సి, తెలంగాణ సాహిత్యం, స్నేహ ప్రచురణలు, హైదరాబాద్, 2015.
5. శివశంకర్ పాపినేని, సాహిత్యం మౌలిక భావనలు, స్వీయ ప్రచురణలు1996.


★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# ప్రపంచీకరణ ప్రభావంలో చేతివృత్తి కథలు - విధ్వంసం



- అఫ్రోజ్ రుక్సానా
పరిశోధక విద్యార్థిని, అంబ్కేదర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

సమాజంలో జరిగే పరిణామాలకు సాహిత్యం దర్పణం. సాహిత్యంలోని అనేక ప్రక్రియల్లో కథ ఒకటి. తెలంగాణ కథ కాలం పోకడలను పట్టించుకుంది. అలా అది ఒక చారిత్రక వనరుగా మిగిలింది. వర్తమానంలో బహుజన కులాల్లో వస్తున్న మార్పులను ఈ కథ చూపెట్టింది. “ప్రపంచీకరణ ప్రభావం వల్ల కుల వృత్తులు ఎలా ఛిద్రం అయ్యాయో కులవృత్తి కథలు చెబుతాయి. చేతివృత్తుల కళ జాతి జీవనానికి ఎలా పాదులు వేసిందో వివరించింది. మొత్తంగా బహుజన కథ మానవ శ్రమకు పట్టం కట్టింది. ఈ కథలు సమాజలోపలి  పొరల్లోని మలినాన్ని బయటపెట్టాయి. దాని బాధితుల వేదనను ప్రపంచానికి అందించాయి. వారి అస్తిత్వాన్ని ఎరుక పరుస్తూ ఆత్మగౌరవాన్ని డిమాండ్ చేసాయి. రాజకీయ అధికారం ద్వారానే సాధికారత, సామాజిక న్యాయం, సామాజిక మార్పు సాధ్యమని తేల్చాయి. బహుజన చైతన్యపు ఆనవాళ్ళను అందించాయి.

తెలంగాణ కథకుల్లో చాలా మంది బహుజన కథను అత్యంత శ్రద్ధతో చిత్రించారు. వీళ్ళలో చాలా మంది బహుజన కులాల వారే కావడం గమనార్హం. అయితే వీటిలో చాలా వరకు వృత్తులు కోల్పోయిన బాధను ఆవిష్కరించినవే. జీవిత చిహ్నాలుగా బహుజన బతుకులను చిత్రించినవే.

ఆడెపు లక్ష్మీపతి “త్రిభుజపు నాల్గోకోణం” కథలో కులవృత్తి కోల్పోయిన పద్మశాలీలు ఇతర వ్యాపారాలు చేపట్టడం వల్ల కుటుంబాలు ఎలా శిథిలం అవుతున్నయో చిత్రించాడు. సుజాతారెడ్డి “పలాయనం” కథలో చాకలి వారి జీవితాన్ని ఆ వృత్తిలో స్త్రీ పురుషుల పని విభజనలో గల వివక్షను, తేడాను తెలిపారు. కులవృత్తుల జీవితాలను చిత్రించిన కథకుల్లో జాతశ్రీది ప్రత్యేక స్థానం. బహుజనులు చేస్తున్న కులవృత్తుల పట్ల వాళ్లు కోల్పోయిన జీవితం పట్ల వీరికి శ్రద్ధ అధికం. తన “ఆర్తారావం” కథాసంపుటిలో అనేక బహుజన కులాల వ్యథలను రికార్డు చేసారు. “వ్యక్తిగతం” కథలో గంగిరెద్దులు ఆడించే వారి జీవితాలు, “విధ్వంసం” కథలో గాడిదలు, దొమ్మరి ఆటలు ఆడేవారి జీవితాల్ని అక్షరీకరించారు.

పెద్దింటి అశోక్ కుమార్ వందకు పైగా రాసిన కథల్లో ఎక్కువ మేరకు  బహుజన జీవితాలు చిత్రితమయ్యాయి. తెలంగాణా పల్లె వివర్ణం అవుతున్న తీరును చక్కగా వివరించారు. ‘వలస బతుకులు’ కథల సంపుటిలో వున్న వూర్లో బతకలేక వృత్తులు గిట్టుబాటు కాక అరబ్బు దేశాలకు

వలస వెళుతున్న క్రమం అందులో జరుగుతున్న మోసాలు, దూరంగా వున్న భార్యాభర్తల మధ్య వచ్చే పొరపొచ్చాలు, వాటిని పరిష్కరించుకుంటున్న తీరు, వీసా ఏజెంట్లు, వడ్డీ వ్యాపారుల వల్ల మోసపోతున్న తీరు చిత్రించారు. 'ఊటబాయి' కథల సంపుటిలో గల పదిహేడు కథల్లో చాలా కథలు బహుజనుల జీవితాన్ని చిత్రించినవే. పద్మ శాలీలకు ఉపకులంగా వున్న సాధన శూరులు ఒలంపిక్ క్రీడల స్థాయిలో రకరకాల విన్యాసాలు చేసి కళాకారుల వృత్తి కులాన్ని 'గోస' కథలో సాహితీకరించారు. ముదిగంటి సుజాతారెడ్డి. 'పలాయనం' కథలో చాకలి వారి జీవితాన్ని, ఒకేకులంలో, ఒకే వృత్తిలో ఉండే పని విభజనను స్త్రీలకు పురుషులకు మధ్య అవగాహనలో వుండే తేడాను చిత్రిం చారు. శ్రమంతా చాకలి స్త్రీలది కాగా మగవాళ్లు పెత్తనం చేయడం, వ్యసనాలకు లోనుకావడం, చాకలి మహిళా కోణంలో చిత్రించారు.

ప్రపంచీకరణ విసిరిన సవాళ్ళను ఎదుర్కొని సంప్ర దాయ కులవృత్తిని వదులుకొని ప్రత్యామ్నాయ వృత్తిని స్వీకరించే క్రమంలో పడే ప్రయాసను శిరంశెట్టి కాంతారవు 'ప్రయాస' (2007) కథలో చిత్రించారు. కుమ్మరి అయోధ్య కుండలు చేస్తూ జీవనం కొనసాగిస్తాడు. పారి శ్రామికాభివృద్ధి ఫలితంగా మార్కెట్లోకి ఫ్రిట్లు వచ్చి చేరడం, మధ్య తరగతి వాళ్ళకు అందుబాటులో ఉండటం వల్ల కుండల అమ్మకం తగ్గుతుంది. ఇవాళ కుండలెవరు కొంటారు? ఇంట్లో కుండలు పేరిస్తే కడుపులు నిండవు, కాపురాలు సాగవు. మరి అట్లాగని వేరేపని చేయాలంటే మనస్సు ఒప్పుకోదు. బతికేదెట్ల అన్న భయం ఆందోళన మధ్య ఆయోధ్య కొడుకు వీరన్న తన బిడ్డల్ని పోషించు కోవడానికి తండ్రి వద్దంటున్న వ్యవసాయంలోకి దిగుతాడు. ఎంతో కష్టపడి పనికి రాదనుకున్న భూమిలో బొప్పాయి తోట వేసి పంట తీస్తాడు. డబ్బుతోపాటు మంచి రైతుగా పేరుగడిస్తాడు వీరన్న.

'త్రిభుజపు నాలుగో కోణం' కథలో త్రిభుజానికి మూడు కోణాలే ఉంటాయి. కాని, ఈ నాలుగో కోణం ఎక్కడిది? అనే ప్రశ్నకు జావాబు- అది కనిపించని కోణం అదే ఆర్థిక స్థితి. ఈ ఆర్థిక స్థితి సరిగాలేక ఆదిలాబాద్, కరీంనగర్ ప్రాంత ప్రజలు బొంబాయి, భీవండి, సోలా పూర్ తదితర ప్రాంతాలకు వలసలు ఎలా వెళ్తున్నారో చెప్పే కథ త్రిభుజపు నాలుగో కోణం. ఆర్థిక శక్తులు కొట్టే దెబ్బతో సమాజంలోని ప్రజల్లో కుటుంబ బంధాలు, ఆత్మీయానురాగాలు లేకుండా పోతున్నాయి. మమతాను రాగాల్ని మొద్దుబరిచే పేదరికం ఈ కథల్లో చూస్తాం.

'కళావిహీనమైన ముఖాలతో బరవెక్కిన గుండెలతో, అశ్రునయనాలతో వీడ్కోలు చెబుతూ బొంబాయి, భీవండి, సోలాపూర్, నాందేడ్ పట్టణాలకు బతుకుదెరువు కోసం వలస పోతున్న తమ తమ వాళ్ళని సాగనంపు తున్నారు. ఓ ఇరవయేళ్ల అమ్మాయి తన వాళ్ళకేసి చేయి ఊపుతూ వెక్కి వెక్కి ఏడుస్తుంది. చంకలో పిల్లవాడు ఏడుస్తున్నాడు'. అంటే వలస వెళ్ళే ప్రజలు ఇష్టంతో వెళ్ళడం లేదు. కేవలం బతుకు దెరువుకోసం వెళు తున్నారు. తమ వారందరినీ వదిలిదూరంగా ప్రదేశాలు తెలియని - ప్రాంతాలకు వలస పోతున్నారు. బతుకు ప్రశ్నార్థకంగా మారి వెళుతున్నారు. ఎప్పుడొస్తారో తెలియ కుండా పోతున్నారు. నేటి సమాజంలో జరుగుతున్న దృశ్యాలివన్నీ. ఈ కథాధోరణి పోస్టు మాడ్రనిజానికి దగ్గరగా ఉంది. అందరికీ కనిపించే ప్రపంచంలో కాకుండా మనో ప్రపంచంలో కథను నిర్మించడం లక్ష్మీపతి ప్రత్యేకత. మేరెడ్డి యాదగిరిరెడ్డి - 'కొలిమి' (2009) కథలో ప్రపంచీ కరణ ముందు జీవితాలను, ప్రపంచీకరణ తదనంతర జీవితాలను చిత్రించాడు. "వడ్ల వీరబ్రహ్మం యింటి ముందు తెల్లవారే సరికి జనం సంతలా వచ్చి పడ్డారు. పాత నాగండ్లు, కొత్త నాగండ్లు, గుంటకలు, దంతెలు, నాగలి మొద్దులు, కర్లు, మేడి తోకలు అన్నీ తీసుకుని వచ్చి కూర్చున్నరైతులు..." (కొలిమి.పు. 50) ఈ స్థితినుంచి పెట్టుబడిదారులు పెద్ద పెద్ద మిషన్లు తీసుకురావడంతో వారి అస్తిత్వాన్ని చూసి వారే ఈసడించుకునే పరిస్థితిని కల్పించింది. "కళ దప్పిన కొలిమి ముందు దయ్యాలు నాట్యం చేస్తున్నాయి. మండే సూర్యుడిలా ఎప్పుడూ రాజుకునే కొలిమి చల్లారిపోయింది. అమావాస్యకో పున్నానికో కత్తులు, కొడవల్లు, గొడ్డల్లు సరిపిచ్చుకోవడానికి ఎవరైనా వస్తే అదే పదివేలు..." వంటి వాక్యాలు గ్రామాలలో వడ్లకమ్మర్ల జీవితాలను వ్యక్తీకరిస్తాయి.

మేరెడ్డి యాదగిరిరెడ్డి కోలిమి కథలో వడ్రంగం వృద్ధికారులు వృత్తి కోల్పోవడం, పారిశ్రామిక ఉత్పత్తులు పెరిగి, ట్రాక్టర్లు వచ్చి పని తగ్గడం జీవన విషాదాలను చిత్రించారు. వడ్రంగి (కలపతో వివిధ పనులు చేసే వాళ్లు), ఈ కులాలవాళ్లు వ్యవసాయ ఉత్పత్తిలో విప్ల వాత్మక మార్పును తీసుకొచ్చారు. కమ్మరి వృత్తి ఆర్యుల కాలం కంటే ముందు నుంచే వున్నట్టు కనబడుతుంది. కమ్మరి వృత్తికి సంబంధించిన పరిజ్ఞానమూ, సాంకేతికతా ఇప్పటికీ మన గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగంగా వున్నాయి. కాలిన ఇనుమును ఏవిధంగా వ్యవసాయ పనిముట్లుగా, కొడవలి, సుత్తి, పార వంటి సాధనాలుగా మలచాలో ప్రపంచ వ్యాప్తంగా పెల్లుబికిన కమ్యూనిస్టు ఉద్యమం సుత్తి-కొడవలిని తన సైద్ధాంతిక చిహ్నాంగా చేసుకుంది.

కర్ర నాగలీ, ఇనుప కర్రూ ఏకమై భూమిని దున్నే భారతీయ సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవం తెచ్చాయి. వ్యవసాయ పనిముట్ల పనితీరును గమనిస్తూ కమ్మ రోళ్లు వాటిలో ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేస్తూ, అభివృద్ధిపరుస్తూ వచ్చారు. కమ్మరి నైపుణ్యం, వడ్రంగి నైపుణ్యం కలగలిసి సృష్టించిన ఈ బండి చక్రం. అందుకు కమ్మరోళ్లు వడ్రంగులే ప్రధాన కారకులు పార, గడ్డపార (గునపం) అత్యావశ్యక వ్యవసాయ పనిముట్లుగా కొనసాగుతున్నాయి, మన దేశంలో ఉత్పత్తి ప్రక్రియ అభివృద్ధికి కావలసిన కలప సాంకేతిక పరిజ్ఞానం రూపు దిద్దుకునేందుకు కమ్మరి విజ్ఞానమే దోహదం చేసింది.

మొదట్లో వడ్రంగులు మానవ శక్తితో నేలను దున్నేం దుకు అనువైన నాగలిని రూపొందించారు నాగలిని తయారు చేసేవాళ్లకూ, నాగలిని ఉపయోగించేవారికీ చరిత్రలో ఎప్పుడూ సరైన తిండి లభించలేదు. వడ్రం గులు నాగలిని తయారు చేసేందుకు కమ్మరివాళ్ల నుంచి కూడా సహాయాన్ని తీసుకున్నారు. వడ్రంగులు చెక్కిన నాగలికి కమ్మరోళ్లు తయారు చేసిన ఇనుప సాధనాన్ని బిగించడం, భూమిని దున్నేందుకు పశువులకు మాల పద్ధతితో శిక్షణ యివ్వడం మొదలైన వన్నీ నిరంతరంగా సాగుతేనే వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుంది. మన గ్రామాల్లో ఈనాటికీ కమ్మరోళ్ల ఇండ్లూ, వడ్రంగుల ఇండ్లు వ్యవసాయ అనుభవాలను పరస్పరం పంచుకునే అడ్డా లుగా వున్నాయి..ఎడ్లబండికి కావలసిన ఇనుప సామగ్రిని కమ్మరోళ్లుఅందిస్తే మిగతా కర్ర సామగ్రిని పూర్తిగా వడ్రంగులు అందించారు.

ఇనుము, కలప, మట్టి పనిముట్లతో పాటు భారతీయ వృత్తి నిపుణులు బంగారు వెండి ఆభరణాలు తయారు చేయడంలో కూడా నిష్ణాతులు మనదేశంలో మనదేశంలో బంగారు, వెండి ఆభరణాలు తయారుచేసే ప్రక్రియను ఔసులోళ్లు కంసాలులు ప్రత్యేకంగా సాధన చేసి అభివృద్ధి పరిచారు. ఒక సన్నని గొట్టం ద్వారా కొలిమిలోకి గాలి ఊదుతూ నిప్పును మండిస్తుంటారు. బంగారం కరిగేంత వరకూ అలా ఊదుతూనే వుంటారు. ఒకోసారి ఈ గాలి ఊదే ప్రక్రియ అనేక గంటల తరబడి కొనసాగుతుంది. తత్ఫలితంగా చాలామంది ఊపిరితిత్తులు దెబ్బతింటుం టాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో తమను తాము "విశ్వబ్రాహ్మణులు"గా, "విశ్వకర్మలు"గా నిర్వచించు కున్నాడు. మన సమాజంలో ఎంతో గొప్ప ఇంజనీరింగ్ నైపుణ్యాలను అభివృద్ధిపరచిన ఇతర ఏ కులాలకూ బ్రాహ్మణులు సమాన స్థాయిని ఇవ్వలేదు.

'విధ్వంసం' కథలో దొమ్మరాటలను నమ్ముకొని జీవనం గడిపే వృత్తిదారుల గురించి రాసి సర్కస్ ద్వారా ఎంత కష్టపడి అన్నం అడుక్కుంటారో జాతశ్రీ 'విధ్వంసం' కథని అద్భుతంగా చిత్రీకరించారు.

ఈ కథలో దొమ్మరిపోశం మరియు గురవ్వ భార్య భర్తలు. వీరికి పోలి అనే కుమారి ఉంటుంది. అలాగే కొండాలు అనే కుమారుడు కూడా ఉంటాడు. సంకలో పాముబుట్టను, తలపై తట్టెడు బరువుతో ఊరురా తిరుగుతూ సంచార జీవితం గడుపుతాడని జాత శ్రీ దొమ్మరిపోశం ద్వారా కథని చక్కగా చిత్రీకరించాడు. పాముతో అద్భుతాలు, మ్యాజిక్లు చేయించి ధాన్యం గింజలను ఎలా అడుక్కొని కడుపునింపుకుంటారో ఈ కథలో చూపించాడు. ఎర్రటి ఎండలో దారిలో నడుస్తూ, భుజాల మీద తమ వస్తువులను మోసుకుంటూ, మరికొన్ని బరువైన సామాగ్రిని గాడిద మీద ఎక్కించి దొమ్మరోల్లు

ఊరురా తిరుగుతారని జాతశ్రీ చెప్పిన తీరును పరిశీలిస్తే అనేకాంశాలు గోచరిస్తాయి. ఆకలిని లెక్కచేయకుండా కాలినడకన ఛలో పాదయాత్ర అన్నట్లు దొమ్మరోల్లు ఊరూరా తిరిగి ప్రదర్శనలు ఇస్తుంటారు. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో ఈ వృత్తిని నమ్ముకున్నవారు సజీవంగానే ఉన్నారని చెప్పొచ్చు. కానీ దొమ్మరోల్లు స్థితి ప్రస్తుతం ఏ విధంగా తయారిందో వాటికి గల కారణాలేవో 'విధ్వంసం' కథ ద్వారా ప్రస్తావించాడు. జాతశ్రీ 'విధ్వంసం' అనే కథ రాసారు. "పంటల్లేక తిండికి కరువొచ్చిందేమో గాని, టి.విలకి గిరాకి తగ్గలే, ఈ టీ.వి.ల మాయల్లో జనానికి పని సోయి కూడా ఉండటంలే ఇక మీ ఆట లెవడు జూస్తడు.

"థూ... దీనల్లి, దొమ్మరాట లంట. దొమ్మరాటలు,
బతకడానికి దొమ్మరాటలే
ఆడాల్నా.... అని పోలి దగ్గరగా వచ్చి"

అక్కో ఈ బువ్వ లేని ఆటలాడే ఐదులు అడివిల తిరిగి పసిరిగాయ లేరుకున్నా మా రాజుల్లా బతుకుతం పద"

పై రెండు సంభాషణలు జాతశ్రీ విధ్వంసం కథలోనివి, ఇందులో కళాకారుల జీవితాలు ఛిద్రమవడానికి కారణాలు సుస్పష్టంగా కనిపిస్తాయి.

బి.వి.ఎన్.స్వామి "కుంతనం" కథ నేత కార్మికుల ఆత్మహత్యల్ని, వాటి కారణాల్ని విశ్లేషిస్తుంది. పెట్టుబడి దారి విషప్రభావానికి వారసులైన మన నాయకుల దుర్మార్గం కలసి మన చేనేతను పరిశ్రమ స్థాయికి రాకుండా రాశనం చేసిన విధానం. అప్పటికే అభివృద్ధి చెందిన దేశాల బట్టలు తక్కువ ఖరీదుకే మన చేనేతకు పోటీ కావటం, చేనేత కార్మికులను బ్రతికించడంగా కాక చేనేతను బ్రతికించడంగా చేసే మోసపూరిత కార్యక్రమాలు వారిని మరింత దిగజారుస్తున్న స్థితికి అద్దం పడుతుంది.

కులవృత్తులు కుప్పకూలాయి. మైదాన ప్రాంత జీవితాలు అతలా కుతలమయ్యాయి. పట్టణ ప్రాంత ప్రజలు 1990 నాటికి ప్రపంచీకరణకు అనువుగా మలచబడ్డారు. ఆ తరువాత మరింత వేగంగా దానికి లోనయి, తమకు తాము పరాయిక రింపబడ్డారు. ఈ మార్పు ఫలితాల ప్రభావం రుచి చూసే వరకు గాని గ్రహించలేక పోయారు, ఎందుకంటే 1990లకు ముందే పట్టణప్రాంత ప్రజలు ఈ వైపుకు మెల్లమెల్లగా నెట్టబడ్డారు. విద్య ఆధునిక సౌకర్యాలు అందుకు దోహదపడ్డాయి.

నేడు ప్రపంచీకరణ జీవన విధానంగా మారింది. ఇది వరకున్న అంతరాలు మరింత పెరిగాయి. తను కష్టాల కడగండ్ల నుండి బయటపడడానికి ఉద్యమించిన ప్రజలకు చేయూతనిచ్చిన పోరుబాటలు సన్నగిల్లాయి. శత్రువు కనిపించడం లేదు. దెబ్బలు మాత్రం తగులు తున్నాయి. ఎవరి దెబ్బ రుచి వారిదే. అనేక అంతరాల దొంతరలతో నిండిన సమాజంలో ఒక్కో దొంతరపై ఒక్కో రకమైన దెబ్బ. కనుకనే విశాల ఐక్య పోరాటాల స్థానే అస్తిత్వ ఉద్యమాలు వెల్లువెత్తాయి. స్త్రీవాద, దళితవాద, మైనార్టీవాద, ప్రాంతీయవాద ఉద్యమాలు తలెత్తు కున్నాయి. సమాజం శకలాలుగా విడిపోయింది. దీనివల్ల పోరాటశక్తి సన్నగిల్లింది. ఇదిచాలు ప్రపంచీకరణ తనపని తాను చేసుకపోవ దానికి ఇందుకు ఇంటర్నెట్ సహా ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థను, ప్రచార వ్యవస్థను, రకరకాల సాంకేతిక శాస్త్రవిజ్ఞాన సాధనాలను విని యోగించుకుంటున్నారు. అంతర్జాతీయంగా ఔెయ్యా ఒప్పందం కుదిరింది. మార్కెట్ విశ్వవ్యాప్తమైంది. కొత్త మార్కెట్లు, వాణిజ్య లాభాలు తేగా, కొత్తవలసలోని సంస్కృతులు వినోద సరుకుగా మారాయి. "ఏ ఇజం లేదు టూరిజం తప్ప" అనే మాట రాజ్యమేలింది. మొత్తంగా గ్లోబలైజేషన్ అనే మాట ఫ్యాషన్ అయింది. మారక తప్పని అనివార్యస్థితిని గ్లోబలైజేషన్ తెచ్చిపెట్టింది. ఆధునిక సాంకేతిక ప్రగతి, ఉదారవాద రాజకీయ విధానాల చేతుల్లో చిక్కి, మార్కెట్ మాయాజాలంలో పడిపోయింది. దాంతో ఆట-పాట, వేషభాషలు, తిండి, కట్టుబొట్టు అన్నీ సరికొత్తగా తలెత్తాయి. ఫలితంగా మనిషి వస్తు వ్యామోహ సంస్కృతిలో కొట్టుకుపోయాడు. మానవసంబంధాలు మార్కెట్ సంబంధాలుగా మారాయి. చేతి వృత్తుల ఉత్పత్తులు మూలకుబడి యంత్రోత్పత్తులు

రాజ్యమేలుతున్నాయి. చేతివృత్తులు కునారిల్లుతున్నాయి. చేతి వృత్తుల బతుకులు సంక్షోభంలో పడినాయి. వీరి బతుకుల్లోని ఆర్తారావాల్ని పలువురు కథకులు కథలు, కథలుగా రికార్డు చేసారు.

కమ్మరి, కుమ్మరి, శాలలు, వాకలి లాంటి వారి చేతి వృత్తులు ధ్వంసమవుతుంటే గంగిరెద్దుల వాళ్ళు, సాధనా సురులు, పంబాలోళ్ళు, బుడబుక్కలోళ్ళు, సన్నాయిలు, మొదలైన వృత్తి కళాకారులకు దిక్కేలేకుంటయింది. ఈ పరిణామాల్ని విశ్లేషిస్తూ తెలంగాణాలో చాలామంది కథలు అల్లారు, ఈ కథలు ప్రపంచీకరణకు ప్రతిఫలనాలు, చేతివృత్తుల జీవితాలకు ప్రతిబింబాలు.

కులవృత్తివల్ల బ్రతుకుతెరువు క్షీణించిన పద్మశాలి కుటుంబాల్లో స్త్రీల అవస్థలకు సక్కుబాయి నిలువెత్తు ఉదాహరణ. స్త్రీలు బీడీలుచేసి, కుటుంబాన్నినడపటంలో సాయపడటం సిరిసిల్లలో సర్వసాధారణం. కార్ఖానాలో పనిచేసి మగవాళ్ళు అనారోగ్యంపాలైతే బీడీలు చేసిచేసి ఆడవాళ్ళు రోగాలబారిన పడటం పద్మశాలీకుటుంబాల్లో అంతటా కన్పిస్తుంది. ఈ విషయం సక్కుబాయి బిడ్డ పాత్ర ద్వారా చెప్పబడింది.

ఈ రోజున కులవృత్తులన్నింటిలోకీ తీవ్రమైన సంక్షోభాన్ని చేనేత ఎదుర్కొంటున్నది. ప్రత్యామ్నాయ జీవితానికి ఆలోచన చెయ్యకపోవటం, కార్మికుల తరపు దోషమైతే, తగిన ఉపాధికల్పించక పోవటం ప్రభుత్వం తరపుదోషంనేత పరిశ్రమలో బడాసేట్లు బాగానేదండు కుంటున్నా పేదకార్మికుడి పొయ్యిలోపిల్లి లేవటం లేదు. ఈ తారతమ్యాన్ని తగ్గించేందుకు అటు ప్రభుత్వం, ఇటు చేనేత వర్గం, సమాజం కృషిచెయ్యనంత వరకు కార్మికుల జీవితాల్లో మార్పు రావటం జరుగదన్నది బాధాకరమైన వాస్తవం.

దేశంలో ప్రవేశపెట్టిన పారిశ్రామీకరణవల కుల వృత్తులు ఘోరంగా దెబ్బతిన్నాయి. గ్రామాలపై వ్యవసాయంపై ఆధారపడిన కులవృత్తులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోయాయి. ఇటువంటి చేతివృత్తి కథలను జ్వలితే ఏరికూర్చి 139 కథలతో మల్లెసాల శతాధిక చేతివృత్తి కథల సంకలనం తీసుకొని రావడం అభినందనీయం.

**ఆధార గ్రంథాలు :**


1. డా॥బి.వి.ఎస్.స్వామి, కథా సోపనములు, నీల్‌కమల్ పబ్లికేషన్స్ ప్రవేట్ లిమిటెడ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్, 2023
2. జి.గిరిజామనోహరబాబు, కథకు శతమానం, కథానికా సాహిత్య వ్యాసాలు, గన్నమరాజు ఫౌండేషన్, విజయనగర్ కాలనీ, హనుమకొండ.2012
3. డా॥ఎం.దేవేంద్ర, తెలంగాణ కథ వర్తమాన జీవన చిత్రణ (1990-2010), చందనమారోజు పబ్లికేషన్స్, తార్నాక, హైదరాబాద్, 2021
4. కాలిబాటలు, తెలంగాణ కథా విమర్శ, బి.వి.ఎన్.స్వామి, తెలంగాణ పబ్లికేషన్స్, ముషీరాబాద్, హైదరాబాద్, 2022


★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# "తెలుగు కథానిక ఆరంభం - సామాజిక దిద్దుబాటు"

- తప్పెట్ల మౌనిక

పరిశోధక విద్యార్థిని, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

**సంక్షిప్త పరిచయం :**

క్రీ.శ. 19వ శతాబ్దంలో ఆంగ్లం నుండి దిగుమతి అయిన వచన సాహితీ ప్రక్రియలలో కథానిక ఒకటి. కథ విస్తృతమైనది కాగా కథానిక పరిధి అంత విస్తృతం కాదు. కథానికను ఆంగ్లంలో "షార్ట్ స్టోరీ" అంటారు. తెలుగు సాహిత్యంలో ఆధునిక తెలుగు కథానిక సాహిత్యం ఎప్పుడు? ఎవరితో ప్రారంభమైంది? అనే విషయాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికినీ గురజాడ అప్పారావు గారు రచించిన "దిద్దుబాటు" తొలి తెలుగు కథానిక అని సాహితీవేత్తలు పేర్కొన్నారు. క్లుప్తత, అనుభూతి, నిర్మాణ సౌష్టవంతోనాటకీయంగా రచించబడిన ఈ కథానిక 1910లో ఆంధ్రభారతి పత్రికలో ప్రచురించ బడింది.

ఇక కథ విషయానికి వస్తే, దిద్దుబాటు కథలో కమలిని, గోపాలరావులు భార్య భర్తలు. వారిద్దరూ మంచి విద్యాబుద్ధులు గలిగిన వారు. అందుచేత అభ్యుదయ భావలతో జీవిస్తూ ఉంటారు. గోపాలరావు వేశ్యా సంస్కరణ కార్యక్రమంలో పాల్గొంటున్నానని చెప్పి, తరచూ వేశ్యా గృహాలకు వెళ్లి వస్తుంటాడు. వేశ్య వ్యవస్థను నిర్మూలించడానికి వెళ్లి వారి పాటలకే ఆకర్షితుడై అర్ధ రాత్రులు ఇంటికి రావడం, కట్టుకున్న భార్యను పట్టించుకోకపోవడం వంటివి చేస్తుంటాడు. ఇది గమనించిన భార్య కమలిని ఎలాగైనా తన భర్తను చెడు తిరుగుళ్ళ నుండి మార్చాలనుకొని అతనికి తగిన బుద్ధి చెప్పాలనుకుంటుంది. అందుకు వారి ఇంట్లో పని చేసే నౌకరు రాముడు సహకారం తీసుకొంటుంది. రాముడితో తన పథక రచనను అత్యంత నాటకీయంగా అమలు పరుస్తుంది.

ప్రతిరోజు లాగే గోపాలరావు ఒక రోజు వేశ్య గృహాలకు వెళ్లి అర్ధరాత్రి ఇంటికి వస్తాడు. ఆ సమయానికి అతడికి ఇంట్లో తన భార్య కనిపించదు. దాంతో కంగారుపడి నౌకరు రాముడిని తన భార్య ఆచూకీ అడుగుతాడు. దానికి సమాధానంగా నాకేం తెలియదని నౌకరు చెప్పడంతో గోపాలరావు కమలిని గురించి భయపడతాడు. భార్య కమలిని విషయంలో గోపాలరావు తనని తాను ఆత్మ పరిశీలన చేసుకుంటాడు. తాను చేస్తున్న పనుల వల్లే కమలిని కోపంతో ఇంట్లో నుండి వెళ్లిపోయిందని చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంతో కుమిలిపోతాడు. ఇంకెప్పుడూ వేశ్య వాటికల వైపు వెళ్ళకూడదు అని నిర్ణయించుకుంటాడు. అదే సమయానికి కమలిని రాసిన ఉత్తరం గోపాలరావు కంటపడుతుంది. అందులో మీరు నావల్లే అసత్యపు మాటలు పలుకవలసి వస్తుంది కదా!

నేను ఇక్కడ ఉంటే ప్రతిరోజూ మీరెక్కడికివెళ్ళారాని అడగటం, మీరు నాకు అబద్ధాలు చెప్పడం, నన్ను కలిచి వేసింది. అందుచేత మీకు నా అడ్డు తొలగించాలని నేను మా పుట్టింటికి వెళ్ళిపోతున్నాను అని రాసి ఉంటుంది.

గోపాలరావు తను చేసిన చెడు పనులకు ప్రాయశ్చిత్తార్థం ఇంకెప్పుడు వేశ్య వాటికలవైపు వెళ్ళకూడదని నిర్ణయించుకుంటాడు. ఆ విషయాన్ని భార్యకు తెలియజేయడానికి నౌకరు రాముడుతో రాయబారం పంపేందుకు సిద్ధమవుతాడు. అదే సమయంలో భర్తకు బుద్ధి చెప్పేందుకు అంతసేపు నాటకం ఆడిన కమలిని మంచం కింద నుండి కిలకిల నవ్వుతూ బయటకు వస్తుంది. అంతటితో ఈ కథ ముగుస్తుంది.

**ముఖ్యాంశాలు :**

దిద్దుబాటు కథలో గురజాడ అప్పారావు  ఈ క్రింది విషయాలను ప్రధానంగా చర్చించాడు.

**వేశ్యావృత్తి నిర్మూలన :**

దిద్దుబాటు కథానిక రచన కాలం నాటి సమాజంలో వేశ్యావృత్తి అధికంగా ఉందని గ్రహించవచ్చు. పురుషాధిపత్యం కారణంగా భార్యలను నిర్లక్ష్యం చేసే భర్తలు వేశ్యాలోలురై తిరిగే వారని తెలుసుకోవచ్చు. ఈ రచనలో గోపాలరావు తన భార్యని కాదని తరచుగావేశ్యాగృహాలకు వెళ్లడం కనిపిస్తుంది. భార్య అంతరంగాన్ని, మానసిక సంఘర్షనను ఏ మాత్రం లెక్కచేయని భర్తలు విటులై తమ కాపురాలకు తూట్లుపొడుచుకుంటున్నామనే విషయాన్ని కూడ గుర్తించలేకపోయేవరని అర్థం చేస్కోవచ్చు. ఈ వేశ్యావృత్తి వల్ల వైవాహిక, కుటుంబ వ్యవస్థలు చిన్నాభిన్నంఅయ్యేవనే విషయాన్ని గ్రహించిన గురజాడ  తన రచనలో వేశ్యావృత్తి దురాచారాన్ని రూపుమాపడం ఎంత అవసరమో నొక్కి వక్కాణించారు.

**భార్యా భర్తల సమానత్వం :**

ఉత్తరం రాసి, తన పుట్టింటికి వెళ్లిపోయిన కమలిని గురించి నౌకరు రాముడు గోపాలరావుతో ఈ విధంగా అంటాడు మొగుడన్నాక తిరుగుతాడు, అర్ధ రాత్రులు ఇంటికి వస్తాడు, మీరు ఇంటికి వచ్చే వరకు అమ్మగారు ఒక మూలన పడి ఉండక ఇలా ఇల్లు వదిలిపోయారు ఇదేం విడ్డూరం బాబు గారు! ఇందుకు ప్రతిస్పందనగా గోపాలరావు భార్యాభర్తల మధ్య సంబంధాన్ని, వారి మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ క్రింది విధంగా చెప్తాడు.

"శివుడు పార్వతికి సగం దేహం పంచి యిచ్చాడు....... యింగ్లీషువాడు భార్యను బెటర్ ఆఫ్ అన్నాడు...... అనగా పెళ్ళామముగిని కన్నా దొడ్డది అన్నమాట". ఈ విధంగా గోపాలరావు పాత్ర ద్వారా భర్తకు భార్య బానిస కాదు. వారిరువురు సమానమనే విషయాన్ని తెలియజేసారు.

**స్త్రీ విద్య :**

ఈ కథలో కమలిని పాత్ర ద్వారా చదువుకున్న స్త్రీలు అడ్డదారులు, దొడ్డిదారులు తొక్కే మగవాళ్ళను సంస్కరించుకోగలరని గురజాడ నిరూపించారు. ఈ కథలో స్త్రీ విద్య ఆవశ్యకత గురించి చెప్పారు. కమలిని పుట్టింటికి వెళ్లిందని తెలిసి  నౌకరు రాముడు "ఆడారు చదువు నేరిస్తేయేటవుతది"? అన్నప్పుడు దానికి బదులుగా గోపాలరావు-

"ఓరి మూర్ఖుడా! భగవంతుడి సృష్టిలోకల్లా ఉత్కృష్టమైన వస్తువు విద్యనేర్చిన స్త్రీ రత్నమే". అంటూ.... నీ కూతుర్ని బడికి పంపిస్తున్నాం కదా, విద్య యొక్క విలువ నీకే బోధపడుతుందని అంటాడు. చదువుకుంటే స్త్రీ చెడిపోతుందనుకుంటున్న రోజుల్లో చదువుకున్న స్త్రీ తన సొంత తెలివితేటలతో, స్వాభిమానంతో, దాంపత్యాన్ని, కుటుంబాన్ని కాపాడుకోగలదనే స్త్రీ చైతన్యాన్ని ఈ కథ ద్వారా తెలియజేశారు.

**కథానిక విశ్లేషణ :**

దిద్దుబాటుకథానిలో గురజాడ వారు నాటి పితృస్వామ్య వ్యవస్థలో భర్తల చేత స్త్రీలు ఎదురుకొనే మానసిక సంఘర్షణలను తెలియజేసారు. భర్త చేసే తప్పులను భరిస్తూ స్త్రీ కేవలం భర్త సుఖాలకు, పిల్లల్ని కనడానికి మాత్రమే వాడే వస్తువుగా చూసే సమాజాల్లో స్త్రీల వేదన ఎవరికి పట్టేదికాదు. అందుచేత స్త్రీలలో చైతన్యం తీసుకు రావడానికి ఈ కథానికలో కమలిని పాత్ర ద్వారా గురజాడ ఆధునిక స్త్రీ ఆలోచన ధోరణిని ఆవిష్కరించారని చెప్పవచ్చు. భర్త తప్పు చేస్తుంటే భార్య నిస్సహాయురాలై, మౌనంగా ఏడవడం కాకుండా తన తెలివితేటలతో భర్తను

ఎలా మార్చుకోవాలో ఈ కమలిని పాత్ర తెలియజేస్తుంది. వ్యభిచారమనే సామాజిక దురాచారాల వల్ల కుటుంబ వ్యవస్థలు బలహీన పడి సమాజాన్ని ఏ విధంగా అస్థిర పరుస్తాయో! ఈ కథ పరోక్షంగా బోధిస్తుంది. అంతేగాక గోపాలరావు లాంటి పాత్రలు నాటి నుండి నేటి దాకా కోకొల్లలు కనిపిస్తాయి అదెలాగంటే... సమాజంలో కొందరు వ్యక్తులు పది మందికి ఆదర్శ భావాలుబోధించే పెద్ద మనుషులుగా వ్యవహరిస్తూనే సమాజం అంగీకరించని అనైతికకార్యకలాపాలకు పాలుపడుతుంటారు. ఈ కథానికలో గోపాలరావు స్త్రీవిద్య, స్త్రీ సమానత్వం, వేశ్యా వృత్తిని రూపమాపడం వంటి అంశాలను వల్లెవేస్తూ నేవే శ్యాగృహాలకు వెళ్తూ ఉండడం అనే దృగ్విషయం సమాజంలో పెద్ద మనుషులుగా చెలామని అయ్యే కుసంస్కారవంతులకపటత్వాన్ని తెలియజేస్తుంది.

ఈ కథానికలో గురజాడ పాత్రల మనస్తత్వాన్ని సహజంగా చిత్రించారు. అంతేకాక నాటి సామాజిక పరిస్థితులను యథాథతంగాప్రతిబింబించేటట్లుగా కథనాన్ని రూపొందించారు. 1910 లోనే కమలిని వంటి చదువుకున్న స్త్రీ పాత్రను సృష్టించడమనేది గురజాడలోని అభ్యుదయ తత్వాన్ని సూచిస్తుంది. గురజాడ ఈ కథానికకు దిద్దుబాటు అని పేరు పెట్టడం ద్వారా వేశ్యా వృత్తి అనే దురాచారాన్ని రూపుమాపాలని చెప్పడంతో పాటు అంతర్లీనంగా సమాజంలో స్త్రీ పడుతున్న అవస్థలను, మానసిక సంఘర్షణలను తొలగించడమే ఈ సమాజానికి నిజమైన దిద్దుబాటు అని భావించాడు. దానికై స్త్రీకి విద్యని అందించడమే స్త్రీ సమానత్వానికి, సాధికారతకు శాశ్వత పరిష్కారం అవుతుందని తెలియజేసాడు.

**ముగింపు :**

ఈ కథానిక ప్రారంభం నుంచి ముగింపు వరకు ఆసక్తికరంగా కొనసాగుతుంది ముఖ్యంగా చివరి అంకంలో భర్త తన తప్పు తెలుసుకొని పశ్చాత్తాప పడుతున్న సమయంలో కమలిని మంచం కింద నుండి బయటకు రావడం అనే సన్నివేశం ఒక గొప్ప నాటకీయ మలుపుగా అనిపిస్తుంది.

ఈ కథానికలో కమలిని పాత్ర వేశ్యాలోలుడైన భర్తని తన దారికి తెచ్చుకున్న భార్యగా మాత్రమే కాక స్త్రీ సాధికారతకు ప్రతీకగా నిలిచింది. క్లుప్తత, అనుభూతి, ఐక్యత, సంఘర్షణ, నిర్మాణ సౌష్టవం, ఇతివృత్తం, సంఘటనలు, సంభాషణలతో ఈ కథ నాటకీయంగా కొనసాగింది. నౌకరు రాముడి పాత్ర ద్వారా సున్నితమైన హాస్యాన్ని సృష్టించాడు గురజాడ. పాత్రలకు తగిన భాషను వాడి కథా రచనలో వ్యావహారిక భాషకు పట్టం కట్టాడు. ప్రారంభం, ముగింపు, నిర్వహణ లాంటి అన్ని దశలలో నేటి కథలకు ఏమాత్రం తీసిపోని ఈ కథ తొలి తెలుగు కథానికగా తెలుగు సాహితీ జగత్తులో గుర్తింపు పొందింది.

**పాదసూచికలు :**

1. గురజాడ రచనలు - కథానికలు. పుట. 18.
2. గురజాడలు మహాకవి గురజాడ అప్పారావు సర్వలభ్య రచనల సంకలనంఊ. పూట. 552.

**ఆధార గ్రంథాలు :**

1. వెంకటసుబ్బయ్య, వల్లంపాటి - కథా శిల్పం, 1995, విజయవాడ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
2. ఈశ్వరరావు, సెట్టి - గురజాడ రచనలు కథానికలు, 1984, హైదరాబాద్, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# నేటి సమాజంలో స్త్రీ అస్తిత్వం - వ్యక్తిత్వం



- మాచిరాజు దుర్గ

**సంక్షిప్త పరిచయం :**

సామాజిక పరిణామ క్రమంలో స్త్రీ పురుషుల మధ్య అసమానతలు పెరగడానికి లైంగిక సంబంధాలు, పునరుత్పత్తి సంబంధాలు ఏ మేరకు కారణమైనాయో తెలియజేయడం. మహిళా జీవన అధ్యయనానికి కావలసిన ప్రాథమిక సమాచారం అయిన పితృస్వామ్య భావనను పరిచరం చేయడం. సాహిత్య అధ్యయనానికి, విశ్లేషణకు, శాస్త్రీయంగా, సలక్షనంగా, ప్రయోజనవంతంగా వుండేలా చేయడం. ఆధునిక సాహిత్యంలో ఎందరో కవులు, కవయిత్రులు వివరించిన స్త్రీ వాదాన్ని తులనాత్మక అధ్యయనం చేసి భావితరాలకు స్త్రీ అస్తిత్వాన్ని తెలియజేయడం నా ఉద్దేశ్యం.

**ముఖ్యాంశాలు :**

మాతృస్వామ్యం - స్వేచ్ఛాయుత సంబంధాలు - స్త్రీలకు గౌరవ ప్రథమైన స్థానం - స్త్రీలకు ప్రత్యేక ధర్మాలు - ధర్మ, అర్ధ, కామ, మోక్షములు - మహాభారతంలో స్త్రీల ప్రాధాన్యత - రామాయణంలో స్త్రీల ఔచిత్యం - ఆధునిక సామాజిక నేపథ్యం - ఆర్థిక స్వాతంత్ర్యంలో స్త్రీ స్వేచ్ఛ - నేటి సమాజంలో స్త్రీ వ్యక్తిత్వం - శ్రమ విభజనలో సమానత్వం - భావితరాలకు మార్గదర్శి - భావ ప్రకటన స్వేచ్ఛ - జీవిత సాఫల్యం - సవాళ్ళను అధిగమించే ధైర్యం.

**విషయ వివరణ :**

సహజ సిద్ధమైన మానవ సంబంధాల ప్రాతిపదికన మీద రూపొందించే వ్యవస్థ ఇది. స్వేచ్ఛాయుత సంబంధాలు ఉన్న ఆనాటి (సమాజంలో) వ్యవస్థలో కన్నపిల్లలకి, తిండి పెట్టి కాపాడుకోవడం అనేది సహజ ధర్మం. పిల్లలతో ప్రత్యక్ష సంబంధం తల్లిదే కనుక పిల్లలపై పెత్తనం తల్లిదే అవుతుంది. అందువలన అది మాతృస్వామ్య వ్యవస్థ అయింది. వేదాలు ప్రాచీన భారతీయ సాహిత్యంలోనే గాక విశ్వసాహిత్యములోఊ ప్రాచీనమైనవి. ఋగ్వేదం నాటి విద్యా విధానాన్ని పరిశీలిస్తే స్త్రీలకు విద్యావకాశాలున్నాయి. సంగీతం, నృత్యం మొదలైన కళల్లో స్త్రీలకు మంచి ప్రోత్సాహం ఉండేది. “ఇల్లాలే ఇల్లు, ఆమె ఒడే నిజమైన విశ్రమస్థానం. శుభకరమైన భార్యే సర్వ సౌభాగ్యాలకు మూలం” అని ఋగ్వేదం సూక్తులు ఈ విషయాన్ని స్పష్టపరుస్తాయి. ఋగ్వేద కాలంలో స్త్రీలకు గౌరద ప్రదమైన స్థానం ఉండేది. వారికి పురుషులతో సమాన స్థానం ఇవ్వబడింది. “స్త్రీలను పురుషులకు విడదీయరాని మిత్రులని” ఋగ్వేద ఋషులు అభివర్ణించారు. ఆధ్యాత్మిక రంగంలో

ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారు, చిత్రలేఖనం, నృత్యం, సంగీతం లాంటి కళల్లో రాణించిన స్త్రీలు ఎంతో మంది ఉన్నారు. మనుధర్మశాస్త్రం హిందూ న్యాయ శాస్త్రానికి పునాదిలాంటిది. ఈనాడు మనం చెప్పుకుంటున్న మనుధర్మశాస్త్రం వైవస్వత మనువు చేత రచింపబడినదని అంటారు. మనువు అనేది ఒక పదవేగాని పేరు కాదని మరికొందరి భావన. మనుధర్మశాస్త్రంలో స్త్రీకి కొన్నిచోట్ల మంచి స్థానం కల్పించాడు. కానీ కొన్నిచోట్ల స్త్రీల పట్ల కఠినంగా వ్యవహరించాడు.

"ప్రజానార్థం మమాభాగాః పూజార్వ గృహదీప్తయః
స్త్రీయః శ్రియశ్చగేహేషున విశేషోస్తి కశ్చన"

"సంతానం కలగడానికి కారణభూతులు స్త్రీలు, వీరు మహోపకారులు వీరు వస్త్రాలు, భూషణాలతో సన్మానించదగినవారు, సంపద లేని గృహం ఎలా ప్రకాశింపదో అలానే స్త్రీ లేని గృహం కూడా రంజిల్లదు" అన్నాడు.

"బాల్యే పితుర్వశే తిష్ఠేత్పాణి గ్రాహస్యయౌవనే
పుత్రాణాం భర్తరి ప్రేతేన భజేత్ స్త్రీ స్వతంత్రతామ్"

స్త్రీ బాల్యంలో తండ్రి వశంలోను, యవ్వనంలో భర్త ఆధీనలోనూ ఉండాలి. భర్త చనిపోయిన తర్వాత పుత్రుల ఆధీనంలోనే ఉండాలి తప్ప ఎన్నడూ స్వేచ్ఛగా జీవించరాదు. స్త్రీ, పురుషుల వివాహం చేసుకొని పుత్రుల ధర్మార్థ కామాలలో ఒకరినొకరు వదలకుండా జీవించేలాగా ప్రయత్నించాలి. ఇది ముఖ్యమైన ధర్మం. మద్యపానం, దుష్టుల సహవాసం, భర్తను వదిలి ఉండటం, త్రిమ్మరితనం, పొరుగిండ్లలో నివసించడం ఈ ఆరు లక్షణాలు స్త్రీలు చెడిపోవడానికి మార్గాలు. మహాభారతం ప్రాచీనకాలంలోని భారతీయ సమాజానికి దర్పనం వంటిది. మహాభారత రచనా కాలం నాటికి స్త్రీల సమస్యలు కొన్ని ఇప్పటి మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని అప్పటికి మాత్రమే ప్రత్యేకమైనవిగా ఉన్నాయి. మారుతున్న కాలానికి తగినట్లుగా సమాజం మారుతూ వచ్చింది. దానికి తగినట్లుగానే స్త్రీల సమస్యల స్వరూపం మారుతూ వచ్చింది. ఆయా పాత్రల ఆధారంగా స్త్రీల స్థితిగతులను మనం కొంతవరకు అర్థం చేసుకోవచ్చు. స్త్రీకి చట్టబద్ధమైన రక్షణ ఉండాలని ఆ కాలంలో కూడా శకుంతల కథ ద్వారా గ్రహించబడుతుంది. సత్యవతి, గాంధారి, కుంతి, ద్రౌపది, భానుమతి, సుభద్ర, ఉత్తర మొదలైన ప్రధాన పాత్రలను పరికిస్తే వివాహం యుక్త వయస్సులో ఉన్న స్త్రీ పురుషులకే సంబంధించి ఉండేదని తెలుస్తుంది. అంబ, సత్యవతి, కుంతి, గాంధారి, ద్రౌపది ఎప్పటి కప్పుడు సమాజాన్ని ప్రశ్నించారు. అవసరమైన నిర్ణయాలను స్వతంత్రంగా తీసుకొన్నారు. కురుక్షేత్ర యుద్ధానికి ఏది అసలైన కారణం అంటే ద్రౌపదికి జరిగిన అవమానం అని ఖచ్చితంగా చెప్పవచ్చు. స్త్రీలు సమస్యలనెదుర్కొనే క్రమంలో భారతంలో కనిపించే సమస్యలన్నీ ఇప్పటికీ ఉన్నాయనిపిస్తుంది. మొక్కవోని వారి ధైర్యం అడుగడుగునా దర్శనమిస్తుంది. సృష్టి ఎంత ప్రాచీనమో, స్త్రీ అంత ప్రాచీనం. స్త్రీల సమస్యలూ అంత పురాతనం అయినవే. పరిష్కారాలు మాత్రం మరుతూ వస్తున్నాయి. కాలానుగునంగా సమాజం, సామాజిక ధర్మం మారడం సహజమే గదా! రామాయణము ఆదికావ్యము. వాల్మీకి కృతము. వాల్మీకి రామాయణమును 'సీతాయః చరితమ్ మహత్' అని కూడా పేర్కొన్నాడు. ఇది సీత యొక్క మహత్తర చరితము. ఇందు మూడు రాజ్యములందలి స్త్రీల సమస్యల పరిశీలనమును చేయవచ్చు. దీనిలో రామాదులు మానవులు, రావణాదులురాక్షసులు, సుగ్రీవాదులు వానరులు. మూడు మూడు భిన్న సంస్కృతులలో వికసించిన స్త్రీ జీవన విధానము రామాయణమున ప్రస్ఫుటమగును. ఆ రోజుల్లో వధూవరులు ఆనురూప్యత, ఉభయ కుటుంబాల అనుకూల్యత - సంఘంలో వారికి గల పేరు ప్రతిష్ఠలు సరిపోతే ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, పెద్దలు వివాహాలు నిర్ణయించే వారనేది స్పష్టము. ఒక్క సీత కాదు రామాయణంలోని రమణులందరూ పాతివ్రత్యం ఎడల పవిత్ర భావం కలవారే. భారతీయ సంస్కృతిలో పాతివ్రత్యం అనేది ఒక పరమ పవిత్రమైన భావన. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు భారతీయ సంస్కృతిలో పాతివ్రత్యం అనేది ఒక పరమ పవిత్రమైన భావన. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు భారతీయ స్త్రీలు నిరంతరం తరం తరం కృషి చేస్తూనే ఉన్నారు. రామాయణంలో పాతి

ప్రత్యాన్ని గురించి కౌశల్యాది క్షత్రాయంగనలు, అనసూయది ఋషిపత్నులు మాత్రమే కాదు మండోదరి వంటి రాక్షస సతులు కూడా పదే పదే ప్రస్తావించడం పుట పుటలో కనిపించే పాఠకులను ఉత్తేజితులను చేస్తుంది. రాముని గౌరవానికి పట్టం కడుతూనే తన నిజాయితీని, పవిత్రతను నిలుపుకోవాల్సి వచ్చింది సీతకు. తన వ్యక్తిత్వాన్ని తాను నిలుపుకుంటూ అడుగడుక్కి అగ్ని పరీక్షలు కోరే పురుష ప్రపంచానికి చక్కని సమాధానం చెప్పిన మహిళామణి సీత. మహిళా జీవన సంస్కృతి అధ్యయనంలో భాగంగా ఆధునిక సాహిత్యాన్ని అవగాహన చేసుకొనటానికి సామాజిక పరిణామ క్రమంలో మారుతూ వచ్చిన స్త్రీ పురుష సంబంధ వ్యవస్థ గురించిన జ్ఞానం అవసరమవుతుంది. మహిళల సమస్యలను భిన్న కోణాల నుండి భిన్న దృక్పథం నుండి వస్తువుగా చేసుకొని వచ్చిన ఆధునిక సాహిత్య అధ్యయనానికి ఈ అంతర్జాతీయ పరిణామాల గురించిన జ్ఞానం అవసరం బానిస విముక్తి ఉద్యమాలు, శ్రామిక ఉద్యమాలు స్త్రీలను సామాజిక రంగాలలోనికి తీసుకొని వచ్చాయి. ఓటు హక్కు, ఆస్థి హక్కు వంటి వేరే హక్కులతో సంతృప్తి చెందక తమ వర్గ ప్రజల కష్టసుఖాలతో మమేకమై వాళ్ళ విముక్తితోనే తమ విముక్తి అని స్త్రీలు పని చేశారు.

మహిళా జీవన సంస్కృతి అధ్యయనంలో భాగంగా ఆధునిక సాహిత్యాన్ని అవగాహన చేసుకొనటానికి సామాజిక పరిణామ క్రమంలో మారుతూ వచ్చిన స్త్రీ పురుష సంబంధ వ్యవస్థ గురించిన జ్ఞానం అవసరమవుతుంది. మహిళల సమస్యలను భిన్న కోణాల నుండి భిన్న దృక్పథం నుండి వస్తువుగా చేసుకొని వచ్చిన ఆధునిక సాహిత్య అధ్యయనానికి ఈ అంతర్జాతీయ పరిణామాల గురించిన జ్ఞానం అవసరం. బానిస విముక్తి ఉద్యమాలు, శ్రామిక ఉద్యమాలు స్త్రీలను సామాజిక రంగాలలోకి తీసుకొని వచ్చాయి. ఓటు హక్కు, ఆస్థి హక్కు వంటి వేరే హక్కులతో సంతృప్తి చెందక తమ వర్గ ప్రజల కష్ట సుఖాలతో మమేకమై వాళ్ల విముక్తితోనే తమ విముక్తి అని స్త్రీలు పని చేశారు. స్త్రీల ఉద్యమం ఒక సామాజిక సంఘర్షణను ముందకు తీసుకుని వచ్చింది. స్త్రీల స్థితిగతుల గురించి, కుటుంబంలో స్త్రీ పాత్ర గురించి స్థిరపడి వున్న సనాతన సంప్రదాయ భావాలతో, విశ్వాసాలతో సంఘర్షణ 'ఆధునిక మహిళ' ఆవిర్భావానికి దారి తీసింది. 1. కందుకూరి వీరేశలింగం, 2. సామినేని మద్దు నరసింహం, 3. గురజాడ అప్పారావు, 4. చలం, 5. శ్రీపాద సుబ్రమణ్యశాస్త్రి, 6. కొడవటిగంటి కుటుంబరావు, మొదలైన వాళ్ళు తెలుగు సాహిత్య సృజన చేసి 'ఆధునిక మహిళ'కు రూపురేఖలను స్వభావాన్ని ఇచ్చారు. తమ రచనలలోని అనేక పాత్రల ద్వారా సంఘ సంస్కరణకు కృషి చేశారు. "స్త్రీకి శరీరం వుంది. దానికి వ్యాయామం ఇవ్వాలి. స్త్రీకి హృదయం వుంది. దానికి అనుభవమియ్యాలి. స్త్రీకి మెదడు వుంది. దానిని ఆలోచించనియ్యాలి". అని స్త్రీలను ఇన్నాళ్ళు, సాటి మనిషిగా కాక ఒక సాధనంగా వాడుకుంటున్న సమాజానికి తెలియజెప్పిన 'చలం' ఒక ఆదర్శవాది. అంతర్జాతీయ స్థాయిలో స్త్రీల గురించి స్త్రీలు సంఘాలు పెట్టుకొని స్త్రీల ఆర్థిక స్వాతంత్ర్యం, స్త్రీ విద్య, స్త్రీల భాగస్వామ్యం రాజకీయాలలో కూడా ఉండాలని ప్రతిపాదించారు. 1950వ దశకంలో ప్రారంభించి స్త్రీలు కథలు, నవలలు వ్రాయడం ఎక్కువైంది. 1. రంగనాయకమ్మ, 2. ఇల్లిందిల సరస్వతీ దేవి 3. వట్టికొండ విశాలాక్షి, 4. యద్దనపూడి సులోచనా రాణి, 5. కనపర్తి వరలక్ష్మమ్మ, 6. డా॥. పి. శ్రీదేవి, 7. అబ్బూరి ఛాయాదేవి, 8. శివరాజు సుబ్బలక్ష్మీ, 9. ఆచంట శారదాదేవి, 10. వాసిరెడ్డి సీతాదేవి మొదలైన వాళ్ళు రచనా రంగంలోకి ప్రవేశించటంతో స్త్రీల జీవితానుభవాలు, అసంతృప్తులు, ఆకాంక్షలు తెలుగు సాహిత్య వస్తు సంపదలో భాగం కాగలిగాయి. వ్యక్తులుగా ఉనికి కోసం, గుర్తింపు కోసం స్త్రీలు పడే ఆరాటాన్ని పరిమితులోనైనా నమోదు చేయగలిగింది. 1900లలో స్త్రీలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక ఉద్యమాలలో భాగస్వాములై పొందిన అనుభవానికి తోడు కొత్తగా అందివచ్చిన స్త్రీవాద సైద్ధాంతిక భావజాలం స్త్రీల సామిత్యానికి కొత్త రాజకీయ పదునును సమకూర్చింది. 1960లోనూ స్త్రీలు వ్రాసిన సాహిత్యం ప్రముఖ పాత్ర వహించింది. అనేకమంది కవయిత్రులు కథా ప్రక్రియ ద్వారా స్త్రీల చైతన్య వికాసాలను దృక్పథ నైశిత్యాన్ని పరిశీలించారు. ఆధునిక

యుగంలో విద్యావకాశాలు సామాజిక అంశాలలో భాగస్వామ్యం మొదలైన కారణాల రీత్యా ఆడవాళ్లు స్వంతంగా ఆలోచించడం, తాము మంచి అనుకున్న దానిని నలుగురికి చెప్పి ఆ మార్గంలో వాళ్లను నడిపించే ప్రయత్నం చేయటం ప్రారంభమైంది. స్వాతంత్ర్యానంతరం కథారంగంలో స్త్రీల చైతన్యవంతమైన మేధో అంతరంగాల ఆవిష్కరణ సూటిగా కాకపోయినా పరోక్షంగా పదునుగానే జరిగింది. హింస అంటే కొట్టటం మాత్రమే కాదు. నిత్యనియంత్రణ కూడా స్త్రీకి పెద్ద హింసే అవుతుంది. స్త్రీకి ఇష్టమైన పని చేసుకోగలిగిన ప్రజాస్వామిక వాతావరణం ఉండాలి. అంతరంగ వేదనతో ప్రారంభమైన ఆధునిక స్త్రీ నిర్మాణంలో ఆచరణ శీలిగా మారే వరకు దశల దశలుగా పొందిన పరిణామం స్త్రీవాద రచనలలో కనిపిస్తుంది. ఆత్మగౌరవం, నిర్ణయాధికారం కలిగిన ఆధునిక మహిళను గురించి రంగనాయకమ్మ భావనలు 70వ దశకంలో బాగా స్థిరపడ్డాయి.

ఆడపిల్లలు స్వంత అభిప్రాయాలతో స్వతంత్ర వ్యక్తిత్వంతో ఆత్మగౌరవాన్ని కాపడుకొనే వాళ్లలాగా ఎందగాలన్నది రంగనాయకమ్మ ఆకాంక్ష. స్త్రీ సమస్య పూర్తిగా వ్యక్తిగత సమస్య కాదు. స్త్రీ చైతన్యవంతురాలు అయ్యేకొద్దీ ఒక మేరకు, పురుషుడు సంస్కారవంతుడయ్యే కొద్దీ మరొక మేరకు ఆ సమస్యకు పరిష్కారం దొరకవచ్చు. సమాజంలో రాజకీయ, ఆర్థికరంగాలలో మావన దృక్పథంతో రావలసిన మార్పు స్వభావాన్ని గుర్తించాలి. మూలాన్ని కదల్చకుండా స్త్రీలను రక్షిద్దామనుకొని ప్రయత్నం మొత్తం స్త్రీ జాతి సముద్ధరణకు ఉపయోగపడేదిగా ఉండదు. సమాజ దృక్కోణంలో మార్పు రావాలి అని స్త్రీవాద రచయిత్రులు ఉద్బోధించారు. వివాహ వ్యవస్థనతిక్రమించి స్వేచ్ఛా ప్రవృత్తిని అవలంబించడం వల్ల మనకు జీవితంలో ఎదురయ్యే సమస్యలను, దుష్పరిణామాలను తెలియజేయడమే 'చెలియలి కట్ట' నవలా రచనలో విశ్వనాథ ఆశించిన ప్రయోజనం.

స్త్రీలు జనాభాలో సగభాగం. మాతృస్థానంలోనూ, కుటుంబాన్ని నిర్వహించే బాధ్యతాయుతమైన స్థానంలోనూ వారు ఉండటం వల్ల సంఘంలో వారి పాత్ర ఎంత కీలకమైంది. వారి ప్రభావం సంఘం మీద ఎక్కువగానే గోచరిస్తుంది. స్త్రీల జీవితాలు ఏ ఒడిదుడుకులు లేకుండా సవ్యంగా సాగినపుడే సాంఘిక సమతౌల్యం సాంఘిక జీవన సమగ్ర వికాసం సుసాధ్యం. ఇందుకోసం స్త్రీలను వారి సమస్యలను సక్రమంగా అర్థం చేసుకోవడం అవసరం. చలం గారి నవలలు అందుకు బాగా తోడ్పడతాయి. అవి ఈనాటి సమాజానికి, స్త్రీల ఆలోచనల్లో వచ్చిన మార్పుకు అర్థం పడుతున్నాయి. తాను మెచ్చిన తనకు నచ్చిన స్వేచ్ఛా ప్రణయాన్ని చలం తన రచనల్లో ప్రతిపాదించడు. దానివల్ల కలిగే అనర్థాలను కూడా సూచించాడు. సంఘానికి చలం ప్రాతిపాదించిన ప్రేమతత్వానికి మధ్య వున్న అగాధాన్ని కూడా గ్రహించి మసలుకోవడం నేటి కాలపు స్త్రీల పైన ఉందని తెలిపే ఆధునిక సాహిత్య ప్రక్రియలలో నవలలు, కథలు అనేకం. స్త్రీలకు ప్రణాళికాబద్ధ జీవితమే విజయవంతం కాగలదని సూచించాయి. ఆకర్షణలకు లొంగిపోకూడదని యువతను హెచ్చరించాయి. చలం గారి అన్ని నవలలూ స్త్రీని విభిన్న కోణాల నుండి చూసి స్త్రీ సమస్యలను చిత్రీకరించాయి. వీటిని అధ్యయనం చేయడం వల్ల స్త్రీల జీవితాల్లో వెలుగు చూడని అనేక కోణాల మీద అవగాహన ఏర్పడే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. నేటి స్త్రీ రెండు ప్రపంచాల మధ్య నడుస్తోంది. ఒకవైపు ఆధునికత, స్వేచ్ఛ, స్వయం నిర్ణయం, మరోవైపు సంప్రదాయం, పరిమితులు మౌనంగా భరించాల్సిన ఆంక్షలు. ఆమె మాట్లాడితే ధైర్యవంతురాలంటారు. అదే సమయంలో 'అతి' అంటారు. స్త్రీ శరీరాన్ని, మనసును, నిర్ణయాలను నియంత్రించే హక్కు సమాజానికి ఉందన్న భావన ఇప్పటికీ పూర్తిగా పోనేలేదు. దుస్తులు, మాటలు, స్నేహాలు, జీవనశైలి - అన్నింటిపైనా ప్రశ్నలు స్త్రీకే ఎక్కువ. ఇది ఆమెను శారీరకంగా మాత్రమే కాదు, మానసికంగా కూడా బంధించే అదృశ్య సంకెళ్లుగా మారుతోంది. అయితే, ఈ చీకటిలోనూ వెలుగు ఉంది. నేటి స్త్రీ ప్రశ్నిస్తోంది. ఎదురు నిలుస్తోంది. తన అస్తిత్వాన్ని తానే నిర్వచించుకోవాలనే ప్రయత్నం చేస్తోంది. ఆమె ఇక కేవలం త్యాగానికే ప్రతీక కాదు. ఆమె ఆలోచనలకు, ఆశయాలకు, అభిప్రాయాలకు కూడా విలువ ఉండాలని డిమాండ్ చేస్తోంది. ఈ మార్పే నేటి

సమాజంలో స్త్రీ అస్తిత్వానికి అసలైన అర్థం. స్త్రీ అస్తిత్వం అంటే ఆమె ఎవరి కోసం బ్రతుకుతుందన్నది కాదు - ఆమె తన కోసం కూడా బ్రతకగలగడం. ఆమె స్వేచ్ఛ అంటే నియంత్రణల నుంచి విముక్తి మాత్రమే కాదు. గౌరవంతో, భద్రతతో, సమానత్వంతో జీవించే హక్కు ఆ రోజే సమాజం నిజంగా అభివృద్ధి చెందిన సమాజమని చెప్పుకోవచ్చు.

నేటి స్త్రీ తన అస్తిత్వాన్ని నిలుపుకోవడానికి ఎదురవుతున్న క్లిష్టమైన సవాళ్ళను ధైర్యంగా ఎదుర్కొంటోంది. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పుల వల్ల ఉద్యోగాల్లో ఎదురయ్యే సవాళ్లను లేదా సామాజిక వివక్షను అధిగమించి ముందుకు సాగుతోంది. పని ప్రాంతాలలో లింగ సమానత్వం కోసం, సమాన వేతనం కోసం పోరాడుతూనే తన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటోంది. ఏ సవాలు ఎదురైన వెనకడుగు వేయకుండా నిలబడటమే నేటి స్త్రీ అస్తిత్వానికి అసలైన నిర్వచనం అని భావిస్తున్నాను.

**స్త్రీ అస్తిత్వ కోణం :**

అత్తగారి ఆధిపత్యం
మామగారి చాదస్తం
మొగుడి అసమర్ధత
పిల్లల పెంకితనం
ఆడపడచుల - అనవసర మాటలు
వదినా, మరదళ్ళ వంకర మాటలు
కొందరి ఆడవాళ్ల జీవితంలో
మానసిక దౌర్బల్యానికి ఇలాంటివే హేతువులు,
అందుకే....
అన్నీ వున్నా, అందరూ వున్నా, ఎవరూ లేని అనాథలా
భర్త ప్రేమరాహిత్యంలో కొట్టుమిట్లాడుతూ,
సమాజంలో తన స్థానం ప్రశ్నార్థకం కాకుండా చూసుకుంటూ,
వలపులు లేని వాకిలిని స్మశానంగా భావించుకుంటూ,
ఎంతో సాధించగలిగే శక్తి ఉన్నా, అశక్తురాలుగా మిగిలిపోతూ
రసార్ద్ర హృదయం ఉన్న నీరసాన్నే ఆపాదించుకుంటూ,
అందరినీ సమర్థించగల సమర్థత ఉన్నా మనో నిగ్రహాన్ని కోల్పోతూ,
గుండెలోతుల్లోంచి పొంగుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ,
బ్రతుకు బండిని ఈడ్చలేక
గుండెనే బండగా మార్చుకొని
బ్రతుకీడుస్తున్న ఆడవారి జీవితాల్లో
పూలబాట కనపడే దెన్నడో...?
వారికి
జీవిత సాఫల్యం ఏమిటో...?

**ముగింపు :**

స్త్రీ సమస్యలకు ఇతరులది మాత్రమే కాదు స్త్రీల బాధ్యత కూడా ఉందని తెలుపుతూ, స్త్రీలకు ప్రణాళికబద్ధ జీవితమే విజయం అవుతుంది అని తెలియజేస్తున్నాను. నాటి నుండి నేటి ఆధునిక సమాజంలో కూడా అనేక చోట్ల స్త్రీలు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించగల ధైర్యం తానే సంపాదించుకోవాలి. ఆత్మస్థయిర్యంతో అన్ని విషయాలలో ముందుండి రాబోయే తరానికి ఆదర్శంగా నిలిచే మహిళలుగా ఎదగాలని ఆశిస్తున్నాను. నేటి స్త్రీ ప్రశ్నిస్తోంది. ఎదురు నిలుస్తోంది తన అస్తిత్వాన్ని తానే నిర్వచించుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ మార్పే నేటి సమాజంలో స్త్రీ అస్తిత్వానికి అసలైన అర్థం. ప్రత్యక్ష, పరోక్ష అనుభవాల నుండి జ్ఞానాన్ని సముపార్జించి జీవితంలో ముందడుగు వేయాలి. తనదైన వ్యక్తిత్వంతో నిలవాలి.

**ఉపయుక్త గ్రంథాలు :**

1) తెలుగు సాహిత్యం - మహిళాభ్యుదయం.
2) యుగయుగాల్లో భారతీయ మహిళ - జె. వరలక్ష్మి.
3) వాల్మీకి రామాయణం.
4) మహిళావరణం - ఓల్గా, వసంత కన్నభిరాన్, కల్పనా కన్నబిరాన్.
5) చెలియలికట్ట - విశ్వనాథ సత్యనారాయణ.
6) చలం సాహిత్యం - సామాజిక - దృక్పథం - యన్. రామచంద్ర.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# దక్షిణ భారత అమరనాథ్ యాత్ర (సలేశ్వరం జాతర)



- జెడ్డా రాంబాబు

పరిశోధక విద్యార్థి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయము, శ్రీశైలం ప్రాంగణం, శ్రీశైలం.

భారతదేశం ప్రపంచ దేశాలకి ఆధ్యాత్మిక గురుస్థానాన్ని పొందనుంది. ప్రపంచంలో అనేక మతాలు, జాతులు, భాషలు వైవిధ్యమైన ఆచార్య సాంప్రదాయాలు భారత దేశాన్ని సమైక్య కూడలి ప్రదేశం. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతి విశిష్ఠ లక్షణంగా చెప్పవచ్చు. ప్రాచీన కాలం నుంటి నేటి వరకు భారతీయ సంస్కృతి విధానంలో ఎన్నో నమ్మకాలు విశ్వాసాలు తరతరాల నుండి పదిలంగా కూర్చుకుంటూ భావితరాలకు అందిస్తూ అంతర్లీనంగా కొనసాగుతున్న మన సంస్కృతిలో అంతర్భాగమైనది. ఇటు దైనందిన జీవితంలో అటు ఆధ్యాత్మిక జీవితంలో మనల్ని ఎంతో ప్రభావితం చేస్తూ ముందుకు నడిపిస్తున్నది. ఇలాంటి వాటిలో నమ్మకాలు, విశ్వాసాలు, పండుగలు, జాతరలు, తిరునాళ్ళు, కొలుపులు లాంటివి జానపద సంస్కృతిలో ఎప్పటినుండో అంతర్భాగంగా ఉన్నాయి. భారతీయ జానపద సంస్కృతిలో చెట్టు, పుట్ట పశు పక్షులు ఆరాధన నేటికీ కొనసాగుతున్నాయి. క్రమంగా జానపద సంస్కృతి నుండి శిష్ట సంస్కృతిలోకి జరిగిన పరిణామాలు సృష్టి లయ కారకులు అయిన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఆరాధన ప్రారంభమైంది. బౌద్ధమతంలో బుద్దున్ని దేవుడుగా భావించి విగ్రహారాధన రూపంలో పూజించడం ప్రారంభం కావడంతో హైందవ సంస్కృతిలో కూడా ఇష్ట దేవతారాధన ప్రారంభం అయినది. ఈ క్రమంలో దేవాలయ నిర్మాణం వాటికి అనుబంధంగా పరివార్య దేవతలు ప్రతిష్టించడం జరిగినవి. ఇలా జానపద శిష్ట నుండి జానపద సాంప్రదాయవాదంలోకి, జానపద సాంప్రదాయం నుండి శిష్ట సంప్రదాయంలోకి పరిణామం చెందాయి. అలా రూపాంతరం చెందిన వాటిలో సర్వేశ్వరం లేదా శైలేశ్వరం లేదా సలేశ్వరం జాతర అనేది ఎంతో ప్రాముఖ్యమైనది, ప్రాశస్త్యమైనది. తెలంగాణలో జరిగే అనేక జాతరలో ఎంతో ప్రసిద్ధి చెందిన సలేశ్వరం జాతర గురించి వాటి చారిత్రక నేపథ్యం గురించి (చర్చించడమే) వివరించడమే ఈ వ్యాస ప్రధాన ఉద్దేశ్యం.

అందులో భాగంగానే నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట తాలూకాలోని ప్రకృతి రమణీయతలకు నిలువైన నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలసిన సర్వేశ్వర తీర్థం లేదా శైలేశ్వరంగా పేర్కొనబడే సలేశ్వరం జాతర యొక్క చారిత్రక కోణాన్ని ఆవిష్కరించాలనే ఉద్దేశ్యంతో సరదాగా సలేశ్వరం జాతరకు బయలుదేరాను.

పారహాబాద్ చౌరస్తా నుండి 14 కి.మీ. దూరం వాహనాల్లో ప్రయాణించవచ్చు. ఆ తరువాత దాదాపుగా 6 కి.మీ. వరకు కాలినడకన వెళ్ళవలసి ఉంటుంది. మొదటగా కొంతదూరం వెళ్ళిన తరువాత నిజాం కాలం

నాటి ఒక కోట మనకు కనబడుతుంది. దట్టమైన నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఫారహాబాద్ దగ్గర షికార్ ఘర్ అనే కోట 6వ నిజాం (1869-1911) ప్రాంత కాలంలో అతిధులతో కలసి తరచుగా ఈ ప్రాంతంనకు వేలకు వెళ్ళేవారని వేట నుండి వచ్చాక సేదతీరడానికి ఒక విడిది కేంద్రంగా విలాసమండపంగా ఈ 'షికార్ ఘర్' కోటను నిర్మించారు.

మహబూబ్ బావమరిది వికార్-ఉల్-ఉమారా, ఆయన పాలనకాలంలోనే అమరబాదు సీమలో ఉన్నటువంటి అరణ్యంలో వేటకు వెళ్లేటప్పుడు విశ్రాంతి కోసం మరియు వేసవికాలంలో విహారయాత్రగా వెళ్ళినప్పుడు వేసవి విడిది కేంద్రంగా ఈ ఫారహాబాద్ వద్ద ఈ షికార్ ఘర్ అనే కోటను నిర్మించారు. ఈ కోట ప్రస్తుతం శిథిలమైన స్థితిలో ఉంది. గుప్త నిధుల కోసం వెతికే వ్యక్తులు త్రవ్వకాల వలన శిథిలమైన ఉన్నది. ఈ సలేశ్వరం జాతరకు విచ్చేసే వారికి ఒక భక్తి పారవశ్యమైన యాత్రగానే కాకుండా చరిత్ర గురించి కూడా తెలుసుకునే ఒక విజ్ఞాన యాత్రగా కూడా ఈ సలేశ్వరం జాతర సహకరిస్తుంది.

ఈ కోట దగ్గర నుండి ప్రయాణం మొదలుపెట్టి కొంతదూరం ప్రయాణించిన తరువాత చెంచు గిరిజనులు నివాసం (గూడెం) ఇక్కడ ప్రజలే సలేశ్వరంలోని మల్లయ్య / జంగమయ్యకు పూజలు నిర్వహిస్తూ ఉంటారు. ఇక్కడ నుండి కాలినడక ద్వారా ప్రయాణం ప్రారంభం అవుతుంది. చుట్టూ పచ్చని చెట్లు దట్టమైన అడవిలో యాత్ర సాగిస్తూ ఉంటుంటే మనస్సుకి కలిగేటటువంటి ఆనందం ఎంతో హాయిగా ఉంటుంది. కొండలు, కోనలు, లోయలు, దిగుతూ ఎక్కుతూ ప్రయాణం సాగుతుంది. దక్షిణ దేశ అమరనాథ్ యాత్ర అని పిలువడుటకు ప్రధానమైన కారణం అడవిమార్గంలో కొండలు, కోనలు, లోయలు దిగుతూ ఎక్కుతూ ఎంతో ప్రమాదకరంగా ఈ యాత్రం సాగుతుంది. ఎంతో ధైర్యసాహసాలతో కూడినటువంటి యాత్ర అయినందువలన ఈ యాత్రకు దక్షిణ అమరనాథ్ యాత్ర అని పేర్కొంటారు. భక్తులు అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో తమ యొక్క యాత్రను ప్రారంభించి ఎక్కుతూ దిగుతూ ఉంటారు.

శరీరానికి అలసట అనిపించినప్పటికీ చుట్టూ ఉండేటువంటి పచ్చని చెట్లు, ప్రకృతిని చూస్తూ ప్రయాణం సాగిస్తూ ఉంటే అసలు అలసట అనేటువంటిది కూడా అనిపించదు. ముసలివారు (వృద్దులు), చిన్నపిల్లలు, మధ్య వయస్కులు అనేటువంటి తారతమ్య భేదం లేకుండా భక్తి శ్రద్దలతో ఇక్కడివి వెళ్తుంటారు. భక్తులు అందరూ కూడా సలేశ్వరుని దర్శించుకోడానికి వెళ్లేటప్పుడు అలసట అటువంటి మనస్సులో కలుగకుండా జంగమయ్యను స్మరిస్తూ "వస్తున్నాం, వస్తున్నాం జంగమయ్య" అని స్మరించుకుంటూ కొండను దిగుతుంటారు. అలాగే దర్శనం చేసుకుని వచ్చేటప్పుడు "పోతున్నాం, పోతున్నాం జంగమయ్య" అని స్మరించుకుంటూ వెళ్తుంటారు.

ఎంతో ప్రయాసపడి కొండలు కోనలు దిగి చివరికి జంగమయ్య కొలువు దీరిన లోయ దగ్గరకు వెళ్ళగానే అక్కడ కొండలు, కోనలు దాటుకుని కొండ అంచుల నుండి ఆకాశం నుండి క్రిందకు దూకుతున్న గంగమ్మ లాగా కొండ చివరల నుండి జాలువారే జలపాతం యొక్క అందాన్ని చూడవచ్చు. ఈ జలపాతం చూడటానికి శివుని తలలో నుండి జాలువారే గంగమ్మ లాగా కనిపిస్తూ ఉంటుంది. భక్తులు అందరూ కూడా ఆ జలపాతాన్ని గంగమ్మ లాగానే కొలుస్తారు. అప్పటి వరకు ఎంతో కష్టపడి కిందకు దిగిన వెంటనే ఆ జలపాతం యొక్క అందాన్ని చూసి అలసట తీరిపోయి తిరిగి జీవం పోసుకున్నంత హాయిగా ఆనందంగా ఉంటుంది. ఆ నీటిలో మునగగానే అలసట అంతా పోయి స్వర్గంలో ఉన్న విధంగా అనుభూతి పొందుతూ, ప్రశాంతంగా పుణ్యస్నానాలు ఆచరిస్తారు.

స్నానాలు ఆచరించిన తరువాత కొండ చరియల క్రింద కొలువైనటువంటి జంగమయ్యను చూడగానే మనస్సులో ఉండే భారం అంతా తీరిపోయి అత్యానంద భరితులు అవుతారు. తరువాత లింగమయ్యను దర్శించుకుని తమ కోరికలు తీర్చమని వేడుకొంటారు. ఈ ప్రాంతంలో మొదట వీరభద్రస్వామిని దర్శించుకోవడం జరుగుతుంది. తరువాత మల్లయ్యకు ఎదురుగా గంగమ్మ (జలపాతం) పై నుండి క్రిందకు జలువారుతూ

కనిపిస్తుంది. ఇక్కడ ప్రత్యేకమైన పూజలు అంటూ ఏమి జరగవు. భక్తులు తమ పూజ వారే చేసుకుంటారు భక్తులు తమ వెంట తీసుకుని వచ్చిన కొబ్బరికాయలు, పలు పూజ సామగ్రితో పూజలు నిర్వహించుకుంటారు. కాగా ఇక్కడ ప్రధానమైన పూజలు ఇక్కడి చెంచుప్రజలే (గిరిజనులే) వ్యవహరిస్తారు. చెంచు ప్రజలు తమ కులదైవముగా లింగమయ్యను కొలుస్తారు.

**సాధువు రామయ్య ఇచ్చిన సమాచారం :**

గంగమ్మ లింగమయ్యను పిలిచినదట!. ఒక్కసారి వచ్చి నన్ను చూడు ఇక్కడ అని పిలిచినదట.! అందవలస లింగమయ్య ఇక్కడకు వచ్చాడు అని, ఇక్కడి ప్రజలు విశ్వసిస్తారు అని పేర్కొన్నాడు. ఇక్కడ ఉండేటటువంటి ప్రకృతి సిద్ధమైన మరియు చల్లని ప్రాంతం నేను వెలసి నాను ఒక్కసారి వచ్చి నన్ను చూడు అని పిలవడం ద్వారా ఇక్కడికి వచ్చి చూడగా ఇక్కడి ప్రాంతం అంత కూడా చాడగా లింగమయ్య ఎంతో ఆనందం కలగడం వల్ల ఇక్కడే ఉంది తనను దర్శించుకునే వారికి వారి యొక్క కోరికలు తీరుస్తానని పేర్కొని (చెప్పి) వెలసినాడు అని స్థలపురాణం బట్టి తెలుస్తుంది అని తెలిపారు.

**దక్షిణ అమరనాథ్ యాత్ర అని పిలవటానికి కారణం :**

ఉత్తరాన ఉన్నటువంటి అమరనాథ్ యాత్ర మరణా నికి ద్వారం/మార్గం వంటిది. ఎందుకనగా ఆ ప్రాంతం అంతా కూడా మంచుతో కప్పబడి ఉంటుంది. కేవలం 6 నెలలు మాత్రమే యాత్ర సాగుతుంది. చుట్టూ ఉండేటువంటి మంచుపర్వతాలు మంచులో సాగే పాదయాత్ర అందులోనూ ఏ సమయంలో మంచు పర్వతాలు విరిగి పడతాయో తెలియనటువంటి ప్రాంతం, అతిశీతలమైనటువంటి వాతావరణములో అమరనాథ్ పాదయాత్ర సాగుతుంది. ప్రాణభీతి లేని వారు మాత్రమే వెళ్ళేటువంటిది అందువలన ఉత్తర భారతదేశంలో అమరనాథ్ పాదయాత్రని మరణానికి మార్గం అని పేర్కొంటారు / పిలుస్తారు. అని చెప్పగా మరి ఈ సలేశ్వరం ప్రాంతంను ''బుడ్డ అమర్‌నాథ్ యాత్ర'' అని సాధువులు పేరు పెట్టి అలా పిలుస్తారు అని అనగా ఎందుకు అని అడుగగా ఇక్కడ యాత్ర కూడా ఎంతో ప్రమాదకరం అయినటువంటిది. కొండ అంచుల వెంబడి యాత్ర సాగుతుంది. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు గుండంలో స్నానాలు చేసే సమయం కొండమీద నుండి రాతిబండలు పడి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. అందువల్ల ఈ పాద యాత్రను బుడ్డ అమరనాథ్ పాదయాత్ర అని పిలుస్తారని తెలియజేశారు.

**చైత్ర పౌర్ణమి కాలంలోనే జాతర జరపుటకు కారణం :**

జంగమయ్యను గంగమ్మ పిలవడం ద్వారా ఇక్కడికి వచ్చిన లింగమయ్య కొండ అంచుల క్రింద గుహలో వెలసినాడు. ఇక్కడ ప్రాంతం వేపవికాలంలో ఆయన శీతాకాలంలో అయిన ఈ కాలంలో అయిన కూడా చల్లగా హాయిగా ఉంటుంది. అందువల్ల లింగమయ్య ఇక్కడ వెలసినాడు అని ప్రతీతి అని పేర్కొన్నాడు. తరువాత ఈ ప్రాంతం గిరిజనులు లింగమయ్యను ఈ సమయంలో కనుగొని పూజలు నిర్వహించడం వల్ల ప్రతి ఏటా ''చైత్ర పౌర్ణమి'' నాడు 3 రోజుల పాటు చెంచులు ఆధ్వర్యంలో ఇక్కడ జాతర నిర్వహిస్తారని తెలియజేశారు.

సలేశ్వరం అని ఎందుకు పిలుస్తారు అని అనగా చుట్టూ కొండలు ఉండీ మధ్యలో వెలసిన లింగమయ్యను సర్వేశ్వరుడు అని పిలుస్తారు. అందువలన సలేశ్వరం అని పేరు వచ్చింది అని పేర్కొన్నాడు. పురాణాల ప్రకారంగా చూస్తే ''సలే'' అనిన ''కొండ ప్రాంతం'' అని అర్థం ఈశ్వరుడు ఈ కొండ ప్రాతంలో వెలసినాడు కనుక సలేశ్వర అని పేరుగాంచింది.

దాదాపుగా ఎక్కడ అయిన కూడా పున్నమి నాడే ఎక్కువగా జాతరలు జరగడం జరుగుతుంది. ఈ ప్రాంతంలో మాత్రం జరపడానికి కారణం చైత్ర పౌర్ణమి నాడు ''వెన్నెల/పున్నమి చంద్రుడు ఇక్కడ ఉండే నీటిగుండంలో మధ్యలోకి వస్తాడు. అలా రావడం వలన వెన్నెల ఎంతో ప్రకాశవంతంగా వెలుగులు విరజిమ్ము తుంది. ఆ సమయంలో భక్తులు లింగమయ్యని దర్శించుకోవడం ద్వారా వారివారి కోరికలు నెరవేరుతాయి అని భక్తులు భావించి చైత్ర పౌర్ణమి (పున్నమి) నాడు జరుపుతారు.

ఇక్కడ భక్తులు నమ్మకంతో వచ్చి తమ మొక్కులు తీర్చుకునేవారు. వివాహం కాని వారికి వివాహం జరిగేది. సంతానం కలుగునటువంటి వారికి ఇక్కడికి వచ్చి మొక్కిన తరువాత సంతానం కలిగేది. తర్వాత వారు మరలా వచ్చి వారు వారి మొక్కులు తీర్చుకునేవారు. ఈ విధంగా లింగమయ్య స్వామి ఇక్కడికి వచ్చేటూవంటి భక్తుల కోరికలు నెరవేరుస్తాడు అని విశ్వాసం వలన ప్రతి యేటా భక్తుల యొక్క సంఖ్య పెరుగుతూ ఉంది.

**పూజారి మల్లయ్య ఇచ్చిన సమాచారం :**

అప్పాపురం నివాసి స్థానిక గిరిజనుడు మరియు సలేశ్వరం ప్రాంతం యొక్క పూజారి అయినటువంటి పూజారి మల్లయ్య ఈయన అసలు పేరు తోకల మల్లయ్య. లింగమయ్య స్వామి దగ్గర ఆయన 60 సంవత్సరాల నుండి ఇక్కడే లింగమయ్యకు పూజలు జరుపుతూ ఉన్నాడు. అందువలన ఈయనను పూజారి మల్లయ్య అని పిలుస్తారు. పూజారి మల్లయ్య యొక్క తాత గారికి కలలో (స్వప్నం) లింగమయ్య కనిపించి ఇక్కడి రా!. వచ్చి నన్ను చూడు అని మాట్లాడినట్లుగా ప్రతి పౌర్ణమి నాడు ఇక్కడికి వచ్చి గుండంలో స్నానాలు ఆచరించిన నన్ను దర్శించుకున్న వారి యొక్క పాపాలు అన్నింటినీ హరించి వేస్తాను అని అలాగే వారి కోరికలు నెరవేరుస్తానని అని చెప్పారట. అలా అని స్వప్నం నందు కనిపించినది నిజమా కాదా అని ఆయన ఉదయాన్నే నిద్రలేచి వారి పరివారంతో కలిసి, కుక్కలను కూడా వెంటబెట్టుకుని వెళ్లారట. అక్కడ వెళ్ళి చూడగా నిజాము గానే వెలసిల్లి ఉన్న లింగమయ్యను చూసి నివ్వెర పోయారట. (అదే ప్రస్తుతం అందరికీ తెలిసిన విధంగా అందరు అనుకునే మాట. లింగమయ్యను మొదటగా స్థానిక గిరిజనులు కుక్కలు కనిగొన్నాయి అని అంటారు)

మొదటగా వారు గుహ దగ్గరకి చేరుకున్న తరువాత వారు లోపలికి వెళ్ళడానికి భయపడినారని, ఇప్ప పువ్వులతో కాసినటువంటి (తయారు చేసుకున్నటువంటి) సారాయి/మద్యం సేవించి గుహలోకి వెళ్లకుండా గుహ బయటి ప్రవేశ ప్రాంతం వద్దనే నృత్యాలు చేస్తూ ఉండగా వారి యొద్దకు లింగమయ్య స్వయంగాక వచ్చి నా దగ్గరకు రావడానికి ఎందుకు భయ పడుతున్నారు అని అడుగగా వారు ఎలాంటి సమాధానం ఇవ్వలేదట. వారితోపాటుగా లింగమయ్య కూడా ఆట-పాటలతో ఆడిపాడినారని, తరువాత లింగమయ్య వారికి ఏమి కావాలో కోరుకోమని వారికి ఏమి కావాలి అని కోరినా కూడా ఇచ్చి వారికి కోరికలు తీరుస్తా అని వరం ఇచ్చాడట కానీ వారు తాగినమైకంలో వినిపించుకోకుండా అలాగే ఆడుతూ పాడుతూనే ఉన్నారని, లింగమయ్యను పట్టించుకోకుండా అలాగే ఉండుట వలన కోపోద్రిక్తుడై లింగమయ్య వారిని మీరు ఇలాగే మద్యానికి బానిసలుగా మారి నృత్యాలు చేసుకుంటూ బ్రతకమని శపించి వెళ్లిపోయాడాని తెలియజేశారు.

**జాతర చేయుటకు కారణం :**

లింగమయ్య చైత్రపౌర్ణమి నాడు మూడు రోజులు ఇక్కడే కొలువుదీరి ఉంటాడని ఆ సమయంలో ఇక్కడికి వచ్చి తనను కోరికలు తీర్చమని అడిగిన ప్రతిఒక్కరి కోరికలు నెరవేరుస్తారు అని తెలిపారు. పౌర్ణమి నాడు ప్రత్యేకంగా లింగమయ్య భక్తుల మొరలు (విన్నపం) వినడం కొరకు మూడు రోజులపాటు సేద తీరుతాడు అని తెలిపారు.

స్థానిక గిరిజనులు డోలు, తాళాలు చేసుకుంటూ దేవుణ్ణి చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేసేవారని ఆ విధంగా లోయ చుట్టూ సంబంరం చేసుకునేవారని చెప్పారు. గిరిజనులు పూర్వం స్వామి వారికి నేపథ్యంగా అటుకులు, పేలాలు మరియు బెల్లం వంటి వాటితో చేసినటువంటి పిండిపదార్థాలు స్వామి వారికి నైవేద్యంగా సమర్పించి తరువాత వాటిని అడవిలో ఉండేటటువంటి కోతులకి ఆహారంగా విడచి వెళ్ళేవారని, ప్రస్తుతం అటు వంటి ఆచారం కనుమరుగైపోయింది అని చెప్పారు.

**జలపాతం పుట్టుక గురించి :**

కొండ అంచుల నుండి పారే జలాధార (జలపాతం) జన్మస్థానం కొండ పైభాగంలో దాదాపుగా కొన్ని కి.మీ. దూరంలో ఒక కొండ బొరియ నుండి జలపాతం పుట్టు కొస్తుంది అని చెప్పారు. దాదాపుగా 300 అడుగుల పై నుండి కిందకు పారేటువంటి జలపాతమును

చూచుటకు భువి నుండి దివికి జాలువారే ఆకాశగంగ వలె దర్శనం ఇస్తూ ఉంటుంది. సాధారణ రోజుల్లో ఈ జలపాతం సాధారణ స్థితిలో ప్రవహిస్తుందని జాతర సమయంలో మాత్రం జలపాతం అధికంగా లేదా ఉధృతంగా ప్రవహిస్తుంది అని, భక్తుల రద్దీ పెరిగే కొలది జలపాతం యొక్క ప్రవాహం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ జలపాతం నీటిలో (గుండంలో భక్తులు) స్నానాలు ఆచరించడం ద్వారా వారి పాపాలు అన్నీ కూడా లింగమయ్య హరిస్తాడు అని భక్తుల నమ్మకం అని తెలియజేశారు. అదేవిధంగా గుండంలో స్నానలు ఆచరించి వచ్చి లింగమయ్యను దర్శించుకునే వారి యొక్క కోరికలు లింగమయ్య తీరుస్తాడు అని భక్తులు యొక్క నమ్మకం అని పూజారి మల్లయ్య తెలిపారు. ఈ ప్రాంతంలో ఎంతోమంది మునులు, ఋషులు, మహర్షులు తపస్సులు చేసినట్లుగా కూడా తెలిపారు. వారికి ఈ జలాలు అమృతధారల వలె మరియు జీవధారల వలె వర్ణించినట్లుగా పేర్కొంటారు.

లింగమయ్య ఈ అటవీ ప్రాంతం మరియు ఇంత ప్రమాదకరమైన ప్రదేశంలో కొలువై ఉండటానికి కారణం ఏమీ అయి ఉండవచ్చు అనిన దానికి ఆయన చెప్పిన సమాధానం.

సాధారణ మానవ మాత్రులు ఎవరు సంచరించ సాధ్యపడని ప్రాంతం మరియు ప్రశాంతతకు నిలువు టద్దాలు అయినటువంటి ప్రదేశం అరణ్యం (అడవులు) మాత్రమే. పూర్వం మునులు గాని మహర్షులు గాని తపస్సులు అరణ్యాలలో మాత్రమే చేసేవారు ఎందుకనగా ప్రశాంతతకు ఇవి నిలయాలు అయినందున వారు ఇక్కడ చేసేవారు అని చరిత్రను పరిశీలిస్తే అర్థం అవుతుంది. అదేవిధంగా లింగమయ్య కూడా ఈ ప్రశాంత వాతావరణంలో, ఈ గుహల్లో కొలువై సేవలు పూజలు చేయించుకుంటున్నాడని, మొదలుగా ఈ ప్రాంతమునకు వారి పూర్వీకులు మాత్రమే వచ్చి పూజలు చేసేవారని తరువాత కాలానుక్రమంగా ప్రజలు (భక్తులు)కు తెలియడం ద్వారా అమరబాదు పరిసర ప్రాంతాల నుండి భక్తులు కాలినడక వచ్చి పూజలు చేసుకునేవారని ప్రస్తుతం కొన్ని వేలమంది పలు రాష్ట్రాల నుండి కూడా వచ్చి మొక్కుబడులు మొక్కుకుని, పూజలు చేసుకుంటున్నారు అని తెలిపారు.

గంగమ్మకు పూజలు నిర్వహించకపోవడానికి కారణం చెప్పమని అడిగితే.

లింగమయ్య మరియు గంగమ్మ యొక్క సంభాషణలో, గంగమ్మ లింగమయ్యను నీకు మాత్రమే పూజలు జరుగుతాయి నాకు జరడటం లేదు అని, నాకు కూడా పూజలు జరిగేలాగున చేయమని గంగమ్మ లింగమయ్యను అడిగిందట.

గంగమ్మ నేను నీ తలపైన ఉండటం వలన నేను ఎవరికి కనపడుట లేదు, అందువలన నాకు పూజలు జరపడం లేదు అని, అందుచేత నేను కిందికి దిగి నువ్వు పైభాగంలో అనగా గుహ కింద పైన తూర్పు దిశలో కొలువై ఉండు అని కోరిందట. అంటే గంగమ్మ లింగమయ్యకు ఎదురుగా ఉంటే ముందుగా వచ్చే భక్తులు అందరూ కూడా గంగమ్మను పూజించి ఆ తరువాత లింగమయ్యను దర్శించుకుంటారు అని తలచినదట గంగమ్మ. లింగమయ్య ఎలా చేసినప్పటికి నీకు పూజలు జరగవు అని. ఒకవేళ అలా చేసినప్పటికి పూజలు అన్నీ కూడా నా పేరు మీదగానే జరుగుతాయి అని వెల్లడించాడట.

ఆ మాటలకి గంగమ్మ తన కోరిక మన్నించలేదని తన కోరిక నెరవేరే వరకు తపోదీక్ష పాటించి దుఃఖంతో కన్నీటి పర్యంతం అవుట చేత గంగమ్మ కన్నీటి ద్వారా లోయ ప్రాంతం అంతా కూడా సముద్రాన్ని తలపించేలా నిండి పోయినదట. గంగమ్మ నొసటి వరకు చేరి ఉండుట చూసినటువంటి లింగమయ్య తన ఆయుధాన్ని సంధించి (త్రిశూలం) చుట్టూ ముందు ఉన్నటువంటి కొండ ప్రాంతాన్ని చీల్చి వేయడం ద్వారా కన్నీరు అంతా కూడా నది ప్రవాహంలాగా వెళ్ళిందని తద్వారా కొండల మధ్యన మార్గం ఏర్పడినది అని.

తద్వారా లింగమయ్య గంగమ్మకి నాకు జరిగేటువంటి పూజా కార్యక్రమాలు ఒక మీదట నుండి మన ఇరువురి పేరు మీదుగానే జరుగుతాయి అని వరం ప్రసాదించి

ట్లుగా పేర్కొంటారు. అంటే మొదటగా (గంగమ్మ) జలపాతం లేదా గుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి తర్వాత లింగమయ్యను దర్శించి పూజలు జరుపు కుంటారు అని పేర్కొన్నాడు. ఇరువురు కలసి భక్తుల యొక్క కోరికలు తీరుస్తారని తెలియజేశారు.

ఈ జాతరకి విచ్చేయువారందరూ నిస్వార్థబుద్ధితో ఎటువంటి కల్మషం లేకుండా లింగమయ్య మీద ధృఢ మైన నమ్మకంతో వచ్చేటటువంటి వారికి ఎటువంటి ప్రమాదం జరగవు అని, ఒకవేళ ఏదైనా అపనమ్మకం విశ్వాసం లేకుండా వచ్చేటువంటి వారికి ఏదో ఒక రూపంలో ప్రమాదం సంభవిస్తుంది అని పేర్కొన్నారు.

**ఉదా :**

నమ్మకం లేకుండా అపనమ్మకంతో వచ్చిన వారికి గుండంలో స్నానాలు ఆచరించేటప్పుడు కొండ చరియలు విరిగి మీద పడటం గాయాలు తగలడం వంటి పలు ప్రమాదాలు జరుగుతాయి అని ఒక్కొక్కసారి మార్గ మధ్యంలో కాలు జారీ లోయలో పడి మృతి చెందడం వంటి పలు ప్రమాదాలు జరుగుతాయి అని ఆ విధంగా జరిగినట్లుగా కూడా తెలిపారు.

జాతర ముగిసిన సమయంలో తరువాత స్థానిక గిరిజనులు అందరూ కలసి ఒక సమూహంగా వచ్చి లింగమయ్యను శుద్ధి చేసి, పూజలు నిర్వహించి, లింగమయ్యను తన దర్శనార్థం వచ్చిన భక్తుల అందరి కోరికలు నెరవేర్చమని, వారి యొక్క పాపాలు హరించి వారికి అందరికీ మంచి చేకూర్చమని పూజలు చేస్తారు అని వివరించారు.

సలేశ్వరం జాతర అమ్రాబాదు సీమలో జరిగేటటు వంటి ప్రాచీనమైన జాతరలలో చాలా ముఖ్యమైనదిగా భావిస్తారు. ఇక్కడికి వచ్చే వంటి భక్తులు అందరూ కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో ఎంతో ప్రయాసపడి వస్తూ ఉంటారు. ఈ సలేశ్వరం జాతర ఒక పుణ్యయాత్రగానే కాకుండా ప్రకృతి విహార యాత్రగా కూడా అందరికి ఎంతో ఉల్లాసాన్ని ఇస్తుంది. ఈ యాత్ర సాహసోపేతమైన మరియు తీర్థయాత్ర మరియు ప్రకృతి ప్రేమికులకి విహారయాత్ర లాంటిది అని చెప్పవచ్చును.

**ముగింపు :**

పైన తెలిపిన విధంగా సలేశ్వరం జాతరను దక్షిణ భారత దేశ అమర్‌నాథ్ యాత్రగా పేర్కొనడానికి మరియు ఈ జాతర యొక్క పుట్టుపూర్వాలు మరియు జాతర యొక్క విశిష్టత గురించి తెలుసుకోగా, సరైనటువంటి రోడ్డు మార్గం లేకపోవుట వలన ఈ జాతర మహత్యం గురించి తెలువరాకున్నది.

**తెలుగు రచనలు :**


1) అండమ్మ, మాదిరెడ్డి - నల్గొండ జిల్లా గ్రామ దేవతలు, హైదరాబాద్, 1927.
2) ఆదిశేషువు, హరి - జానపద గేయ వాఙ్మయ పరిచయం, శ్రీకాకుళం, 1954.
3) కృష్ణకుమారి, నాయని - తెలుగు జానపద గేయగాథలు, తెలుగు అకాడమి, హైదరాబాద్, 1990.
4) కృష్ణకుమారి, నాయని - జానపద గేయాలు సాంఘిక చరిత్ర, హైదరాబాద్, 1994.
5) కృష్ణారెడ్డి చిగిచర్ల - ధర్మవరం తాలూకా జానపద గేయాలు, ధర్మవరం, 1984.
6) గంగాధరం నేదునూరి - పండుగలు పరమార్థాలు, రాజమండ్రి, 1956.
7) చంద్ర బిపిన్ - ఆధునిక భారత చరిత్ర, హైదరాబాద్, 1983.
8) దోణప్ప తూమాటి - తెలుగులోకి కొత్త వెలుగులు, హైదరాబాద్, 1987.
9) దామోదరరావు బి - తెలుగు సామెతలు జానపద సంస్కృతి, కరీంనగర్, 1995.
10) నరసింహారెడ్డి పాపిరెడ్డి, తెలుగు సామెతలు జనజీవనం, తిరుపతి, 1983.

11) నారాయణ టి - చిత్తూరు జిల్లా గ్రామ దేవతలు, బెంగళూరు, 1995.
12) ప్రతాపరెడ్డి సురవరం - ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హైదరాబాద్, 1987.
13) ప్రతాపరెడ్డి సురవరం - హిందువుల పండుగలు, హైదరాబాద్, 1987.
14) ప్రేమలత రావి - తెలుగు జానపద సాహిత్యం పురాగాథలు, హైదరాబాద్, 1984.
15) బాలకృష్ణ రెడ్డి ఎడ్ల - జానపద పారమార్థిక గేయ సాహిత్యం, శ్రీశైలం, 1986.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# వాడ్రేవు చినవీరభద్రుడు బయ్యన్న కథలో ఆదివాసీల జీవన చిత్రణ



- కొత్తకోట శ్రీనివాసరావు
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వకళాపరిషత్,
విశాఖపట్నం.

- ఆచార్య జర్రి అప్పారావు
పర్యవేక్షకులు, తెలుగు ప్రొఫెసర్
తెలుగు శాఖ, ఆంధ్ర
విశ్వకళాపరిషత్, విశాఖపట్నం .



**బయ్యన్న :**

ఈ కథ మొదటిసారిగా రెండు వేల పదమూడులో ప్రచురించబడింది. తరువాత రెండు వేల ఇరవై మూడుతో ఎమెస్కో పబ్లికేషన్స్ వారు ప్రచురించిన 'వాడ్రేవు చినవీరభద్రుడు కథలు' సంపుటంలో ఓ కథగా ప్రచురించబడింది.

**కథాసంగ్రహం :**

కథకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఓ ఉన్నతాధికారి. శ్రీశైలంలో రెండ్రోజులపాటు గిరిజన సంస్కృతి మీద జరిగిన ఓ నేషనల్ వర్క్‌షాప్‌లో పాల్గొంటాడు. అనంతరం హైదరాబాద్‌కు బయలు దేరుతుంటే సుండిపెంటలో చెంచుజాతికి చెందిన రైతు చిన్నమూగెన్న కనిపిస్తాడు. కథకుడితో తన పొలంలో మొదటిపంటగా పండిన మొక్కజొన్న తొలి కంకు తమ ఇష్టదైవం బయ్యన్నకి నైవేద్యంగా పెడుతున్నానని, ఆ సందర్భంగా చేసే బయ్యన్న పూజలో పాల్గొనడానికి రావ లసిందిగా కోరతాడు. చెంచుజాతి రైతు చిన్నమూగెన్న ఆహ్వానం మేరకు కథకుడు నైవేద్యం సమర్పణ రోజున కుటుంబంతో సహా పాల్గొంటాడు. ముఖ్యపాత్ర చిన్న మూగెన్న, అతని భార్య గౌరమ్మల స్వంత ఊళ్ళు సుండిపెంట, దగ్గరలోనున్న చిన్న గ్రామాలు. చిన్న మూగెన్న చేసే బయ్యన్న పూజలో అతని భార్య, తల్లితోపాటు అతని అక్క, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొంటారు. చిన్నమూగెన్న వాళ్ళ కులదైవమైన బయ్యన్నకు వాళ్ళ పొలంలోనే చిన్నమందిరం కట్టించి, నిలువెత్తున బయ్యన్న విగ్రహం తయారు చేయించి ప్రతిష్ఠ చేయించి ఉంటాడు. ప్రస్తుతం నైవేద్యపూజ అక్కడనే జరుగబోతుంది.

ఈ నైవేద్యపూజలో కథకుడి కుటుంబంతోబాటు ప్రాజెక్టు అధికారి కూడా పాల్గొంటాడు. పూజ ప్రారంభించే ముందు చిన్నమూగెన్న బయ్యన్న విగ్రహం ముందున్న స్థలాన్ని శుభ్రం చేయించి నీళ్ళు చల్లిస్తాడు. పూజ ప్రారంభమయ్యేముందు చిన్నమూగెన్న బయ్యన్న విగ్రహం కాళ్ళదగ్గర కొబ్బరికాయ కొట్టడానికి చెయ్యెత్తినప్పుడు తనవెనుక కలకలం బయలుదేరుతుంది. ఏమిటన్నట్లు వెనక్కి చూస్తే భార్య గౌరమ్మ పూనకంలోకి జారిపోయింది. ఆమె ముఖంలో అసహనం కంపించి పోతుండగా, రెండుచేతులు మొక్కుతున్నట్లుగా జోడించి, పళ్ళు పటపటలాడిస్తూ అరవడం మొదలుబెడుతుంది. ఆ అరుపుల్లో 'నరుడా! నాకు తప్పెట్లు పెడతానన్నావు,

బజారు బజారంతా తిప్పి ఊరేగిస్తానన్నావు, ఏమీ లేకుండా ఈ పూజేమిటి అని అంటుంది, అనేదానికంటే కులదైవం బయ్యన్నభార్య గౌరమ్మచేత అడిగిస్తున్నాడని చిన్న మూగెన్న అర్థం చేసుకుంటాడు. వెంటనే ఇప్పుడవన్నీ చెయ్యడానికి నా దగ్గర మనుషులు లేరు కదా! అన్నా సరే కులదైవం బయ్యన్న ఊరుకోలేదు, ఏదో సణుగు తూనే ఉంటాడు. చేతిలోని కొబ్బరికాయని పక్కనబెట్టి మూగెన్న ఓ డప్పు తెచ్చి, దానిమీద వాయించడం మొదలుపెడతాడు.

దాంతో కులదైవం బయ్యన్న కొంచెం శాంతిస్తాడు. పాలు తాగిన పిల్లవాడిలా ఆడడం మొదలుపెడతాడు. కాసేపు డప్పు వాయించిన తరువాత చిన్నమూగెన్న దానిని పక్కనబెట్టి మళ్ళీ ఒక కొబ్బరికాయ కొట్టబోతాడు. మళ్ళా బయ్యన్న (అంటే భార్య గౌరమ్మ) అరవడం మొదలు పెడతాడు. చిన్నమూగెన్న ఈసారి వెనక్కి చూడకుండానే ప్రస్తుతం నాకు చేతనయ్యింది నేను చేశాను, నన్ను ఇంకేమీ ఇబ్బంది పెట్టకు. రాబోయే దసరాకు నీ కోరికలు తీరుస్తాను' అని చెప్పి బయ్యన్న విగ్రహం నుదిటన ఉన్న విభూది తీసి గౌరమ్మ నుదిటిమీద అద్దుతాడు. తరువాత కొబ్బరికాయ కొడతాడు. అతని తరువాత అక్కడున్న వారంతా కొబ్బరికాయలు కొడతారు. కథకుడి కుటుంబం హారతి వెలిగించగా, మిగిలినవారు కింద నిప్పు వెలిగిస్తారు. తొలి క్షీరాన్నం అగ్నికి ఆహుతియ్యడంతో కులదైవం బయ్యన్న వాళ్ళ మొక్కజొన్న పంట కోసు కోవడానికి బయ్యన్న అనుమతించినట్లుగా భావించు కుంటాడు. అదే సమయంలో క్షీరాన్నం కూడా తలా కొంచెం తింటారు. దాంతో బయ్యన్న నైవేద్యం పూజ ముగుస్తుంది. కథకుడు కుటుంబ సభ్యులతో సహా తిరిగి హైదరాబాద్ బయలుదేరుతాడు. మార్గంలో బస్సులో కూర్చొనే చిన్నమూగెన్న కులదైవం బయ్యన్న గురించిన ఆలోచనలతో హైదరాబాద్ చేరుకుంటాడు.

**కథాసమీక్ష :**

శ్రీశైలం ప్రాంతంలో నివసించే చెంచుజాతుల సంస్కృతీ, సంప్రదాయాలకు సంబంధించిన ఓ ముఖ్యాం శాన్ని ఇతివృత్తంగా గ్రహించి ఈ కథ రచించారు కథా రచయిత వాడ్రేవు చిన వీరభద్రుడుగారు. వీరు రాష్ట్రం విడిపోకముందు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఉద్యోగరీత్యా బదిలీల మీద తిరుగుతూ ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు చెందిన కొన్ని గిరిజనుల జాతుల జీవన విధానం, సంస్కృతి, సంప్ర దాయాల్ని నిశితంగా పరిశీలించిన తీరు ఈ కథ ద్వారా అర్థమవుతుంది.

కథకు ఇతివృత్తం బయ్యన్న పూజ. బయ్యన్న అనేది ఆయన భక్తులైన చెంచుజాతివాళ్ళు ముద్దుగా, ఇష్టంగా పిలుచుకొనే పేరు. బయ్యన్న పూర్తి పేరు భైరవస్వామి ఒకరకంగా వీరభద్రస్వామికి మరో రూపమని వాళ్ల నమ్మకం. ఈయన కూడా ఓ దైవమేనన్న విషయం కొన్ని పురాణాలు, ఇతిహాసాలలో ప్రస్తావించబడిన తీరును బట్టి అర్థం చేసుకోవచ్చు. భైరవుడు కొన్ని పురాణాలలో వ్యక్తి లేదా దేవుడుగా ప్రస్తావించబడితే మహా భారతంలో మాత్రం ఓ పాముగా ప్రస్తావించబడింది. అగ్ని పురాణంలో భైరవుడు అంటే శివుని పార్వాదుడు అని అర్థం చెప్ప బడింది. అలాగే అగ్నిపురాణంలో భైరవుని శక్తియుక్తుల గురించి ఇలా చెప్పబడింది. "దక్షయజ్ఞమునకు శివుని ఆహ్వానించకపోగా అతని సతిని అగౌరవపరిచెను. ఆమె యజ్ఞగుండమున దూకెను. శివుడు వచ్చి ఉగ్రుడై తన జుట్టు ముడిని నేలకు విసరికొట్టగా ఓ వికృత రూపుడు జన్మించి శివుని అనుమతి లేకయే దేవతలను సంహ రించగా శివుడు వృక్షంగా మారమని శపించాడు. ఇంతలోనే శివుడు కరుణించి దేవుళ్ళను పూజించేవారికి సంపూర్ణ అనుగ్రహం కావాలంటే భైరవుని కూడా పూజించాలని శాపవిమోచనం చేశాడు" అని అగ్ని పురాణంలో చెప్పడాన్ని బట్టి భైరవుడు కూడా ఓ దైవమన్న విషయం అర్థ మవుతుంది. బహుశా ఈ భైరవదేవుడే శ్రీశైలం ప్రాంతం లోని నివసించే ఆదివాసీ జాతులలో ఒకటైన చెంచుజాతి కుటుంబానికి కులదైవంగా ఆరాధనలందుకొంటున్నాడు.

కథలో ముఖ్యపాత్ర కుడుముల చిన్నమూగెన్న. ఈయన భార్య పేరు గౌరమ్మ. కర్నూలు జిల్లాలోని శ్రీశైలం ప్రాంతానికి చెందిన సుండిపెంట తాలూకాలోని ఓ గ్రామంలో నివసిస్తుంటాడు. సుండిపెంట దగ్గరలోనున్న

చిన్నారుట్ల గూడెం నివాసి చిన్నమూగెన్న కాగా అతని భార్య గౌరమ్మ దగ్గరలోనే ఉన్న తుమ్మలబైలు గూడానికి చెందింది. కథకుడు ప్రభుత్వంలో ఓ ఉన్నతాధికారి. ముఖ్యపాత్ర చిన్నమూగెన్నకు అటవీహక్కుల చట్టం ద్వారా కొండప్రాంతంలో ప్రభుత్వం కొంత భూమి కేటాయిస్తుంది. అలా భూమి కేటాయింపు జరగడంలో ప్రముఖపాత్ర పోషించినవారు ఉన్నత ప్రభుత్వాధికారి అయిన కథకుడు. తరువాత ప్రభుత్వంచే ప్రవేశపెట్టబడిన గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఆ భూమి చదును చేయబడింది.

తరువాత ఆదిమజాతి అభివృద్ధి పథకం ద్వారా ఓ ప్రాజెక్టు అధికారి చిన్నమూగెన్న పొలానికి బోరుబావి తెప్పించడంతో పాటూ, మొక్కజొన్న విత్తనాలు అందించే ఏర్పాటు చేస్తాడు. ఇలా ప్రభుత్వం ద్వారా కొంత మంది ఉన్నతాధికారుల ద్వారా లభించిన సహాయ సహకారాలు అందిపుచ్చుకొన్న ముఖ్యపాత్ర మూగెన్న తన పొలంలో మొదటిగా మొక్కజొన్న పండిస్తాడు. పంటకోతకొస్తుంది. తన పొలంలో తొలిపంట అవ్వడం మూలాన దానిని కొయ్యడానికి ఓ ముహూర్తం నిర్ణయించుకుంటాడు. ఆ ముహూర్తం రోజున తమ కులదైవం (భైరవస్వామి)కి పూజ చేయ్యాలని, ఆ పూజకు భూమి విషయంలో సహాయం చేసిన కథకుడ్ని, పొలానికి నాటుపనులు కల్పించడంతో పాటు విత్తనాలు సరఫరా చేసిన ప్రాజెక్టు అధికారినీ, సొంత బంధువుల్నీ ఆహ్వానిస్తాడు. ఆ పూజా విధానం కింది విధంగా ఉంటుంది. బయ్యన్న ముఖ్యంగా కుడుముల గోత్రానికి ఇలవేల్పుగా పూజలందుకొంటుంటాడు. ముఖ్యపాత్ర కుడుముల చిన్నమూగెన్న బయ్యన్న విగ్రహాన్ని కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డలో తయారు చేయించాడు. ప్రభుత్వం తనకు కేటాయించిన భూమిలోనే ఓ చిన్న మందిరం కట్టించి, అందులో నిలువెత్తు బయ్యన్న విగ్రహాన్ని స్థాపించుకుంటాడు.

తొలిపంట కోసే సమయంలో బయ్యన్న విగ్రహానికి చేయబడుతున్న పూజకు సంబంధించి ఆ విగ్రహం ముందు చిన్నమూగెన్న కుటుంబం తయారు చేసిన నైవేద్యాల పేర్లు క్షీరాన్నం, అరటిపళ్ళు, కొబ్బరికాయలతో పాటు వుడికించి నైవేద్యంగా పెట్టిన తొలి మొక్కజొన్న కంకులు, (ఇక్కడ నైవేద్యానికి అవసరమైన కొన్ని కంకులే) తొలిపంట నుంచి కోస్తారన్నమాట. పూజ చేసే రోజు బయ్యన్న అనుగ్రహం పొందడం కోసం డప్పులు లేదా తప్పుట్లు వాయించాలి. అదే మొక్కబడి అయితే ఆ తప్పెట్లతో గ్రామమంతా తిరగాలి. విగ్రహం ముందు నిలబడి తప్పెట్లు వాయిస్తే కొండమీద ఉన్న బయ్యన్న (అదే భైరవస్వామి) పూజా స్థలంలో వచ్చి వాలిపోతాడని వాళ్ళ నమ్మకం.

ఆ డప్పుల ధ్వని ఎలా ఉంటుందంటే 'అనాదిమంత ధ్వనిని ఆవాహన చేసినట్లుగా, అతీతకాలాల చెంచు పూర్వదేవతలంతా, పితృదేవతలంతా బిలబిల్లాడుతూ నల్లమల్ల కొండలమీంచి' ఆ పూజాస్థలంలో వాలినట్లుగా కథకుడు భావించుకుంటాడు. కథా రచయిత భైరవస్వామి విగ్రహాన్ని చిత్రించిన తీరు ఇలా ఉంది. 'ఆ బయ్యన్న ఏకశిలామూర్తి. తనలో తాను ఆలోచనలో నిమగ్నమైనట్లున్న చేతులు, వీరభద్ర మీసం, కింద కాళ్ళకు చుట్టుకొని నాగసర్పం. వెనకగా కుక్క' అని చిత్రించారు. పూజ మొదలు పెట్టబోయే ముందు మందిరం ముంగిట్లో మూడు బిందెల నీళ్ళుపోస్తాడు మూగెన్న. దేవుడి ముందు నిలబడతాడు. పూజ మొదలు అవడానికి సూచనగా ముందుగా మూగెన్న ఓ కొబ్బరికాయ కళ్ళకు అద్దుకుని కొడతాడు. తరువాత అక్కడ ఉన్న అందరి చేతా అలాగే తలా ఓ కొబ్బరికాయ కొట్టిస్తాడు.

కొబ్బరికాయలు కొట్టేముందు పూజ గురించి, పూజకు ఏదైన మొక్కులుంటే వాటిని పూజ సమయానికి ముందే చెల్లించుకోవాలి. అలా చెల్లించుకోకపోతే బయ్యన్న పూజని ప్రారంభించనివ్వడన్నది ఆ చెంచు కుటుంబం నమ్మకం. మూగెన్న ఈ నైవేద్యం పూజకు సంబంధించి బయ్యన్న స్వామికి రెండు మొక్కులు మొక్కుకొని ఉంటాడు. అవేమిటంటే పూజ చేసే ముందు తప్పెట్లు ఏర్పాటు చెయ్యడం, బజారు బజారంతా తిప్పి ఊరేగిస్తానని మొక్కుకుని ఉంటాడు. అయితే అన్ని పనులు ఒక్కడే చేసుకోలేక ఆ రెండు మొక్కుల్ని పక్కనబెట్టి బయ్యన్నకి పూజ మొదలుబెడతాడు. అందులో భాగంగా మొదట

కొబ్బరికాయ కొట్టాలని చెయ్యిపైకెత్తేసరికి బయ్యన్న మూగెన్న భార్య గౌరమ్మమీద పూనతాడు.

'నాకు తప్పెట్లేవి, ఊరేగింపు ఏది అని అంటాడు. అయితే మూగెన్న ఇప్పుడవన్నీ ఎక్కడ ఏర్పాటు చెయ్యగలను స్వామి అంటాడు. అయినా బయ్యన్న శాంతించ లేదు. ఎలాగయినా నాకు తప్పెట్లు కావాలి. మీరంతా ఆడాలి, పాడాలి' అని మారాం చేస్తాడు. విధి లేని పరిస్థితిలో మూగెన్న ఇంటికి వెళ్ళి గోడకు వేలాడుతున్న డప్పు తెచ్చి దానిమీద ఒకచేత్తో రాపాడుతూ మరొకచేత్తో వాయించడం మొదలుబెడతాడు. ఆ శబ్దానికి బయ్యన్న (మూగెన్న భార్య గౌరమ్మ)తో పాటు అక్కడున్న కుటుంబ సభ్యులంతా ఆడ-మగ కలసి ఆడడం మొదలుబెడతారు. అలా కాసేపు ఆడిన తర్వాత మూగెన్న తిరిగి కొబ్బరికాయ కొట్టబోతాడు. వెంటనే బయ్యన్న అడ్డుపడతారు. ఇక లాభం లేదని మూగెన్న బయ్యన్న వైపు చూడకుండా నాకు చేతనైంది నేను చేశాను. ఈసారి తప్పకుండా మరికొన్ని కొత్త మొక్కులతో పాటు ఈ మిగిలిన మొక్కులు అందులో కలిపి అన్నీ తీరుస్తానంటాడు. బయ్యన్న అనుమతి తీసుకోకుండానే కొబ్బరికాయ కొడతాడు. బయ్యన్న శాంతిస్తాడు.

కొబ్బరికాయల తతంగం అయిన తరువాత అందరూ కలిసి హారతి వెలిగిస్తారు. హారతి తరువాత విగ్రహం ముందుభాగం కింద నిప్పు వెలిగిస్తారు. నిప్పు వెలిగించే సమయంలో నిప్పు నుంచి పెద్ద మంట రావడం కోసం నిప్పల మీద నోటితో ఊదరు, దానికదే మండాలి. అలాగే ఆ మంట మీద క్షీరన్నం వండుతారు. అన్నానికి సంబంధించిన ముద్దల్ని అగ్నిలో ఆహుతినిస్తారు. అన్నం నిప్పుకిచ్చిన తరువాత వారు తొలి అన్నం తింటారు. అలాగే తొలి కంకులు కూడా తింటారు. పూజ పూర్తిగా అయిన తరువాత పంటకోస్తారు. ఈ విధంగా ఉంటుంది వారి తొలి చూలు పంట కోయడం. ఈ పద్ధతి రాష్ట్రంలో కొన్ని ఆదివాసీ ప్రాంతాలలో కనిపించినా చిన్న చిన్న మార్పులతో కార్యక్రమం చేయబడుతుంది.

పైన పేర్కొన్న కథలో కథారచయిత వాడ్రేవు చినవీరభద్రుడుగారు కర్నూలులో ఉద్యోగ సమయంలో వారు దర్శించిన, పరిశీలించిన చెంచు జాతి జనుల సంస్కృతీ సాంప్రదాయాలకు సంబంధించిన ఓ ముఖ్యాంశాన్ని ఇతివృత్తంగా స్వీకరించి ఈ కథ రచించారు. కథలో చెంచులు దైవభక్తి ఎలాంటిదో చిత్రించి చూపారు.

**ఆధార గ్రంథాలు :**

1) ప్రశ్న భూమి కథా సంకలనం - వాడ్రేవు చినవీరభద్రుడు
2) కథా శిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య
3) విమర్శిని - ఆచార్య కొలకలూరి ఇనాక్

★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# మానవ సంబంధ హైకూ - పృథ్వీ సెన్ ర్యూ



- భీమవరపు వెంకటేష్
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వకళాపరిషత్,
విశాఖపట్నం.

- ఆచార్య జర్రి అప్పారావు
పర్యవేక్షకులు, తెలుగు ప్రొఫెసర్
తెలుగు శాఖ, ఆంధ్ర
విశ్వకళాపరిషత్, విశాఖపట్నం .



**ఉపోద్ఘాతము :**

అంతులేని ప్రపంచంలో అనంతమైన సాహిత్య ప్రక్రియలు ఉన్నాయి. ముఖ్యంగా తెలుగులో పద్యం మొదలుకొని అనేక ప్రబంధాలు, నాటకాలు, నాటికలు, ఏకాంకికలు, నవలలు, కథ, కథానిక ఇలా ఇంకా ఎన్నో మరెన్నో ప్రక్రియలు ఆవిర్భవించి పాఠకుల హృదయాలలో వాటి స్థానాలను సుస్థిరం చేసుకున్నాయి. అనేక నూతన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నూతన ప్రయోగాలు, ప్రయత్నాలు మనల్ని ఆశ్చర్యపరుస్తూ ఉన్నాయి. మన తెలుగు సాహిత్యంలో కూడా ఇంకా అనేక ప్రక్రియలు నూత్న ఉత్తేజంతో తెలుగు సాహిత్య పాఠకుల మనసులను ఒకింత ఆశ్చర్యానికి గురిచేశాయి. వాటిలో సూక్ష్మంలో మోక్షంగా చెప్పబడే హైకూ ప్రక్రియ గురించి అందరికీ విదితమే. హైకూ అనగానే ముందుగా పెన్నా శివరామకృష్ణ, బి.వి.వి. ప్రసాద్ గారు మనకు స్ఫురణకు వస్తారు. వీరితోపాటు ఇండియన్ హైకూ క్లబ్ స్థాపించి హైకూ సామ్రాజ్యాన్ని మరింతగా విస్తరించిన శ్రీతలతోటి పృథ్వీరాజ్‌గారు కూడా గుర్తుకు వస్తారు.

హైకూ అనేది జపనీస్ కవిత్వం. హైకూ ఆంగ్లభాషలో ప్రాకృతిక హైకూ, మానవ సంబంధ హైకూ, ప్రకృతి - మానవ సంబంధ హైకూ అని ఇలా మూడు రకాలుగా విభజించారు. కేవలం ప్రకృతికి సంబంధించిన హైకూను ప్రాకృతిక హైకూ అని మానవ జీవితానికి సంబంధించిన హైకూను మానవ సంబంధ హైకూ అని ప్రకృతి మరియు మానవ సంబంధమైన విషయాలు రెండింటిని గురించి చెప్పే హైకూను ప్రకృతి మానవ సంబంధ హైకూ అని అంటారు. హైకూ సూక్ష్మ విభజనలోని ఓ భాగమే ఈ సెన్ ర్యూ. ప్రకృతి గురించి హైకూ చెబితే మానవ ప్రకృతి గురించి సెన్ ర్యూ చెబుతుంది. మానవ ప్రకృతి అంటే మానవ జీవితంలోని ఆలోచనలు, నడవడికలు, వివిధ ఋతువుల్లో మానవ జీవితంలోని వివిధ మార్పులు, పద్ధతులు, విధానాలు ఇవేకాక మానవ సమాజం, వ్యవస్థలోని సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, లోపాల్ని ఇలా మనిషికి సంబంధించిన ఏ విషయమైనా సున్నితంగా, సుతిమెత్తగా, విమర్శ నాత్మకంగా, వ్యంగ్యంగా అవసరమనుకుంటే అక్కడక్కడ ఘాటుగా, సూటిగా చమత్కార పద్ధతిలో హాస్య వివరణతో చెప్పే కవిత్వాన్ని సెన్ ర్యూ అంటారు.

సుమారు క్రీ.శ. 1750లో కరై హచ్ మన్ అనే కవి సెన్ ర్యూ అనే కలంపేరుతో ఈ విధమైన కవిత్వాన్ని రాయడం ప్రారంభించి విశేషమైన పాఠకుల ఆదరణను పొందాడు. కొంతకాలానికి అతని కలంపేరు కవితా

ప్రక్రియను సూచించే పేరుగా స్థిరపడిపోయి చలామణి అవుతుంది. అతని తర్వాత చాలామంది యువత ఆ ప్రక్రియను రచించి ఆ ప్రక్రియను మరింత వ్యాప్తి చేశారు. సెన్ ర్యూ కూడా హైకూ మాదిరిగానే మూడు పాదాలతో చెప్పాలి. సెన్ ర్యూలో వ్యంగం అలాగే విమర్శ మొద లైనవి ముఖ్య లక్షణాలుగా ఉంటాయి. ఈ లక్షణాలతోనే తలతోటి పృథ్వీరాజ్‌గారు 'పృథ్వి సెన్ ర్యూ' అను సంపుటిని తీసుకువచ్చారు.

**కవి పరిచయం :**

తలతోటి పృథ్వీరాజుగారు ఆయన రచనలద్వారా ఆధునిక సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. పృథ్వీరాజ్ గారు శ్రీమతి సామ్రాజ్యం, శ్రీసత్యానందం గార్లకు నెల్లూరు జిల్లా, కావలి నందు జూలై 6, 1972న జన్మించారు. ప్రాథమిక విద్యనంతటిని ప్రకాశంజిల్లా అద్దంకిలో పూర్తిచేశారు. డిగ్రీ విద్యను విజయవాడ లయోలా కళాశాలలో పూర్తిచేశారు. యుజిసివారు అందించే ఫెలోషిప్ సాధించి ఆంధ్ర విశ్వవిద్యాలయం నందు ఆచార్య పర్వతనేని సుబ్బారావుగారి పర్యవేక్షణలో నాటక సాహిత్యంపై "ఆత్రేయ సినిమా సంభాషణలు-ఒక పరిశీలన" అను సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించి పిహెచ్‌డి పట్టభద్రుడైనారు. సాహిత్యంపట్ల ఆయనకున్న అభిమానం వలన ఆయన తన పదవ తరగతి నుండి చిన్నచిన్న పద్యాలు, కథలు రాసి పత్రికలకు పంపేవారు. కొన్ని పత్రికలు వాటిని ప్రచురించేవి. ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత 2002లో ఇండియన్ హైకూ క్లబ్ స్థాపించి హైకూ విశ్వవ్యాప్తికై దోహదపడడమే కాకుండా అనేక మంది కవులను ప్రోత్సహించారు. ఇందులో భాగంగా నెలవంక, సంబోధి, అరటి కుటీరం అనే మూడు హైకూ సంకలనా లను వెలువరించారు. వెన్నెలరాత్రి, శతాబ్దిరక్కసి అనే ఈ రెండు సంకలనాలను వెలువరించారు. కొంతకాలంపాటు హైకూ మాసపత్రిక ప్రచురించి నిర్వహించారు. హైకూమీద రాష్ట్ర, జాతీయస్థాయి సదస్సులను నిర్వహించారు. జపనీయుల కవితాప్రక్రియలైన హైకూ, ఫోటో హైకూ, సెన్ ర్యూ, తంకాలు, హైబన్, హైగా వంటి జెన్ సాహిత్య ప్రక్రియలలో విశేషమైన కృషి చేశారు. మనిషి, నల్లదొరలు మొదలైన వచనకవితా సంపుటాలను రచించారు.

మనం మొదట మాట్లాడే మాట అమ్మ. మనకు అన్నింటా ముందు ఉండి అనేక విషయాలను నేర్పుతుంది. అన్నీ మంచి చెడులు నేర్పే అమ్మ మనకు అబద్ధం చెబుతుంది అనే విషయాన్ని కవిగారు చాలా చక్కగా వివరించారు.

బూచాడి భయం / అబద్ధాలకు అమ్మ / తొలిగురువు[1]

సాధారణంగా పిల్లలు అన్నం తినకపోయినా లేదా అల్లరి చేసిన తల్లులు బూచాడు వస్తాడు అని భయ పెడతారు. ఇది పిల్లలలో ఒక తెలియని భయాన్ని కలి గిస్తుంది. అబద్ధాలకు అమ్మ తొలిగురువు అనడంలో ఇక్కడే కవి వ్యంగ్యాన్ని ప్రయత్నించారు. తల్లిని మనం దైవంగా, ఆది గురువుగా భావిస్తాం కానీ పిల్లాడిని దారికి తెచ్చుకోవడానికి తల్లిచెప్పే చిన్న అబద్ధం ఆ బిడ్డకు అబద్ధాల ప్రపంచంలో పరిచయం కలిగిస్తుంది. అంటే తెలియకుండానే తల్లి ఇక్కడ అబద్ధానికి తొలిగురువు అవుతుంది. సెన్ ర్యూ ముఖ్య ఉద్దేశం మానవ బల హీనతలను ఎత్తిచూపడం పిల్లల పెంపకంలో మనం వాడే చిన్నచిన్న అబద్ధాలు వారి మనస్తత్వంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ఈ సెన్ ర్యూ సూచిస్తుంది. ఈ కవిత తల్లిపై విమర్శ కాదు. సమాజంలో పెంపక తీరును ప్రతిబింబించే ఒక వాస్తవిక చిత్రం. ఎంతో పవిత్రమైన బంధంలో కూడా అబద్ధం ఎలా ప్రవేశిస్తుందో చాలా తక్కువ పదాలలో కవిగారు అద్భుతంగా వివరించారు.

అలాగే కార్పొరేట్ ఆసుపత్రుల్లో జరిగే డబ్బు విషయాన్ని గురించి వ్యంగ్యంగా మనకు మరొక సెన్ ర్యూ ద్వారా వివరించారు.

రోగం కుదిర్చే / కార్పొరేట్ హాస్పటల్ / బిల్లు ఇచ్చేసి[2]

ఈ సెన్ ర్యూలో కవి వైద్యం అనే సామాజిక అవ సరాన్ని కార్పొరేట్ వ్యవస్థ ఎలా వ్యాపారంగా మార్చిందో వివరించారు. మొదటి వరుసలో (రోగం కుదిర్చే) ఆసుపత్రి తన ప్రాథమిక బాధ్యత అయిన వైద్యాన్ని పూర్తి చేసినట్లు కనిపిస్తుంది. వ్యాధి నయం కావడం అనేది ఒక ఊరట నిచ్చే విషయం రెండవ వార్తలో వ్యవస్థ పేరును ప్రస్తావిం చడం జరిగింది. వైద్యం అనగానే 'వైద్యో నారాయణో

హరి' అని మన పెద్దలు చెప్పి సూక్తి గుర్తుకువస్తుంది. వైద్యుని దేవునితో పోల్చిన రోజునుండి వైద్య సేవను కేవలం లాభాపేక్షతో కూడిన భారీవ్యవస్థగా మార్చేసిన రోజుల్లోకి మనం వచ్చేశాము. ఆ విషయాన్ని మనకు అవగతం అయ్యేలా మూడవ వరుసలో వ్యంగ్యం చేర్చి కార్పొరేట్ హాస్పిటల్ యొక్క వ్యవస్థను నడిపిస్తున్న విధానాన్ని తెలియజేశారు. రోగికి రోగం తగ్గిందనే ఆనందం కంటే ఆసుపత్రి ఇచ్చిన బిల్లుచూసి కలిగే బాధని ఇది సూచిస్తుంది. అనారోగ్యం నుండి బయటపడిన వ్యక్తిని కార్పొరేట్ హాస్పిటల్ ఆర్థిక అనారోగ్యంలోకి నెట్టి వేస్తున్నాయని తన తక్కువ అక్షరాలతో విస్తృతమైన అర్థాన్ని సెన్ ర్యూ ద్వారా తెలియపరిచారు.

కొందరు రాజకీయ నాయకులు చెప్పే మాటలకు చేసే చేతలకు సంబంధం ఉండదు. ఓట్ల కోసం వారు అనేక రకాలుగా హామీ ఇచ్చి తీరా గెలిచాక వారు ఇచ్చిన మామీలను విస్మరిస్తారు. అటువంటి వారిని ఉద్దేశించి...

తోడేళ్ల సభ / తండోపతండాలుగా / గొర్రెల మంద.[3]

ఇది రాజకీయ మరియు సామాజిక చైతన్యాన్ని కలిగించేలా ఉంది. జంతువుల రూపకాలను ఉప యోగించి సమాజంలో ఒక విషాదకరమైన సత్యాన్ని కవి సెన్ ర్యూ ద్వారా మనకు అందించారు. తోడేలు అనేది ఎప్పుడు క్రూరత్వానికి మరియు తెలివైన మోసానికి ప్రతీక. ఇక్కడ సభ అంటే ఒక వ్యవస్థ లేదా అధికారం అని అర్థం. నాయకులు లేదా స్వార్థపూరితమైన శక్తులు చేసే పన్నాగాన్ని గూర్చి తెలుపుతుంది. గొర్రెలమంద అనడంలో గొర్రె అమాయకత్వానికి, బలహీనతకు మరియు సొంత ఆలోచన లేకుండా ఇతరులను అనుసరించే గుణానికి ప్రతీక. సమాజంలోని సామాన్య ప్రజలను లేదా ఓటర్లను ఇది సూచిస్తుంది. తండోపతండాలుగా అనుపదం భారీ సంఖ్యను తెలియజేస్తుంది. తమను మోసం చేసే వ్యవస్థ దగ్గరికి సామాన్య ప్రజలు గుంపులుగుంపులుగా వెళు తున్నారనే వైరుధ్యాన్ని ఇది తెలియజేస్తుంది. తోడేళ్లు అను మోసగాడు సభ పెడితే గొర్రెలను అమాయకులు తమ రక్షణకోసం వెళ్తున్నామనే భ్రమలో తమను వేటాడే శక్తులవైపు నడుస్తున్నాయని మోసగాళ్ళ మాయ మాటలకు అమాయక ప్రజలు బలైపోతున్నారని సామాజిక కోణాన్ని ఈ సెన్ ర్యూ లో చక్కగా, సందేశాత్మకంగా చెప్పారు.

ఇలా రాజకీయ నాయకులను ఉద్దేశించి అనేక సెన్ ర్యూలు ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగింది.

ఆదర్శప్రాయం / మన నాయకులకు / ఊసరవెల్లి.[4]

అని రాజకీయ నాయకుడు ఎప్పుడు ఎలా రంగులు మారుస్తారు అనే విషయాన్ని గురించి రాశారు.

ఎంపీ అయ్యాడు / సిస్బ్యాంక్ ఖాతాదారుడు / షరామామూలే. [5]

స్విస్ బ్యాంకులో నల్లడబ్బు దాచుకునే రాజకీయ నాయకుల గురించి ఇదంతా ఈరోజుల్లో చాలా మామూలుగా జరిగే విషయమని తెలియజేసే విధంగా ఉంది.

తాము ఎంతైతే / తెల్లోళ్లు మింగిందెంతో / నేతలాశ్చర్యం. [6]

బ్రిటీష్‌వారు మన సంపదను దోచుకు తిన్నారనేది వాస్తవం. అయితే ఇప్పటి నాయకులు కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారని అనడంలో సందేహం లేదు. తామే ఇంత సంపద దోచుకొని తింటుంటే ఇంక బ్రిటీష్ వారు ఎంత దోచుకున్నారో అని ఇప్పటి నేతలు ఆలో చిస్తున్నట్లుగా, ఆశ్చర్యం పొందుతున్నట్లుగా తెలిపారు. ఇది మన రాజకీయ నేతలను ఉద్దేశించి వ్యంగ్య భావమును కలిగేలా చెప్పారు.

రాజకీయ నాయకుల ఎన్నికల మ్యానిఫెస్టో గురించి చెబుతూ...

నీటిపై రాత / మోసపోతూనే జనం / మానిఫెస్టోలు![7]

ప్రజలలో మూఢ నమ్మకాలను ఎండగట్టడానికై...

ఓ ఇంటి ముందు / తుప్పు పట్టిన లారీ / అచ్చొచ్చిందట. [8]

కొందరి నమ్మకాలు చిత్రవిచిత్రంగా ఉంటాయి. ఈ సమయంలోనే పనులు చేయాలి. ఈ రంగుబట్టలు మాత్రమే వేసుకోవాలి. ఈ వస్తువులను మాత్రమే వాడాలి. అని ఇలాంటి అపనమ్మకాల్లో బ్రతుకుతుంటారు. వారి విషయంలో వారు వాస్తవాలను గ్రహించకుండా వారు

నమ్మినదే నిజమని భావిస్తుంటారు. అలాంటివారికి తుప్పు పట్టిన లారీకాలం చెల్లిన, పనికిరాని లేక పాతబడిన స్థితికి సంకేతం. చెప్పాలంటే ఇది ఒక వ్యర్థ పదార్థం. అది ఇంటిముందు అంధవిహీనంగా ఉన్నా అదృష్టం అనే ఒకే ఒక్క కారణంతో దానిని వదిలించుకొవడానికి ఇష్టపడరు. అలాంటి వారి ఆలోచనలను కవి ఈ కవితద్వారా ఎండ గట్టారు. ప్రయోజనం లేని వస్తువులను కూడా అదృష్టం పేరుతో పట్టుకొని వేలాడే మనిషి స్వభావాన్ని చాలా సున్నితంగా వ్యంగ్యం విమర్శించారు.

మనుష్యులలో కొరవడుతున్న మానవ సంబంధాల గురించి వ్యంగ్యంగా...

సిటీలో డాగ్ షో / మనుషుల్ని ప్రేమించే / మనుషులేరి. [9]

సిటీ కల్చర్‌లో కుక్కలను ఇళ్లల్లో పెంచుకోవడం అనేది వారికి గౌరవ సూచకంగా కొందరు భావిస్తుంటారు. కానీ అలాంటివారిలో సాటి మనుషులపట్ల కనీస గౌరవం మర్యాదలను చూపనివారున్నారు. డాగ్ షోలు పెడితే ప్రజలు ఎక్కువగా వెళ్లడం కుక్కలు విశ్వాసానికి, ప్రేమకు మారుపేరుగా నిలుస్తుంటే మనుషులు మాత్రం యాంత్రికంగా మారి తోటివారిని పట్టించుకోకుండా పోవడాన్ని కవి ప్రశ్నించారు. ఈ కవిత జంతువుల ప్రదర్శనమీద ఉన్న ఆసక్తి మనుషుల మధ్య బంధాలను పెంచుకోవడం మీద లేదు అనే ఆధునిక నగర జీవన వైకల్యాన్ని ఎత్తిచూపుతుంది. చాలా తక్కువ పదాలలో ఒక పెద్ద సామాజిక సత్యాన్ని కవిగారు ఆవిష్కరించారు.

ఎన్ని చిక్కునో... / వాగ్దానాల వలలు / ఓట్ల చేపలు.[10]

వాగ్దానాల వలలు అనుటలో రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలను 'వల'తో పోల్చారు. వల అనేది వేటాడడానికి, బంధించడానికి ఉపయోగించే సాధనం. అంటే నాయకుల వాగ్దానాలు ప్రజల సంక్షేమం కోసం కంటే. వారిని తమవైపు తిప్పుకోవడానికి (బంధించు కోడానికి) వేసే ఎరలు అని ఇక్కడ అర్థం. ఓట్ల చేపలు అనగా ఇక్కడ ఓటర్లను 'చేపల'తో పోల్చడం చాలా వ్యంగ్యం ఉంటుంది. చేప ఎలాగైతే ఆహారం (ఎర) ఆశించి వలలో చిక్కుకుంటుందో, ఓటర్లు కూడా వాగ్దానాల ఆశతో రాజకీయ వలలో చిక్కుకుంటున్నారని దీని సారాంశం. ఎన్ని చిక్కునో...ఈ మొదటి వరుసలో ఒక రకమైన ఆందోళన, ఉత్సుకత ఉన్నాయి. ఎన్నికలవేళ ఎన్ని ఓట్లు రాలుతాయో అని నాయకుడి ఆరాటాన్ని, లేదా ఎంతమంది అమాయకులు ఈ వాగ్దానాలను నమ్ముతారో అన్న కవి ఆవేదనను ఇది సూచిస్తుంది. చేపలకు ఆహారం పెడుతున్నట్లు కనిపిస్తూనే వాటిని వేటాడినట్లుగా, నాయకులు సేవ చేస్తున్నట్లు కనిపిస్తూనే ఓట్లను దండుకుంటున్నారనే నగ్న సత్యాన్ని మీరు ఈ మూడు వరసల్లో బంధించారు.

రాజకీయం ఒక వేట - ఓటరు ఒక ఎర" అనే చేదు నిజానికి ఈ కవిత ఒక చక్కని అద్దం. ఎన్నికల వ్యవస్థలో సామాన్యుడు ఎలా ఒక సంఖ్యగా (చేపగా) మిగిలి పోతున్నాడో ఇది వివరిస్తోంది.

ఒక్కొ కవికి / ఎందరేసి అల్లుళ్ళో / కావ్య కన్యలు. [11]

పాతకాలం నుండి కవులు తమ కావ్యాన్ని లేదా గ్రంథాన్ని ఒక రాజుకో, దైవానికో లేదా ప్రముఖ వ్యక్తికో అంకితం ఇవ్వడం ఆనవాయితీ. దీనిని 'కృతి అంకితం' అంటారు. ఈ ప్రక్రియలో కావ్యాన్ని ఒక 'కన్య' (కూతురు)గా, ఆ కావ్యాన్ని అందుకునే వ్యక్తిని 'అల్లుడు' (వరుడు)గా భావించడం ఒక సాహిత్య సంప్రదాయం. కవి తన మేధస్సు నుండి పుట్టిన కావ్యాన్ని తన స్వంత బిడ్డగా (కూతురుగా) ప్రేమిస్తాడు.

ఎందరేసి అల్లుళ్ళో అనడంలో ఇక్కడే అసలైన వ్యంగ్యం ఉంది. సాధారణంగా ఒక తండ్రికి ఒక కూతురు ఉంటే ఒకే అల్లుడు ఉంటాడు. కానీ, ఒక కవి అనేక కావ్యాలు రాసి, ఒక్కో కావ్యాన్ని ఒక్కో వ్యక్తికి అంకితం ఇస్తుంటాడు. అంటే, కవికి ఎంతోమంది అంకిత గ్రహీతలు (అల్లుళ్లు) ఉంటారని కవి చమత్కరించారు. కవి యొక్క సృజనాత్మకతను మరియు ఆయన సామాజిక, ఆర్థిక సంబంధాలను ఇది సూచిస్తుంది. పూర్వం గౌరవం కోసం, నేడు గుర్తింపుకోసం లేదా ప్రయోజనాలకోసం కవులు తమ 'కన్యలను' (కావ్యాలను) ఎందరికో అంకితం ఇస్తున్నారనే పరోక్ష విమర్శ కూడా

ఇందులో కనిపిస్తుంది. సాహిత్య సంప్రదాయాన్ని మానవ సంబంధాల (మామ-అల్లుడు) కోణంలో చూడడం వల్ల ఇది పాఠకుడికి నవ్వును, ఆలోచనను కలిగిస్తుంది.

ఈకవిత "కవియొక్క సృజనాత్మక బాహుళ్యాన్ని మరియు అంకిత సంప్రదాయంలోని విచిత్రమైన స్థితిని" ఎంతో నేర్పుగా ఆవిష్కరించింది. కవిని ఒక 'బహు పుత్రికుడు'గా (చాలామంది కూతుళ్లు ఉన్న తండ్రిగా) చిత్రించడం చాలా సరదాగా ఉంది.

మాస్టార్ మర్యాద / అల్లరి పిల్లలకు / గోడ కుర్చీలు.[12]

ఈ సెన్ ర్యూ కవిత పాఠశాల రోజుల్లోని క్రమశిక్షణను, ఆనాటి విచిత్రమైన 'మర్యాద'లను చాలా చమత్కారంగా గుర్తుచేస్తోంది.

మాస్టార్ మర్యాద - సాధారణంగా 'మర్యాద' అంటే గౌరవించడం లేదా ఆదరించడం. కానీ ఇక్కడ మాస్టారు అల్లరి పిల్లలకు ఇచ్చే 'మర్యాద' అంటే అది శిక్ష అని అర్థం. ఈ పదప్రయోగం కవితలో పదునైన వ్యంగ్యాన్ని నింపింది. గోడకుర్చీలు అల్లరి చేసే పిల్లలకు పూర్వం మాస్టార్లువేసే ఒక విలక్షణమైన శిక్ష ఇది. కుర్చీ లేకుండానే గోడకు ఆనుకుని కుర్చీలో కూర్చున్నట్లుగా గాలిలో నిలబడటం. దీనిని మీరు మాస్టారు వేసిన 'ఆసనం'గా లేదా ఆయన చేసిన 'సత్కారం'గా అభివర్ణించడం గొప్ప చమత్కారం.

సెన్ ర్యూ లక్షణం ప్రకారం ఇది గురువు - శిష్యుల మధ్య ఉండే సంబంధాన్ని, తరగతి గదిలోని వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. అల్లరి చేయడం పిల్లల నైజమైతే, వారిని తనదైన శైలిలో 'గౌరవించడం' (శిక్షించడం) మాస్టారి నైజం.

మొదటి రెండు వరుసలు ఒక ఉత్సుకతను కలిగిస్తే, మూడవ వరుస (గోడకుర్చీలు) ఆ మర్యాద ఏమిటో చెప్పి పాఠకుడి ముఖంలో నవ్వు తెప్పిస్తుంది. ఇది సెన్ ర్యూకి ఉండాల్సిన ప్రధాన లక్షణం. ఈ కవిత "క్రమశిక్షణ పేరిట సాగే గురువుల కఠినత్వాన్ని, పిల్లల అల్లరిని" ఒకే ఫ్రేములో బంధించి, పాత జ్ఞాపకాలను వ్యంగ్యంగా నెమరువేస్తోంది.

పెళ్లి భోజనం / చదివింపుల తంతు / తినే తిండికా...[13]

పెళ్లిళ్లలో ఉండే ఒక సామాజిక ఆచారాన్ని, దాని వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీని చాలా సూటిగా ప్రశ్నిస్తోంది. పెళ్ళిలో భోజనం అనేది ఆతిథ్యానికి ప్రతీక. పిలిచిన వారు ప్రేమతో వడ్డించేది. చదివింపుల తంతు భోజనం చేసిన తరువాత లేదా శుభకార్యం ముగిశాక ఇచ్చే నగదు (మొయి/చదివింపులు). దీనిని 'తంతు' అనడం ద్వారా, ఇది ఒక కృత్రిమమైన పద్ధతిగా మారిందని సూచించారు. తినే తిండికా... ఈ ముగింపు వాక్యం కవితలో ప్రాణం. మనం ఇచ్చే ఆ డబ్బు (చదివింపులు) పెళ్ళివారి మీద ఉన్న ప్రేమతో ఇస్తున్నామా? లేక మనం తిన్న భోజనానికి 'ధర'కట్టి చెల్లిస్తున్నామా? అనే ప్రశ్నను ఇది లేవనెత్తుతుంది. అంటే, ఆతిథ్యం పేరుతో జరిగే పెళ్లి భోజనం కాస్తా, చదివింపుల రూపంలో 'హోటల్ బిల్లు'గా మారిపోయిందనే పదునైన విమర్శ ఇందులో ఉంది.

ఇది మానవ స్వభావంలోని లోభత్వాన్ని మరియు సామాజిక మొహమాటాన్ని ఎండగడుతోంది. ఈ కవిత, "పెళ్లిళ్లలో ఆత్మీయత కంటే ఇచ్చిపుచ్చుకోవడాలకే ప్రాధాన్యత పెరిగిపోతోంది" అనే చేదు సత్యాన్ని వ్యంగ్యంగా వెల్లడిస్తోంది. ఆతిథ్యాన్ని వ్యాపారంగా మార్చిన సమాజంపై ఇది ఒక చక్కని విమర్శ.

**ముగింపు :**

ఇలా అనేక విషయాలను పృథ్వి సెన్ ర్యూ ద్వారా సుమారు 111 సెన్ ర్యూలలో మానవ సంబంధమైన విషయాలలో అనేక విషయాలపై తనదైన శైలిలో వ్యంగ్యాన్ని, విమర్శను జోడించి కొన్నిచోట్ల హాస్య భరితంగానూ, కొన్ని విషయాలలో ఆలోచనాభరితంగానూ 'పృథ్వి సెన్ ర్యూ' లను రచించారు. మామూలుగా 100కుపైగా పద్యాలురాస్తే మనం శతకం అంటాం. ఆవిధంగా పృథ్వీరాజుగారు 111 సెన్ ర్యూలతో "పృథ్వి సెన్ ర్యూ"ను 2002లోనే రచించారు. చిత్రం ఏమిటంటే 2002లో రాసిన విషయాలు 2026 వచ్చినప్పటికీ కొన్ని విషయాలు అదే ధోరణిని కలిగి ఉండడం కొసమెరుపు. తక్కువ అక్షరాలతో కవి చెప్పదలచుకున్న భావాన్ని చెప్పడం వల్ల అది నేరుగా పాఠకుని మస్తిష్కానికి

చేరుతుంది. పాఠకులలో ఆలోచనను రేకెత్తిస్తుంది. "హితేన సహితమ్ సాహిత్యమ్" అన్న ఆర్యోక్తి సార్థకమవుతుంది.

**ఆధారగ్రంథాలు :**


1. Some Senryu about Go - William Pinckard
2. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వానా శాస్త్రి
3. తెలుగు హైకు - ఒక పరిశీలన - సత్యశ్రీనివాస్ (స శ్రీ)
4. పృథ్వి సెన్ ర్యూ - తలతోటి పృథ్విరాజ్


★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# తెలంగాణ ప్రతిబింబ జానపద కళారూపం – తుపాకి రాముడు / పిట్టల దొర



- కర్నె మల్లికార్జున్
ద్వితీయ సంవత్సరం, పరిశోధక విద్యార్థి, ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురం.

**వ్యాస సంగ్రహం**

తుపాకి రాముడు లేదా పిట్టల దొర తెలంగాణ జనజీవితంతో ముడిపడిన ప్రముఖ జానపద కళారూపం. ఈ వేషాన్ని ప్రధానంగా బుడిగె జంగాల వారు ప్రదర్శించే వారు. సమాజంలోని చెడును వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, మంచిని చెప్పే వైతాళికుల్లా ఈ కళాకారులు ప్రజలను మేల్కొలిపేవారు. హాస్యం జానపద కళల్లో ముఖ్యమైన అంశం కాగా, తుపాకి రాముడు రూపం హాస్యంతో పాటు సామాజిక విమర్శను సమర్థంగా మేళవిస్తుంది. చారిత్రకంగా ఈ కళారూపం నిజాంల పాలన, బ్రిటీష్, ఫ్రెంచ్ సైనికుల ఉనికి ప్రభావంతో ఆవిర్భవించిందని పరిశోధకుల అభిప్రాయం. అప్పటి పాలకుల వేషధారణ, ఆయుధాలు ప్రజలకు విచిత్రంగా అనిపించడంతో, వాటిని వ్యంగ్యంగా అనుకరిస్తూ ఈ వేషం రూపుదిద్దుకుంది. పాలకుల నియంతృత్వాన్ని ప్రశ్నించే సాధనంగా ఇది క్రమంగా మారింది. పూర్వకాలంలో 'వెంకట్రాముడు' అనే కళాకారుడి వల్ల ఈ వేషం విస్తృతంగా ప్రసిద్ధి చెందగా, తరువాత 'తుపాకి రాముడు'గా వ్యవహరింపబడింది. కాకులను గురిపెట్టి 'ఢాం' అని శబ్దం చేయడం వల్ల 'పిట్టల దొర' అనే పేరు వచ్చింది.ఈ జానపద కళారూపం ఒక్కరే ప్రదర్శించే వైయక్తిక రూపం. ఖాకీ రంగు పాత దుస్తులు, టోపీ, కర్ర తుపాకి, జోలె, చిరిగిన మేజోళ్ళు, పాత బూట్లు వంటి ప్రత్యేక వేషధారణతో కళాకారుడు సమాజంలో ఒక విచిత్రమైన పాత్రలా కనిపిస్తాడు. యుద్ధ పరాక్రమం, బంగ్లాల నిర్మాణం, విందుల ఏర్పాట్లు, గల్లా వసూలు వంటి కల్పిత ఘట్టాలను హాస్యంగా వివరిస్తూ ప్రజలను అలరిస్తాడు. ఈ ప్రసంగంలో అతడు తనను రాజుకు అత్యంత సన్నిహితుడిగా, అన్నీ తానే నిర్వహిస్తున్నట్టు గొప్పగా చెప్పుకుంటాడు.వినోదంతో పాటు సమాజంపై వ్యంగ్య దృష్టిని కలిగించే ఈ కళారూపం తెలంగాణ గ్రామీణ సంస్కృతిలో విశిష్ట స్థానం సంపాదించుకుంది. ప్రజలను నవ్విస్తూ ఆలోచింపజేసే ఈ జానపద కళారూపం ఒక సామాజిక విమర్శ సాధనంగా కూడా విలువైనదిగా నిలిచింది.

**కీలక పదాలు :**

తుపాకి రాముడు, పిట్టల దొర, తెలంగాణ జానపద కళ, బుడిగె జంగాలు, జానపద వేషధారణ, హాస్యం, సామాజిక వ్యంగ్యం, ప్రజావినోదం, గ్రామీణ సంస్కృతి, నిజాంల పాలన, బ్రిటీష్, ఫ్రెంచ్ ప్రభావం, నియంతృత్వ విమర్శ, వెంకట్రాముడు, వైయక్తిక కళారూపం, కర్ర తుపాకి, జోలె, ఖాకీ దుస్తులు, యుద్ధ పరాక్రమం, బంగ్లాలు, విందుల వివరణ, గల్లా వసూలు, ప్రజా మేల్కొలుపు, సాంస్కృతిక వారసత్వం, ప్రజా చైతన్యం.

**ఉపోద్ఘాతం**

తెలంగాణ జన జీవితంతో పెనవేసుకున్న జానపద కళారూపం పిట్టల దొర. సమాజంలో మంచిని చెపుతూ, చెడును వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, సమాజాన్ని మేల్కొలిపే నిజమైన వైతాళికులు ఈ తుపాకి జానపద కళారూపం. ఈ కళారూపాన్ని బుడిగె జంగాల వారు ప్రదర్శించేవారు. మొదటగా కుచిపూడి బాగవతుల వారు ఈ జానపద వృత్తిని ఆశ్రయించి జీవనం కొనసాగించేవారు. ఆనాటి తెలంగాణ సమాజంలో పగల్బాలు పలికేవారు తరచుగా తారసపడే రోజుల్లో అలాంటి కోతల రాయుళ్ళను ఎండగట్టి వారి నిజ స్వరూపాన్ని ఆనాటి సమాజానికి భహిర్గతం చేసేవారు. ఈ వేషం వేసే వారిని చూసి నవ్వుకోవడం సమాజానికి పరిపాటి కానీ వారు చెప్పే విషయాలను విని కొందరైన ఆలోచించే వ్యక్తులు లేకపోలేదు సమాజంలో. చాల జానపద కళారూపాలలో హాస్యం పోషించాబడుతుంది. కవిత్వంలో కొంతైన బూతు లేకపోతే కవిత్వాన్ని తిరస్కరించే వారు కూడా లేకపోలేదు. అలాంటిది జానపద కళారూపాలలో హాస్యానికి ప్రత్యేక మైన స్థానం కల్పించారు జానపదులు. తోలుబొమ్మ లాటలో, వీధి భాగవతాల్లో, జంగం కథల్లో, హరి కథల్లో హాస్యాన్ని పోషించడానికి ప్రత్యేకమైన పత్రాలు ఉండేవి.

**తుపాకి రాముడు వేషధారణ**

ఈ తుపాకి రాముడి జానపద కళారూపంలో వేష ధరణ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. చరిత్రక నేపథ్యంగా చూసుకున్నా, సమాజ సంస్కృతి, సాంప్రదాయబద్ధంగ చూసిన ఈ జానపద కళారూపం వాటిలో ప్రతిబింబిస్తుంది. తుపాకి రాముని వేషం ధరించేవాడు ఖాకీరంగు పాత ప్యాంటు, ఆదే రంగు పాత చొక్కా, తలమీద ఇంగ్లీషు వాళ్ళు ధరించే టోపి, భుజం మీద కర్ర తుపాకితో, ఎడమ భుజానికి జోలె వేసుకొని, ఒక కాలి ప్యాంటు చివరను పైకి మడుస్తాడు. కొంతమంది వేషంలో చిరిగిన మేజోళ్ళు, పాత బూట్లు తొడుక్కుని, జేబులో బీడీలు పెట్టిన సిగరెట్ పాకెట్టు పెట్టుకొని విచిత్రమైన వ్యక్తిల సమాజానికి కనిపిస్తాడు. దాదాపు తెలంగాణలోని అన్ని జిల్లాలలో వీరు కనిపిస్తారు. పూర్వ కాలంలో 'వెంకట్రా ముడు' అనే బుడిగె జంగం కళాకారుడు ఈ తుపాకి రాముడు వేషం ధరించి సమాజంలో తనకంటు గొప్ప స్థానాన్ని ఏర్పరచుకున్న కారణంగ ఈ జానపద కళా రూపంలో వేషం వేసే ప్రతి ఒక్కరిని 'తుపాకి వెంక ట్రాముడు' అని పిలవడం పరిపాటయ్యింది. రాను రాను విభిన్న పాటాంతరాల సమన్వయంతో 'వెంకట' అనే పదం జారిపోయి తుపాకి రాముడుగా సమాజంలో వ్యవహారం య్యింది. ఈ తుపాకి రాముడు జానపాద కళారుపం రూపం వైయుక్తిక కళారుపం ఒక్కరే ఈ జానపద కళా రూపం ప్రదర్శిస్తారు. తన దగ్గర ఉన్న కర్ర తుపాకితో కాకులు మొదలైన పక్షులకు గురిపెట్టి 'ఢాం' అని నోటితో శబ్దం చేస్తూ ఆందరినీ నవ్విస్తుంటాడు కాబట్టి క్రమంగా అతన్ని 'పిట్టల దొర'అని పిలవటం మొదలయింది. తెలం గాణ సమాజంలో 'లత్కోర్ సాబ్' అనే పేరుతో కూడా ఈ జానపద కళారూపం ప్రసిద్ధి.

**చారిత్రక నేపథ్యం**

చరిత్రలో మన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక్షంగా నిజాంల పరిపాలనలో కొనసాగిన, సైన్య సహాకార ఒడంబడిక కారణంగా మరియు నిజాం సంస్థానంలో రాజకీయ వారసత్వాల కారణంగా మన తెలంగాణ ప్రాంతంలో ఫ్రెంచ్, బ్రిటీష్ వారు ఉన్నారు. వారు సంస్థా నాదీసుల వ్యతిరేక పోరాటాలను అణచివేసేవారు. వారి దగ్గర ఉన్న ఫిరంగులు, తుపాకులు వారి వేషాధారణ అనేవి అప్పటి సమాజానికి చిత్రంగానే ఉండేది బహుశా వారి కారణంగా ఈ జానపద కళారూపం సమాజంలో వారి నియంత పరిపాలనను ప్రశ్నించేదిగా మొదలయి క్రమంగా రూపాంతరం చెంది ఉండవచ్చునని పరి శోదకుల మాట. తుపాకి రాముడు తన ప్రసంగాన్ని యుద్ధ పరాక్రమంతో మొదలు పెట్టి, దేశాన్ని పరి పాలించే రాజువద్ద ఉన్న మంత్రులను పరిచయవాక్యం చేసి, అందులో అందరికంటే తానే రాజుకు అత్యంత సన్నిహితుడనని, రాజు తన సలహా తీసుకోకుండ ఏ పని తలపెట్టడని, తను లేకుంటే రాజుకు ఏ పని చేతకాదని చెప్పుకుంటాడు. తాను గల్లా వసూలుకు బయలు దేరానని, ప్రజలందరికీ 'బంగ్లా'లు కట్టిస్తున్నానని, తన

బంగ్లా(బంగాళా) వద్ద ప్రజలకు విందు ఏర్పాటు చేశానని, ఆ విందు ఏర్పాట్లను వివరిస్తాడు. తన వద్ద ఉన్న బంగారాన్ని కుక్క ముట్టితే బావిలో పరవేశానని, మీకు కావాలంటే మేలు రకానికి వడ్లను పంపిస్తానని తన వద్ద ఉన్న వరి రకాలను పేర్కొంటాడు. తన అత్త పెళ్ళి కోసం గల్లా వసూలు చేస్తున్నాని, దేశంలోని గొప్ప గొప్పవాళ్ళు తన అత్త పెళ్ళికి వస్తున్నారని. పెళ్ళి ఏర్పాట్లు గొప్పగా చేస్తున్నాని చెబుతాడు. కాబట్టి ఊళ్ళో వాళ్ళంతా వెంటనే ఇంటికి మానెడు, ఇంటికి మానెడు ధాన్యం కొలవాలని పురమాయిస్తాడు. హాస్యం పుట్టించే విధంగా పైన పేర్కొన్న ఘట్టాలకు సంబంధించిన మాటలు వల్లిస్తూ, వచికానికి అనుగుణమైన ఆంగికాన్ని అభినయిస్తాడు. ఈ వేషానికి సంబంధించిన ప్రసంగపాఠానికి మించి, ప్రజల మెప్పు పొందటంలో విజయం సాధిస్తాడు.

**తుపాకి రాముడు ప్రగల్భాలు**

తుపాకి రాముడు వస్తు వస్తూనే యుద్ధ వాతావరణాన్ని వర్ణిస్తాడు. "చలోప్. చలోప్. ఫ్రెండియాం. యస్ యస్. పుస్ పుస్. నాట్ పూట్. రైట్ రైట్. జల్ది ఉటాయించాలె. ఇక్కడ జప్తి ఉటాయించాలె. గోలిడువాలె ఇక్కడ. గుండిడువాలె. సర్కార్ ఉక్కు దెచ్చినిపుడు. దండు వచ్చి ఆగితే దండుమీద్కి లడాయికి జేసిన్నంటే.... ఒక్కొక్క గుండిడ్సి పెట్టెఇప్పుడు. గుండువొయ్యి గుండ్లపల్లి చెరువుల వడ్తే నేనువోయి తుంగమడ్గుల పడ్డ. అంత పెద్ద లడాయి జేసిన్నంటె యిప్పుడు, నా భయాన్కి దండంతా దెంకపొయ్యింది." అంటూ తన ప్రతాపాన్ని నవ్వు పుట్టించే విధంగా చాటుకుంటాడు. ప్రజలకు తాను కట్టించే బంగ్లాల గొప్పతనాన్ని ఈ విధంగా తెలియజేస్తాడు: "ఇక్కడ ఊరి బైటయిపుడు సర్కారి బంగ్లల్ గట్టిసున్న. ఒక్కొక్కటి బంగ్లలంటె.పెద్దపెద్ద బంగ్లలు వడ్తుతున్నాయ్. వీడంత్రాలబంగ్లలు. బంగ్లకొక్క లక్షరూపాయల్కర్సైపోతున్నయ్.జద్దాల జిలేమాల్.... గాలివెడ్తె గలగల. వానవడ్తె జలజల... తుంగవివాసాలు... వరిగడ్డి దూలాలు. వర్కాకు కప్పు, ఏపెవినిచ్చెన్లు, మీదికెల్లివానవడ్తవుంటె, బంగ్లాకింది కెల్లి వాననీల్లు పడిపోతున్నాయ్. అటువంటి గట్టి బంగ్లలు గట్టిపిస్తున్న యిపుడు...." అంటూ అపూర్వమైన, విచిత్రమైన బంగాళాల నిర్మాణాన్ని వివరించి, వినోదం కలిగిస్తాడు. బంగ్లావద్దయిచ్చేవిందువిశేషాలనుఇలాతెలుపుతాడు: "బంగ్లకాడ దావత్జెయ్యనింకె బియ్యంగొండవొయిన. చెరువుల నానబొసిన తూము కింద మంటబెట్టిన. పాట్టు పొలావ్ జేసిన. తౌడుచా య్జేసి పెట్టిన. చాలామందిని పిలువనంపిన బంగ్లకాడికి బోజనాలకు. మొకంకడుక్కోని రమ్మంటే, మొకంకడుక్కోకనే వొచ్చింద్రు బోజనాలకు బంగ్లకాడికి. వాండ్లకు ఏమి కూరగాయలు వొండి పెట్న అనుకున్నావు మారాజ. అటువంటి కూరగాయలు మీరు గూడంగఎన్నడు రుచిచూసిండరు మారాజ. అంతమంచి కూరగాయలు జేపిచ్చిన. పొవ్వాకిత్తుల ఫాగుసేపిచ్చిన, గాంచునూనె తాలింపేసిన. ఒక సంచి ఉప్పుబోనిన, ఒకమిరపకాయేసిన మారాజ. ఒక బన్తయాపకాయ దెచ్చిన. పచ్చిపులుసు పిసికి పెట్టినాను వాండ్లకు పొట్ట నింద అన్నం తినాలంట నిజమ్మాకేమొ ఇస్తర్లెసిన, తుమ్మాకే మొడొల్లలుగుట్టిచ్చిన. ముగ్గురి నడుమ ఒక్క మెతుకు ఇర్సి పెట్టిన. పొట్ట నిండడింట వుండరు. పొట్టమీద బట్టేసుకొని వచ్చింద్రు. బట్టెందు కంటెదిష్టి తగులకుంట మారాజ. మిగిలిన అన్నమంత పెంట మీద పారేస్తవుంటె కుక్కలుగూడంగ దింటలేవు..." అంటూ కనీ వినీ ఎరుగని రీతిలో భోజన పదార్థాలను వడ్డించిన, అద్భుతమైన విందును నవ్వులూరే విధంగా గబగబా చెప్పుకుపోతాడు. ఈ విధంగా తుపాకిరామునివేషం, పల్లెపజలకు ఆనందాన్ని, హాస్యాన్ని అందిస్తూ, జానపదకళలలో విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకుంది.

**ముగింపు**

తుపాకి రాముడు లేదా పిట్టల దొర తెలంగాణ జనజీవితంతో ముడిపడిన విశిష్టమైన జానపద కళారూపం. హాస్యాన్ని ఆయుధంగా చేసుకొని సమాజంలోని చెడును ఎండగట్టడం, పాలకుల నియంతృత్వాన్ని వ్యంగ్యంగా ప్రశ్నించడం, ప్రజలను నవ్విస్తూ ఆలోచింపజేయడం ఈ కళారూపం ప్రధాన లక్షణాలు. బుడిగె జంగాల వంటి వర్గాల జీవనాధారంగా కూడా ఈ వేషం ఒకనాడు నిలి

చింది. ప్రత్యేక వేషధారణ, కర్ర తుపాకి, జోలె, విచిత్రమైన మాటతీరు, కల్పిత యుద్ధ ఘట్టాలు, బంగ్లాల నిర్మాణం, విందుల వర్ణనలు వంటి అంశాలతో ఈ కళారూపం పల్లె ప్రజలకు అపారమైన వినోదాన్ని అందించేది.కానీ కాల క్రమంలో ఈ జానపద కళారూపం ఆదరణ కోల్పోయి నేడు దాదాపు కనుమరుగయ్యే స్థితికి చేరుకుంది. ఆధునిక వినోద మాధ్యమాలు, సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా ప్రభావం వల్ల గ్రామీణ ప్రజల అభిరుచులు మారాయి. ఫలితంగా పల్లె కళలకు, ముఖ్యంగా తుపాకి రాముడు వంటి వైయక్తిక జానపద కళారూపాలకు ఆదరణ తగ్గింది. ఈ వేషాన్ని ప్రదర్శించే వ్యక్తులు క్రమంగా కరువయ్యారు. యువత ఈ కళను నేర్చుకునేందుకు ముందుకు రాకపోవడం, దీనిని జీవనోపాధిగా భావించ లేని పరిస్థితులు ఏర్పడటం కూడా ఈ కళారూపం అంత రించడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.తుపాకి రాముడు కళారూపానికి ప్రభుత్వ గుర్తింపు లేకపోవడం దాని భవిష్యత్తును మరింత ప్రమాదంలోకి నెట్టింది. గుర్తింపు లేకపోవడం వల్ల కళాకారులకు ఆర్థిక భరోసా లేదు, శిక్షణా కేంద్రాలు లేవు, పరిశోధనపత్రికలలో ప్రాధాన్యం తక్కువైంది. ఇతర జానపద కళారూపాల మాదిరిగా దీనిని ప్రోత్సహించే విధానాలు ఏర్పడకపోవడం వల్ల ఈ కళ సమాజపు జ్ఞాపకాలలో మాత్రమే మిగిలి పోతున్నది. అయితే తుపాకి రాముడు జానపద కళా రూపం తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో అత్యంత ప్రాముఖ్యమైనదిగా నిలుస్తుంది. ఇది కేవలం వినోద రూపం మాత్రమే కాదు,ఒక సామాజిక విమర్శ సాధనం, ప్రజా చైతన్యాన్ని రగిలించిన కళారూపం కూడా. అందువల్ల ఈ కళను పునరుజ్జీవింపజేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, సాంస్కృతిక సంస్థలు, పరిశోధకులు, యువత అందరిపై ఉంది. డాక్యుమెంటేషన్, శిక్షణా శిబిరాలు, పాఠ్యపుస్తకా లలో చేర్పు వంటి చర్యల ద్వారా ఈ కళను తిరిగి ప్రజల ముందుకు తీసుకురావాలి. అలా చేయగలిగితే, తుపాకి రాముడు/పిట్టల దొర కళారూపం మళ్లీ తెలంగాణ సంస్కృతిలో తన విశిష్ట స్థానాన్ని సంపాదించగలదు.

**ఉపయుక్తగ్రంథ సూచి**


1. రాధాకృష్ణమూర్తి, మిక్కిలినేని. 1992. తెలుగు వారి జానపద కళారూపాలు. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం.
2. రామరాజు, బి. 1958. తెల్నుగుజానపదగేయ సాహిత్యము.హైదరాబాదు: ఆంధ్ర రచయితల సంఘం.
3. కృష్ణకుమారి, నాయని. 2001.ఆంధ్రప్రదేశ్ జానపద సాహిత్యము, సంస్కృతి. న్యూఢిల్లీ: నేషనల్ బుక్ ట్రస్ట్.
4. నాజర్, షేక్. 1997. జాతి జీవితం-కళాపరిణామం. గుంటూరు: బాబు రిప్రో గ్రాఫిక్స్.
5. వెంకట్రామయ్య, రాసాని. 1992. జానపద గేయాలలో పురాణాలు(రామాయణ భారత భాగవత పౌరాణిక గేయాల సంకలనం). తిరుపతి: జనహిత పబ్లికేషన్స్.
6. కృష్ణశ్రీ. 1901. దేశీ సారస్వతము స్త్రీల రామాయణపు పాటలు. హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్తు.


★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# దళిత వస్తువును విప్లవ శైలిలో చెప్పిన సృజనాత్మక దార్శనికుడు కలేకూరి ప్రసాద్



– సి. బాలకృష్ణమూర్తి

పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు అనువాద అధ్యయన శాఖ,

ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

నేను ఎప్పుడు పుట్టానో తెలియదు గానీ
వేల ఏళ్ళ క్రితం ఈ గడ్డమీదనే చంపబడ్డాను.
పునరపి మరణం పునరపి జననం.
నాకు కర్మ సిద్ధాంతం తెలియదు గాని
మళ్లీమళ్లీ మరణించిన చోటనే పుడుతున్నాను.

నేను జన సమూహాలగాయాన్ని గాయాల సమూహాన్ని
తరతరాలు గా స్వతంత్ర దేశంలో అస్వతంత్రుణ్ణి
అవమానాలకు, అత్యాచారాలకు,
మానభంగాలకు, చిత్రహింసలకు గురై
పిడికెడు ఆత్మగౌరవం కోసం తలెత్తిన వాణ్ణి
ధన మధాంధ కులోన్మత్తుల రాజ్యంలో
బతకడమే ఒక నిరసనగా బతుకుతున్న వాణ్ణి
బతికేందుకు పదేపదే చస్తున్న వాణ్ణి
నన్ను బాధితుడని పిలవకండి
నేను అమరుణ్ణి, నేను అమరుణ్ణి, నేను అమరుణ్ణి!

అంటూ తానెవరో తన మూలాలు ఏదోచెప్పుకున్న అసాధారణ ప్రజాకవి కలేకూరిప్రసాద్. తన సృజన రహస్యాన్ని ప్రకటించిన వాడు. దళిత, బహుజన, ఆదివాసీ సమూహాల గాయాలకు గొంతుకనిచ్చి మూడు దశాబ్దల పాటు పీడిత వాణిని వినిపించిన కవన పిల్లన గ్రోవి కలేకూరి ప్రసాద్ అందుకే గాయాలనే స్వర మాతృకలుగా మార్చుకుని విప్లవ దళిత ఉద్యమాల దారిలో పెను చేతనా ప్రవాహమై, పోరుపాటల జలపాతమై ప్రతిధ్వనించాడు. కలేకూరి ప్రసాద్ మనసున్న కవి మట్టి చేతులను ముద్దాడిన కవి. కన్నీటికి కారణాలు వెతకగలిగిన పరిశోధకుడు. ఆ కన్నీటిని దూరం చేయడానికి నిత్యం మార్గాలు వెతికే అన్వేషి. ఆ మార్గాలు అంబేద్కర్ చూపించిన దారిలోనే ఉన్నాయని నమ్మి పయనించిన వాడు దుర్మార్గాన్ని సహించలేని ఆగ్రహం ఆయనది. అలాంటి వాడు కనుకనే కర్మభూమిలో పూసి విరిసి విరియకుండానే కట్నపు జ్వాలలకు బలైపోతున్న చిన్నారి చెల్లెల్ల కోసం కన్నీటి జలపాతం అవుతాడు . కష్టజీవులందరూ కలిసిపోయి హాయిగా నవ్వుకునే రోజు రావాలని కోరుకునే గొప్ప స్వాప్నికుడు కలేకూరి.ఈయన యువకగా మొదలై శబరిగా, సంఘమిత్రగా, కావనగా, సంచారిగా, అరుంధతిగా పరిచయమవుతాడు. దళిత బహుజన ఉద్యమాలలో పెన వేసుకొని ఎన్నో పుస్తకాలు, కవితలు, పాటలు, వ్యాసాలురాశాడు. ఏ పుస్తకం పట్టుకున్న ఏ వ్యాసం చదివిన కలేకూరి మనసు స్పష్టంగా కనిపిస్తుంది.

తెలుగు సాహిత్య లోకంలో దళిత ధిక్కారకవిగా, ప్రజాపాటల రచయితగా, దళిత విప్లవ ఉద్యమకారుడిగా, సృజన కారుడిగా, సామాజిక పత్రికల సంపాదకుడిగా,

అనువాదకుడిగా, రాజకీయ విశ్లేషకుడిగా, సాహితీ విమర్శకుడిగా, మార్క్సిస్టుగా, మావోయిస్టుగా, అంబేద్కరిస్టుగా, ఆప్త వాక్యంగా, స్నేహ కరచాలనంగా, ఉద్యమ యువకుడిగా ఇలా బహుముఖంగా విస్తరించిన మేధావి కలేకూరి ప్రసాద్. విప్లవోద్యమం నుండి దళిత ఉద్యమం దాకా స్త్రీలు, మైనారిటీలు, ఆదివాసి, తెలంగాణ, దండోరా ఉద్యమాలకు బాసటగా ఉంటూ తనని తాను నిత్య ప్రజాస్వామికుడిగా ఆవిష్కరించుకుంటూ అన్ని ప్రత్యామ్నాయ, ప్రజా ఉద్యమాలకు మీటింగ్ పాయింట్ కలేకూరి ప్రసాద్.

హిందూ మతోన్మాద సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా బిగించిన ఉక్కుపిడికిలి కలేకూరి. ఈ తెలుగు నేలపైన మాత్రమే కాకుండా ఈ దేశంలోని, ప్రపంచంలోని అన్ని ప్రజాస్వామిక ఉద్యమాలకు గొంతు కలిపిన కవి అస్తిత్వ ఉద్యమాలన్నింటిని మనస్ఫూర్తిగా కౌగిలించుకొని వాటికంటూ స్ఫూర్తినిచ్చిన ప్రజల మనిషి. ముస్లిం మైనారిటీ, క్రైస్తవ మైనారిటీ, మాదిగ దండోరా, బీసీ ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమాలు, స్త్రీల ఆదివాసీల ఉద్యమాలకు కొండంత అండగా నిలిచిన ఉద్యమ రచయిత కలేకూరి ప్రసాద్.

కారంచేడు దళిత పోరాటం నుండి లక్షింపేట పోరాటం వరకు క్రియాశీలకంగా అన్ని దళిత ఉద్యమ పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొనడమే కాక అన్ని సాహితీ ప్రక్రియల్లో తనదైన ముద్ర వేస్తూ ఒక నూతన మానవీయ సమాజం కోసం ఒక స్వాప్నికుడుగా బతికినవాడు కలేకూరి. ఈ కలల ప్రపంచంలో పీపుల్స్ వార్, దళిత మహాసభ, బహుజన్ సమాజ్ పార్టీ, బహుజన రిపబ్లికన్ పార్టీ, మహాజన పార్టీ .... మన బతుకులు బాగు చేయడం కోసం ఒక్క అడుగైన ముందుకు పడితే బాగుంటుందని ఆ పార్టీల పరిమితి తెలుసుకుని ఆ పార్టీలతో కలిసి నడిచాడు. గుండె నిండా గాయాల్ని మోసుకుంటూ ఎవరికి కనిపించకుండా దాచుకున్నోడిలా నిరాశనే దరి చేరనివ్వని నిండు మనిషిగా రగిలిపోయే ఉద్యమ రణనినాదంగా తన జీవితాన్ని సాహిత్యాన్ని రచనలని మలుచుకున్నాడు. అట్లాగే జీవితానంత ఇప్పుడే ఈ క్షణంలోనే అనుభవించాలనుకుంటాడు. శరీరంలోని ప్రతి కణం పులకరించి పోవాలనుకునేవాడు కలేకూరి ప్రసాద్. జీవితంలో ఎంత అరాచకంగా ఉన్నట్టు కనిపిస్తాడో అదే సాహిత్యంలోనూ తన రచనల్లోనూ ఎంతో నిక్కచ్చిగా రాజకీయ నిబద్ధతతో ఉంటాడు. గాలివాటంగా ఎప్పుడు ఉండడు. కెరీరిస్టుగా ఉండటమంటే అసహ్యం . భద్రమైన బతుకుల్లో ఒక్క క్షణం కూడా ఉండటానికి ఇష్టపడడు. ఆత్మగౌరవమనే ఆయుధాన్ని ఎప్పుడు తన వెంట బెట్టుకొని తిరిగే సంచార సాహితీ జీవి . దళితుడు అంటే ఏ సంకోచాలు, భయాలు లేకుండా ఊరి మధ్యన నిలువుగా నుంచున్న అంబేద్కర్ విగ్రహం లా ఉండాలనుకుంటాడు. దళితులు అంటే సృజనాత్మకత, సాహసికత సొంత హక్కుగా ఉండేవాడంటాడు. కుల వ్యవస్థ, హిందూ మతము మనుధర్మంగా ఈ భారతీయ శ్రమజీవులపై రుద్దిన అమానవీయత,అణచివేత, దోపిడి మీద తిరుగుబాటు చేయడమే దళితత్వంగా కలేకూరి ప్రసాద్ నమ్మాడు అది దళితుల హక్కుగా కూడా భావించాడు. తన అన్ని రచనల్లోనూ ఈ దిక్కారమే కేంద్రంగా ఉంటుంది. దళిత జీవన సాంద్రతను గాయపడ్డ గుండెల్లో ఉండే భావోద్వేగాలనీ, ఎగిసిపడే ఆవేశాల్ని పిడికెడు ఆత్మగౌరవం కోసం అంటూ అక్షరాల్లో ఆవిష్కరించే పనిలో మునిగిపోయిన కవి కలేకూరిప్రసాద్.

“అవమానం ఈ దేశంలో ఈ రాష్ట్రంలో విరగపండే సంపద”ని గుర్తించిన కలేకూరి ఈ అమానవీయమైన పంటను తగలబెట్టేందుకు కావలసిన అంత పదసామగ్రిని పోగుచేసి కవిత్వంగా కవితలుగా, పాటలుగా, వ్యాసాలుగా చేసి ఆ పదాల చేత యుద్ధకవాతు చేయించాడు. ఆయన ఎక్కడ గాని రాయడం కోసం కవిత్వం రాయలేదు. ఏం చేసినా ఏమి రాసినా అది ఒక మహోన్నత ఉద్యమం కోసమే. ఆ ఉద్యమాన్ని దళిత జన విముక్తి కోసం జీవితం సాహిత్య సృజన ఉద్యమంలో మధ్య గీతలు జరిపేసి సాహిత్యాన్ని జీవితమంతా గొప్పగా జీవితాన్ని సాహిత్యంగా చేసిన గొప్ప రొమాంటిక్ కలేకూరి ప్రసాద్. దళిత కవుల్లో బలమైన గొంతుక కలేకూరిది. తన రచనలన్నీ పోగుచేసి పుస్తకాలేసు కోకపోవడం వల్ల యూనివర్సిటీలకు

పరిశోధకులకు చేరకపోవచ్చునేమో కానీ ఉద్యమ రాజకీయాల్లో ఉన్న వాళ్ళకి కలేకూరిది హృదయ సంబంధం. జనాల మధ్యలో ఉన్నవాడిని జనాల గుండెల్లో నాటుకు పోయిన వాడిని జనాలకు పరిచయం చేయడం చాలా కష్టమైన పని. కలేకూరి యొక్క రచనలను ఏ కొలమానాలతో చూడాలి అన్నది మరో సవాలు ఆయన రచనలన్నీ కవిత్వంతో నిండిపోయి ఉంటాయి. తెలుగు సాహిత్యంలో కవిగా ఎన్నో ప్రత్యేకతలు ఉన్నవాడు. చెప్పే విషయాన్ని స్పష్టంగా సూటిగా గుండెల్లో గుచ్చేలా చెబుతాడు మనకు తెలిసిన పదాల్ని ఎలక్ట్రిఫై చేసి జనం మీదికి వదులుతాడు. కవిత్వంలో యుద్ధానికే సై అంటాడు కాంప్రమైజ్ లు ఉండవు కన్నీళ్లు ఉండవు జాలి చూపుల కోసము వెతుకులాట ఉండదు. ప్రత్యామ్నాయ పురాణ ప్రతీకల మధ్య దాక్కోవటం ఉండదు. అంతా వర్తమానంలోనే పిడికెడు ఆత్మగౌరవం కోసం తలెత్తి చరిత్ర పుటల్లోకి సుందర భవిష్యత్తునై పరివ్యాపిస్తాను అంటాడు జీవన రవళిని వినిపించే వెదురు వనాన్నై వికసిస్తాను అంటాడు. ఒక పెనుమంటలా పెనుగులాటనై మళ్లీ మళ్లీ ఈ దేశంలోనే ప్రభవిస్తాను అంటాడు.

సామాన్య జనానికి కలేకూరి ప్రసాద్ పేరు తెలియక పోవచ్చు కానీ ఆయన రాసిన పాటలన్నీ తెలుసు. వరకట్న హత్యల మీద రాసిన "కర్మభూమిలో పూసిన ఓ పువ్వా" రైతుల ఆత్మహత్యల మీద రాసిన "భూమికి పచ్చని రంగేసినట్టు" ఇవి ప్రజల్లో బాగా పాపులర్ అయ్యాకే శ్రీరాములయ్య సినిమాలో పాటలయ్యాయి. అదే విధంగా "కుమిలిపోయిన నలిగిపోయిన చుండూరు గుండెల గాయం", "దళిత సాగుతున్న సైనిక శపథం/ ఆవేదనంతా పోరాట సెగలై ఊరూరా చుండూరై మండుతుందిలే / రక్తధారలే ఉదయ తారలై వికసించులే ఆత్మగౌరవం / దళిత" అన్న పాట ఎప్పటికీ దళిత పోరాట పాటే చర్చిలో పాడుకునే క్రైస్తవ పాట బాణిలో ఈ పాట దళితులకి మరింత దగ్గరయింది పల్లె పల్లెనా దళిత కోయిల బతుకు పాట పాడుతుండగా, గుండె గుండెనా పోరు పుట్టగా బతుకులోన పొద్దు పొడిచి వెలుగు నిండగా /ఆహా సాగే పేదోళ్ల జాతరా ఓహో కూలి గుండెల్లో పండగ ఇది ఒక దళిత మార్చింగ్ సాంగ్. దళితాకాసపు ధృవతార మాకవి కోకిల జాషువా/ చీకటి ముసిరిన బతుకుల్లో పొడిచిన కవితా సూర్యుడా/ పీడించే కుల భూతంపై వేధించే మత సంస్కృతిపై /కవితా యుద్ధం ప్రకటించి సలసల కాగే కన్నీరే కవితల ఖడ్గం చేసావా అనేటువంటి పాట జాషువా మీద ఒక అద్భుతమైన పాట. ఎందుకమ్మా చందమామ కన్నీరెడతావు/ కన్నీరే కత్తులు చేసి అందివ్వాలమ్మ/ ఆడినావు పాడినావు పుట్టినింట పెరిగి నావు/ సుద్దులెన్నో మూటగట్టి మెట్టినింటి కంపినావు/ దారి తప్పిపోయావని చందమామ హడలిపోయి ఏడవకమ్మ చందమామ అన్న పాట అత్తవారింటిలో బాధపడుతున్న కొత్త కోడళ్ళ యొక్క బాధలను ఆవిష్కరించిన పాట.

కలేకూరి ప్రసాద్ కవిత్వము, పాట, వ్యాసాలు ఒక ఎత్తైతే తాను చేసిన అనువాదాలు తెలుగు మేధో లోకానికి మరింత దగ్గరైనాయి. తాను ఎంచుకున్న అనువాదాలన్నీ ఎంతో సామాజిక ప్రయోజనం ఉన్నవి. మనల్ని ఆలోచింపచేసేవి. కలేకూరి చేసినా అనువాదాల్లో స్వామి ధర్మ తీర్థ చేసిన హిందూ సామ్రాజ్యవాదం (1998), (History of Hindu imperialism), అరుంధతి రాయ్ రాసిన ఊహలు సైతం అంతమయ్యే వేళ (1998) (End of Imagination), కిషోర్ కుమార్ కాళె ఆత్మకథ ఎదురీత (Against all Odds), యూదులపై జరుగుతున్న నాజీ దురాగతాలపై ప్రిమోలేవీ రాసిన ఖైదీ నెంబర్ 174517 (2003)......... ఈ రచనలన్నీ జీవితం పైన ఆశను పెంచేవే. బతుకు పోరు పైన విశ్వాసం సడలనివ్వనివి. వీటితో పాటుగా అనేక ప్రముఖుల వ్యాసాన్ని వందనాసివే ఉత్సా పట్నాయక్ కృష్ణ కుమార్ సోనాల్కర్ల చిన్న వ్యాసాన్ని, గొప్ప రచయితలైన మహా శ్వేతా దేవి, బషీర్ కథల్ని కొన్నింటిని అనువాదం చేశాడు. ఈ అనువాదాలన్నీ హైదరాబాద్ బుక్ ట్రస్ట్ చొరవతో తన అభిరుచి కొద్దీ చేసినవి. అనువాదం అంటే పెద్దపెద్ద యూనివర్సిటీ డిగ్రీ ఉన్నవాళ్లే తలలు పట్టుకుంటుంటే కలేకూరి ఎంత అలవోకగా అనువాదాలు చేశాడు. అసలు కన్నా అను వాదమే బాగుంది అని అన్నవారు ఎందరోవున్నారు. భావం చెడకుండా తనదైన తెలుగు పదాలతో పాఠకుల్ని

కట్టిపడేసేవిగా ఉంటాయి. ఇందులో అంబేద్కర్ మహాద్ సత్యాగ్రహం సందర్భంగా చేసిన ప్రసంగానికి చేసిన అనువాదం ఒక మచ్చుతునక లాంటిది.

అక్టోబర్ 25, 1962 విజయవాడ పక్కన ఉన్న కంచికచర్లలో పుట్టిన వాడు కలేకూరి ప్రసాద్. ఇతని తల్లిదండ్రులు లలితాసరోజిని, శ్రీనివాసరావు. ఇద్దరూ కూడా దళిత టీచర్లు. యువకుడిగానే విప్లవ రాజకీయాల్లోకి దూకిన కలేకూరి ప్రసాద్ యువకగా, విప్లవ రచయితగా, కారంచేడు ఉద్యమంలో విప్లవ పార్టీ నుండి చురుకుగా పాలుపంచుకొని కారం చేడు ఒగ్గు కథ రాశాడు. 1987లో పీపుల్స్ వార్ పార్టీ నుండి బయటికి వచ్చాడు 1987లోనే "కర్మభూమిలో పూసిన ఓ పువ్వా" పాట రాశాడు. చుండూరు నరమేధాన్ని ఖండిస్తూ 1991లో పిడికెడు ఆత్మగౌరవం కోసం" అన్న కవితను, "కుమిలి పోయిన నలిగిపోయిన చుండూరు గుండెల గాయం" అన్న పాటను రాశాడు. 1991లో విరసం నుండి తప్పు కున్నాడు. చుండూరు దళిత ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఆ తర్వాత వచ్చిన దళిత ఉద్యమాలన్నింటి లోనూ దళిత సాహిత్య ఉద్యమంలోనూ తనదైన గొంతుకతో నిలబడ్డాడు. 1994లో నందిగామ నియోజక వర్గం నుండి బహుజన సమాజ్ పార్టీ తరపున పోటీ చేశాడు. దళిత ఉద్యమం ప్రపంచ మానవాళికి ఒక ఆదర్శంగా ఉండాలని కలగన్న వాడు. 3000 సంవత్స రాల అణచివేతను, అవమానాలను, హింసను భరిస్తూ ఉన్న జాతి మొత్తం ప్రపంచానికి మనుషులుగా బతికే పాటాలు నేర్వాలి అంటూ అంబేద్కర్ ని చాలా లోతుగా చదివి అర్థం చేసుకొని సగటు దళితుడికి అర్థమయ్యే రీతిలో చెప్పిన అరుదైన మేధావి కలేకూరి ప్రసాద్ అని చెప్పుకోవాలి.

కలేకూరి ప్రసాద్ పత్రికా సంపాదకుడిగా అనేక పత్రికల్లో పని చేశాడు. ఆంధ్రభూమి పత్రికలో సబ్ ఎడిటర్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి కేజీ సత్యమూర్తి గారితో కలిసి ఏకలవ్య పత్రిక బాధ్యతలు స్వీకరించారు. దళిత ఉద్యమంలో మమేకమై దళిత మహాసభలో "దళిత రాజ్యం" పత్రికలో కీలకపాత్ర పోషించారు. దళిత ఉద్యమాలు ఊపు తగ్గిన వేళ సాక్షి ఎన్జీవోలో దళితులపై జరుగుతున్న అత్యాచారాలను గురించి విశ్లేషణతో ఒక పెద్ద చార్జిషీటును పుస్తకంగా తీసుకు రావడం జరిగింది. అందులో దళిత హక్కుల పరిరక్షణ కోసం, హక్కుల ప్రచారం కోసమని సాక్షి కొద్ది నెలలు నడిపిన 'నిఘా' పత్రికకు సంపాదకుడుగా వ్యవహరించాడు. బహుజన కెరటాలు పత్రికకు కడదాకా గౌరవ సంపాదకుడుగా కొనసాగాడు. కలేకూరి రచనలు అంబేద్కర్ గురించి రాసిన ప్రజా ఉద్యమాల గురించి రాసిన, రాజకీయాల గురించి రాసిన, అంతర్జాతీయ ప్రాముఖ్యత ఉన్న విషయాల గురించి రాసిన అంతటా దళిత దృక్కోణమే కనిపిస్తుంది. తన వ్యాసాల్లో రచయిత అవగాహన, జ్ఞాన పరిధి, అణచివేతకు, అసమానతలకి, అవమానాలకి గురవుతున్న ప్రజానికం విముక్తి కోసం వాళ్లను తన రచన ద్వారా చైతన్య పరచాలనే తపన బలంగా కనిపిస్తుంది. గాఢమైన భావాన్ని, ఆవేశాన్ని చిన్న చిన్న మాటల్లో చిక్కనైన భావుకతతో చెబుతాడు. శీర్షికలు పెట్టడాన్ని, లీడ్ రాసే విధానాన్ని చూస్తే కలేకూరి ఎంత ప్రతిభావంతుడో తెలుస్తుంది.

అంబేద్కర్ జననాన్ని "ఒక విప్లవం పుట్టినరోజు" అని అంటాడు. అంబేద్కర్‌ని విభిన్న దృక్పథాల వాళ్ళు అవగాహన చేసుకున్న దాన్ని 'జగమంతా అంబేద్కర్ మయం' అని, మాయావతి పార్లమెంటులో అణు ఒప్పందంపై యూపీఏకి వ్యతిరేకంగా ఓటు వేసిన సమయంలో పరిస్థితిని 'విజేతల్ని వణికించిన ఓటమి' అని, చుండూరు బాధితులు కోర్టులో ఆత్మగౌరవ ప్రకటనలు చేసిన దాన్ని 'చుండూరు గుండెల గాయం ఇప్పుడు సాక్ష్యం చెబుతుంది' అని, కబీర్ గురించి 'మానవత్వం కోసం కవిత్వం నారు పోసిన కబీర్' అని, నాస్తిక నాయకుడు రామకృష్ణ గురించి 'మనిషి తనం తప్ప ఏమీ తెలియని ఒట్టి చేతల మనిషి' అని, సత్య హరిశ్చంద్ర పాత్రధారి చీమకుర్తి నాగేశ్వరరావు సంతాపంగా 'నాలుగో హరిశ్చంద్రుడు ఇక లేడు' అని, సినీ నటి సౌందర్య అకాల మరణాన్ని 'గ్లామర్ రాజకీయాలకు బలైన సౌందర్యం' అని, కంచి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి

పైన హత్యారోపణల నేపథ్యాన్ని 'మతాల్లో హంతక ముతాలు' అని, అమెరికా సామ్రాజ్యవాధులని గడగడ లాడించిన సద్దాం హుస్సేన్ పట్టుబడ్డ సమయాన్ని 'ఉన్న ఆ ఒక్కడూ పట్టుబడిపోయాడు' అని, సద్దాం హుస్సేన్ ను అమెరికా సైనికులు ఉరి తీసిన తర్వాత 'కాలం వీరులకే సలాం చేస్తుంది' అని, గాంధీ కమ్యూనల్ అవార్డును వ్యతిరేకిస్తూ ఆ తర్వాత జరిగిన పూనా ఒప్పందం గురించి 'ఒక మహావిద్రోహానికి ముప్పాతి కేళ్ళు' అని వర్ణిస్తాడు. ఇలా ఈ శీర్షికలను గమనిస్తే కలేకూరి ఎంతటి తడిగుండె ఉన్న బావుకుడో అర్థం అవుతుంది. కలేకూరి వ్యాసాలు చదువుతుంటే తరతరాల బతుకు సంకెళ్లు తెగుతున్న చప్పుడు వినిపిస్తుంది. అంబేద్కర్ దళిత చైతన్య రథచక్రాలు కదులుతున్న సవ్వడి ధ్వని స్తుంది. గౌతమ బుద్దుని ధమ్మపదం కనుల ముందు సాక్షాత్కరిస్తుంది. మాస్టర్ కి రహస్యం బోధపడుతుంది. కావున కలేకూరి ప్రసాద్ రచనలు వ్యాసాలు, కవితలు, పాటలు, అనువాదాలు అన్నీ కూడా ఈ దేశంలోని దళిత, బహుజనుల, స్త్రీల, ఆదివాసీల చైతన్యం కోసం వారి విముక్తికి తోడ్పడుతుందని అభిప్రాయపడుతున్నాను.

**ఆధార గ్రంథాలు :**


1. పిడికెడు ఆత్మగౌరవం కోసం, బహుజన కెరటాలు ప్రచురణ.
2. ఎవరికీ తలవంచని నేటితరం హీరో, బహుజన కెరటాలు ప్రచురణ
3. అంటరాని ప్రేమ, ప్రేమలేఖ ప్రచురణ
4. దళిత కిరణాలు లోకాయత ప్రచురణలు


★★★

Vol. 23 | Issue 02 | February 2026 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# A Study of the Indian Education System in the Context of the New Education Policy (NEP) 2020



***- Dr. M. Prasad Naik***
Assistant Professor, Dept. Of Linguistics, Dravidian University, Kuppam, A.P

**Abstract**

The Indian education system has undergone significant transformation with the introduction of the New Education Policy (NEP) 2020, which aims to address long-standing challenges related to access, equity, quality, and relevance. This study examines the structure and evolution of the Indian education system in the context of NEP 2020, highlighting its key reforms across school and higher education. The policy emphasizes multidisciplinary learning, flexibility in curricula, competency-based assessment, and the promotion of critical thinking and creativity. It also focuses on teacher education, digital learning, inclusive education, and the integration of Indian knowledge systems. By analyzing the objectives and provisions of NEP 2020, this study explores its potential impact on learners, educators, and institutions. The paper argues that effective implementation of NEP 2020 can lead to a more holistic, learner-centric, and globally competitive education system in India, while also noting the challenges related to infrastructure, teacher preparedness, and policy execution.

**Key words :** Education Policy, Challenges, Quality, Knowledge systems, Global.

## Introduction

Education plays a crucial role in the social, economic, and cultural development of a nation. In India, the education system has historically been influenced by colonial legacies, post-independence reforms, and globalization. Despite notable achievements, the system has faced challenges related to quality, employability, regional disparities, and outdated pedagogical practices. Recognizing these concerns, the Government of India introduced the New Education Policy in 2020, replacing the National Policy on Education of 1986. This paper aims to study the Indian education system in the context of NEP 2020 and evaluate its reformative vision.

## Overview of the Indian Education System

The Indian education system is broadly divided into school education and higher education. School education traditionally follows the 10+2 structure, while higher education includes undergraduate, postgraduate, and research programs. Over the years, expansion in enrollment has been significant; however, issues such as rote-based learning, examination-oriented teaching, and lack of skill integration remain prevalent. The system has also struggled to balance

access with quality, particularly in rural and marginalized communities.

### Objectives of NEP 2020

NEP 2020 was formulated after extensive consultations with educators, policymakers, and stakeholders. Its primary objectives include:

- Universal access to quality education
- Holistic and multidisciplinary development of learners
- Promotion of critical thinking and creativity
- Integration of vocational education and skill development
- Strengthening teacher education and training
- The policy envisions an education system rooted in Indian values while aligned with global standards.

### Key Features of NEP 2020

NEP 2020 introduces several structural and pedagogical reforms :

- Replacement of the 10+2 system with a 5+3+3+4 curricular structure
- Emphasis on foundational literacy and numeracy
- Promotion of multilingualism and mother-tongue instruction at early stages
- Introduction of multidisciplinary and flexible curricula in higher education
- Establishment of regulatory bodies to ensure transparency and accountability

These features aim to create a learner-centric and inclusive education framework. The need for systemic change-which includes equitable economic policies, sustainable policies, and educational reforms-is emphasized sights. Developing empathy and accepting different viewpoints are necessary for getting past challenges. The analysis proposes a multimodal strategy that celebrates cultural diversity and turns the legacy of colonialism into a basis for true equality.

### NEP 2020 and Transformation of Teaching–Learning Practices

One of the major shifts proposed by NEP 2020 is the move away from rote memorization toward conceptual understanding. Continuous and formative assessment, experiential learning, and the integration of technology are encouraged. Teachers are viewed as facilitators rather than mere transmitters of knowledge. This transformation seeks to make education more engaging, meaningful, and relevant to real-life contexts.

### Challenges in Implementation

Despite its progressive vision, NEP 2020 faces several challenges:

- Variations in implementation across states
- Shortage of trained teachers and infrastructure
- Digital divide and unequal access to technology
- Financial constraints and administrative coordination
- Addressing these challenges is essential to realize the goals of the policy.

### Indianization Efforts in Indian Education

Indian education to promote indigenous viewpoints and get rid of Eurocentric biases. This entails incorporating regional languages, acknowledging pre-colonial histories, and modifying curricula to include diverse narratives. The main goals are to empower marginalized communities, break down stereotypes, and promote cultural sensitivity. Institutions work to take apart the colonial legacy that has long shaped educational content by fostering inclusive environments that celebrate India's rich diversity. These programs seek to create a more equitable learning environment for future generations and encourage, pride in indigenous heritage by adopting a more holistic approach.

### New Education Policy 2020 :

The New Education Policy (NEP) 2020 aims to embrace regional languages, promote critical

thinking, and adopt a holistic approach to education. By encouraging innovative and hands-on learning strategies, the policy seeks to reduce the emphasis on rote memorization. Additionally, it supports multidisciplinary education and allows students to choose from a wide range of subjects. Through the re-evaluation of curriculum content and assessment procedures, the policy strives to reflect a more inclusive and culturally relevant perspective.

**Specific Provisions of NEP 2020**

1. It encourages students to investigate topics outside traditional discipliner boundaries by supporting a comprehensive, multi-disciplinary education.
2. NEP 2020 promotes the inclusion of indigenous knowledge systems in the curriculum, which creates a more welcoming and culturally sensitive laming atmosphere.
3. Focusing on flexibility in higher education allows students to select a range of courses, promoting a more global viewpoint.

**Curriculum reforms and Language Policies**

Reforms to curricula seek to improve instruction while accommodating changing student needs. Language policies promote inclusive environments by addressing linguistic diversity. Inclusive practices guarantee fair access for all students by embracing various backgrounds and abilities. Together, these elements support equal opportunities, linguistic inclusivity, and relevance, which shape modern education.

**Language and Cultural Inclusivity**

Fostering inclusivity in language and culture promotes harmony and understanding. Accepting a range of language expressions promotes fair communication and closes community gaps. Understanding cultural subtleties promotes global peace, dispels stereotypes, and builds respect. By embracing linguistic and cultural diversity, we can improve collective experiences and create a world where everyone's voice is respected, heard, and understood.

**Languages and Indigenous Knowledge in the NEP**

The National Education Policy (NEP) must prioritize promoting regional languages and indigenous knowledge to promote cultural diversity and preserve rich heritage. This method helps students feel more like themselves while also promoting linguistic diversity. Furthermore, acknowledging and integrating indigenous knowledge systems into the curriculum enhances the educational process by comprehensively comprehending customs, environmental knowledge, and regional innovations.

**Implementing Curriculum Reforms**

Curriculum reform implementation includes resource limitations, insufficient teacher preparation, and opposition from traditionalists. Resistance is often a result of deeply ingrained educational paradigms, which makes changing pedagogical practices difficult. Adopting new methodologies requires intensive teacher training, which could further strain already constrained education budgets. Inadequate resources, such as out-of-date materials and technological gaps, make implementation easier.

**Teacher Training and Sensitization**

Enhancing education requires teacher training and sensitization. Requirements for practical training are updated pedagogical skills for educators, which leads to better student outcomes. Sensitization programs ensure educators are aware of the various needs of their students, encouraging diversity and culturally sensitive instruction. Ongoing training is necessary to address contemporary issues like cultural competency, mental health awareness, and technology integration. Sensitization improves teacher's comprehension and empathy, which promotes a supportive learning environment. In today's dynamic and diverse classrooms, teachers must stay current on changing educational paradigms to contribute meaningfully to their student's holistic development. This can only be achieved through ongoing professional development.

## Challenges and Future Prospects

There are also ongoing challenges in maintaining community involvement and obtaining resources. Prospects for the future depend on promoting international cooperation, pushing for legislative changes, and utilizing technology to create inclusive learning environments.

## Conclusion

The New Education Policy 2020 represents a comprehensive attempt to reform the Indian education system in line with contemporary needs and indigenous values. By emphasizing holistic development, flexibility, and inclusivity, NEP 2020 seeks to overcome long-standing structural and pedagogical limitations. However, the success of the policy depends largely on effective implementation, adequate funding, and continuous monitoring.


If executed with commitment and collaboration, NEP 2020 can significantly contribute to building an equitable, innovative, and knowledge-driven Indian society.

## References:

1. Verma, H. S., & Kumar, A. (2021). New Education Policy 2020 of India: A Theoretical analysis. International Journal of Business & Management Research, 9(3), 302-306. https://doi.org/10.37391/ijbmr.090308.
2. Moncrieffe, M. (2023). Examining challenges and possibilities in the objective of a decolonized education. Oxford Research Encyclopedia of Education. https://doi.org/10.1093/acrefore/9780190264093.013.1863
3. Aithal, P. S., &Aithal, S. (2019). Analysis of Higher Education in Indian National Education Policy Proposal 2019 and its implementation challenges. Social Science Research Network. https://doi.org.10.2139/ssrn.3417517
4. Sandeep kumar.M.& Abhishek Kumar (2023) Decolonization of Indian Education system and its Linking with new Education Policy 2020, published paper in Education and Society, Pune.

★★★

భావవీణ
February 2026
Journal of Arts, Literary, Culture & Language Study
Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. 2456-4702 | RNI No. APTEL/2003/12253
Web : www.bhavaveena.com




Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002.
Andhra Pradesh, Cell : 7386529274, 7989781963, Web : www.bhavaveena.com,
E-mail : parisodhanatelugu@gmail.com, Printed at : GLS Enterprises,
Guntur - 522 002. Ph. 9494 660 509.